Rs.100/-

NEW NOTES

GROUP-I MAINS

INDIAN POLITY

CLASS NOTES OF

R C REDDY IAS STUDY CIRCLE

BY

PRABHAKAR REDDY

SRINIVASA XEROX

ASHOKNAGAR X ROAD, HYD.

9246577890 9949833833

www.ourstudycircle.in

www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

PAPER-II, SECTION-III

*

UNIT-I

రాజ్యాంగ స్వభావం - రాజ్యాంగ పరిణామాలు - రాజ్యాంగ ముఖ్య లక్షణాలు - రాజ్యాంగ ప్రవేశిక - ప్రాథమిక హక్కులు, రాజ్య విధాన ఆదేశ సూత్రాలతో సంబంధం, ప్రాథమిక విధులు, భారత సమాఖ్య విశిష్ట లక్షణాలు..

ప్రశ్నలు:

1. భారత రాజ్యాంగం అరువుల మూట - చర్చించుము
2. భారత రాజ్యాంగానికి 1935 భా॥ ప్ర॥ చట్టం మాతృకవంటిది - చర్చించండి.
3. భారత రాజ్యాంగ తయారీలో అంతర్గత & బహిర్గత శక్తుల ప్రభావాన్ని చర్చించండి.
4. భారత రాజ్యాంగ పరిణామ క్రమాన్ని పరిశీలించుము
5. భారత రాజ్యాంగ విశిష్ట లక్షణాలు వివరించుము
6. భారత రాజ్యాంగం యొక్క తాత్విక మూలాధారాలను పేర్కొనండి. (G-I-2002)
7. భారత రాజ్యాంగ ప్రవేశికలో మన రాజ్యాంగ మూలతత్వం ఇమిడి ఉంది చర్చించు (Civils 1998)
8. భారత రాజ్యాంగ ప్రవేశికలోని ప్రాముఖ్యతా స్వరూపాన్ని తెలుపండి (GI-2008)
9. రాజ్యాంగ ప్రవేశికలో పొందుపరచిన సూత్రాలు వాటి ప్రాధాన్యతలు తెలిపి దీనిని భారత జాతి జాతక చక్రంగా భావించవచ్చునా? (G-I 1999).
10. "భారత దేశం లౌకిక రాజ్యం/దేశం" — చర్చించుము. (or) భారత రాజ్యాంగంలోని లౌకిక స్వభావము విశ్లేషించండి. } భారతదేశంలో లౌకిక లక్షణాలను తెలియజేయుము
11. భారతదేశంలో ప్రాథమిక హక్కులు నిరర్థకమవుతున్న విధానం ఎట్టిది? GI-2003
12. భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన ప్రా.హ అమలు తీరుపై విశ్లేషణ Civils-2006
13. రాజ్యాంగంలోని సమానత్వపు హక్కును విశ్లేషిస్తూ దాని వాస్తవీకరించుటకు న్యాయ వ్యవస్థ యొక్క ప్రయత్నాలను పేర్కొనండి -1996 civils-
14. వాక్ స్వేచ్ఛను వ్యక్తపరిచే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను విస్తరింప చేయుటలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులను విశ్లేషించండి. 2006-Civils-GS.
15. మత స్వాతంత్ర్యపు హక్కు మన రాజ్యాంగంలో పొందుపరచుట ద్వారా భారతదేశము లౌకిక రాజ్యంగా భావించవచ్చునా? 2005 - Civils.
16. రాజ్యాంగంలో పొందుపరచిన ప్రా.హ పై గల పరిమితులను విశ్లేషించండి 1994 GI

Downloaded at : www.ourstudycircle.in

(1)

భారత రాజ్యాంగ స్వభావము

14th, Dec '09

భారతదేశ వంటి విశాల దేశాన్ని పరిపాలింపబడే భారత రాజ్యాంగం ప్రపంచ రాజ్యాంగాలన్నింటిలో విశిష్టమైనదిగా వర్ణింపబడినది. అత్యంత సుదీర్ఘమైన మన రాజ్యాంగం మన దేశ వంటి రాజకీయ వ్యవస్థల నిర్మాణం వాటి అధికారాలు వాటి మధ్యగల సంబంధాలను గురించి విపులంగా విశ్లేషించుట జరిగింది. బ్రిటిష్ వలస పాలనా చట్టాలచే ప్రభావితమైన మన రాజ్యాంగ నిర్మాతలు భారత ప్రజల బహుళ అవసరాలు తీర్చేదిగా మన రాజ్యాంగాన్ని రూపొందించారని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అభిప్రాయపడ్డారు. భారత ప్రజల లక్ష్యాలు-ఆశయాలు అనుగుణంగా ఒక మహోన్నతమైన ఆశయసిద్ధికై మన రాజ్యాంగాన్ని ఒక సజీవ సాధనంగా రూపొందించారని పేర్కొనవచ్చు. అనేక సిద్ధాంతాలు ప్రభావంచే అంతర్గత మరియు బహిర్గత శక్తులచే ప్రభావితమైన మన రాజ్యాంగం విభిన్నమైన స్వాభావిక లక్షణాలను సంతరించుకున్నది.

సర్ ఐవర్ జెన్నింగ్స్ మన రాజ్యాంగాన్ని ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘమైన రాజ్యాంగంగా వర్ణించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్మాణానికి సంబంధించిన అంశాలతోపాటు వాటి పాలనా విధానాలను కేంద్ర రాష్ట్రాల మధ్య సంబంధాలను, పౌరసత్వ హక్కులు, విధులు, నిర్దేశిక నియమాలు వంటి అంశాలను విపులంగా చర్చించుట వలన మన రాజ్యాంగం విశాలమైనదిగా రూపొందించబడినది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగంలో అనేక సవరణలు చోటుచేసుకోవడంలో 445 అధికరణలు, 12 షెడ్యూళ్ళు, 24 భాగాలతో ఒక సుదీర్ఘ రాజ్యాంగంగా తయారయినది.

భారత రాజ్యాంగం లౌకిక స్వభావం కలిగి ఉన్నది. పలు శతాబ్ద కాలాల నుండి అయిన 'సర్వధర్మ సద్భావ' అనే ఆశయంతో ప్రేరేపితులైన మన రాజ్యాంగ నిర్మాతలు మతప్రమేయం లేని లౌకిక రాజ్యాంగా రూపొందించారు. విభిన్న మతాలు, కులాలు, సాంప్రదాయాలు, సంస్కృతులు నిలయమైన మన దేశంలో 'భిన్నత్వంలో ఏకత్వం'ను సాధించాలనే ఉద్దేశంతో లౌకిక లక్షణాలను రాజ్యాంగంలో పొందుపరచినారు. రాజ్యానికి అధికార మతం లేకుండా అన్ని మతాల పట్ల సమాన ప్రాధాన్యం కలిగి ఉండటంతో పాటు ప్రవేశికలో మత స్వాతంత్ర్యాన్ని కల్పిస్తూ 1976 లో 42వ సవరణ

Downloaded at : www.ourstudycircle.in

ద్వారా లౌకిక అంశమును మన రాజ్యాంగ ప్రవేశికలో పొందుపరచారు.

భారత రాజ్యాంగాన్ని ఏక కేంద్ర మరియు సమాఖ్య లక్షణాల కలయికగా రూపొందించినారు. దేశ విభజన కాలం నాటి పరిస్థితులను దృష్టియందుంచుకొని స్వదేశీ సంస్థానాలను మన దేశంలో విలీనం చేసే అంశాలను భిన్నత్వంలో ఏకత్వమును సాధించుటకు దేశ సమైక్యతా సమగ్రతలను కాపాడుటకు కేంద్రంలో బలమైన ప్రభుత్వం అవసరమైనందున మన రాజ్యాంగంలో ఏకకేంద్ర లక్షణాలను పొందుపరచారు. విశాలమైన పరిపాలనా పరిధిని దృష్టియందుంచుకొని మన దేశ భిన్నత్వమును ఆధారం చేసుకొని పరిపాలనా బాధ్యతలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పంపిణీ చేసే సమాఖ్య లక్షణాలను కూడా మన రాజ్యాంగంలో చేర్చినారు. డా॥ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనల ప్రకారం భారతదేశం సాధారణ పరిస్థితులలో సమాఖ్యగాను అత్యవసర పరిస్థితులలో ఏకకేంద్ర ప్రభుత్వంగా పనిచేస్తుంది.

భారత రాజ్యాంగం సంక్షేమ స్వభావము కలిగి ఉన్నది. ప్రాచీన కాలం నాటి నుండి భారతీయ సమాజంలో గల అసమానతలు, సామాజిక వివక్షతలను రూపుమాపాలనే ఉద్దేశంతో శ్రేయోరాజ్య భావన లక్ష్యంగా ప్రజల ఆర్థిక సామాజిక సంక్షేమాన్ని, శ్రేయస్సును పెంపొందించాలనే ఉద్దేశంతో నిర్దేశిక నియమాలను రాజ్యాంగంలో చేర్చినారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కొరకు విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించడంతో పాటు 16వ భాగంలో ప్రత్యేక వర్గాలకు ప్రత్యేక అవకాశాలను కల్పించుట జరిగింది.

మన రాజ్యాంగం దృఢ-అదృఢ లక్షణాల కలయికగా పేర్కొనవచ్చు మారుతున్న దేశ, కాల మాన పరిస్థితులు, ఆర్థిక రాజకీయ సామాజిక పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించు బాధ్యతను భారత పార్లమెంటుకు అప్పగించినారు. మన రాజ్యాంగంలోని ఎక్కువ అంశాలను పార్లమెంటు సాధారణ మెజారిటీతో సులభంగా సవరించగలుగుతుంది. నూతన రాష్ట్రాల ఏర్పాటు, రాష్ట్రాల పేర్ల మార్పులు, బలహీన వర్గాలకు కల్పించే సంక్షేమ అంశాల విషయంలో ఈ పద్ధతిని ఉపయోగిస్తారు. సమాఖ్య లక్షణాలయిన 7వ షెడ్యూల్, 11వ భాగం, సుప్రీంకోర్టు వాస్తవ

Downloaded at : www.ourstudycircle.in

అధికారాలు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల అధికార పరిధులలో మార్పులు చేయాలంటే పార్లమెంటు ⅔ వంతు మెజారిటీతో తీర్మానము ఆమోదించుటతో పాటు దేశంలోని ½ వ వంతు రాష్ట్రాల ఆమోదం పొందా దృఢ పద్ధతి కూడా కలదు.

భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య స్వభావమును కలిగి ఉన్నది. మన దేశంలో "అధికారానికి మూలం ప్రజలే" అయినందున వారి అభిప్రాయాలకు అనుగుణంగా రాజ్యాంగం రూపొందించబడినది. ప్రజల అవసరాలకు అనుగుణం గా రాజ్యాంగాన్ని సవరించుకొను అవకాశం ఉన్నది. భారత దేశంలో రాజ్యాంగ సాంప్రదాయాలను పాటించే ప్రజాస్వామ్య లక్షణాలను కూడా అనుసరించ బడుచున్నవి. సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తుల నియామకం, గవర్నర్ల నియామకం, ప్రొటెం స్పీకర్, డిప్యూటి స్పీకర్ వంటి అనేక విషయాలలో విధానంలో మన సాంప్రదాయాలను కూడా పాటిస్తున్నారు. భారత రాజ్యాంగం మన దేశ ప్రజల లక్ష్యాలు ఆశయాల సాధనకోసం ఒక సజీవ సాధనంగా ఉపయోగపడుతుందని గడిచిన ఆరు దశాబ్దాల రాజ్యాంగ అమలు అనుభవాలు నిరూపిస్తున్నాయి.

Downloaded at : www.ourstudycircle.in

భారత రాజ్యాంగ పరిణామక్రమం

భారత రాజ్యాంగ పరిషత్ చే రూపొందించబడి ఆమోదించబడిన మన రాజ్యాంగం పరిణామక్రమంలో అంతర్గతంగా మరియు బహిర్గతంగా అనేక అంశాలచే ప్రభావితం అయినది. బ్రిటీష్ వలసవాద పాలనాకాలంలో ప్రవేశ పెట్టబడిన అనేక చట్టాల ప్రభావం మన రాజ్యాంగంపై కలదు. మన దేశ పాలనావ్యవస్థలో బ్రిటీషు వారు ప్రవేశపెట్టిన మార్పులు, ఉద్యోగిస్వామ్య ప్రభావం, ప్రభుత్వాల నిర్మాణం, ఓటుహక్కు వంటి ప్రజాస్వామ్యయుత భావనలు మన రాజ్యాంగ నిర్మాతలపై తీవ్ర ప్రభావాన్ని చూపినవి. 1773లో ప్రవేశపెట్టబడిన రెగ్యులేటింగ్ చట్టం మొదలు కొని 1947 భారత స్వాతంత్ర్య చట్టం వరకు బ్రిటీష్ ప్రభుత్వం అనేక చట్టాల ద్వారా మన దేశ శాసన, పరిపాలన మరియు న్యాయవ్యవస్థలలో మార్పులను తీసుకువచ్చినారు. బ్రిటీష్ పాలనాకాలంలో ప్రవేశపెట్టబడిన చట్టాలలోని అంశాలలో మనదేశ పరిస్థితులకు అనుగుణంగా మలచుకోవడంలో రాజ్యాంగ నిర్మాతలు సఫలీకృతులయ్యారని చెప్పవచ్చు. కూపలాండ్ అను చరిత్రకారుడి అభిప్రాయం అనుసరించి 1935లో ప్రవేశపెట్టబడిన భారత ప్రభుత్వ చట్టం మన దేశంలో బాధ్యతాయుతమైన పరిపాలనను నెలకొల్పుటలో ప్రధానమైన మెట్టుగా పరిగణించబడినది.

మొదటి భారత రాజ్యాంగ చట్టంగా పరిగణించబడే రెగ్యులేటింగ్ చట్టం ద్వారా మనదేశంలో నెలకొల్పిన కేంద్రీకృత పాలనా వ్యవస్థ; 1858 విక్టోరియా మహారాణి ప్రకటన ద్వారా మరింత పటిష్ఠ పరచుటకై ఉద్యోగి స్వామ్యంతో... ప్రవేశపెట్టబడిన క్రమానుగత శ్రేణి పద్ధతి నేటికీ మన పాలనా వ్యవస్థపై ప్రభావం చూపుతున్నది. 1772లో శిస్తువసూలు కోసం ప్రవేశపెట్టబడిన కలెక్టర్ వ్యవస్థ, కారన్ వాలీస్ ద్వారా ప్రవేశపెట్టిన సివిల్ సర్వీసు వ్యవస్థ మనదేశ పాలనా వ్యవస్థపై అధిక ప్రభావం చూపింది. 1926లో లీ కమీషన్ యొక్క సూచనలను అనుసరించి ఉద్యోగుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన కమిటీలు 'యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్' మరియు 'రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమీషన్' ఏర్పాటుకు దారితీసినవి.

Downloaded at : www.ourstudycircle.in

బ్రిటీష్ ప్రభుత్వ కాలంలో 1774 లో ఏర్పాటు చేసిన సుప్రీంకోర్టు, 1862 లో ఏర్పాటు చేసిన కలకత్తా, ముంబయి, మద్రాసు హైకోర్టులు మనదేశ న్యాయవ్యవస్థ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాయి. 1935 భారత ప్రభుత్వ చట్టం ద్వారా ఏర్పాటు చేసిన ఫెడరల్ కోర్టు 1950లో రాజ్యాంగం అమలులోకి వచ్చే కాలం నాటికి సుప్రీంకోర్టుగా రూపాంతరం చెందింది. బ్రిటన్‌లో అమలులో ఉన్న ఏకీకృత న్యాయవ్యవస్థను మనదేశం అనుసరిస్తోంది. ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం రిట్లను జారీచేయు పద్ధతి కూడా, బ్రిటీష్ ప్రభుత్వ చట్టాల నుండి గ్రహించినాము.

1833 చార్టర్ చట్టం ద్వారా గవర్నర్ జనరల్ కార్యనిర్వాహక మండలి లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు బాధ్యత వహించు పద్ధతి మనదేశ పార్లమెంటరీ ప్రభుత్వ విధానము అనుసరించుటకు తోడ్పడిన పాలనావిధిగా పేర్కొనవచ్చు. 1919 చట్టం ద్వారా రాష్ట్రాలలోని భారతీయ మంత్రులు, శాసన సభలకు బాధ్యత వహించుట, 1935 చట్టంను అనుసరించి కేంద్రప్రభుత్వంలోని భారతీయ మంత్రులు పార్లమెంటుకు బాధ్యత వహించు పద్ధతులు మనదేశంలో పార్లమెంటరీ ప్రభుత్వ విధానము అనుసరించుటకు తోడ్పడిన అంశాలు. రాజ్యాంగ పరిషత్‌లోని మెజారిటీ సభ్యులు పార్లమెంటరీ ప్రభుత్వం వైపు మొగ్గుచూపుటకు ప్రధానకారణం భారతీయులకు ఆ ప్రభుత్వం పట్లగల స్పష్టమైన అవగాహన మాత్రమే.

1919 చట్టం ద్వారా మనదేశంలో ప్రవేశపెట్టబడిన కేంద్రంలోని ద్విసభా విధానం తదనంతర కాలంలో రాజ్యసభ, లోకసభలతో కూడిన భారత పార్లమెంటు నిర్మాణానికి దోహదపడినది. 1935 చట్టం ద్వారా రాష్ట్రాలలో ప్రవేశపెట్టబడిన విధానపరిషత్‌ల ఏర్పాటు రాష్ట్రాలలో ద్విసభా విధానానికి దారితీసినది. 1909 చట్టం ద్వారా ప్రవేశపెట్టిన ఓటింగ్ పద్ధతి మనదేశ ప్రజాస్వామిక లక్ష్యాలకు పునాదిగా పనిచేసినది. మన రాజ్యాంగంలోని 326 అధికరణ ద్వారా సార్వత్రిక వయోజన

Downloaded at : www.ourstudycircle.in

ద్వారా పరిపాలన కొనసాగింపునకు కారణం అయినది. 1919 చట్టం ద్వారా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సూత్ర ప్రాయంగా జరిగిన అధికారాల పంపిణీ 1935 చట్టం ద్వారా ఫెడరల్ వ్యవస్థ ఏర్పాటుకు కారణం అయినది. భారత రాజ్యాంగానికి ప్రధాన మూలాధారంగా భావించబడు 1935 చట్టం నుండి మన రాజ్యాంగ నిర్మాతలు సమాఖ్య విధానము మరియు కేంద్ర రాష్ట్రాల మధ్య గల సంబంధాలను గ్రహించుట జరిగింది. మన సమాఖ్య వ్యవస్థలోని కొన్ని అంశాలను కెనడా మరియు ఆస్ట్రేలియా రాజ్యాంగాల నుండి గ్రహించినప్పటికి వాస్తవంగా మన సమాఖ్యకు మూలాధారం బ్రిటీష్ ప్రభుత్వ పాలనాకాలంలో ప్రవేశపెట్టిన చట్టాలు మాత్రమే.

1932 లో కమ్యూనల్ అవార్డు ద్వారా బలహీనవర్గాలకు కల్పించబడిన ప్రత్యేక అవకాశాలకు 1935 భా॥ ప్రభుత్వ చట్టం చట్టబద్ధతను కల్పించినది. ఈ చట్టం ఆధారంగా మన రాజ్యాంగ నిర్మాతలు చట్టసభలలోను, విద్యా ఉద్యోగాలలోను ప్రత్యేకవర్గాలకు ప్రత్యేక అవకాశాలు కల్పించె సంక్షేమ చర్యలకు సంబంధించిన అంశాలను మన(దేశం) రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలోను మరియు 16వ భాగంలో పొందుపరచుటకు కారణం అయినది.

'1861 కౌన్సిల్ చట్టం' ద్వారా ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యవస్థ, పోర్టుపోలియో విధానం మరియు ఆర్డినెన్సులను జారీచేయు అంశాలు మన రాజ్యాంగంలో మరియు పాలనా వ్యవస్థలో చోటుచేసుకున్నాయి. బ్రిటీష్ వలసవాద పాలనాకాలంలో ఏర్పాటుచేసిన చట్టాల ప్రభావం మన రాజ్యాంగ నిర్మాతలపై అధికంగా కలదు. కానీ, ఈ చట్టాలలోని అంశాలను యథాతథంగా కాకుండా మనదేశ పరిస్థితులకు అనుగుణంగా చట్టాలను మరియు పాలనా పద్ధతులను మలచుకోవడం జరిగింది. భారత రాజ్యాంగంను గ్రాన్‌విల్ ఆస్టిన్ ఒక సామాజిక పత్రంగా వర్ణించుటకు గల ప్రధానకారణం భారతదేశ ప్రత్యేక పరిస్థితులను, భిన్నత్వాన్ని, దృష్టియందుంచుకొని సామాజిక ఆర్థిక మార్పుకు ఒక సాధనంగా మన రాజ్యాంగంను రూపొందించినారు అనే భావన వాస్తవిక పొందినది.

www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

(3)

భారత రాజ్యాంగ ప్రధాన మూలాధారాలు.

→ భారత రాజ్యాంగ ప్రధాన మూలాధారాలను పేర్కొనుము.

(or)

భారత రాజ్యాంగాన్ని అరువుల మూటగా వర్ణించుటకు గల కారణాలు విశ్లేషించండి?

(or)

భారత రాజ్యాంగంపై అంతర్గత మరియు బహిర్గత శక్తుల ప్రభావం తెలుపండి.

(or)

భారత రాజ్యాంగాన్ని 'Copy made Constitution' గా వర్ణించుట సమంజసమేనా?

ప్రపంచ రాజ్యాంగాలన్నింటిలో లిఖితమైనదిగా గణనీయత ఆర్జించి వర్ణించబడిన భారత రాజ్యాంగం అత్యంత సుదీర్ఘమైనది మరియు విశాలమైనది. స్వాతంత్ర్యోద్యమ కాలము నాటి ఉద్యమకారుల ఆశయాల లక్ష్యాల మేరకు రూపొందించబడిన మన రాజ్యాంగం భారతదేశ సామాజిక ఆర్థిక మార్పులకు ఒక సాధనంగా ఉపయోగించబడుతున్నది. బ్రిటీష్ వలస పాలనాకాలంలో మనదేశంలో ప్రవేశపెట్టబడిన వివిధ చట్టాలలోని అనేక అంశాలను ఆధారం చేసుకొని ప్రపంచ రాజ్యాంగాల అమలును మరియు అనుభవాలను దృష్టియందుంచుకొని రాజ్యాంగ నిర్మాతలు భారతదేశ మౌలిక శాసనము రూపొందించినారు. అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా వంటి రాజ్యాంగాలలోని అనేక అంశాలను మనదేశ పరిస్థితులకు అనుగుణంగా మలుస్తూ, మన రాజ్యాంగంలో పొందుపరచినారు. వివిధ రాజ్యాంగాల నుండి గ్రహించబడిన అంశాలను పొందుపరచుట ద్వారా దీనిని 'అరువుల మూటగాను' అతుకుల బొంతగాను విమర్శకులు వర్ణిస్తున్నారు. కానీ, వాస్తవంలో భారతదేశ ప్రత్యేక పరిస్థితులను భారత ప్రజల లక్ష్యాలు ఆశయాలకు అనుగుణంగా మాత్రమే మన రాజ్యాంగం తీర్చిదిద్దబడినది.

1935 భారత ప్రభుత్వ చట్టాన్ని మన రాజ్యాంగానికి ప్రధాన మూలాధారంగా వర్ణిస్తారు. భారత రాజ్యాంగంలోని $\frac{2}{3}$ వ వంతు అంశాలను 1935 చట్టం నుండి గ్రహించినారు. సమాఖ్య ప్రభుత్వ విధానం, కేంద్ర రాష్ట్రాల మధ్యగల సంబంధాలు, ... అత్యవసర అధికారాలు

www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

ముందులను అంశాలన్నీ ఈ చట్టం నుండే గ్రహించుట జరిగింది. బ్రిటన్ లోని అమలులో ఉన్న పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానాన్ని, కొంతవరకు ఏకీకృత రాజ్య మనదేశం ఆదర్శంగా గ్రహించినది. ఆధునిక కాలంలో ఎంతో తీవ్ర ప్రభావం చూపిన సమస్యాయాలను ఆధారం చేసుకొని మన రాజ్యాంగంలో సమానత్వపు హక్కును పొందుపరచినారు. ఏకీకృత న్యాయవ్యవస్థ, ఏకపౌర సత్వం, ఉద్యోగి స్వామ్యం, శాసనసభల యంత్రాంగం, దేశాధిపతి నామమాత్రపు అధికారిగా వ్యవహరించుట వంటి అంశాలన్నింటిని బ్రిటన్ నుండి గ్రహించినాము.

ఆధునిక యుగంలో లిఖిత రాజ్యాంగమయిన అమెరికా రాజ్యాంగ ప్రభావం మన రాజ్యాంగ రచనలోనే అధికంగా కలదు. వ్యక్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ప్రతీక అయిన ప్రాథమిక హక్కులు ఎంతో ఆసక్తి చేత ప్రభావితం కాబడినదిగా పేర్కొనవచ్చు. రాజ్యాంగ ఆధిక్యాలను సంరక్షించుటలో న్యాయశాఖ స్వయం ప్రతిపత్తితో వ్యవహరించుట, న్యాయసమీక్ష అధికారం కలిగి ఉండటం వంటి అంశాలను అమెరికా రాజ్యాంగ సూత్రాలలోనే గ్రహించాము. ఉపరాష్ట్రపతి పదవి, వారు ఎగువసభ అయిన రాజ్యసభకు అధ్యక్షత వహించుట అనే అంశాలతో పాటు రాజ్యాంగ సవరణలలో రాష్ట్రాల ఆమోదం పొందడం, రాష్ట్రపతి సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయమూర్తులను పదవి నుండి తొలగించు పద్ధతి కూడా మనదేశం అమెరికా రాజ్యాంగం నుండే గ్రహించినది.

ఐర్లాండు రాజ్యాంగములో సామాజిక సూత్రాలుగా వర్ణించబడిన అంశాలను మన రాజ్యాంగంలో ఆదేశ సూత్రాలుగా పొందుపరచినారు. సంక్షేమ రాజ్య స్థాపనలో నిమగ్నమైన మన దేశ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవి మార్గదర్శకాలుగా పనిచేస్తున్నాయి. దేశాధిపతి అయిన రాష్ట్రపతిని ఎన్నుకొను పద్ధతిని మరియు రాష్ట్రపతి రాజ్యసభకు 12 మంది విశిష్ట వ్యక్తులను నియమించు పద్ధతిని కూడా మనం ఐర్లాండు రాజ్యాంగం నుండే గ్రహించినాము.

Downloaded at : www.ourstudycircle.in

భారత సమాఖ్య విధానం కెనడాను పోలి ఉంటుంది. బలమైన కేంద్ర ప్రభుత్వాన్ని కలిగి ఉండటంతో పాటు అవశిష్ట అధికారాలను కేంద్ర ప్రభుత్వానికి కేటాయిస్తూ మనదేశం రాష్ట్రాల యూనియన్‌గా కెనడాను ఆధారం చేసుకొని ఏర్పాటు చేయబడినది. రాష్ట్రాల రాజ్యాంగ అధిపతులుగా వ్యవహరించే గవర్నర్ల నియామకాన్ని కూడా కెనడా నుండి గ్రహించాము. మన సమాఖ్య విధానంలోని మరొక ముఖ్య అంశం "ఉమ్మడి జాబితా" ఈ భావనను ఆస్ట్రేలియా రాజ్యాంగం నుండి స్వీకరించాము. పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంతో పాటు స్వేచ్ఛా వ్యాపార వాణిజ్య చట్టాల రూపకల్పనను కూడా ఆస్ట్రేలియా రాజ్యాంగ స్ఫూర్తితో రూపొందించారు.

భారత రాజ్యాంగ లక్ష్యాల ఆశయాల ప్రతీక అయిన రాజ్యాంగ ప్రవేశిక అనే భావనను అమెరికా నుండి గ్రహించినప్పటికీ ఉన్నత ఆశయాలయిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే భావనలను ఫ్రెంచి రాజ్యాంగం నుండి, సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో ప్రజలకు న్యాయాన్ని అందించవలసిన అంశాన్ని రష్యా రాజ్యాంగ స్ఫూర్తిగా గ్రహించినారు. పౌరులు నెరవేర్చవలసిన ప్రాథమిక విధులను పూర్వపు సోవియట్ యూనియన్ నుండి గ్రహించగా, రాజ్యాంగ సవరణ విధానాన్ని దక్షిణాఫ్రికా నుండి, చట్టంచే నిర్ధారింపబడిన పద్ధతి అనే అంశము జపాన్ రాజ్యాంగం నుండి గ్రహించాము. ఎన్నో రాజ్యాంగాల ప్రభావం మన రాజ్యాంగంపై బహిర్గతంగా ప్రభావం చూపినప్పటికీ అంతర్గతంగా అనేక అంశాలు మన రాజ్యాంగ రూప కల్పనలో చోటు చేసుకున్నాయి.

భారతదేశంలో సామాజిక ఆర్థిక అసమానతలను ఎదుర్కొను రూపుమాపుటకు, బలహీనవర్గాల సంక్షేమం కోసం ప్రత్యేకమయిన సౌకర్యాలను మన రాజ్యాంగం లోని 16వ భాగంలో పొందుపరిచారు. మన దేశంలోని భిన్నత్వాలను దృష్టియందుంచుకొని మైనారిటీల [illegible] వారికి [illegible] సాంస్కృతిక హక్కులను కల్పించారు.

Downloaded at : www.ourstudycircle.in

అంటరానితనం నిర్మూలించుటకు కేంద్ర బాధ్యత్వం, పెట్టుబడిదారి వంటి సాంఘిక దురాచారాలను రూపుమాపి భావ్యాల ప్రభుత్వాలపై కలదని మన రాజ్యాంగం పేర్కొంటుంది. భారతదేశ ప్రత్యేక పరిస్థితులను ఆధారం చేసుకొని పంచాయతీ రాజ్ వ్యవస్థ నెలకొల్పడం, విద్యా ఉద్యోగాలలోను రిజర్వేషన్లు కల్పించుట వంటి భారతీయతను సంతరించుకున్న అంశాలు కూడా మన రాజ్యాంగంలోని కలవు.

ప్రపంచ రాజ్యాంగాలన్నింటిని కొల్లగొట్టి భారత రాజ్యాంగాన్ని రూపొందించినాము అని ప్రకటించుటకు నేను గర్విస్తున్నాను అన్న డా॥ బి. ఆర్. అంబేద్కర్ పేర్కొనుటలోని ప్రధాన ఉద్దేశం అనుసరణ, మంచిని గ్రహించుట సహజ సూత్రాలుగా వర్తించబడటం. భారత ప్రజల యొక్క బహుళ అవసరాలను తీర్చేదిగా భారత రాజ్యాంగాన్ని రూపొందించే క్రమంలో మన రాజ్యాంగ నిర్మాతలు ఇతర రాజ్యాంగాల చేత ప్రభావితమైనప్పటికీ మనదేశం యొక్క ప్రత్యేకతను, భిన్న పరిస్థితులను గ్రహించి మనప్రజల అవసరాలకు అనుగుణంగా మన రాజ్యాంగాన్ని రూపొందించినారు అనుటలో అతిశయోక్తి లేదని విజ్ఞుల భావన.

Downloaded at : www.ourstudycircle.in

(4)

భారత రాజ్యాంగ తాత్విక పునాదులు

⇒ భారత రాజ్యాంగ తాత్విక పునాదులు/ తాత్విక మూలాధారాలను గుర్తించి వివరించండి.

భారత రాజ్యాంగానికి ఆత్మవంటిదిగా వర్ణించబడిన రాజ్యాంగ ప్రవేశికలో మనదేశం సాధించవలసిన లక్ష్యాలను ఆశయాలను పొందుపరచినారు. స్వాతంత్ర్యోద్యమ కాలం నుండి రూపొందించబడిన/రూపుదిద్దుకున్న మహోన్నత ఆశయాలను పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ లక్ష్యాలు - ఆశయాల తీర్మానంగా రాజ్యాంగ పరిషత్‌లో ప్రవేశపెట్టినారు. భారతజాతి జాతీయపరంగా అభి-వర్ణించబడిన ఈ తీర్మానం ఆధారంగానే మన రాజ్యాంగ ప్రవేశికను రూపొందించినారు. భారతదేశంలో సామాజిక ఆర్థిక మార్పులు సాధనంగా వర్ణించబడి మన రాజ్యాంగంలోని ప్రవేశికలో భారత ప్రజల ఆశయాలు ఆదర్శాలు లక్ష్యాలను ప్రతిబింబిస్తుంది. భారత దేశం యొక్క ప్రత్యేకమయిన పరిస్థితులను ఆధారం చేసుకొని మన రాజ్యాంగాన్ని రూపొందించాలనడం సామాజిక ఆర్థిక అభివృద్ధికి తోడ్పడే మన రాజ్యాంగం ఒక సామాజిక పత్రం వంటిదని గ్రాన్‌విల్ ఆస్టిన్ అభివర్ణించినారు. భారత విశాలమైన సాంప్రదాయాలను, సామాజిక ఆర్థిక పరిస్థితులను, రాజకీయ మార్పులను దృష్టియందుంచుకొని రూపొందించబడిన రాజ్యాంగ ప్రవేశిక తాత్విక పునాదులను మరియు మూలాధారాలను తెలియజేస్తున్నది.

'భారత ప్రజలమైన మేము మాకు మేము రూపొందించుకొని సమర్పించుకొనే రాజ్యాంగం ఏమనగా ' సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగాన్ని, దీని ప్రజలందరికి సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో న్యాయాన్ని అందిస్తామని పేర్కొంటున్నది. ప్రజలందరికి ఆలోచనలోను విశ్వాసం లోను స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కల్పిస్తు చట్టబద్ధంగా సమాన అవకాశాలను కల్పిస్తామని పేర్కొంటున్నది. దీని ప్రజలందరి మధ్య సోదరభావంను పెంపొందించుటలో వీలు దేశ సమైక్యతను సమగ్రతలను సంరక్షించాలన ఆశయాలను పేర్కొంటుంది.

Downloaded at : www.ourstudycircle.in

1976 లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా లౌకిక, సామ్యవాద మరియు సమగ్రత అను పదాలను చేర్చడం ద్వారా మన రాజ్యాంగ ప్రవేశిక సంపూర్ణత్వాను సంతరించుకున్నదని పేర్కొనవచ్చును. అందువల్లనే మష్పల్కర్ అను పండితుడు రాజ్యాంగ ప్రవేశికను భారత రాజ్యాంగ సారాంశంగా వర్ణించినారు.

ప్రాచీనకాలం నుండి ప్రపంచ దేశాలన్నింటిని ప్రభావితం చేసిన రాజనీతి విషయాలయిన సర్వసత్తాక, ప్రజాస్వామ్య, సామ్యవాద, లౌకిక, గణతంత్ర లక్షణాలను భారత ప్రభుత్వం సంతరించుకోవడం వలన మన ప్రభుత్వం యొక్క సమగ్ర స్వరూప స్వభావాలను ఈ లక్షణాలు తెలుపుతున్నవి. 1947 తరువాత సర్వసత్తాక రాజ్యాంగా అవతరించిన మనదేశంను సార్వత్రిక వయోజన ఓటుహక్కు కల్పించుట ద్వారా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాస్వామ్య ప్రభుత్వాలతో పరిపాలన కొనసాగిస్తోంది. మత ప్రమేయం లేని లౌకిక రాజ్యాంగా సామ్యవాద లక్ష్య సాధనలకు కృషి చేస్తున్నదని పేర్కొనవచ్చు.

భారత రాజ్యాంగం యొక్క సమగ్ర స్వభావ రహస్య సూత్రం మన రాజ్యాంగ ప్రవేశికలో దాగి ఉన్నదని ఎ.బి. కృపలానీ పేర్కొన్నారు. మనదేశం యొక్క ప్రత్యేక సామాజిక పరిస్థితులను దృష్టియందుంచుకొని సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో న్యాయాన్ని అందించాలనే లక్ష్యాన్ని ఏర్పరచుటతో పాటు పౌరులు వ్యక్తిత్వమయిన అభివృద్ధిని సాధించుటకు అవసరం అయిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కల్పించడం సామాజిక వ్యక్తిగత హోదా మరియు చట్టం నిషేధించిన అంతస్తులలోను అవకాశాలలోను సమానత్వాన్ని ప్రసాదించుటకు కృషి చేయాలని పేర్కొంటుంది. వ్యక్తి గౌరవాన్ని కాపాడుతూ మనదేశ ఐక్యతను మరియు సమగ్రతను కాపాడు వలెననే లక్ష్యాలను భారత రాజ్యాంగ ప్రవేశిక తెలియజేస్తుంది.

భారత ప్రజలమైన మేము అని పేర్కొనుట ద్వారా మనదేశములోని అన్ని అధికారాలకు మూలం ప్రజలే అనే అంశాన్ని తెలుపుతున్నది. రాజ్యాంగాన్ని ఆమోదించిన తేది మన మహోన్నత లక్ష్య సాధనకు అంకితమైన రోజును తెలియజేస్తుంది. భారతదేశం సంపూర్ణ ప్రజాస్వామ్యాన్ని సాధించాలని

Downloaded at : www.ourstudycircle.in

ముందు మనమంతా కష్టపడి సాధించుకున్న రాజకీయ ప్రజాస్వామ్యం నిష్ఫలమవుతుంది అని పేర్కొన్న అంబేద్కర్ యొక్క ఆలోచనలు భారత రాజ్యాంగంలో ప్రతిబింబిస్తాయి. భారత రాజ్యాంగానికి దిక్సూచి వంటిదిగా పేర్కొనబడే రాజ్యాంగ ప్రవేశిక మన రాజ్యాంగంలో అంతర్భాగమా? కాదా? అనే అంశంపై భిన్నాభిప్రాయాలు కలవు.

రాజ్యాంగ పరిషత్ సభ్యులయిన మహావీర్ త్యాగి, జస్టిస్ P.B. గజేంద్ర గడ్కర్ మొదలగువారు ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం కాదని పేర్కొన్నారు. 1960 లో భారత సుప్రీంకోర్టు పీఠిక మన రాజ్యాంగంలో అంతర్భాగం కాదని 'బెరుబారి' కేసులో తీర్పునిచ్చినది. 1973 కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు, ప్రవేశిక భారత రాజ్యాంగంలో అంతర్భాగమని తీర్పునిస్తూ, అందులోని అంశాలు భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలను తెలియచేస్తున్నవని పేర్కొన్నది. మినర్వామిల్స్ కేసులో సుప్రీంకోర్టు 1980లో ప్రాథమిక హక్కులకు, ఆదేశిక సూత్రాలకు సమన్వయాన్ని కల్పించే ప్రయత్నంలో ప్రవేశిక ప్రాధాన్యతను తెలియజేసింది. జస్టిస్ సిక్రి భారత రాజ్యాంగం ఎదుర్కొనే అనేక సమస్యలను రాజ్యాంగ ప్రవేశిక వెలుగులో పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాతల మదిలో దాగిన ఉన్నత ఆశయాలను వెలికి తీసే తాళపుచెవి వంటిదిగా వర్ణించబడు రాజ్యాంగ ప్రవేశిక భారత రాజ్యాంగ సామాజిక ఆర్థిక రాజకీయ తాత్విక సిద్ధాంతాలను తెలియజేసే ఒక ముఖ్య అంశం. ఎన్నో సంవత్సరాలుగా కలలుగన్న భారత ప్రజల కలల సాకారమే మన రాజ్యాంగ ప్రవేశిక. భారత రాజ్యాంగానికి ఇది ఒక ఆభరణంగాను, ముఖ్య భూమికగాను ఠాకూర్‌దాస్ భార్గవ వర్ణించారు. భారత రాజ్యాంగం యొక్క విలువలను మదింపు చేయు గీటురాయిగా రాజ్యాంగ ప్రవేశికను వర్ణించుటలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

Downloaded at : www.ourstudycircle.in

(5) ## భారత రాజ్యాంగ విశిష్ట లక్షణాలు

→ భారత రాజ్యాంగ విశిష్ట లక్షణాలను వివరించండి?

భారతదేశ పాలిత శాసనమైన భారత రాజ్యాంగం మనదేశ రాజకీయ వ్యవస్థల స్వరూప స్వభావాలను వాటి నిర్మాణమును, వాటి అధికారాలు వాటి వ్యక్తులతో సంబంధాలను తెలియజేసే లిఖిత పత్రం. భారత రాజ్యాంగ పరిషత్ చే రూపొందించబడిన మన రాజ్యాంగం బ్రిటీష్ వలసవాద చట్టాలను వివిధ రాజ్యాంగాలలోని ఉన్నత ఆశయాలను భారతదేశ పరిస్థితులకనుగుణంగా సమన్వయ పద్ధతిలో భారత ప్రజల బహుళ అవసరాల దృష్ట్యా రూపొందించబడినది. గ్రాన్ విల్ ఆస్టిన్ భారత రాజ్యాంగ నిర్మాణాన్ని తెలివైనదిగాను మరియు ప్రత్యేకత కలిగినదిగాను వర్ణించారు. ప్రపంచ రాజ్యాంగాలన్నింటిలోను సుదీర్ఘమైనదిగా వర్ణించబడు మన రాజ్యాంగం అనేక విశిష్ట లక్షణాలను కలిగి ఉన్నది. మనదేశ సామాజిక ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా రూపొందించబడినప్పటికీ అనేక రాజ్యాంగ సాంప్రదాయాలను సంతరించుకొని మారుతున్న దేశ కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తనను తాను సంస్కరించుకొని నవీనమైన వ్యక్తిత్వాన్ని సంపాదించుకున్నది.

బ్రిటీష్ ప్రభుత్వ పాలనా కాలంలో మనదేశంలో ప్రవేశపెట్టబడిన చట్టాలు భారతదేశంలో పార్లమెంటరీ తరహా ప్రభుత్వ ఏర్పాటుకు దోహదపడినవి. 1919 చట్టం మరియు 1935 చట్టాలు బాధ్యతాయుతమైన ప్రభుత్వ ఏర్పాటుకు దోహదం చేసినవి. సార్వజనీన వయోజన ఓటు హక్కును కల్పించుట ద్వారా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధుల పరిపాలనను కొనసాగించే ప్రజాస్వామ్య విధానాన్ని మనదేశం అనుసరిస్తున్నది. ఆధునిక ప్రజాస్వామ్య యుగంలో ప్రజలచే పాలించబడు - ప్రజలచే పాలకులు అను సూత్రంలో ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవతరించినది.

Downloaded at : www.ourstudycircle.in

విశాలమయిన భూభాగంను మరియు విభిన్నతలు విభిన్నత కలిగి ఉండి విస్తీర్ణం కలిగి ఉన్న మనదేశ పరిస్థితులకు అనుగుణంగా భారతరాజ్యాంగం సమాఖ్య లక్షణాలను కలిగి ఉండుటతో పాటు భిన్నత్వంలో ఏకత్వము సాధించుటకు ఏకకేంద్ర లక్షణాలను కూడా మన రాజ్యాంగంలో పొందుపరచినారు. K.C. వేర్ భారత రాజ్యాంగంను అర్ధ సమాఖ్యగా వర్ణించుటకు గల ప్రధాన కారణం కెనడా సమాఖ్య విధాన ప్రకారం మనం బలమైన కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పరచుకోవడంతో పాటు కేంద్ర రాష్ట్రాల మధ్యన అధికారాల పంపిణీ చేసే సమాఖ్య లక్షణాలను కూడా మన రాజ్యాంగం కలిగి ఉన్నది.

వ్యక్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ప్రాధాన్యతనిస్తూ మన రాజ్యాంగంలోని 3వ భాగంలో ప్రాథమిక హక్కులను పొందుపరచినారు. లాస్కీ ని అనుసరించి ఒక దేశ పరిపాలనా విధానం, ప్రభుత్వం యొక్క గొప్పతనం ఆదేశ పౌరులకు ప్రసాదించబడే హక్కులలో ముడిపడి వున్నవి అనే భావనను ఆధారం చేసుకొని పౌరుల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రాథమిక హక్కులను మన రాజ్యాంగం ప్రసాదిస్తుంది. హక్కులు, విధులు ఒకే నాణానికి గల ఇరుముఖాలు అనే HJ. లాస్కీ భావనను అనుసరించి సర్దార్ స్వర్ణ్‌సింగ్ కమిటీ సూచన మేరకు 1976 లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమిక విధులను కూడా 51(A) అను అధికరణలో పొందుపరచినారు.

సంక్షేమ రాజ్య స్థాపనను అనుసరించే క్రమంలో శ్రేయోరాజ్య స్థాపనలో భాగంగా ఆదేశిక నియమాలను మన రాజ్యాంగంలోని నాల్గవ భాగంలో పొందుపరచినారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ విధాన రూపకల్పనలోను, పరిపాలనలోను ప్రాధాన్యతలను నిర్ణయించుకోవడంలోను మార్గదర్శకాలుగా తోడ్పడే ఆదేశిక నియమాలు మనదేశ సంక్షేమ స్వభావాన్ని తెలియజేస్తాయి. భారతదేశంలో గల సాంఘిక అసమానతలను దృష్టియందుంచుకొని ఆర్థిక సాంఘిక ప్రజాస్వామ్యాన్ని సాధించుట కోసం ఈ నియమాలు తోడ్పడుతాయని డా॥ అంబే

www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

భారత న్యాయ వ్యవస్థ నిర్మాణంను అనగా ఏకీకృత న్యాయవ్యవస్థను బ్రిటిష్ నుండి గ్రహించినప్పటికి మన న్యాయ వ్యవస్థ విధి విధానం అమెరికాను పోలి ఉన్నది. రాజ్యాంగ ఆధిక్యతను కాపాడుటకొరకు స్వతంత్ర ప్రతిపత్తిగల న్యాయ వ్యవస్థగా పనిచేయుటకు 50వ అధికరణ ద్వారా కార్యనిర్వాహక శాఖ నుండి న్యాయ శాఖను వేరుచేయుట జరిగింది. మనదేశం సమాఖ్య విధానం అనుసరిస్తున్నందున వివిధ యూనిట్ల వివాదాల పరిష్కారం కొరకు న్యాయ శాఖకు న్యాయసమీక్ష అధికారంను కల్పించుట జరిగింది. రాజ్యాంగంలో న్యాయసమీక్ష అనుపదంను చేర్చకపోయినప్పటికి గల 13 అధికరణాల చరిత్రలో సుప్రీంకోర్టు మరియు హైకోర్టులు అనేక కేసులలో ఈ న్యాయ సమీక్ష అధికారంను వినియోగించుకున్నాయి.

మన రాజ్యాంగం దృఢ అదృఢ లక్షణాల కలయికగా పేర్కొనవచ్చును. మారుతున్న దేశ కాలమాన పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించే బాధ్యతను భారత పార్లమెంటు నిర్వర్తిస్తుంది. సమాఖ్య విధానంను అనుసరించే మనదేశంలోని రాజ్యాంగంలోని కొన్ని అంశాలను పార్లమెంటు సాధారణ మెజారిటీతో సవరించగలిగినప్పటికి సమాఖ్య లక్షణాలను సవరించాలంటే పార్లమెంటు ప్రత్యేక మెజారిటీతో పాటు రాష్ట్రాల ఆమోదం కూడా పొందవలసి ఉన్నందున మన రాజ్యాంగంలో దృఢలక్షణాలు కూడా కలవు. మారుతున్న ఆర్థిక సామాజిక రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ప్రజా అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించుట ద్వారా మన రాజ్యాంగాన్ని ఒక సజీవ సాధనంగా వర్ణిస్తారు.

పైగా, ప్రజాస్వామిక భావాలను కలిగి ఉన్న మన రాజ్యాంగం స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన అనేక రాజ్యాంగ బద్ధమైన సంస్థలు అనగా ఎన్నికల కమీషన్, కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్, UPSC, స్వతంత్ర ప్రతిపత్తిగల న్యాయ వ్యవస్థ వంటి ప్రజాస్వామ్య స్తంభాలను కూడా ఏర్పరచుకున్నది. మనదేశంలోని ప్రత్యేక వర్గాలకు ప్రత్యేక అవకాశాలను కల్పించుటకు 16వ భాగము ఏర్పరచుకున్నది.

Downloaded at : www.ourstudycircle.in

"పాశ్చాత్య రాజ్యాంగాల ప్రభావంతో రూపొందించబడినది భారత రాజ్యాంగం" అను విమర్శలను ఎదుర్కొన్నప్పటికి గడిచిన ఆరు దశాబ్దాల రాజ్యాంగ అమలు తీరును పరిశీలించినపుడు మన రాజ్యాంగం అనేక ఆటు పోట్లను ఎదుర్కొన్నప్పటికి కాలపరీక్షకు నిలబడినదిగా రాజ్యాంగ నిపుణులు వర్ణిస్తారు. భారత రాజ్యాంగం యొక్క ప్రత్యేకత దాని అర్థాలలో కాకుండా ఆచరణీయత పైనా ఆధారపడటం సార్థకమైనదని విశ్లేషకులు భావిస్తారు. ఆధునిక ప్రజాస్వామ్య దేశాల రాజ్యాంగాలన్నింటిలో మన రాజ్యాంగం తలమానికమైనదిగా వర్ధిల్లుటకు ప్రధానకారణం అన్ని వర్గాల ప్రజల ప్రయోజనంను మన రాజ్యాంగంలో ఇమడ్చడమే.

www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

(6)

లౌకిక లక్షణాలు

→ "భారతదేశం 'లౌకికరాజ్యం/దేశం' — చర్చించుము. (or)
భారత రాజ్యాంగములోని లౌకిక స్వభావమును విశ్లేషించండి."

భారతదేశం లౌకికరాజ్యం. మనదేశంలో రాజ్యానికి అధికారమతమంటూ ఏదీ లేదు. మతస్వాతంత్ర్యాన్ని ప్రసాదించిన మన రాజ్యాంగ ప్రకారం ప్రతి పౌరుడు తమకు నచ్చిన మతాన్ని స్వీకరించి, ఆచరించి అభివృద్ధి పరుచుకునే స్వేచ్ఛను కల్పించుట జరిగింది. మతాలకు అతీతంగా వ్యవహరించే ప్రభుత్వాలు ఏ మతం పట్ల ప్రత్యేక ఆదరణను లేక మతం పట్ల వివక్షతను చూపవు. 'సర్వధర్మ సమభావ' అనే ప్రాచీన భారతీయ సాంప్రదాయాన్ని అనుసరించి మనదేశంలోని పరిస్థితులకి అనుగుణంగా భారత రాజ్యాంగాన్ని లౌకికరాజ్యంగా రూపొందించారు మన రాజ్యాంగ నిర్మాతలు. రాజ్యాంగంలో 'లౌకిక' అను పదంను 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ పీఠికలో పొందుపరచినారు. భారత దేశం మతప్రాతిపదికన విభజింపబడినప్పటికీ మనదేశం లౌకికవిధానం అనుసరించబడింది. గడచిన ఆరుదశాబ్దాల కాలంలో లౌకికవాదం అనేక సవాళ్ళను సమస్యలను ఎదుర్కొన్నప్పటికి మనదేశం లౌకిక విలువలతో కట్టుబడి ఉండుట గమనార్హం.

రాజ్యాంగ ప్రవేశికలోని లౌకిక అనేపదం భారతరాజ్యాంగ ఆశయాన్ని తెలియజేస్తుంది. భిన్నత్వానికి నిలయమైన మనదేశంలో ఏకత్వాన్ని సాధించుటకు సామాజిక న్యాయాన్ని పెంపొందించుటకు జాతీయ సమైక్యతా సమగ్రతలను పరిరక్షించుటకు లౌకిక సాంప్రదాయాలు ఆవశ్యకంగా తోడ్పడుతున్నాయి. ప్రాథమిక హక్కులలోని సమానత్వపు హక్కులో పొందుపరచ బడిన విషయాలు లౌకిక విధానాన్ని పటిష్ఠపరుచుటకు తోడ్పడును. చట్టం ముందు అందరూ సమానమేనని, చట్టం ఏమతం పట్ల వివక్షత చూపదని, చట్టం పౌరులందరికి సమానమైన అవకాశాలను కల్పిస్తుందని పేర్కొనుటతో పాటు అంటరానితనాన్ని నిషేధించుట ద్వారా మన రాజ్యాంగం లౌకిక సాంప్రదాయాలను అనుసరిస్తుందని పేర్కొనవచ్చు.

Downloaded at : www.ourstudycircle.in

25వ అధికరణము అనుసరించి కల్పించబడిన మత స్వాతంత్ర్యం మనదేశంలోని ప్రతివ్యక్తి తమకు నచ్చిన మతాన్ని స్వీకరించి ఆచరించి అభివృద్ధి పరచుకునే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కల్పించినది. సమాజంలోని క్రింది తరగతులకు చెందిన వ్యక్తులు పబ్లిక్ స్థలాలలోను మరియు హిందూ దేవాలయాలలో ప్రవేశం కొరకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను రూపొందించే అవకాశం 25(3) అధికరణ కల్పిస్తున్నది. మతాభివృద్ధికి అవసరమయిన ధర్మాదాయ సంస్థలను స్థాపించుకునే స్వేచ్ఛను అల్పసంఖ్యాల వారికి కల్పించబడింది. ప్రత్యేకమైన మత అభివృద్ధికై మతపరంగా ఏ వ్యక్తి నుండి బలవంతంగా పన్నులు వసూలు చేయు అధికారం లేదు. ప్రభుత్వ సంస్థలలో మత ప్రబోధం చేసి విద్యను బోధించుటతో పాటు ప్రభుత్వ సహాయం పొందు సంస్థలలో బలవంతంగా మతప్రబోధం చేయరాదనే అంశాన్ని 28వ అధికరణ ద్వారా తెలుపుతూ మన రాజ్యాంగం తన లౌకిక స్వభావాన్ని ప్రతిబింబిస్తుంది.

భారతదేశంలో ఏ ప్రాంతంలో నివసించేవారయినను తమ భాషను, లిపిని మరియు సంస్కృతిని అభివృద్ధి పరచుకొని సంరక్షించుకొనే స్వేచ్ఛను 29వ అధికరణ కల్పించగా, 30వ అధికరణ భాషలను సంస్కృతిని అభివృద్ధి పరచుకొనుటకు అవసరమయిన విద్యాసంస్థలను స్థాపించుకునే అవకాశం కల్పిస్తున్నది. మనదేశంలో భాషాపరమైన మరియు మతపరమైన మైనారిటీలు ఈ అధికరణ ఆధారం చేసుకొని విద్యాసంస్థలు స్థాపిస్తున్నారు. మైనారిటీ విద్యాసంస్థలకు ప్రభుత్వాలు సహాయక నిధులు అందించునప్పుడు ఎలాంటి వివక్షత చూపించని విధంగా రాజ్యాంగం ప్రతిబింబిస్తుంది.

భారతదేశం లౌకిక రాజ్యాంగంగా పనిచేయుటకు ప్రజలందరికి వర్తించు విధంగా కామన్ సివిల్ కోడ్‌ను (ఉమ్మడి పౌర నియమావళి)ని ఏర్పాటు చేయాలని రాజ్యాంగంలోని 44వ అధికరణ పేర్కొంటున్నది.

Downloaded at : www.ourstudycircle.in

రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత అధికారంలోకి వచ్చిన ఏ ప్రభుత్వాలు

కొంగా ఉమ్మడి పౌర నియమావళిని ఏర్పాటుచేయలేక పోయింది. నేటి వరకు భారత సుప్రీంకోర్టు ఏడు సార్లు కామన్ సివిల్ కోడ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించినప్పటికి అది ఆచరణకి నోచుకోలేదు. ఏవో శక్తుల ప్రోద్బలంతో మన దేశంలో అనేక సందర్భాలలో మతసంఘర్షణలు హింస, మత ఉద్రిక్తతలు, బొంబాయి హైదరాబాద్ లు బాంబు పేలుళ్ళ వంటి సంఘటనలు చోటుచేసుకున్నప్పుడు ఆచరణలలో అనేక సవాళ్లను విమర్శలను ప్రభుత్వాలు ఎదుర్కోవలసి వచ్చింది. మతపరమైన ఉగ్రవాదం మనదేశ లౌకికవాదానికి ప్రధాన సవాలుగా మారినది. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయమనంతో వీటిని ఎదుర్కొనుటకు ప్రయత్నిస్తున్నవి.

భారత న్యాయ వ్యవస్థ సెయింట్ జేవియర్స్ vs స్టేట్ ఆఫ్ గుజరాత్ ఆల్ సెయింట్స్ vs స్టేట్ ఆఫ్ ఎ.పి, T.M.A. పాయ్ vs స్టేట్ ఆఫ్ కర్ణాటక మధ్య జరిగిన వ్యాజ్యాలలో సుప్రీంకోర్టు మైనారిటీ హక్కుల పరిరక్షణకు తీర్పులు ఇచ్చింది కాక S.R. బొమ్మై vs యూనియన్ ఆఫ్ ఇండియా మధ్య జరిగిన వ్యాజ్యంలో సుప్రీంకోర్టు 1994 లో లౌకికతత్వం మన రాజ్యాంగ మౌలిక స్వరూపాలలో భాగమని పేర్కొన్నది. మధ్యప్రదేశ్, ఒరిస్సా వంటి రాష్ట్రాలు మతమార్పిడులను నిషేధిస్తూ చేసిన చట్టాలు రాజ్యాంగ విరుద్ధం కాదని స్టానిస్లాస్ vs మధ్యప్రదేశ్ మధ్య జరిగిన వ్యాజ్యంలో సుప్రీంకోర్టు 1977 లో తీర్పునిచ్చినది.

భారత రాజ్యాంగ లౌకిక చరిత్ర గడచిన ఆరు దశాబ్దాలలో అనేక ఆటు పోట్లను ఎదుర్కొన్నది. మన దేశంలో మతపరమైన సంఘర్షణలు అనేకం తలెత్తినప్పటికి భారత రాజకీయ వ్యవస్థ వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనుటే కాక లౌకిక భావనను మరింత పటిష్టపరచుటకూడా జరిగింది. భారత పార్లమెంటుపై దాడుల వంటి అంశము బాబ్రీ మసీదు విధ్వంసం వంటి అంశం మన లౌకిక వ్యవస్థపై అనుమానాలు రేకెత్తించినప్పటికి సంయమనంతో వాటిని అధిగమించుట జరిగింది.

Downloaded at : www.ourstudycircle.in

ఆధునిక రాజ్యాలన్నీ తమ స్వాభావాన్ని సంతరించుకొనుచున్నప్పటికీ
భారతదేశం ఒక బలమైన రాజ్యంగా రూపొందుచున్నది.

www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

(7) ## ప్రాథమిక హక్కులు

A. ప్రాథమిక హక్కులను విశ్లేషించండి.

B. సమానత్వపు హక్కు, స్వాతంత్ర్యపు హక్కు, మతస్వా... మొదలగు హక్కుల అమలు తీరు స్వభావమును వివరించండి. 13

C. ప్రాథమిక హక్కులపై గల పరిమితులు వివరించండి.

D. ప్రా.హ పరిరక్షణలో మరియు వాటిని విస్తరింపచేయుటలో న్యాయస్థానాల పాత్ర.

E. ప్రా.హ, ఆ.సూత్రాలకు మధ్యగల సంబంధం, తేడాలు?

F. ప్రా.హ, ప్రా.విధులు " " "

G. ప్రా.హ అమలులో ప్రభుత్వాల యొక్క చర్యలు విమర్శనా పూర్వకంగా విశ్లేషించండి.

భారత రాజ్యాంగానికి మూలస్తంభాలుగా వర్ణింపబడు ప్రాథమిక హక్కులు వ్యక్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు పెద్దపీట వేస్తూ వ్యక్తి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే ప్రాథమిక అంశాలు. వ్యక్తిలో నిబిడీకృతమైన అంతర్గత శక్తులను ఆధారం చేసుకొని అత్యున్నత స్థాయిలో ఎదుగుటకు కల్పింపబడిన రాజ్యాంగ అవకాశాలే ప్రాథమిక హక్కులు. భారత ప్రజాస్వామ్యానికి పునాది రాళ్ళు ప్రాథమిక హక్కులు అని 'నానిపాల్కీవాలా' పేర్కొన్నారు. లక్ష్యాలు ఆశయాల తీర్మానము ప్రతిపాదిస్తూ పండిట్ నెహ్రూ ప్రాథమిక హక్కులను రాజ్యాంగానికి అంతరాత్మవంటివిగా అభివర్ణించినారు. అమెరికన్ రాజ్యాంగంలోని 'బిల్ ఆఫ్ రైట్స్' చే ప్రభావితమైన మన రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగములోని 3వ భాగంలో 12 నుండి 35 వరకు గల అధికరణలలో ప్రాథమిక హక్కులను పొందుపరిచారు. 1978 లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుండి తొలగించుట ద్వారా ప్రస్తుతం 6 విధాల హక్కులు మాత్రమే కలవు. ప్రాథమిక హక్కులకు మన రాజ్యాంగం కల్పించిన ప్రత్యేకతను దృష్టియందుంచుకొని జస్టిస్ పతంజలి శాస్త్రి సాధారణ చట్టాల కంటే ప్రాథమిక హక్కులు ఉన్నతమైనవిగా పేర్కొనినారు.

Downloaded at : www.ourstudycircle.in

రాజ్యాంగంలోని పౌర హక్కుల నిర్వచనం బాధ్యత ఉన్నత న్యాయస్థానాలయిన సుప్రీంకోర్టు మరియు హైకోర్టులపై ఉంటుంది. 1980 మినర్వామిల్స్ కేసులో సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కులు రాజ్యాంగ మౌలిక స్వరూపంలో అంతర్భాగం అని పేర్కొన్నది.

రాజ్యాంగ ప్రవేశికలో పేర్కొన్న సమానత్వ లక్ష్యం లేదా ఆశయాన్ని దృష్టియందుంచుకొని బ్రిటన్‌లో అమెరికాలో ఉన్న 'సమన్యాయపాలన'ను ఆధారం చేసుకొని మన రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో 14-18 వరకు గల అధికరణలలో సమానత్వపు హక్కును పొందుపరిచారు. మన దేశంలోని సామాజిక వ్యవస్థను గమనించి, సామాజిక అసమానతలను రూపుమాపి సామాజిక న్యాయాన్ని అందించాలని ఉద్దేశ్యంతో సమానత్వపు హక్కును పొందుపరిచారు.

14వ అధికరణ ప్రకారం 'చట్టం ముందు అందరూ సమానులుగా' ని పరిగణిస్తే కుల, మత, వర్గ, వర్ణ, జాతి ప్రాతిపదికలతో ఏ వ్యక్తి పట్ల కూడా చట్టం వివక్షత చూపరాదని 15వ అధికరణ పేర్కొంటుంది. చట్టం ఎలాంటి వివక్షత లేకుండా అందరికీ సమానమైన అవకాశాలను కల్పించాలని 16వ అధికరణ వివరిస్తుండగా మన దేశంలో సామాజిక వ్యవస్థను చూపే/ప్రదర్శించే అంటరానితనం నిషేధించాలని 17వ అధికరణ వివరిస్తుంది. బిరుదులు, కీర్తి చిహ్నాల ద్వారా సమాజంలో అసమానతలను కొనసాగిస్తున్న వాటిని నిషేధించాలని 18వ అధికరణ పేర్కొంటుంది. భారత సాంప్రదాయ సమాజంలోని వెట్టిచాకిరి, కట్టుబానిసత్వం, మనుషుల అక్రమ రవాణా వంటి సాంఘిక దురాచారాలను రూపుమాపాలని 23వ అధికరణ పేర్కొంటుండగా, బాలకార్మిక వ్యవస్థను నిషేధించాలని 24వ అధికరణ ఆదేశిస్తుంది.

సమానత్వపు హక్కును పొందుటలో భాగంగా, గడచిన 6 దశాబ్దాల కాలంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక వ్యవస్థలను రూపుమాపుటకై /కోసం, ప్రత్యేకంగా సాంఘిక న్యాయం [illegible] సంక్షేమ పథకాలను అమలుపరిచాయి [illegible]

Downloaded at : www.ourstudycircle.in

మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా 15(4) అధికరణను రాజ్యాంగంలో చేరుస్తూ విద్యా సంస్థల్లో బలహీనవర్గాలయిన SC, ST లకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించారు. రాజ్యాంగంలోని 46వ అధికరణ అమలు కోసం 93వ రాజ్యాంగ సవరణ ద్వారా OBC లకు ఉన్నత విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ 15(5) అధికరణను రాజ్యాంగంలో చేర్చినారు. 16(4) అధికరణను రాజ్యాంగంలో చేర్పుట ద్వారా ఉద్యోగాలలో బలహీనవర్గాలకు రిజర్వేషన్లు కల్పించుటయే కాకుండా 77వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్లను కల్పిస్తూ 16(4)(A) అధికరణను రాజ్యాంగంలో చేర్చినారు. అదేవిధంగా రాజ్యాంగ నిర్మాతలు 'చట్టంచేత సమానరక్షణ' అనే భావనతో బలహీన వర్గాల సంక్షేమం కోసం 'రక్షిత చట్టాల' ను రూపొందించుట జరుగుతుంది.

అంటరాని తనమును నిషేధిస్తూ 1955లో రూపొందించిన చట్టం 1976లో రూపొందించబడిన 'వెట్టిచాకిరీ నిర్మూలన చట్టం', కనీస వేతనాల చట్టం 1986లో రూపొందించబడిన బాలకార్మిక నిషేధచట్టం మొదలయినవన్నీ మన దేశంలో సామాజిక న్యాయాన్ని సాధించుటకు ఉద్దేశించబడినవి గానే పేర్కొనవచ్చు. 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా మన రాజ్యాంగంలో 243(D) అధికరణ పంచాయతీరాజ్ సంస్థల్లోను, 243(T) అధికరణ పట్టణ మరియు నగరపాలక సంస్థల్లోను ప్రత్యేక స్థానాలను రిజర్వుచేసే అవకాశం కల్పించారు. 16వ భాగంలో ప్రత్యేక వర్గాలకు కల్పించబడిన ప్రత్యేక అవకాశాలు అభివృద్ధికి నోచుకోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఉద్దేశించబడిన ప్రయోజనాలుగానే పరిగణించాలి.

భారత సుప్రీంకోర్టు చంపకం దొరైరాజన్ కేసులో రిజర్వేషన్లు పౌరులందరి హక్కులకు వ్యతిరేకం అని పేర్కొన్నప్పటికీ తదనంతర కాలంలో అనేక కేసులలో రిజర్వేషన్లు రాజ్యాంగ బద్ధమేనని పేర్కొంది. సామాజిక న్యాయమును "సాధించుటలో భాగంగా ప్రభుత్వాలు తీసుకున్న చర్యలను 1992లో మండల్ కేసులోను 2008లో 93వ రాజ్యాంగ సవరణ విషయంలోను సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పుల నిచ్చినది. విశాలమైన భారతదేశంలో సమానత్వమును సాధించుటకు ప్రభుత్వాలు రాజ్యాంగ పరమైన, చట్టపరమైన అవకాశాలతో కాకుండా అనేక సంక్షేమ పథకాల ద్వారా ఆయా వర్గాల

Downloaded at : www.ourstudycircle.in

శ్రేయస్సుకై కృషి చేస్తున్నది. భారతదేశంలో సాంఘిక సమానత్వాన్ని సాధించాలంటే మనం ఎంతో కష్టపడి సాధించుకున్న రాజకీయ స్వేచ్ఛ వ్యర్థం అవుతుంది అని డా॥ బి.ఆర్. అంబేద్కర్ హెచ్చరిక చేశారు. ఆ దృక్పథంలో ఉంచుకొని మన ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి.

స్వాతంత్ర్యపు హక్కు – వివరణ – పరిమితులు – న్యాయస్థానాల పాత్ర ...

వ్యక్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యపు హక్కును జస్టిస్ సిక్రి మన రాజ్యాంగానికి ఆత్మవంటిదిగా వర్ణించినారు. ప్రతి వ్యక్తి సంపూర్ణమయిన అభివృద్ధిని సాధించుటకు కల్పించబడ్డ మౌలికమైనదే స్వేచ్ఛ. పౌరులు సర్వతోముఖాభివృద్ధిని సాధించాలనే ఉద్దేశ్యంతో ప్రాథమిక హక్కులలో 19 నుండి 25 వరకు గల అధికరణలయందు స్వాతంత్ర్యపు హక్కును పొందుపరచటం జరిగింది. వ్యక్తి నైతికంగా, సమున్నతంగా, స్వేచ్ఛాయుతంగా జీవించుటకు ఉద్దేశించబడిన ఈ హక్కు ప్రజాస్వామ్య జీవనానికి ప్రాణాధారంగా పనిచేస్తుంది.

19వ అధికరణ ద్వారా పౌరులకి మన రాజ్యాంగం 6 రకాలయిన స్వాతంత్ర్యాలను ప్రసాదిస్తుంది. వాక్ స్వాతంత్ర్యము, భావప్రకటనా స్వాతంత్ర్యంతో పాటు ఎలాంటి ఆయుధాలు ధరించకుండా శాంతియుతంగా సభలు నిర్వహించటం జరుపుకొనుటకు వ్యక్తియొక్క ఆర్థిక, సామాజిక రాజకీయ అభివృద్ధికి తోడ్పడు సంఘాలు, సంస్థలను స్థాపించుకొను అవకాశం కల్పించబడింది. ప్రతి పౌరుడు మన దేశంలో ఏ ప్రాంతంలో నైనను సంచరించే స్వాతంత్ర్యం తనకు నచ్చిన ప్రదేశంలో స్థిరనివాసం ఏర్పరచుకొని జీవన వృత్తిని పొందటం కోసం తనకు నచ్చిన వృత్తిని అనుసరించు స్వేచ్ఛను కూడా రాజ్యాంగం కల్పించింది.

20వ అధికరణ ద్వారా అక్రమ శిక్షల నుండి వ్యక్తులను రక్షించుటకు కావలసిన స్వాతంత్ర్యం కల్పిస్తూ 21వ అధికరణ ద్వారా చట్టంచే నిర్ధారింపబడిన పద్ధతిలో తప్ప మరేవిధంగాను ఏ వ్యక్తి యొక్క స్వేచ్ఛల ప్రాణానికి హాని తలపెట్టరాదు. అను విషయాన్ని మన రాజ్యాంగంలో చెప్పినారు. వ్యక్తులను అక్రమంగా నిర్బంధించరాదని

Note: స్వా.హ వివరిస్తూ వ్యక్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యముల పై ఎవరైనా ప్రత్యేకంగా దీనిపై గల పరిమితులు తెల్పుము. {దీనికి Introduction + ఈ point లతో Question Answer arrange చేసుకోండి}.

Downloaded at : www.ourstudycircle.in

నిర్బంధింప బడిన వ్యక్తులకు ఆశించిన న్యాయవాది నియోగించుకుని 24 గం॥ లోగా సమీపంలోని న్యాయస్థానం ముందు హాజరు పరచాలని న్యాయసంరక్షణలు కూడా కల్పించుట జరిగింది. రాజ్యాంగంలో పొందుపరచబడిన ఈ పౌరహక్కులు మాత్రం నిరపేక్షమైనవి కావు. అనగా హక్కులపై పరిమితులు విధించు అధికారం ప్రభుత్వాలకు కలదు.

వ్యక్తి ప్రయోజనాలకు మరియు సామాజిక సంక్షేమ ప్రయోజనాలకు మధ్య ఘర్షణ ఏర్పడిన సమయంలో/సందర్భంలో ప్రభుత్వాలు వ్యక్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలపై పరిమితులు విధిస్తాయి. 1951 లో మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా 19(2) అధికరణను చేర్చుతూ వ్యక్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను పరిమితం చేయుట జరిగింది. మొదటి రాజ్యాంగ సవరణ, 4వ రాజ్యాంగ సవరణ, 24వ సవరణ మరియు 42వ సవరణల ద్వారా పౌరహక్కులపై ప్రభుత్వాలు పరిమితులు విధించాయి. జాతీయ అత్యవసర పరిస్థితికాలంలో పౌరహక్కులను సస్పెండ్ చేసే అధికారం భారత రాష్ట్రపతికి 359వ అధికరణ కల్పిస్తోంది. 1950–2004 వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు అనేక PD చట్టాలను ప్రవేశపెట్టి వ్యక్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలపై పరిమితులు విధించడం జరిగింది. PD చట్టం, MISA, NASA, ESMA, TADA, POTA, UAPA మరియు COCA చట్టాలు మానవహక్కుల వ్యక్తుల హక్కులపై పరిమితులు విధించుటే కాకుండా వాటి అమలులో కూడా అనేక అవకతవకలు గుర్తించబడినవి.

only పరిమితులు? / I పరిమితి 19(2) / II - సవరణలు / III - 359 / IV - P.D Act / 2 పరి ... conclude చెయ్యి

M.C. చాగ్లా భారత రాజ్యాంగం ఒక చేత్తో పౌరహక్కులను ప్రసాదించి మరొకపై పరిమితులు విధించుట ద్వారా మరొక చేత్తో తీసుకున్నది అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగంలో పొందుపరచబడిన అత్యవసర పరిస్థితులు, పౌరహక్కుల రద్దు వంటి అంశాలు నియంతృత్వ స్థాపనకు తోడ్పడు ప్రమాదం కలదని ప్రొఫెసర్ K.T. షా పేర్కొన్నారు. దేశ సమైక్యతా సమగ్రతలు, సార్వభౌమత్వం శాంతి భద్రతలను పరిరక్షించుటకు నేపథ్యంలో ప్రభుత్వాలు

Downloaded at : www.ourstudycircle.in

హేతుబద్ధమైన పరిమితులు విధించుట జరిగింది. ప్రభుత్వాలు విధించిన పరిమితులకి గల హేతుబద్ధతను సమీక్షించు సామర్థ్యం గల భారత సుప్రీంకోర్టు PD చట్టాన్ని సమర్థించినప్పటికీ 1995 లో TADA చట్టం యొక్క అమలు తీరును వ్యతిరేకించినది. దీనితో ఆ చట్టం అమలును నిలిపి వేసినారు.

భారత రాజ్యాంగ నిర్మాత అయిన B.R. అంబేద్కర్ వ్యక్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు కంటే కూడా మనదేశ సార్వభౌమాధికారము ముఖ్యమైనదిగా పరిగణించారు. సామాజిక భద్రతను మరియు సమగ్రతను, శాంతిభద్రతలను పరిరక్షించుటతో పాటు దేశ భద్రతను సమర్థంగా పరిరక్షించిన ఉగ్రవాదంను నిర్మూలించుటకు ప్రభుత్వాలు అనేక చట్టాలను ప్రవేశ పెట్టినది. భారత దేశంలో ప్రాథమిక హక్కులపై విధించబడిన పరిమితులు కంటే కూడా ఆ పరిమితుల అమలు తీరు అనేక విమర్శలకు గురి అవుతున్నది. వ్యక్తి స్వేచ్ఛపై పరిమితులు విధించి అవి అన్యాయాలకి దారితీయవచ్చును. పరిమితులు మితిమీరినచో అవి నియంతృత్వానికి దారితీయు ప్రమాదం ఉన్నది. అందువలన వ్యక్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను సమాజ శాంతి ప్రయోజనాలతో సమతుల్యం చేయవలసిన ఆవశ్యకత ఎంతయినా ఉన్నది.

ప్రాథమిక హక్కుల సంరక్షణలో మరియు అమలులో న్యాయస్థానాల పాత్ర-

భారతదేశంలో ఉన్నత న్యాయస్థానాలయిన సుప్రీం కోర్టు మరియు హైకోర్టులు ప్రాథమిక హక్కుల సంరక్షకులుగా వ్యవహరిస్తాయి. ఒక దేశం యొక్క పాలనా సామర్థ్యం అది ప్రజలకు ప్రసాదించే హక్కులలో చూడవచ్చును. ఒక దేశం యొక్క నాగరికత మరియు శిష్టత్వాన్ని ఆదేశ న్యాయవ్యవస్థ పనితీరులో చూడవచ్చునని లాస్కీ పేర్కొన్నారు. మన రాజ్యాంగంలో పొందుపరచిన ప్రాథమిక హక్కులు నిరపేక్షాలు కావు. అదేగా, సందర్భాను సారం ప్రభుత్వాలు హక్కులపై పరిమితులు విధిస్తాయి. హక్కులను సంరక్షించుటలో న్యాయస్థానాలు పరిమితుల యొక్క హేతుబద్ధతను పరిశీలిస్తూ రాజ్యాంగ

Downloaded at : www.ourstudycircle.in

సంరక్షకులుగా వ్యవహరించు సుప్రీంకోర్టు నిజమైనదయిన ప్రాథమిక హక్కులగా లార్డ్ డ్రైస్ వర్ణించినారు. ప్రాథమిక హక్కులు వ్యక్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు 16 పెట్టని కోటగాను పౌరుల వ్యక్తిత్వ అభివృద్ధికి సాధనాలుగాను ప్రధాన వనరులుగా భావింపబడుతాయి. భారత ప్రజల ప్రజాస్వామిక జీవనానికి పునాదిగా ప్రాథమిక హక్కులను వర్ణింపవచ్చును. నియంతృత్వ చట్టాల నుండి మరియు ప్రభుత్వాల యొక్క ప్రజాస్వామ్యేతర చర్యల నుండి పౌరుల హక్కులను సంరక్షించు బాధ్యతను న్యాయస్థానాలు నిర్వర్తిస్తున్నాయి.

రాజ్యాంగం లోని 13వ అధికరణ మనదేశంలోని చట్టసభలు ప్రాథమిక హక్కులకు విరుద్ధమైన శాసనాలను రూపొందించినపుడు అవి చెల్లనివిగా ప్రకటించే అధికారం న్యాయవ్యవస్థకు కల్పించినది. 32వ అధికరణ ద్వారా సుప్రీంకోర్టు, 226 వ అధికరణ ద్వారా హైకోర్టులు ప్రాథమిక హక్కుల రక్షణకోసం మరియు ప్రాథమిక హక్కుల అమలుకోసం అవసరమయిన రిట్లను జారీచేయు అధికారమును కలిగి ఉన్నాయి. 1950లో భారత సుప్రీంకోర్టు A.K గోపాలన్ Vs మద్రాసు రాష్ట్రానికి జరిగిన వ్యాజ్యంలో P.D చట్టాన్ని, అమలును సమర్థిస్తూనే ఈ చట్టం ద్వారా అరెస్టు కాబడిన వ్యక్తులు న్యాయస్థానాలను సంప్రదించరాదు అనే నిబంధన చెల్లదని పేర్కొన్నది.

1967 లో గోలక్‌నాథ్ కేసులో సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కులను సవరించు అధికారం పార్లమెంటుకు లేదని ప్రాథమిక హక్కులను సవరించాలంటే మరొక రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటుచేయాలని పేర్కొనటంతో పాటు వ్యక్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు భంగం కల్గించరాదని అంటూ పేర్కొన్నది. ప్రా.హ కేసుగా పరిగణింపబడే కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు 1973లో ప్రా.హ.లను సవరించు అధికారం పార్లమెంటుకు కలదని పేర్కొంటూనే రాజ్యాంగ మౌలిక స్వరూపానికి భంగం కలిగే విధంగా రాజ్యాంగ సవరణ చేయరాదని పేర్కొన్నది. 1980లో భారత సుప్రీంకోర్టు మినర్వామిల్స్ కేసులో ప్రాథమిక హక్కులు రాజ్యాంగ మౌలిక స్వరూపంలో అంతర్భాగమన్నది పేర్కొంటూ హక్కులకు గొడుగుగా

Downloaded at : www.ourstudycircle.in

ఇష్టంగా రాజ్యాంగ సవరణలు చేయరాదని పేర్కొన్నది. ~~1978 శ్రీమతి మేనకా~~ గాంధి

1978 శ్రీమతి మేనకాగాంధి కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రా.హ. విస్తరణకు తోడ్పడినదిగా పేర్కొనవచ్చు. ఖచ్చితంగా మన రాజ్యాంగం లో పొందుపరచిన హక్కులు విడివిడిగా ఉన్నప్పటికీ వాటిలో అంతర్గతంగా 21 హక్కులు గలవని పేర్కొన్నది. అమెరికాలో అమలులో ఉన్న Due process of law / శాసన ప్రక్రియ అనే సూత్రంను వర్తింపచేస్తే ప్రా.హ. అమలులో సహజ న్యాయ సూత్రాలను వర్తింపచేయాలని అర్థాలు, తగినంత జీవన ఉపాధి, విదేశాలకు వెళ్ళే స్వాతంత్ర్యం పొందే హక్కు మొదలగు ఉన్నాయని కొన్ని తీర్పులిచ్చినది. మోహిని జైన్ Vs స్టేట్ ఆఫ్ కర్ణాటక మధ్య జరిగిన వ్యాజ్యంలోను ఉన్నికృష్ణన్ Vs స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మధ్య జరిగిన వ్యాజ్యంలోను ప్రాథమిక విద్యను ప్రా.హక్కుగా గుర్తించాలని తీర్పు ఇవ్వడంతో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా 2002 లో 21(A) అధికరణ ద్వారా ప్రాథమిక విద్యను ప్రా.హ.ల లో చేర్చినారు.

మన దేశంలో ఉన్న ఉన్నత న్యాయస్థానాలు ఇటీవల కాలంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యాల ద్వారా సామాజిక, సంక్షేమ వ్యాజ్యాలను విచారించటం ద్వారా సామాజిక ప్రయోజనాలు మరియు సమిష్టి ప్రయోజనాలు ఇంకా ఉన్న ప్రా.హ. సంరక్షణ కోసం న్యాయమూర్తి సామాన్య ప్రజలు అందుబాటులోకి తీసుకురావడం అనగా న్యాయస్థానాల క్రియాశీల పాత్రను పోషించడం మేధావులు మరియు విమర్శకులు న్యాయవ్యవస్థ యొక్క పాత్రను ప్రశంసించుటకు కారణం అయినది. ఉదా: వైద మహిళ బంధుల విముక్తియందును రంగరాజన్ Vs తమిళనాడు మధ్య జరిగిన వ్యాజ్యంలో సమ్మెలు హక్కుగా కాదంటూ ప్రదర్శనలు మరియు ర్యాలీలను ఇలాగా చట్టవిరుద్ధమని పేర్కొన్న సందర్భాలలో న్యాయవ్యవస్థ కొన్ని విమర్శలను ఎదుర్కొన్నప్పటికీ ప్రా.హ.ల సంరక్షణలో న్యాయ వ్యవస్థ [illegible] అందరి మన్ననలు పొందడం

Downloaded at : www.ourstudycircle.in

కూడా గమనించదగ్గ అంశం.

ప్రజాస్వామ్య సంరక్షణలో ముఖ్య పాత్రను పోషించాల్సిన న్యాయ వ్యవస్థ వివాదాస్పదమయిన TADA చట్టం యొక్క నిలుపుదలకు కారణం అయినది. వ్యక్తుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు గ్యారంటీ ఇస్తూ ప్రజాస్వామ్యానికి హక్కుల అమలుకు ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాలను దాఖలు చేస్తూ, రాజ్యాంగ విరుద్ధమైన, హక్కులకు విరుద్ధమైన చట్టాలను, ప్రభుత్వాల పరిపాలన చర్యలను నిరోధించుటతో పాటు హక్కుల రక్షణకు తోడ్పడుతున్నది న్యాయస్థానాలు నిర్ణయాలలో రాజ్యాంగ ఆధిక్యతను కాపాడి హక్కుల సంరక్షకులుగా వ్యవహరించు న్యాయవ్యవస్థ సామాజిక మార్పులలో కూడా కీలకమయిన పాత్రను పోషించాల్సి ఉన్నదని జస్టిస్. సిక్రి పేర్కొన్న అంశం గమనించదగినది.

Downloaded at : www.ourstudycircle.in

8)

⇒ నిర్దేశక నియమాల అమలును విమర్శనాత్మకంగా పరిశీలించండి.

Note : 10 వ ప్రశ్నలోని Introduction ను అనుగుణంగా మలచుకోవాలి.

శ్రేయోరాజ్య స్థాపనలో నిమగ్నమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వాల కోసం, ప్రజా శ్రేయస్సును పెంపొందించుట కోసం, విధాన రూపకల్పనలో నిర్దేశక నియమాలు ప్రాధాన్యతను కలిగి ఉంటాయని డా॥ అంబేద్కర్ పేర్కొన్నారు. నిర్దేశక నియమాల అమలుకై ప్రభుత్వాలు అనేక చట్టాలను మరియు చట్టాలను రూపొందించాయి. ఆదేశిక సూత్రాలలోని అనేక అంశాలు ప్రభుత్వాలు అమలు పరచినప్పటికి ఆచరణలో అనేక సమస్యలు సిద్ధాంతాలతో పాటు కార్య క్షేత్రాలను ఇంకా ఎదుర్కొన్నాయి. భారతీయ సామాజిక వ్యవస్థలోని వైవిధ్యాలు, ఆర్థిక వనరుల కొరత, ప్రభుత్వాల చిత్తశుద్ధి లోపం వంటి కారణాలతో వీటి అమలులో సమస్యలను ఇంకా ఎదుర్కోవడం జరిగింది. భారతరాజ్యాంగ నిపుణులు DD బసు నిర్దేశక నియమాల అమలు ప్రభుత్వాల చిత్తశుద్ధిపైనే ఆధారపడి ఉంటుందని పేర్కొనడం గమనార్హం. నిర్దేశక నియమాలకు రాజ్యాంగ/న్యాయ సంరక్షణ కల్పించకపోవడం వలన అవి అంతగా పట్టించుకోబడలేదని కాదని K.సంతానం విమర్శనాత్మకంగా వ్యాఖ్యానించారు.

నిర్దేశక నియమాల అమలుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భూసంస్కరణల చట్టాలు అమలు పరచటంతో పాటు బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు వంటి చట్టాలు చేసినప్పటికి - రాజ్యాంగ ప్రవేశికలో పేర్కొన్న సామ్యవాద తరహా సమాజ స్థాపన లక్ష్యంగా ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించడంతో పాటు పేదలు ధనికుల మధ్య ఆదాయ వ్యత్యాసాలు పెరగకుండా సంపద్యతపై ఆదాయపన్నులు విధించుటతో పాటు గుత్తాధిపత్యాలను నిరోధించుటకు MRTP చట్టాలను రూపొందించారు. 38వ అధికరణలో పేర్కొన్న రాజకీయ ఆర్థిక సామాజిక న్యాయాన్ని అందించాలను లక్ష్యం స్వేచ్ఛ లేక పాలకుల వలన అమలుకాకపోవడం ఇంకా సాధ్యం కాలేదు. నేటికి

Downloaded at : www.ourstudycircle.in

భారతదేశంలో సామాజిక మరియు ఆర్థిక అసమానతలు అలాగే కొనసాగుతున్నాయి. మాజీ రాష్ట్రపతి డా|| అబ్దుల్ కలాం ను అనుసరించి మనదేశంలో రెండు భారతాలు కలవని అభివృద్ధి ఫలాలు పొందే పట్టణ భారతం మరియు ఎలాంటి అభివృద్ధికి నోచుకోని గ్రామీణ భారతాలు వరుసగా కలవని పేర్కొనడం గమనించదగ్గ అంశం. 18

పంచాయితీ రాజ్ వ్యవస్థ ద్వారా స్థానిక స్వపరిపాలన సాధ్యం అని విశ్వసించారు చేయడంలో భాగంగా 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా వాటికి రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించడం 46వ నిబంధనను అనుసరించి బలహీన వర్గాలు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించుటలో మనం సఫలం అయినామని పేర్కొనవచ్చు. 41వ అధికరణం అనుసరించి ఆశించిన స్థాయిన ఉపాధి కల్పించుటలో అనగా మహిళలకు కల్పించుటలో జీవన స్థాయిని కల్పించుటలో వైఫల్యం చెందినాము భారతదేశంలోని పేదరికం, నిరుద్యోగ సమస్యలు స్పష్టం చేస్తున్నాయి. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తమవద్దనుంచే ఆర్థిక స్వతంత్రత అనుసరించి రాష్ట్రాలు నిధులు అడుగుతున్నాయి. అందువల్లే prof. K.T. Sha వంటి నిపుణులు కేంద్రాలు తమవద్ద ఉంచు [illegible] అనుసరించి కల్పించే సమాఖ్య వంటిదిగా వర్ణించారు.

45వ అధికరణం అనుసరించి 6–14 సం|| లోపు వయస్సుగల బాలబాలికలందరికీ నిర్బంధ ఉచిత విద్యను అందించటములో ~~స్వాతంత్ర్య~~ స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సం||లు గడిచినప్పటికీ ప్రపంచ నిరక్షరాస్యులలో 40% పైగా నిరక్షరాస్యులు భారతదేశంలో ఉండడం సిగ్గుచేటైన అంశం. స్వయం ప్రతిపత్తి సంస్థల స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించటం జరిగింది. భారతదేశ అత్యున్నత న్యాయస్థానాలను అనుసరించి ప్రపంచంలోనే పెద్దదైన లిఖిత రాజ్యాంగం కల్గినది మన దేశంగా [illegible] నిర్వహించబడుతున్నాయి. భారత ప్రజలందరికీ సమాన [illegible] వర్తింపజేయడం [illegible] [illegible] పేర్కొనవచ్చు [illegible] Vs [illegible] [illegible] [illegible]

Downloaded at : www.ourstudycircle.in

వ్యవస్థలో నేటి కొంతవరకు సమ్మిళితమైన కమ్యూనిటీలకు అయితే పోవాలని సూచించారు. ప్రత్యేక సామాజిక పరిస్థితుల వలన ప్రజలందరూ ఈ ఆర్థికాభివృద్ధిలో బల్లిష్టమైన ప్రతిపాదన తెలిపారు.

భారతీయ సమాజంలో సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేయాలని పేర్కొన్న స్వతంత్ర సాధించిన ప్రత్యేక నిబంధనలు కల్పించాలనుకున్నారు, సామాజిక సమాన న్యాయం అందించాలనుకున్నారు. సమర్థవంతంగా సమస్యలను పరిష్కరించాలని ప్రత్యేక దృష్టి చెందినారు. మానవ వనరులు అధికంగా గల మన దేశంలో ఆ ప్రాంతాల ఆర్థిక పరిస్థితుల అభివృద్ధి చేయాలనుకున్నారు. వెనుకబడిన వర్గాలు పేదరికం వంటి అంశాలపై ఎంతో ప్రత్యేక దృష్టి చెందినారు. పౌర సమాజాన్ని అందువల్లనే డా॥ బి.ఆర్. అంబేద్కర్ నిర్దేశిత నియమాలను రూపొందించారు. రాజ్యాంగ పరంగా ప్రత్యేక రిజర్వేషన్లు మరియు ఉద్యోగాలు మరియు ప్రభుత్వాల పథకాల ద్వారా అభివృద్ధి చెందారు.

నిర్దేశిత నియమాలు న్యాయ సంరక్షణ కల్పించినంత కాలం ప్రజలందరికీ అవసరమైన అందరికీ వస్తువులు గాని ఆహార ధాన్యాలు గాని అందించాలని డా. బి.ఆర్. అంబేద్కర్ పేర్కొన్నారు. నిర్దేశిత నియమాలు అమలుకు ప్రభుత్వాలు ఆయా వర్గాల సమస్యలకు ప్రాధాన్యం ఇచ్చి శాశ్వత పరిష్కారాలను చూపాలని సూచించారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపుల ద్వారా రాజ్యాంగ నిబంధనల ద్వారా ఉద్యోగాలు అవకాశాలతో పాటు తగిన ఆర్థిక వనరులను సమకూర్చవలసి ఉంటుంది. ఈ విధానాల అమలుకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరం. నిర్దేశిత నియమాలను ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అమలు చేసినప్పుడే అతి కొద్ది కాలంలోనే భారతదేశం అభివృద్ధి సాధ్యం అవుతుంది.

Downloaded at : www.ourstudycircle.in

(9) ⇒ ప్రాథమిక హక్కులు మరియు ఆదేశ సూత్రాలు మధ్యగల సంబంధము మరియు రెండింటి మధ్యగల తేడాలు వివరించండి.

19

వ్యక్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను పెంపొందిస్తు ప్రజాస్వామ్య సామాజిక జీవనానికి అవసరమయిన పరిరక్షణగా ప్రా.హ.లను రాజ్యాంగంలోని 3వ భాగంలో పొందుపరిచారు. సాంఘిక సంక్షేమాన్ని పెంపొందించి ఆర్థిక సామాజిక ప్రజాస్వామ్యాన్ని సాధిస్తు సంక్షేమరాజ్య స్థాపన ధ్యేయంగా రాజ్యాంగబద్ధ ఆదేశిక సూత్రాలను మన రాజ్యాంగంలోని IVవ భాగంలో పొందుపరచారు. భారత ప్రజాస్వామ్యానికి మరియు మన రాజ్యాంగానికి ఈ రెండు ముఖ్యమైన పరిరక్షణలు. వ్యక్తి పరిరక్షణపై రాజకీయ ప్రజాస్వామ్యం కోసం స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను పెంపొందించటానికి ప్రా.హ నిర్దేశించబడగా, సమాజ వర్గాల సంక్షేమ ప్రయోజనం కొరకు ఉద్దేశించబడినవి నిర్దేశిక సూత్రాలు. సమిష్టి పరిరక్షణపై ప్రాథమిక హక్కుల ప్రాముఖ్యత ఉంటుంది. కల్పిస్తుండగా నిర్దేశిక సూత్రాలు అమలు చూడవలసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వర్తించాలి.

రాజ్యాంగ ప్రవేశికలో పేర్కొన్న స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు మరియు సమాన ప్రాధాన్యం గల అవిభాజ్య భాగాలే ప్రా.హ మరియు ఆదేశిక సూత్రాలు ఈ రెండింటికి మధ్య అవినాభావ సంబంధంతో పాటు కొన్ని ప్రాథమిక పైన వైరుధ్యాలు కూడా కలవు. గతంలో ఈ రెండింటి మధ్య గల వైరుధ్యం పెరిగింది మరియు సుప్రీం కోర్టుల మధ్య వివాదంగా మారిందని పేర్కొనవచ్చు.

19వ అధికరణలో పేర్కొన్న వ్యక్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను పొందు సందర్భంలో పేదలు మరియు వర్గాల ఆర్థిక స్తోమతను కలిగిలేని వర్గాలకు 39(A) అధికరణ ద్వారా కల్పించబడిన ఉచిత న్యాయ సేవా సహాయాలను (freelegalaid) అందించుట ప్రా.హ సంరక్షణ మరియు పరిరక్షణ.

~~[illegible]~~

ఆదేశ సూత్రాలు తోడ్పడును. 21వ అధికరణద్వారా కల్పించబడిన జీవించే హక్కు

Downloaded at : www.ourstudycircle.in

నిర్దిష్ట సౌకర్యాలంటే ఆ.సూ.ల లోని 41 వ అధికరణం ద్వారా కల్పించబడిన తగినంత జీవన ఉపాధి మరియు నిరుద్యోగ భృతి కల్పించుట ప్రత్యేక అంశం. 46 వ అధికరణము అనుసరించి సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు విద్యా ఉద్యోగాలలో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించు అంశం ప్రా.హ ల లోని 15(4), 16(4) అనే అధికరణాల ద్వారా రాజ్యాంగబద్ధత లభించుటకు కారణం అయినవి. పేదలకు భూములను పంచి ఆర్థిక అసమానతలను రూపుమాపి సమానత్వాన్ని సాధించాలని పేర్కొన్న 39వ అధికరణ అమలుకై ఆస్తుల జాతీయకరణను 31(A), 31(B), 31(C) అధికరణాల ద్వారా కల్పించబడిన చట్ట సంరక్షణ ఎంతో తోడ్పడింది. 45 వ అధికరణము అనుసరించి 6–14 సం॥ లోపు బాలబాలికలకు నిర్బంధ ఉచిత విద్యను అందించే అంశం ఇటీవల 21(A) అధికరణం ద్వారా ప్రా.హక్కుగా ప్రా.హగా గుర్తించుట లక్ష్యసాధనలో ఈ రెండింటి మధ్య సమన్వయానికి తోడ్పడినది.

ప్రా.హా లకు ఆ.సూ మధ్య అవినాభావ సంబంధం ఉన్నప్పటికీ వాటికి అనేక తేడాలు గలవు. ప్రా.హా న్యాయసంరక్షణను కలిగి ఉండుట వలన ఏ వ్యక్తి అయినను తన హక్కుల సంరక్షణార్థం న్యాయస్థానాలను సంప్రదించవచ్చు, హక్కుల అమలుకై న్యాయస్థానాలు కూడా రిట్లను జారీచేయు అవకాశం ఉంది. కాని 37వ అధికరణ ప్రకారం న్యాయసంరక్షణ ఆ.సూ.లకు లేదు. ప్రా.హా ప్రధానంగా వ్యతిరేక స్వభావము కలిగియున్నవి కాని నిర్దేశక నియమాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పనులు చేయవలెనో తెలుపుచూ సకారాత్మక స్వభావంను కలిగి ఉన్నవి. ప్రా.హలు శాశ్వత ప్రాతిపదికపై రాజ్యాంగంలో పొందుపరచబడుట వలన వీటి అమలుకై ప్రత్యేకమైన చట్టాలు రూపొందించాల్సిన అవసరం లేదు, కాని నిర్దేశక నియమాలు అమలు పరచాలంటే తప్పనిసరిగా ప్రత్యేక చట్టాలను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రూపొందించాల్సి ఉంటుంది.

Downloaded at : www.ourstudycircle.in

జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో మాత్రమే ప్రా.హ.లు రద్దవుతాయి / సస్పెండ్ చేస్తారు. కానీ ఆదేశిక సూత్రాలు ఎల్లప్పుడూ సస్పెండ్ అవస్థలోనే ఉంటాయి. అసలు వాటి అమలు ఆయా ప్రభుత్వాల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంటుంది. అందువలననే ప్రముఖ రాజనీతి శాస్త్రవేత్త M.R.Srinivasan "ఆదేశిక సూత్రాలు అనేవి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటాయి" అని ఎద్దేవా/వ్యంగ్యంగా పేర్కొన్నారు. వ్యక్తి వికాసంపై ప్రా.హ.లు ప్రాధాన్యమివ్వగా సామాజిక సంక్షేమ ప్రయోజనం కోసం ఆ.సూ.లు ప్రాధాన్యమిచ్చాయి.

1950 లో భా. రాజ్యాంగం అమలులోకి వచ్చింది మొదలు ఇప్పటివరకు 93వ రాజ్యాంగ సవరణ వరకు ప్రా.హ., ఆ.సూ. మధ్య అనేక వివాదాలు ఎదురైనవి. ముఖ్యంగా గోలక్‌నాథ్ కేసు, కేశవానంద భారతి కేసు మొ|| వాటి ద్వారా సుప్రీంకోర్టు ఆ.సూ. అమలు కోసం ప్రభుత్వాలు చేపట్టిన చట్టాలను రాజ్యాంగ వ్యతిరేకమైనవిగా ప్రకటించింది. కానీ పార్లమెంటు 1, 4, 17, 24, 25 మొ|| రాజ్యాంగ సవరణల ద్వారా ఉన్నత న్యాయస్థానం తీర్పులను అధిగమించడం/ అతిక్రమించడం జరిగింది. 1980 లో మినర్వా మిల్స్ కేసులో సుప్రీంకోర్టు ప్రా.హ., ఆదేశిక సూత్రాలు పరస్పర పూరకమైనవి అనగా భారత ప్రజాస్వామ్యం అనే బండికి రెండు చక్రాల వంటివని పేర్కొన్నది. ఈ రెండింటి మధ్యన సమతుల్యాన్ని సాధించవలసిన బాధ్యత భారత రాజ్యాంగ సంస్థలన్నింటిపై కలదని పేర్కొన్నది.

— శ్రీ —

www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

(10)

⇒ ఆదేశిక సూత్రాల యొక్క సాధకబాధకాలను (అమలు తీరును) విశ్లేషించండి.

భారతదేశంలో సంక్షేమరాజ్య స్థాపనలో నిమగ్నమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మార్గదర్శకాలుగా తోడ్పడుటకు ఆదేశిక నియమాలను మన రాజ్యాంగంలోని 4వ భాగంలో 36 నుండి 51 వరకు గల అధికరణలలో పొందుపరచినారు. రాజ్యాంగ ప్రవేశికలో గల సంక్షేమ స్ఫూర్తి మరియు రాజ్యాంగ లక్ష్యాల అన్వయింపు భాగమే ఆదేశిక నియమాలు. ఐర్లాండు రాజ్యాంగంలోని సామాజిక నియమాల స్ఫూర్తిగా 1935 భారత ప్రభుత్వ చట్టం లోని 'Instrument of Instructions' ఆధారంగా ఆదేశిక సూత్రాలను రూపకల్పన చేసినారు. ప్రముఖ భారత రాజ్యాంగ విశ్లేషకులు K.C. వేర్ ఆదేశిక నియమాలను లక్ష్యాలు- ఆశయాల మేనిఫెస్టోగా వర్ణించగా భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ ఆదేశిక నియమాలను ఆధునిక రాజ్యాల నూతన శోభగా వర్ణించినారు. ప్రాథమిక హక్కులు వ్యక్తి స్వేచ్ఛను రాజకీయ ప్రజాస్వామ్యాన్ని పెంపొందించుటకు ఉద్దేశింపబడగా, ఆదేశిక నియమాలు మనదేశంలో సాంఘిక ప్రజాస్వామ్యాన్ని మరియు ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని సాధించడం కోసం ఉద్దేశింపబడినవని పేర్కొనవచ్చును. ఆదేశిక నియమాలకు న్యాయసంరక్షణ లేకపోయినప్పటికీ సామాజిక మార్పుకు, ప్రజాభివృద్ధికి కలదని గోపాలస్వామి అయ్యంగార్ పేర్కొన్నారు. గడచిన 6 దశాబ్దాల చరిత్రలో ఆదేశిక నియమాల అమలు కోసం కేంద్ర మరియు రాష్ట్రప్రభుత్వాలు అనేక సంక్షేమ చర్యలను చేపట్టినవి.

భారతదేశంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందివ్వడం కోసం 38వ అధికరణను అమలు పరచడంలో భాగంగా 1952లో సామాజిక అభివృద్ధి పథకాన్ని ప్రవేశపెట్టడంతో పాటు వనరులను సమ్మిళితంగా చేయుటకు ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. 39వ అధికరణను అనుసరించి వేతనసంపద, సమాన

Downloaded at : www.ourstudycircle.in

వనరులు, సమాజ సమిష్టి ప్రయోజనానికి ఉపయోగించడం కొరకు భూ సంస్కరణల చట్టాలను అమలుపరిచారు. సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా పేదలకు ధనికులకు మధ్య వ్యత్యాసాలు పెరగకుండా 1969లో బ్యాంకులను జాతీయకరణ చేయడం, 1970లో రాజభరణాలను రద్దు చేయడంతో పాటు, ఏక స్వామ్యాలను నియంత్రించడం కోసం MRTP చట్టాలను రూపొందించారు. సంపన్నులపై పన్నులు వేస్తూ చట్టాలను రూపొందించారు 8 సంస్థల జాతీయకరణ చట్టాలకు రక్షణ కల్పిస్తూ 1,4,25 రాజ్యాంగ సవరణల ద్వారా 31వ అధికరణలో a,b,c క్లాజులను చేర్చినారు.

సంక్షేమ స్వభావాన్ని కల్గియున్న మన రాజ్యాంగం 41వ అధికరణలో పేర్కొన్న పనిహక్కును కల్పించడం కోసం పనికి ఆహార పథకం, JRY, PMRY వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు ఇటీవల జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారు. తగిన జీవన స్థితిని కల్పించడం కోసం వృద్ధాప్యపు పెన్షన్, వికలాంగుల పెన్షన్, మహిళా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినారు. ప్రజలకు ఉచిత న్యాయ సేవలను అందించడం కోసం 1987లో "లీగల్ ఎయిడ్ అథారిటీ" సంస్థను ఏర్పాటు చేసినారు. 43వ అధికరణను అనుసరించి కార్మిక సంక్షేమాన్ని పెంపొందించడం కోసం న్యాయమైన పనిగంటలను ఏర్పాటు చేయడంతో పాటు 1976లో కనీస వేతన చట్టాలను, సమానపనికి సమాన వేతన చట్టాలను ప్రవేశపెట్టినారు. చిన్నతరహా కుటీర పరిశ్రమల అభివృద్ధి కోసం జాతీయ స్థాయిలో ఖాదీ బోర్డు, సిల్క్ బోర్డు, కాయిర్ బోర్డు వంటి సంస్థలను నెలకొల్పడం జరిగింది.

గాంధీయ నియమాలను అమలుపరచడంలో భాగంగా 40వ అధికరణ ప్రకారం 1959లో మన దేశంలో 'పంచాయతీరాజ్' సంస్థలకు శ్రీకారం చుట్టినారు. 1992లో 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక స్వపరిపాలన సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించడం జరిగింది. 46వ అధికరణ ప్రకారం సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం విద్యా ఉద్యోగాలలో ముందు రిజర్వేషన్లు కల్పించడం కోసం వాటికి న్యాయ సంరక్షణ కల్పించడం కోసం 15(4), 16(4) అనే అధికరణలను రాజ్యాంగంలో చేర్చినారు ప్రజల ఆరోగ్యానికి భారం కలిగించే

Downloaded at : www.ourstudycircle.in

మత్తు పదార్థాలను 47వ అధికరణ ప్రకారం నిషేధించినప్పటికీ సంపూర్ణ మద్యపాన నిషేధం చేయలేక పోయినారు.. పర్యావరణాన్ని మరియు వన్యమృగ జీవుల సంరక్షణ కోసం అనేక చట్టాలు చేపట్టినారు. 1972 లో వన్యమృగ జీవుల సంరక్షణ చట్టం, 1980లో అడవి సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టినారు. గోవధను నిషేధించడంలో దేశ వ్యాప్తంగా ఒకే విధానాన్ని అనుసరించుటలేదు. బీహార్ వంటి రాష్ట్రాలు మాత్రమే ఈ విధానాలు అమలుపరచినవి.

Downloaded at : www.ourstudycircle.in

→ నిర్దేశక నియమాలపై ప్రాథమిక హక్కులు పైచేయి కలిగి ఉంటాయి. చర్చించండి.

→ ప్రాథమిక హక్కులపై ఆదేశిక సూత్రాలు లక్ష్యాలను సాధించుటకు జరిగిన ప్రయత్నం ఏమిటిది / ఎట్టిది?

వ్యక్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సంరక్షించుటకు పౌరుల సర్వతోముఖాభివృద్ధి కోసం రాజ్యాంగంలోని 3వ భాగంలో పొందుపరచిన ప్రాథమిక హక్కులు, సమాజ సంక్షేమ ప్రయోజనం కోసం ప్రజాశ్రేయస్సును సంక్షేమ రాజ్య స్థాపనకై నిర్దేశించబడిన నిర్దేశక నియమాలకు మధ్య అనేక సందర్భాలలో వైరుధ్యాలు తలెత్తినాయి. ఆదేశిక సూత్రాలను అమలు పరచుటకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన చట్టాలు మరియు విధానాలు చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉన్నాయని కారణంతో ఉన్నత న్యాయస్థానాలు ఆ చట్టాలను న్యాయ సమీక్షకు గురిచేసి అవి చెల్లనివిగా ప్రకటించినవి. న్యాయస్థానాల నుండి ఎదురయ్యే ఆటంకాలను అధిగమించుట కోసం పార్లమెంట్ రాజ్యాంగ సవరణలు చేయుట ద్వారా ఆదేశిక సూత్రాల అమలుకు అవసరమైన మార్గాలను వేసుకున్నది. ప్రాథమిక హక్కులకు న్యాయ సంరక్షణ ఉండుట చే ఉన్నత న్యాయస్థానాలు వివిధ కేసులలో ఇచ్చిన తీర్పులు ప్రాథమిక హక్కులకే పైచేయి సాధించుటకు కారణం కాగా ప్రభుత్వాలు రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాల లక్ష్యాలను సాధించుటకు కారణం అయినవి..

46వ అధికరణను అనుసరించి బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కల్పించే విద్యా ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రత్యేక చట్టాలను రూపొందించినాయి. 1950లో సుప్రీంకోర్టు చంపకం దొరైరాజన్ Vs మద్రాసు రాష్ట్రం వివాదం జరిగిన వ్యాజ్యంలో రిజర్వేషన్ల చట్టం ప్రాథమిక హక్కులకు విరుద్ధం అని అందువల్ల ఆ చట్టం చెల్లదని పేర్కొన్నది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన భూసంస్కరణల చట్టాలను UP మరియు MP హైకోర్టులు సమర్థించగా బీహార్ మరియు WB హైకోర్టులు రాజ్యాంగ విరుద్ధం అని ప్రకటించినది. [illegible]

Downloaded at : www.ourstudycircle.in

మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా ప్రభుత్వమన్నది రాజ్యాంగ ప్రకరణ ప్రకారం 15(4) అను అధికరణను రాజ్యాంగంలో చేర్చినారు. భూసంస్కరణల చట్టాలను న్యాయసమీక్ష పరిధి నుండి తప్పించాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా 9వ షెడ్యూల్ ను మన రాజ్యాంగంలో చేర్చినారు. మొదటి రాజ్యాంగ సవరణను శంకరీ ప్రసాద్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సవాలు చేయగా, సుప్రీంకోర్టు మొదటి సవరణ రాజ్యాంగబద్ధమేనని తీర్పు ఇచ్చినది.

బేలాబెనర్జీ Vs స్టేట్ ఆఫ్ వెస్ట్ బెంగాల్, కామేశ్వర సింగ్ Vs స్టేట్ ఆఫ్ బీహార్ మధ్య జరిగిన వ్యాజ్యాలలో భూసంస్కరణలు మరియు ప్రైవేటు ఆస్తులను స్వాధీనం చేసినప్పుడు చెల్లించాల్సిన నష్టపరిహారం న్యాయబద్ధంగా ఉండాలని పేర్కొనటం వలన 17వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తుల స్వాధీనకరణ చట్టాల ద్వారా మాత్రమే జరుగుతుందని. నష్టపరిహారం చెల్లించడం చట్టబద్ధంగా జరుగుతుందని దానిని న్యాయస్థానాలలో సవాలు చేయరాదని పేర్కొంటూ రాజ్యాంగంలో పొందుపరిచిన 1967లో గోలక్‌నాథ్ Vs పంజాబ్ రాష్ట్ర జరిగిన వ్యాజ్యంలో ఆదేశిక సూత్రాల అమలుకై ప్రాథమిక హక్కులను సవరించు అధికారం పార్లమెంటుకు లేదని తీర్పు ఇచ్చినది. 1969 లో బ్యాంకుల జాతీయకరణ, 1970లో రాజభరణాల రద్దు ప్రాథమిక హక్కులకు విరుద్ధం అయినాయంటూ ఆ చట్టాలు రాజ్యాంగ విరుద్ధం అని ప్రకటించినది. సుప్రీంకోర్టు ఈ మూడు కేసులలో ఇచ్చిన తీర్పులను అధిగమించుట కొరకు 24, 25, 26 రాజ్యాంగ సవరణల ద్వారా 1971లో ప్రాథమిక హక్కులపై ఆదేశిక సూత్రాలకు ఆధిక్యతను సాధించుట కొరకు పార్లమెంటు ప్రయత్నించినది.

1973లో కేశవానంద భారతి కేసులో 24వ రాజ్యాంగ సవరణను సమర్థిస్తూ ప్రాథమిక హక్కుల అమలుకై రాజ్యాంగంలోని ఏ భాగాన్నైనను సవరించు అధికారం పార్లమెంటుకు కలదని పేర్కొన్నది. 25వ రాజ్యాంగ సవరణను సమర్థిస్తూ ఆస్తుల జాతీయకరణ

www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

కూడా సుప్రీంకోర్టు నిర్ధారించినది. పార్లమెంటు రాజ్యాంగాన్ని సవరించునప్పుడు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి భంగం కలిగించు విధంగా సవరించరాదని పేర్కొన్నది. 39 వ అధికరణము అమలు పరచుటకై 31(A), (B), (C) అధికరణాలను చేర్చడంను కూడా కోర్టు నిర్ధారించినది కాని కోర్టుల ముందు ప్రశ్నింపరాదు అనే నిబంధన చెల్లదని పేర్కొన్నది.

1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా శ్రీమతి ఇందిరా గాంధీ ప్రభుత్వం రాజ్యాంగంలోని IV వ భాగంలో గల మొత్తం ఆదేశిక సూత్రాల అమలుకై రాజ్యాంగంలో చేయబడిన సవరణలను ఏ న్యాయస్థానం ముందు కూడా ప్రశ్నింపరాదని పేర్కొంటూ 368 అధికరణలో 4వ సెక్షన్ చేర్పుట ద్వారా ప్రాథమిక హక్కులకంటే ఆదేశిక సూత్రాలకు పైచేయి సాధించాలని ప్రయత్నం చేసిన 1980లో మినర్వామిల్ కేసులో సుప్రీంకోర్టు న్యాయసమీక్ష అధికారంను హరించి వేసే 368 వ అధికరణలోని 4వ సెక్షన్ చెల్లదని పేర్కొంటూ తో పాటు ప్రాథమిక హక్కులను రాజ్యాంగ మౌలిక స్వరూపంలో అంతర్భాగమని పేర్కొనుట ద్వారా ప్రాథమిక హక్కులకు పూర్తి ప్రాధాన్యతను కల్పించినది.

మినర్వామిల్ కేసులో సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కులకు ఆదేశిక సూత్రాలకు మధ్య వైరుధ్యం లేదని భారత ప్రజాస్వామ్యానికి ఈ రెండు అత్యంత ఆవశ్యకాలని పేర్కొంటూ ఈ రెండింటి మధ్య సామరస్యం సాధించు ప్రయత్నం చేసింది. J.M. షేలట్ మరియు గ్రోవర్లు ఆదేశిక సూత్రాలను లక్ష్యాలుగాను, ప్రాథమిక హక్కులను సాధనాలుగా పేర్కొన్నారు. మోహిని జైన్, మండల్ కేసు మరియు OBC లకు రిజర్వేషన్లు కల్పించిన 93వ రాజ్యాంగ సవరణ మొదలగు వాటిలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు. సంక్షేమ రాజ్య స్థాపనకు ఉపయుక్తమైన. ఆధునిక కాలంలో కేవలం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మాత్రమే కాక న్యాయవ్యవస్థలు కూడా ఆదేశిక సూత్రాలు మార్గదర్శకాలుగా పనిచేస్తాయని పేర్కొనవచ్చును. జస్టిస్ S.M. సిక్రి అభిప్రాయాల ప్రకారం ప్రాథమిక హక్కులు ఆదేశిక సూత్రాలు మధ్య వైరుధ్యం ఏర్పడినప్పుడు

Downloaded at : www.ourstudycircle.in

రాజ్యాంగ ప్రవేశిక అను వెలుగులో నుండి పరిశీలించినట్లయితే ఈ ప్రాముఖ్యత అంశం ఎంతో ప్రాధాన్యత కలిగినది.

(12) ⟹ రాజ్యాంగంలోని ప్రాథమిక విధుల ప్రాధాన్యతను తెలపండి? 1997, 03, 05 civils.

భారత రాజ్యాంగ నిర్మాతలు ప్రాథమిక హక్కులకు ఇచ్చినంత ప్రాధాన్యతను ప్రాథమిక విధులకు ఇవ్వలేదు. ప్రజాస్వామ్య వాద కమ్యూనిజం, సామ్యవాద క్రమబద్ధీకరణలో ప్రాథమిక హక్కులు మరియు విధులు ఒకే నాణానికి గల రెండు ముఖాలు) ప్రకరణలు అని H J లాస్కీ పేర్కొన్నారు. పౌరుల బాధ్యతను నిర్దేశం చేస్తూ సమాజం పట్ల దేశం పట్ల నిర్వర్తించవలసిన కర్తవ్యాలను మరియు బాధ్యతలను నిర్దేశం చేస్తూ 1976 లో 42వ రా.సవరణ ద్వారా 51(A) అనే ఆర్టికల్ లో ప్రాథమిక విధులను పొందుపరుస్తూ ప్రత్యేకంగా 4(A) అనే భాగం రాజ్యాంగంలో చేర్చారు. 2002 లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా 6–14 సం॥ లోపు బాలబాలికలకు ప్రాథమిక విద్యను అందించుటకు కృషి చేయవలసిన బాధ్యతను చేర్చుటతో ప్రాథమిక విధుల సంఖ్య 11కు చేరింది. భారత జాతి సమైక్యతా సమగ్రత లను పరిరక్షించుటలో పౌరులు కేవలం ప్రాథమిక హక్కులను పొందడమే కాకుండా దేశం పట్ల నిర్వర్తించాల్సిన తగిన బాధ్యతలను నిర్దేశం చేస్తూ రాజ్యాంగ నిర్మాతలు విస్మరించిన అంశాన్ని ఈ అధ్యాయంలో రాజ్యాంగంలో చేర్పుల ద్వారా రాజ్యాంగ బాధ్యతల నిర్వర్తిస్తూ ప్రాథమిక విధులపై పార్లమెంటులో బిల్లులను ప్రవేశపెడుతూ HR గోఖలే పేర్కొన్న అంశం గమనించదగినది. సర్దార్ స్వరణ్ సింగ్ కమిటీ ననుసరించి పూర్వపు సోవియట్ యూనియన్ అనగా రష్యా రాజ్యాంగం నుండి ప్రాథమిక విధుల భావనను గ్రహించినారు.

భారత జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని మరియు మహోన్నత భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ స్వాతంత్ర్యోద్యమ ఆదర్శాలు ఉన్నత ఆశయాల సాధనకై కృషి చేయాలని ప్రాథమిక విధులు పేర్కొంటు న్నవి. జాతీయ సమైక్యతా సమగ్రతల సంరక్షణకై పాటుపడుతూ దేశ సార్వభౌమత్వాన్ని దేశ రక్షణకై జాతీయ సేవల

www.ourstudycircle.in
Downloaded at : www.ourstudycircle.in

సమైక్యతను సంరక్షిస్తూ, దేశ పౌరులందర్నీ సోదరభావాన్ని పెంపొందిస్తూ, స్త్రీల గౌరవ ప్రతిష్ఠలకు భంగం వాటిల్లనీయరాదని పేర్కొంటుంది. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, సంస్కృతుల పట్ల ప్రోత్సాహపూర్వకమైన అవలంబిస్తూ, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని విధులు పేర్కొంటున్నాయి. వ్యక్తిగాను సామూహికగాను శ్రేష్ఠతను సాధించుటకు కృషి చేస్తూ, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులకు నష్టం వాటిల్లనీయరాదని విధులు తెల్పుతున్నాయి. ప్రాథమిక విధుల 6-14 సం॥ లోపు బాలబాలికలందరికీ విద్యావకాశాలు కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై గలదని పౌరుల ప్రాథమిక విధిగా రాజ్యాంగం గుర్తింపు చేస్తుంది.

ప్రాథమిక విధుల ఆచరణీయ లక్షణాలను పరిశీలించినప్పుడు వీటి అమలుకు ఎలాంటి రాజ్యాంగపరంగా లేక చట్టపరంగా నిర్ణయించబడిన అంశం. ప్రాథమిక విధులను పాటించని యెడల శిక్షించుటకు అవకాశం లేదు. అయితే ఇవి ఆదర్శ ప్రాయంగా నైతిక నిర్దేశకమైనవిగా మాత్రమే పని చేయుచున్నవి. జస్టిస్ D.K. బాసు ప్రకారం ప్రాథమిక విధులు అనేవి నైతికమైనవిగా మాత్రమే పని చేయుచున్నవి. ప్రాథమిక విధులను ఉల్లంఘించిన సందర్భంలో మాత్రమే చట్టాలు శిక్షిస్తాయి. 1999 లో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ నియమించిన జస్టిస్ వర్మ కమిటీ ప్రాథమిక విధులను పౌరులందరూ తప్పనిసరిగా పాటించునట్లుగా ప్రత్యేక చట్టాలు చేయవలసిన అవసరం లేదని పేర్కొంది. ఉదా: 1950 లో రూపొందించిన జాతీయ గౌరవ చిహ్నాల చట్టం 1972 వన్య మృగ ప్రాణుల సంరక్షణ చట్టం, 1980 అటవీ సంరక్షణ చట్టం వంటి చట్టాలు విధించినప్పుడు 1950 ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని ఉల్లంఘించినప్పుడు చర్యలు తీసుకొనుటకు అవకాశం ఉన్నందున ప్రత్యేక చట్టాల అవసరము లేదని పేర్కొన్నది.

2002 లో AIIMS vs AIIMS విద్యార్థి సంఘం/ Students Union మధ్య జరిగిన వ్యాజ్యంలో సుప్రీంకోర్టు పౌరులు ప్రాథమిక విధులను పాటించుటకు తగిన చర్యలు ప్రభుత్వాలు చేపట్టవచ్చునని కేవలం

Downloaded at : www.ourstudycircle.in

అలాంటి హక్కులం మాత్రం కాదని సామాజిక శాసనాలు వీటి ప్రాధాన్యత కలిగిన ఆర్టికల్స్ పేర్కొన్నది. 2003లో జస్టిస్ రంగనాథ్ మిశ్రా ఆదేశిక సూత్రాలను పాటించనప్పుడు ప్రభుత్వాలు చట్టాలు చేయకుండా ఆదేశం జారీ చేయడం సుప్రీంకోర్టులో చేసిన ప్రయోగాలు ప్రత్యక్ష ప్రయోజనం అందించడం సమంజసం. ఆదేశిక సూత్రాలు పౌరులకు ఆర్థిక న్యాయాన్ని కల్పించే ఆవశ్యకత కలిగిన రాజ్యాంగ లక్ష్యాల భావన. హక్కులు తమ ప్రాముఖ్యతను కాపాడుకునేలా ఆదేశిక సూత్రాలు అమలయ్యేలా చూడాల్సిన ప్రమాదం ఉంటుంది.

ఇప్పటికీ సూచనను అనుసరించి పౌరుల సామాజిక న్యాయాన్ని ఆదేశాలను పొందుపరచడం సాధారణ బాధ్యతగా గుర్తించి ప్రత్యేకంగా చేయవలసిన ఆదేశిక సూత్రాలు చెందుతున్నాయి. ఒక విధంగా సమగ్ర వ్యక్తిగత హక్కులు భాగంగా చెప్పాలి సూచించినది. ఆదేశిక సూత్రాల రాజ్యాంగంలో పొందుపరచిన స్ఫూర్తి పెంపొందించే ప్రముఖ భారత రాజ్యాంగ లక్ష్యాలు D.D. బసు ఆదేశిక సూత్రాల పాత్ర చూపినది పౌరుల సామాజిక న్యాయం పైనా ఆధారపడి ఉంటుందని ప్రాముఖ్య అంశం గమనించదగినది. మహాత్మా గాంధీ ఆశించిన ప్రకారం ఆదేశిక సూత్రాలను పొందుపరచడంలో పౌరుల ఉండే ఆశల ఆదేశాల పాలనపైనా ఆధారపడి ఉంటుందని చెప్పాలి. ఆదేశిక సూత్రాలతో హక్కులు సమగ్రంగా పరిపూర్ణం చెందినప్పుడే సామాజిక న్యాయం సఫలం అవుతుంది.

— * —

Downloaded at : www.ourstudycircle.in

(13) ప్రశ్నలు —

⇒ భారతదేశం ఒక అర్ధ సమాఖ్య వర్ణింపుము

⇒ బలమైన కేంద్రీకృత ధోరణి గల అంతర్గతమైన సమాఖ్యగా భారతదేశం పనిచేస్తుంది. వివరించండి.

⇒ భారత రాజ్యాంగం స్వరూపంలో సమాఖ్య అయినప్పటికీ, ఆచరణలో ఏక కేంద్ర ప్రభుత్వంగా పనిచేస్తుంది. వర్ణించుము 2003 GI

⇒ భారతదేశం ఒక రాష్ట్రాల యూనియన్ మాత్రమే. ప్రాంతీయ సమాఖ్య కాదు వర్ణించుము 2002-GI

⇒ భారత సమాఖ్యలోని బలాన్ని మరియు బలహీనతలను తెలుపండి 1999-GI

⇒ భారతదేశంలో కేంద్రానికి రాష్ట్రాలకు మధ్య అనేకాల ఘర్షణలు గల కారణాలు పేర్కొని, పరిష్కారానికి సూచనలు సలహాలు 1994-GI

⇒ నేడు రాష్ట్రాలకున్న — పెద్దదైన కేంద్రమే దుర్బలమవుతుంది అని వాదనను మీరు విశ్వసిస్తారా? 2008-GI

సమాధానాలు

భారత దేశ విశాల పరిమాణం, ఎదురైన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పరిపాలనా సౌలభ్యం కోసం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాల విభజన చేసి సమాఖ్య లక్షణాలతో పాటు మనదేశంలో గల భిన్నత్వాలు ఏకత్వాన్ని సాధించాలనే ఉద్దేశంతో బలమైన కేంద్రప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భారత రాజ్యాంగాన్ని ఏక కేంద్ర సమాఖ్య లక్షణాల మిళితంగా రూపొందించడంతో K.C. వేర్ మనదేశాన్ని అర్ధ సమాఖ్యగా వర్ణించారు. భారతదేశం సూత్రబద్ధమైన సమాఖ్య విధానాన్ని కాదంటూ కేవలం పరిపాలనా సౌలభ్యం కోసమే సమాఖ్య లక్షణాలను పొందుపరుచుకొన్నందు వలన మన రాజ్యాంగంలో సమాఖ్య అనే పదాన్ని పొందుపరచలేదు. Dr. బి.ఆర్. అంబేద్కర్ సూచనను అనుసరించి కేవలం సమాఖ్యను యూనియన్ ఆఫ్ స్టేట్స్‌గా ఏర్పాటు చేసినారు. 1994 లో S.R. బొమ్మై Vs యూనియన్ ఆఫ్ ఇండియా మధ్య జరిగిన వ్యాజ్యంలో సుప్రీంకోర్టు సమాఖ్య విధానం భారత రాజ్యాంగ మౌలిక స్వరూపంలో అంతర్భాగం అని పేర్కొనడం

www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

గమనించదగ్గ అంశం. భారత రాజ్యాంగంలోని ఏక కేంద్ర సమాఖ్య లక్షణాలను యథాక్రమంగా ఏర్పాటు చేయుట ద్వారా పై సూచన పద్ధతిని మనదేశం అనుసరిస్తుందని ప్రొఫెసర్. అలెగ్జాండ్రోవిచ్ భావించినారు. పలువురు దేశ పాలనా వ్యవస్థపై అనేక పరిశోధనలు చేసిన పాల్. యాపిల్ బీ భారతదేశం వాస్తవికమైన సమాఖ్య ప్రభుత్వం అని పేర్కొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య భారతరాజ్యాంగం ద్వారా అధికారాల పంపిణీ చేయుట ద్వారా మనదేశం సమాఖ్య ప్రభుత్వ విధానంను అనుసరిస్తున్నది. కేంద్రీయ అంతర్జాతీయ జాబితాలో ఉన్న 97 అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి అధికారాలను కల్పిస్తూ రాష్ట్రీయ జాబితాలో ఉన్న 61 అంశాలపై రాష్ట్రాలు అధికారాలను కల్గియున్నారు. రాష్ట్రీయ జాబితాలో కలిగి ఉండి కేంద్రీయం ప్రాధాన్యం అవసరమైన 52 అంశాలను ఉమ్మడి జాబితాలో పొందుపరుస్తూ ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘమైన లిఖిత రాజ్యాంగంగా రూపొందించబడింది.

సమాఖ్య విధానంను అనుసరించి భారతరాజ్యాంగాన్ని సవరించుటకు $\frac{1}{2}$ వంతు రాష్ట్రాల ఆమోదం పొందాల్సిన అవసరం రాజ్యాంగ సవరణలకు 3వ పద్ధతిలో అవలంబించాను ప్రత్యేకంగా చేయడం పొందుపరచినారు. రాజ్యాంగ ఆధిక్యతను, కాపాడుటకు కేంద్రానికి రాష్ట్రాలకు అదేవిధంగా రాష్ట్రాల - రాష్ట్రాల మధ్య తలెత్తే వివాదాలను పరిష్కరించుటకు స్వతంత్ర ప్రతిపత్తి గల న్యాయ వ్యవస్థను అనగా సుప్రీంకోర్టును ఏర్పాటు చేయడమైనది. కేంద్ర & రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం ద్వారా ఏర్పడి రాజ్యాంగం ద్వారా అధికారాలను పొంది, రాజ్యాంగ పరిధిలో లోబడి ప్రవర్తించవలసి ఉంటుంది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాల పంపిణీ జరిగి నందున కేంద్రీయ అంతర్జాతీయ జాబితాలోని విషయాల పరిపాలన కోసం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రీయ జాబితాలోని పరిపాలన విషయాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలు అనగా ఏకకాలంలో రెండు ప్రభుత్వాలు ఉనికి

Downloaded at : www.ourstudycircle.in

ఏకపక్షంగా కేంద్రీకృతమవుతుంది. సమాఖ్య లక్షణాల సవరణ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదాన్ని కూడా పొందాల్సి ఉంటుంది. కేంద్ర శాసన నిర్మాణంలో పాల్గొంటున్నప్పటికీ ఎగువసభ అయిన రాజ్యసభ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. అందువలన రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా కేంద్రం శాసనాలను రూపొందించినప్పుడు రాజ్యసభ నిలువరిస్తుంది మరియు రాష్ట్రాల ప్రయోజనాలకై పాటుపడుతుంది.

యాంత్రిక సమాఖ్యలు ఆదర్శంగా చూసినా అమెరికాలో ఉన్న పైవి భారత సమాఖ్య కొన్ని వ్యత్యాసాలను ప్రదర్శిస్తుంది. అనగా, మనదేశంలో ఒకే రాజ్యాంగం కలిగి ఉండటం, ఒకే పౌరసత్వాన్ని కలిగి ఉండటం, రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండటం, కేవలం కొన్ని అవశిష్ట అధికారాలను కేంద్రానికి కేటాయించడం వంటి అంశాలు భారత సమాఖ్య యొక్క విశిష్టతను మరియు ప్రత్యేకతను సంతరించుకున్నదని చెప్పవచ్చు. భారత రాజ్యాంగ నిర్మాతలు మనదేశం యొక్క ప్రత్యేక పరిస్థితులను ఆధారం చేసుకొని జాతీయ సమైక్యతను మరియు రాష్ట్రాల హక్కులను సమన్వయం చేస్తూ పరిరక్షించేలా సమాఖ్యను తీర్చిదిద్దారు. అందువల్లనే 2011. 12-08 అంబేద్కర్ భారతదేశం సాధారణ పరిస్థితులలో సమాఖ్యగాను, అత్యవసర పరిస్థితులలో ఏకకేంద్ర ప్రభుత్వంగా వ్యవహరిస్తుందని అనగా రెండింటి యొక్క కలయికగా పేర్కొనడం గమనార్హం.

ఏకకేంద్ర లక్షణాలు

భారతదేశం సిద్ధాంత పరంగా సమాఖ్య విధానంను అనుసరించినా అది కొన్ని అసాధారణ సందర్భాలలో మాత్రం ఏకకేంద్ర ప్రభుత్వంగా వ్యవహరిస్తుందని ప్రముఖ పాశ్చాత్యుడైన K. సంతానం అభిప్రాయపడ్డారు. భారత రాజ్యాంగ లక్షణాలను K.C. వేర్ మనదేశం బలమైన ఏకకేంద్ర లక్షణాలు గల బలహీనమైన సమాఖ్యగాని బలమైన సమాఖ్య లక్షణాలు గల బలహీన ఏకకేంద్రం కాదని పేర్కొనడం గమనించదగినది. ఏక పౌరసత్వం, అఖిల భారత సర్వీసులు, అత్యవసర పరిస్థితులు మనదేశ నిర్మాణాత్మక ఏకకేంద్ర లక్షణాలను

Downloaded at : www.ourstudycircle.in

సందర్భంలో తమకు బలమైన కేం.ప్ర ను ఏర్పాటు చేయాలన్న తమ రాజ్యాంగంలో ఏక కేంద్ర లక్షణాలు పొందుపరచడం భారత రాజ్యాంగ నిర్మాతల దూరదృష్టికి, దక్షతకు తార్కాణంగా చెప్పవచ్చును.

బాహ్య భద్రత సమస్యలు బలమైన రాష్ట్రాలను బలహీనపరిచే కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో దాని ద్వారా ఏక కేంద్ర ప్రభుత్వానికి ఎక్కువ అధికారాలు కల్పించి బలమైన కేంద్రాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రాల [illegible] అధికారాలను కల్పించడం జరిగింది. కేం.ప్ర 249 అధికరణ ద్వారా శాసనపరమైన అంశాలలో 257, 258 అధికరణాల ద్వారా పరిపాలనా వ్యవహారాల్లో రాష్ట్రాలలో జోక్యం చేసుకొనే అవకాశం కల్పించడం ద్వారా కేంద్రం తన ఆధిపత్యాన్ని చాటుకుంటుంది.

భారత రాజ్యాంగంలో సమాఖ్య వ్యవస్థలు ఏక కేంద్రీకృతం వంటి ఏక కేంద్ర లక్షణాలు భారత రాజ్యాంగంలో పొందుపరచడం ద్వారా కూడా అంశాల్లో కేం.ప్ర కు అధికారాలు కల్పించడం ద్వారా పాలనా అంశాల్లో కేంద్రమే తన ఆధిపత్యాన్ని చాటుకుంటున్నది. భారత రాజ్యాంగం అత్యవసర అధికారాలు రాష్ట్ర ప్రభుత్వాల మీద కేంద్ర ప్రభుత్వ ఆధిపత్యం [illegible]. 356 అధికరణ ప్రకారం రా. ప్రభుత్వాలను రద్దు చేసి అధికారం కేంద్రం చేతిలో ఉండడం [illegible] అత్యవసర పరిస్థితుల్లో 256 అధికరణ ప్రకారం రా. ప్రభుత్వాలకు అంశాల్లో కేంద్రం ఆదేశాలు ఇవ్వడం, 360 అధికరణం ప్రకారం సందర్భంలో రాష్ట్రాల [illegible] మొదలగు ఆర్థిక అత్యవసర పరిస్థితుల్లో ఏక కేంద్ర ప్రభుత్వంగా [illegible] చెప్పవచ్చు.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సందర్భంగా రాష్ట్రాల సరిహద్దులు [illegible] మార్చే అధికారం కేం.ప్ర కు ఉన్నది. రాజ్యాంగ సవరణ సందర్భంలో కూడా ఎక్కువ అంశాలు పార్లమెంటు సాధారణ మెజారిటీతో సవరించగలుగుతున్నాయి [illegible] అధిక ప్రాబల్యం కలిగి ఉంది.

Downloaded at : www.ourstudycircle.in

రాష్ట్రాల సమాఖ్య వ్యవస్థలో అత్యంత కీలక పాత్రను పోషిస్తూ రాష్ట్ర రాజ్యాంగ అధిపతులుగా వ్యవహరించు గవర్నర్లను కేంద్రప్రభుత్వమే నియమిస్తుంది, బదిలీచేస్తుంది మరియు తొలగిస్తుంది. అనగా ఈ అధికారాల్లో రా. ప్రభుత్వాల అభిప్రాయాలకు ఎలాంటి ప్రాధాన్యత ఉండదు.

భారతదేశ సమాఖ్య వ్యవస్థలో ఎంతో కీలక పాత్రను పోషించే రాజ్యాంగ బద్ధ సంస్థలైన Finance Commission (FC), UPSC, CAG, కేంద్ర ఎన్నికల కమిషన్ (CEC) వంటి ఉన్నత సంస్థల నియామక అధికారాలు మరియు తొలగింపు అధికారాలు కేం. ప్రభుత్వమే సంపూర్ణ అధికారాలు కలిగి ఉంటుంది. అనగా రాష్ట్రాల యొక్క అభిప్రాయాలకు ఎలాంటి ప్రాధాన్యత ఉండదు. భారత సమాఖ్య వ్యవస్థలో అత్యంత ప్రాధాన్యత ఉన్నటువంటి దేశ మరియు రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడుటకు ప్రణాళికా సంఘం, ప్రణాళికా మంత్రిత్వశాఖ ప్రతినిధులు జాతీయ అభివృద్ధి మండలి మొ॥ వాటికి ప్రధాన మంత్రి అధ్యక్షులుగా వ్యవహరించుట వల్ల ఆ సంస్థల నిర్ణయాలను నిర్దేశించుటకు కేంద్ర ప్రభుత్వమే ఎక్కువ ఆధిపత్యాన్ని చెలాయిస్తుంది. రాష్ట్రాల యొక్క అభీష్టాలను ప్రాధాన్యాలను వ్యక్తపరిచేందుకు అవకాశం కూడా లేదు. అనగా, రాజ్యాంగ మరియు రాజ్యాంగేతర సంస్థల ద్వారా రాష్ట్రాల పరిపాలన కూడా ప్రభావితం చేయగలిగే అధికారం కేంద్రం కలిగిఉంది.

భారత రాజ్యాంగంలో బలమైన కేంద్రీకృత ధోరణులు కలిగిన బలమైన కేంద్ర సమాఖ్య లక్షణాలను పొందుపరచారు అని కె.సి. వేర్ యొక్క అభిప్రాయం కలిగినది. G.N. జోషి ఈ అంశంతో ఏకీభవిస్తూ సమాఖ్య సమర్థనీయము ఎందుకనగా ఏక కేంద్ర లక్షణాలు భారతరాజ్యం కలిగి ఉన్నప్పటికి. శ్రేయోరాజ్య స్థాపనలు అభివృద్ధి చెందిన రాష్ట్రాలు బలమైన కేంద్ర ప్రభుత్వం కాదు నిర్మాణాత్మక పరిపాలన కాదు సాధ్యపడటం లేదు ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా మన రాజ్యాంగం రూపొందించారు. ఇటువంటి ఉత్తర దక్షిణ రాష్ట్రాల మధ్య సామాజిక, ఆర్థికాంశాల వైరుధ్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొనుటకు కూడా

Downloaded at : www.ourstudycircle.in

దేశం విచ్ఛిన్నం కాకుండా ఎంతో ఉద్రిక్తతలను, ఉగ్రవాదం వంటి సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనుటకు కేంద్రంను బలపర్చిన ప్రధానమంత్రులు ఉండడం కారణం అని మనదేశ అనుభవాలు తెలుపుతున్నాయి.

—— * ——

Downloaded at : www.ourstudycircle.in

UNIT – II   4th part

కేంద్ర రాష్ట్ర సంబంధాలు.

① ⇒ కేంద్ర రాష్ట్ర సంబంధాలను గూర్చి చర్చించండి.

భారత రాజ్యాంగంలోని 11వ భాగం కేంద్ర రాష్ట్రాల మధ్యగల శాసన మరియు పరిపాలనా సంబంధాలను గూర్చి పేర్కొనగా 12వ భాగం ఆర్థిక సంబంధాలను గూర్చి పేర్కొంటుంది. 1935 భారత ప్రభుత్వ చట్టాన్ని ఆధారం చేసుకొని కేంద్ర రాష్ట్రాల మధ్య సంబంధాలను నిర్ణయించినారు. మన దేశం సమాఖ్య తరహా ప్రభుత్వ విధానాన్ని కలిగి ఉండుట వలన కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాల విభజన జరిగినప్పటికీ పరిపాలనా అవసరాల దృష్ట్యా ఈ రెండింటి మధ్య సమన్వయము సహకారము సమైక్యతలను పెంపొందించే అనేక విషయాలు కేంద్ర రాష్ట్రాల మధ్యగల సంబంధాలలో పొందుపరచినారు. కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ అధికార పరిధికి కట్టుబడి తమ పాలనా విధులను నిర్వర్తించినప్పటికీ శ్రేయో రాజ్య స్థాపనలో నిమగ్నమైన మన దేశంలో వీటి మధ్య సన్నిహిత సహాయ సహకార సంబంధాలు ఎంతో అవసరం. గడచిన 6 దశాబ్దాల చరిత్రలో కేంద్రానికి రాష్ట్రాలకు మధ్య సమన్వయంతో పాటు అనేక సమస్యలు ఉన్నాయి. అలాంటి ఆయా సమస్యల పరిష్కారం కోసం పరిపాలనా సంస్కరణల కమిషన్, సర్కారియా కమిషన్, రాజ్యాంగ పునఃసమీక్ష కమీషన్ అనేక సూచనలు చేసింది.

కేంద్ర రాష్ట్రాల మధ్య గల శాసన సంబంధాలను పరిశీలించినట్లయితే ఆయా ప్రభుత్వాలు కేంద్ర రాష్ట్ర జాబితాలలో పేర్కొన్న అంశాలపై శాసనాలను రూపొందించినప్పటికీ కొన్ని సందర్భాలలో కేంద్రం రాష్ట్ర జాబితాలో పేర్కొన్న అంశాలపై కూడా చట్టాలను రూపొందించే అవకాశం ఉంటుంది. 249 అధికరణను అనుసరించి రాజ్యసభ రాష్ట్ర జాబితాలో పేర్కొన్న ఏదైనా ఒక అంశం జాతీయ ప్రాముఖ్యతను కలిగి ఉన్నదని తీర్మానించినచో ఆ అంశంపై కేంద్రం శాసనమును రూపొందించవచ్చును. 250 అధికరణను అనుసరించి జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో రాష్ట్ర జాబితాలో పేర్కొన్న అంశాలపై

Downloaded at : www.ourstudycircle.in

ఇలాగా కేంద్రం శాసనాలను రూపొందించవచ్చును. 253 అధికరణము అనుసరించి అంతర్జాతీయ ఒప్పందాలలో కుదుర్చుకున్న ఒప్పందాలను అమలు పరచుటకై పార్లమెంటు రూపొందించు చట్టాలను అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా ఆమోదించాలి. 254 అధికరణ ప్రకారం ఉమ్మడి జాబితాలోని విషయాలపై చట్టాలపై కేంద్రమునకు రాష్ట్ర శాసనల మధ్య వ్యత్యాసాలు తలెత్తినపుడు కేంద్రం యొక్క శాసనమే చెల్లుతుంది. 248 అధికరణము అనుసరించి అవశిష్ట అధికారాలపై కేంద్రం చేసిన శాసనాలను రాష్ట్రాలు ఆమోదించి అమలు పరచాలి, 356వ అధికరణ ప్రకారం వివిధ రాష్ట్రాలలో రాష్ట్రపతి పరిపాలన విధించబడిన ఆ రాష్ట్ర పరిపాలనకు అవసరమయిన శాసనాలను కేంద్రమే రూపొందిస్తుంది. 201 అధికరణ అనుసరించి రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులను ఒకవేళ రాష్ట్రపతి పరిశీలనకై కేంద్రానికి పంపవచ్చును 31(A) అధికరణ ప్రకారం ఆస్తుల స్వాధీనంకరణకు సంబంధించి ఏదైనా బిల్లును రాష్ట్ర శాసన సభలు ప్రవేశపెట్టాలంటే ముందుగా రాష్ట్రపతి అనుమతి తప్పనిసరి.

252 అధికరణ ప్రకారం రెండు అంతకన్నా ఎక్కువ రాష్ట్రాలు రాష్ట్ర జాబితాలోని విషయాలపై ఉమ్మడి శాసనాన్ని చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థన చేయవచ్చును. రాష్ట్ర ప్రభుత్వాల కోరికను అనుసరించి రాష్ట్ర జాబితాలోని విషయాలపై శాసనాలు చేసే అధికారం కేంద్రం కలిగి ఉంది. ఆర్థికపరంగా సమృద్ధిగా లభ్యమయిన పాటు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలపై ఆధిపత్యం కలిగి ఉండి కేంద్రీకృత ధోరణి ద్వారా మన రాజ్యాంగంలో కలదు. ఉమ్మడి జాబితాపై పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి ఆధిపత్యం ఉంటుంది. అదేవిధంగా మన దేశ ఆధారపడిన అవశిష్ట అధికారాలను కేంద్ర ప్రభుత్వానికి కేటాయించడం కేంద్రీకృత ధోరణికి నిదర్శనంగా పేర్కొనవచ్చు.

Downloaded at : www.ourstudycircle.in

పరిపాలనా సంబంధాలు:

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ పరిపాలనా పరిధిని అనుసరించి పాలనా కార్యక్రమాలను నిర్వహిస్తాయి. 256 అధికరణ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిపాలనా కార్య నిర్వహణను పార్లమెంటు చేసే చట్టాలకు మరియు కేం.ప్ర కార్యనిర్వహణకు అనుగుణంగా నిర్వహించవలెను. కేంద్ర చట్టాల అమలుకై కేంద్రం రాష్ట్రాలకు తగిన ఆదేశాలను జారీ చేయవచ్చును. 257 అధికరణ ప్రకారం జాతీయ ఆస్తుల సంరక్షణార్థం కమ్యూనికేషన్లు, రైల్వేలు మొదలైన వాటి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం పరిపాలనా బాధ్యతలను అప్పగించవచ్చును. 258 అధికరణను అనుసరించి రా.ప్ర అనుమతితో కేంద్రం రాష్ట్రాలకు బాధ్యతలను అప్పగిస్తుంది. వాటి నిర్వహణకు అవసరమైన ఖర్చులను కేం.ప్రభుత్వమే భరిస్తుంది.

262 అధికరణ ప్రకారం అంతర్రాష్ట్ర నదీజలాల పంపకం విషయాలలో రాష్ట్రాల రాష్ట్రాల మధ్య ఏర్పడిన తలెత్తినటువంటి నదీజలాలను న్యాయబద్ధంగా పంపకం చేయడం కోసం 'కేంద్ర జలవనరుల సంస్థను' మరియు ట్రిబ్యునల్‌ను నియమించును. అధికారం కేంద్రం కలిగి ఉంటుంది. నదీజలాల పంపకం విషయంలో కేం.ప్ర 'బచావత్ ట్రిబ్యునల్' ద్వారా కృష్ణా నదీజలాల పంపకం, 'ఎరాడి ట్రిబ్యునల్' ద్వారా రావి, బియాస్ నర్మద నదీజలాల పంపకం చేయడం జరిగింది. కేంద్రానికి రాష్ట్రాలకు అదేవిధంగా రాష్ట్రాల రాష్ట్రాల మధ్య తలెత్తే వివాదాలను చర్చల ద్వారా సామరస్యంగా పరిష్కరించుకోవడం కోసం 263 అధికరణ ప్రకారం ప్రధానమంత్రి అధ్యక్షతన ఒక అంతర్రాష్ట్ర కౌన్సిల్‌ను ఏర్పాటు చేయవచ్చును. 1990లో V.P. సింగ్ ప్రభుత్వం మనదేశంలో మొదటిసారిగా అంతర్రాష్ట్ర కౌన్సిల్‌ను ఏర్పాటు చేసినది.

రాష్ట్రాల పరిపాలనలో కీలక పాత్రను పోషించే గవర్నర్లను కేంద్ర ప్రభుత్వమే నియమిస్తుంది. 355 అధికరణ రాష్ట్రాల రక్షణ బాధ్యతను కూడా కేంద్రం నిర్వహించవలసి ఉంటుందని పేర్కొంటున్నది. 365 అధికరణ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పరిపాలనాపరమైన ఆదేశాలను

Downloaded at : www.ourstudycircle.in

జారీచేసే అధికారాన్ని కల్పిస్తుంది. కేంద్రం తరచూ పలు ఆదేశాలను రాష్ట్రాలు పాటించక పోవడం వల్ల ఘర్షణలు ఏర్పడుతుండగా ఆ రాష్ట్ర ప్రభుత్వాల పై చర్య తీసుకొనే అధికారం కేంద్రం కలిగి ఉంటుంది. 1968 లో కేరళలోని EMS నంబూద్రిపాద్ ప్రభుత్వాన్ని రద్దు చేయడం జరిగింది. రాష్ట్రాలలో రాజ్యాంగ యంత్రాంగం విఫలమైనప్పుడు 356 అధికరణాన్ని అనుసరించి ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలనను విధించవచ్చును. భారత రాజ్యాంగంలో అత్యంత వివాదాస్పదమైన అధికరణంగా పేర్కొనబడిన ఈ అధికరణ ఆచరణలో దుర్వినియోగం చేయబడింది అని రాజ్యాంగపునః సమీక్ష కమీషన్ పేర్కొన్నది. రాష్ట్రాల వివాదాలను అత్యంత కీలక పాత్ర పోషించే అఖిలభారత సర్వీసుల ఉద్యోగులు అయిన IAS, IPS, IFS వంటి అధికారులను ఎంపిక చేసే UPSC ను నియమించేది, నియంత్రించేది కేంద్ర ప్రభుత్వమే. జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో కేంద్రం రాష్ట్రాలకు పాలనాపరమైన ఆదేశాలను జారీ చేస్తుంది. అదే విధంగా రాష్ట్రాలలో శాంతిభద్రతల పరిరక్షణ చేయడంలో కేంద్ర సాయుధ బలగాలను వినియోగించే అధికారం కేంద్రప్రభుత్వం కలిగి ఉన్నది.

భారత రాజ్యాంగంలో కేంద్ర రాష్ట్రాల మధ్యగల పరిపాలనా సంబంధాలను విమర్శకులు కేంద్రీకృత ధోరణికి నిదర్శనంగా పేర్కొంటారు. రాష్ట్ర ప్రభుత్వాల స్వీయ ప్రతిపత్తికి భంగం కలిగించే అనేక అంశాలు ఈ భాగంలో కలవని పేర్కొంటారు. 356 అధికరణ రాష్ట్ర ప్రభుత్వాల మనుగడకు ప్రమాదం కత్తిలాగాను, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాల పాలిట చావు శిక్ష వంటిదిగా డా॥ బి.ఆర్. అంబేద్కర్ పేర్కొనడం గమనించదగినది.

ఆర్థిక సంబంధాలు :

రాజ్యాంగం లోని 12 వ భాగంలో కేంద్ర రాష్ట్రాల మధ్యగల ఆర్థిక సంబంధాలను గురించి పేర్కొన్నారు. 265 అధికరణ ప్రకారం శాసనసభలో చట్టబద్ధంగా తప్ప మరేవిధంగాను పన్నులు విధించడానికి అవకాశం లేదు. కన్సాలిడేటెడ్ ఫండ్, కేంద్ర పద్దులు, విదేశీ విరాళాలు వినియోగించుకుంటూ

Downloaded at : www.ourstudycircle.in

కలిగి ఉండగా; గ్రీన్ ట్యాక్స్, వృత్తి ట్యాక్స్ వంటి మూడు అంశాలపై పన్నులు విధించి వసూలు చేసే అధికారం కేంద్రం కలిగి ఉన్నది. వ్యవసాయంపై, భూమి శిస్తు, రాష్ట్ర ఎక్సైజు, వినోదం, అమ్మకపు పన్ను వంటి 20 అంశాలపై పన్నులు విధించు అధికారం రాష్ట్రాలు కలిగి ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆదాయంతో పోల్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ఆదాయ వనరులు పరిమితం అని తెలుస్తున్నది. ఆర్థిక పరమైన కేంద్రీకరణను ఆధారం చేసుకొని "Union and States' Relations" అను గ్రంథంలో K. సంతానం భారత దేశ కేంద్రీకృత పాలనాత్మక వ్యవస్థగా వర్ణించారు. ప్రణాళికా సంఘం కేంద్రానికి రాష్ట్రాలకు మధ్యగల ఆర్థిక సంబంధాలలో రాష్ట్రాలు కేంద్రంపై ఆధారపడటం కేంద్రం యొక్క ఆదాయ వనరుల నుంచి ఎక్కువ రాష్ట్రాలకు కేటాయించబడుట జరుగుతున్నది. 2000 సం॥లో 80 వ రా॥ సవరణను అనుసరించి కేంద్రం యొక్క ఆదాయంలో 71% కేంద్ర ప్రభుత్వానికి కేటాయించాలని 29% రాష్ట్రాల వాటాగా నిర్ణయించడం జరిగింది.

268 అధికరణను అనుసరించి స్టాంపు డ్యూటీ, పాలిసీ మందులు మందులు, అలంకరణ వస్తువులు వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం పన్నులు విధించగా రాష్ట్రాలు వసూలు చేసి వినియోగించుకుంటున్నాయి. 269 వ అధికరణ ప్రకారం, ఎస్టేట్ డ్యూటీస్, రైల్వేలు, విమానయానం, నౌకాయానం వంటి రవాణాపై విధించబడే పన్నులను కేంద్రం విధించి వసూలు చేసి నష్టానికి రాష్ట్రాల వినియోగానికి వదిలివేస్తుంది. 270 అధికరణ ప్రకారం, ఆదాయపు పన్నును కేంద్రం విధించి వసూలు చేసినప్పటికీ కేంద్రరాష్ట్రాల మధ్యన పంపిణీ జరుగుతుంది. 275 అధికరణ ప్రకారం రాష్ట్రాల యొక్క బడ్జెట్లను పరిశీలించినట్లైతే లోటుబడ్జెట్‌తో గల్గిన పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రాలకు సహాయక గ్రాంట్లను విడుదల చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు RBI నుండి Over draft ను తీసుకోవాలంటే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ యొక్క అనుమతి పొందుట తప్పనిసరి.

కేంద్రీయ ప్రణాళికలను మార్గదర్శకాలుగా రాష్ట్రాల యొక్క ప్రణాళికలను రూపొందించుకొనవలసి ప్రణాళికా సంఘం కేంద్రీకృతమైన ప్రణాళికా విధానం

Downloaded at : www.ourstudycircle.in

అనగా వీటిలో రాష్ట్రాలకు ఎలాంటి ప్రమేయము ఉండదు. ప్రాతిపదికల ఆధారంగా కేంద్ర రాష్ట్రాల మధ్య ఆదాయాన్ని పంపిణీ చేసే finance commission ను 280 అధికరణ ప్రకారం కేంద్ర ప్రభుత్వమే నియమిస్తుంది. finance commission సూచనల ప్రకారం, కేటాయించబడిన నిధులను రాష్ట్రాలు వినియోగించిన సందర్భంలో రాష్ట్రాల యొక్క ఖర్చులను ఖాతాలను తనిఖీ చేసే CAG ను కేంద్ర ప్రభుత్వమే నియమిస్తుంది.

ఆంధ్ర ప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (APSRTC) Vs ఆదాయపన్ను విభాగం - హైదరాబాదు మధ్య జరిగిన వివాదంలో SC రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాపారం చేసే కార్పొరేషన్లపై, వాటి ఆదాయంపై పన్ను విధించవచ్చు అని తీర్పునిచ్చినది. కానీ, 285 అధికరణను అనుసరించి కేం.ప్ర ఆస్తులపై ప్రత్యేకంగా రాష్ట్రాలు కేంద్రం వినియోగించు ఆస్తుల పై పన్నులు విధించరాదని పేర్కొంటున్నది. 302 అధికరణ ప్రకారం అవసరమైతే స్వేచ్ఛా వ్యాపార వాణిజ్య చట్టాలను రూపొందించు అధికారం కేంద్రం కలిగి ఉంటుంది. 304 అధికరణ ప్రకారం అంతర్రాష్ట్ర వ్యాపార వాణిజ్య చట్టాలను కూడా కేంద్రమే రూపొందిస్తుంది. 307 అధికరణను అనుసరించి అవసరమైతే అంతర్రాష్ట్ర వ్యాపార వాణిజ్య మండలిని ఏర్పాటు చేయగలది కేంద్ర ప్రభుత్వము. ఇవేగాక ఎలాంటి తగ్గింపుల నిధులు అందించి అనగా ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి కేంద్ర ప్రభుత్వము రూపొందించి అమలు చేస్తుంది.

360 అధికరణ ప్రకారం దేశంలో ఆర్థిక అత్యవసర పరిస్థితి విధించిన సందర్భంలో కేంద్రం జారీ చేసే ఆర్థిక పరమైన ఆదేశాలను రాష్ట్రాలు తప్పనిసరిగా పాటించాలి. ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలను తగ్గించాలని రాష్ట్ర బడ్జెట్ బిల్లులను కేంద్ర ప్రభుత్వానికి పంపడం, ద్రవ్య చట్టాలను పాటించడం వంటి ఆదేశాలను కేంద్రం రాష్ట్రాలకు జారీ చేయవచ్చును. ఆర్థిక విషయాలలో రాష్ట్ర ప్రభుత్వాలు పరిస్థితి కేంద్ర ప్రభుత్వము పై ఆధారపడి ఉండటం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు

Downloaded at : www.ourstudycircle.in

ఉద్దేశించిన పాలనాపరమైన స్థాయిలో దిశానిర్దేశనం ఎంతైనా అవసరమని తెలిపారు. జస్టిస్ P.B. గజేంద్ర గడ్కర్ రాష్ట్రాలు సమర్థవంతంగా పరిపాలన నిర్వహించాలంటే రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చవలసిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.

32 5th Jan'11

(2) ⇒ భారతదేశం ఒక సహకార సమాఖ్య - చర్చించుము?

భారత రాజ్యాంగ నిర్మాతలు మన రాజ్యాంగాన్ని సమాఖ్య మరియు ఏకకేంద్ర ప్రభుత్వ లక్షణాలతో కూడిన అర్థ సమాఖ్య విధానాన్ని రూపొందించారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాల పంపిణీ జరిపినప్పటికీ బలమైన కేం. ప్రభుత్వ నిర్మాణం చాలామంది వంటి అవశిష్టాధికారాలు మరియు ప్రముఖ పాలనా శాస్త్రవేత్త వీల్ కే.సి. వేర్ ఈ విధానాన్ని బలహీనమైన సమాఖ్యగా అభివర్ణించారు. భిన్నత్వంలో ఏకత్వం నెలకొల్పాలనే మన దేశంలో ఏకత్వాన్ని సాధించాలనే ఉద్దేశ్యంతో భారతదేశ ప్రత్యేక పరిస్థితులను ఆధారం చేసుకొని ఏక కేంద్ర సమాఖ్య లక్షణాల కలయికగా మన రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారు. భారత రాజ్యాంగం లో కేంద్రీకృతమైన ధోరణి ఎక్కువగా కలదని సర్. ఐవర్ జెన్నింగ్స్ పేర్కొన్నారు. గ్రాన్ విల్ ఆస్టిన్ తన ప్రసిద్ధ గ్రంథమైన 'Indian Constitution Corner Stone of the Nation' లో భారత రాజ్యాంగంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అనేక సహకార సంబంధ లక్షణాలు ఉన్నందున దీనిని సహకార సమాఖ్యగా పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్మాణాత్మక సహకార సంబంధాలు నెలకొల్పుట ద్వారానే మన దేశంలో ఐక్యతను పెంపొందించవచ్చునని D.N. బెనర్జీ అభిప్రాయపడినారు.

252 అధికరణను అనుసరించి రెండు అంతకంటే ఎక్కువ రాష్ట్రాలు రాష్ట్ర జాబితాకు సంబంధించిన విషయాలపై ప్రత్యేక అంశంపై శాసనాలను చేయాలని కేంద్రాన్ని కోరవచ్చును. 1972 లో రూపొందించబడిన వన్యప్రాణుల సంరక్షణ చట్టం, 1986 లో రూపొందించబడిన పట్టణ భూగరిష్ట పరిమితి చట్టాలు రాష్ట్ర ప్రభుత్వాలు కోరినందున రూపొందించ-

Downloaded at : www.ourstudycircle.in

రూపొందించబడినది మాత్రమే. 249 అధికరణను అనుసరించి 1969 లో జాతీయ ఖాద్యాల సంరక్షణకై కేంద్ర ప్రభుత్వం రాజ్యసభ తీర్మానం అనుసరించి చేయబడిన చట్టం రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడుటకు ఉద్దేశించబడినది. 257 మరియు 258 అధికరణలు కేంద్ర ప్రభుత్వం తన విధి నిర్వహణలో రాష్ట్రాల యొక్క సహకారాన్ని తీసుకొనుటకు ఉద్దేశించబడినందున పేర్కొనవచ్చును. ప్రాంతీయ రాష్ట్రాల సంరక్షణలోను, రక్షణకు సంబంధించిన విభాగాల విషయాలలోను రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదంతో వాటి ప్రత్యేక బాధ్యతలను కేంద్రం రాష్ట్రాలకు అప్పగించవచ్చును. విభాగాలకు అయ్యే ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది.

భారత రాజ్యాంగం ఆర్థిక విషయాలలో కేంద్రీకృత ధోరణిని స్పష్టంగా కనబరుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ఆర్థిక ద్రవ్యలోటును భర్తీ చేయుట కొరకు ఉత్పాదకతగా ఉండిన పరిశ్రమల అభివృద్ధి కోసం 275 అధికరణను అనుసరించి కేంద్ర ప్రభుత్వం సహాయక నిధులను అందజేయవచ్చును. 292 అధికరణను అనుసరించి రాష్ట్రాలు విదేశీ రుణాలను సేకరించు సందర్భంలో కేవలం రాష్ట్ర ప్రభుత్వాల సంఘటిత నిధులను గ్యారంటీ ఇవ్వడమే గాక కేంద్ర ప్రభుత్వం కూడా తన సంఘటిత నిధిని పూచీకత్తుగా ఇవ్వవలసి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల జీతభత్యాలు చెల్లించలేని సందర్భంలో కేంద్ర ప్రభుత్వం యొక్క అనుమతిని అనుసరించి మాత్రమే RBI నుండి Overdraft ను తీసుకోగలుగుతుంది. ప్రాంతీయ పార్టీలు అను పక్షం రాష్ట్రాలలో లేని దృష్ట్యాకి రాష్ట్రాలకు తగిన వాటా సంక్రమించాల్సిన రాజ్యాంగ సంస్థలు విశ్లేషిస్తూ మరింత సంఘర్షణలు తలెత్తి నాడు కేంద్ర ప్రభుత్వ సాధారణ బలాల సమావేశాలు ప్రభావం వంటి కలహాలు తలెత్తుతాయి. మన రాజ్యాంగంలో పేర్కొన్న నీటి సహకార విధానాల ప్రకారం కేంద్ర-రాష్ట్రాల మధ్యన సత్సంబంధాలు బలపడవలెను కావాలంటే పెంచవలెను. ~~263 అధికర~~

Downloaded at : www.ourstudycircle.in

263 అధికరణను అనుసరించి ఏర్పాటు చేయబడు అంతర్రాష్ట్ర కౌన్సిల్ కేంద్రానికి రాష్ట్రాలకు, అదేవిధంగా రాష్ట్రాలకు రాష్ట్రాలకు మధ్య తలెత్తే వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకునేందుకు ఉపయోగపడుతుంది. 1956 లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ తరువాత ఏర్పాటు చేయబడిన జోనల్ కౌన్సిల్స్/ ప్రాంతీయ మండలాలు ప్రాంతీయంగా రాష్ట్రాల మధ్య సహకారాన్ని పెంపొందించేవిగాక ప్రణాళికల అమలులో కేంద్రానికి రాష్ట్రాలకు మధ్య వారధిగా సహకారాత్మక బాధ్యతలకు కృషి చేస్తాయి. మన దేశంలో అంతర్రాష్ట్ర నదీజలాల పంపకంనకు సంబంధించిన వివాదాల పరిష్కారం మరియు ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేయు అధికారం 262 అధికరణ కేంద్రానికి కల్పించబడింది. నదీజలాలపై తలెత్తే వివాదాలను పరిష్కరించుటకు కేంద్రం "బచావత్ ట్రిబ్యునల్" వంశధార కమిషన్ మరియు బ్రిజేష్ కమిషన్లను ఏర్పాటు చేసింది. దేశంలో మత సామరస్యంను కాపాడి ప్రజాస్వామ్య విలువలను పెంపొందించుటకు జాతీయ సమైక్యతా మండలి ఒక వేదికగా పనిచేస్తుంది.

రాజ్యాంగం అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య 1967 తరువాత అనేక సమస్యలు తలెత్తినప్పుడు ఆ సమస్యల పరిష్కారానికి నియమించబడిన వివిధ కమిషన్లు జాతీయ సమైక్యతను మరియు రాష్ట్రాల హక్కులను సమన్వయపరచు పద్ధతిగా మన దేశంను ఆర్థిక దృష్ట్యా కేంద్రానికి రాష్ట్రాలకు మధ్య సంఘర్షణ కంటే సహకారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించాయి. సర్కారియా కమిషన్ రాష్ట్రాల హక్కులకు ప్రాధాన్యత ఇస్తూనే దేశ సమైక్యతా ప్రాధాన్యతను కూడా నొక్కి చెప్పింది. 2002 లో రాజ్యాంగ పునః సమీక్ష కమిషన్ మన దేశంలో కేంద్రం మరియు రాష్ట్రాలు వ్యక్తిగాను మరియు సంయుక్తంగాను సహకార సమాఖ్యను బలోపేతం చేయుటకు కృషి చేయవలసిన అవసరం ఉన్నదని పేర్కొన్నది. మత సంఘర్షణలు, ఉగ్రవాదం, తీవ్రవాదం

www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

వేర్పాటువాదం వంటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొని దేశ అభివృద్ధికి పాటుపడాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మరియు రాష్ట్రాల రాష్ట్రాల మధ్య సహకార సంబంధాలను నెలకొల్పాలని ప్రముఖ [illegible] G.N. Joshi వంటి రాజ్యాంగ విశ్లేషకులు అభిప్రాయపడినారు.

6th Jan 11

(3) ⟹ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలు/ సమస్యలు తలెత్తుటకు గల కారణాలను విశ్లేషించండి.

భారత రాజ్యాంగాన్ని ఏకకేంద్ర సమాఖ్య లక్షణాల కలయికగా రూపొందించినారు రాజ్యాంగ నిర్మాతలు. భారత రాజ్యాంగం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరిగిన అధికారాల పంపిణీకి అనుగుణంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తమ అధికార పరిధిలో కొన్ని విధులను నిర్వహిస్తున్నాయి. కేంద్ర మరియు రాష్ట్ర స్థాయిల్లో వివిధ రాజకీయ వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేయుచున్నప్పటికి జాతీయ సమైక్యతను రాష్ట్రాల హక్కులను సమన్వయ పరచు క్రమంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య శాసన పరమైన, పరిపాలన పరమైన, ఆర్థిక పరమైన సంబంధాలు కలవు. గడచిన ఆరు దశాబ్దాల కాలంలో కేంద్రానికి రాష్ట్రాల మధ్య సహకార సంబంధాలతో పాటు అనేక సందర్భాలలో వివాదాలు మరియు సమస్యలు కూడా తలెత్తినవి. రాజ్యాంగంలోని కేంద్రీకృత లక్షణాలను రాష్ట్ర ప్రభుత్వాలు ప్రశ్నించిన సందర్భాలున్నను 1967 లో భారత రాజకీయ [illegible] 4వ సాధారణ ఎన్నికల అనంతరం సంభవించిన మార్పులు ముఖ్యంగా కేంద్ర-రాష్ట్రాల మధ్య వివాదాలకు పునాదులు వేసెను. సర్వతో రాష్ట్ర స్థానాలలో నియమించిన రాష్ట్ర ప్రభుత్వాలు తమ అధికారాల కోసం, ఆర్థిక వనరుల కోసం చేసే ప్రయత్నాలు వివాదాలు తలెత్తుటకు కారణాలుగా చెప్పవచ్చును. కేంద్ర రాష్ట్రాల మధ్య తలెత్తిన వివాదాల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన కమీషన్లు సమస్యలను సాధించుటకు అనేక సలహాలు ఇచ్చినవి.

www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

భారత రాజ్యాంగంలో అధికారాల కేంద్రీకృత ధోరణి అధికంగా ఉన్నది. కేంద్ర ప్రభుత్వానికి 97 అంశాలపై అధికారాలు కల్పించుటతో పాటు ఉమ్మడి జాబితా పై కూడా విస్తృతంగా అధికారాన్ని కల్పించడం, అవశిష్ట అధికారాలు కేంద్రానికే కేటాయించినారు. రాష్ట్ర ప్రభుత్వాలు చాలా భాద్యతలను నిర్వర్తించవలసి ఉండటంతో తగిన అధికారాల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడటం కేంద్రం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడంతో వివాదాలకు ఆస్కారం ఏర్పడింది.

1967 లో జరిగిన 4వ సాధారణ ఎన్నికల తరువాత 9 రాష్ట్రాలలో అధికారం లోకి వచ్చిన ప్రాంతీయ పార్టీలు రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు కల్పించాలని డిమాండ్ చేయడం కేంద్రంలో అధికారంలో గల కాంగ్రెస్ ప్రభుత్వం నిరాకరించడంతో రాజకీయ కారణాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలపై ప్రభావం చూపి వివాదాలకు కారణం అయ్యాయి.

రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే సంక్షేమ పథకాలకు అవసరమయ్యే ఆర్థిక నిధులను స్వతంత్రంగా సమకూర్చుకొను స్థితిలో లేకపోవడం ఆర్థిక వనరుల కోసం అధికంగా కేంద్రంపై ఆధారపడవలసి ఉన్నది. కేంద్ర ప్రభుత్వం పన్నుల వనరులను రాష్ట్రాలకు కల్పించు వాటా పదింటిలో 21% ఉండగా 80వ రా॥ సవరణ ద్వారా 29% కు పెంచినారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వాలు 36.7 % మాత్రమే Matching grant లను సమకూర్చుకొనలేని స్థితిలో ఉండడం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలను కూడా అందించలేని స్థితిలో లేకపోవడం, పరిశ్రమల స్థాపన, విద్యుత్ రంగాల అభివృద్ధి కోసం అంతర్జాతీయ సంస్థలను ఆశ్రయించడం, అదనంగా సంభవించు ప్రకృతి వైపరీత్యాలనుండి కాపాడు కొనుటకు కేంద్రంపై ఆధారపడవలసి రావడం. అనగా ఆర్థిక కారణాలు కూడా వివాదాలకు కారణం అవుతున్నాయి.

రాజ్యాంగంలో వివాదాస్పదమైన అధికరణగా పేర్కొనబడు 356 అధికరణను పక్షపాత ధోరణితో ఉపయోగించడం, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం అకారణంగా రద్దు చేయడం రాష్ట్ర ప్రభుత్వాల ఉనికికి ప్రమాదంగా పరిణమించినది.

[illegible] మేరకు 356 అధికరణ

Downloaded at : www.ourstudycircle.in

100 సార్లకు పైగా దుర్వినియోగం చేశారని పేర్కొనడం గమనార్హం.
రాష్ట్రాల పరిపాలనలో అత్యంత కీలక పాత్ర పోషించు గవర్నర్ వ్యవస్థ
వివాదాస్పదం కావడం, వివాదాస్పద వ్యక్తులను గవర్నర్లుగా నియమించడం, వారు రాష్ట్ర రాజ్యాంగ అధిపతులుగా కన్నా కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులుగానే వ్యవహరించడం, AP గవర్నర్ రామ్‌లాల్, UP గవర్నర్ రమేష్
సర్కారియా భండారి, ఝార్ఖండ్ గవర్నర్ సయ్యద్ సిబ్తే రజీ మొదలగు వారు తీసుకున్న నిర్ణయాలు మన దేశంలో కేంద్ర రాష్ట్రాల మధ్య వివాదాలు తలెత్తడానికి ముఖ్య కారణాలుగా పేర్కొనవచ్చును.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల వ్యవహారాలలో అధికంగా జోక్యం చేసుకోవడం, సాధారణ పరిస్థితులలో కూడా కేంద్రం తన ఆధిపత్యాన్ని కొనసాగించడం మరొక ముఖ్య కారణంగా పేర్కొనవచ్చు. కేరళలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె సందర్భంగా, బెంగాల్‌లో కేంద్ర సాయుధ బలగాల మోహరింపు సందర్భంగా వివాదాలు తలెత్తినవి. RBI నుండి రాష్ట్రాలు Overdraft తీసుకొను సందర్భంలో కూడా కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య ఏర్పడిన వివాదాల మరొక కారణంగా పేర్కొనవచ్చు. M.C. సెతల్వాద్ నేతృత్వంలోని పరిపాలన సంస్కరణల కమీషన్ కేంద్రం అధికంగా రాష్ట్రాల వ్యవహారాలలో జోక్యం చేసుకుంటుందని ఉద్దేశ్యపూర్వక చర్యలు చేపట్టాలని సూచించడం గమనించదగినది / గమనార్హం.

రాష్ట్రాలలో పెరుగుతున్న ప్రాంతీయ పార్టీల ప్రాబల్యం జాతీయ రాజకీయాలను కూడా శాసించగలిగే స్థితికి రావడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు అధికంగా స్వయం ప్రతిపత్తిని కోరుకోవడం వంటి అంశాలు వివాదాలకు కారణాలుగా పేర్కొనవచ్చు. 1981లో భారత మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి సర్దార్ వల్లభాయి పటేల్ స్మారక ఉపన్యాసంలో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిపై చేసిన వ్యాఖ్యలు మన దేశంలో చర్చకు దారి తీసినవి. రాజమన్నార్ కమిటీ చేసిన సూచనలను దేశంలో అమలు

Downloaded at : www.ourstudycircle.in

సెతల్వాడ్ వ్యాఖ్యానాలు గమనించదగ్గ అంశం.

భారత సమాఖ్యను సమర్థవంతంగా నిర్వహించాలంటే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంఘర్షణ కన్నా సహకారం అవసరం. సహకార సమాఖ్య ద్వారానే సమాఖ్య ప్రయోజనాలు సాధించబడతాయి. రాష్ట్రాల న్యాయబద్ధమైన వాటాలను కాపాడుటతో పాటు వాటి స్వయం ప్రతిపత్తికి భంగం కలిగించు విధంగా కేంద్రం జోక్యం చేసుకోకుండా ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వాలు తమ ప్రాంతీయ ప్రయోజనాలతో పాటు జాతీయ ప్రయోజనాలతో కూడా సమన్వయం సాధించాలి. జస్టిస్ కోకా సుబ్బారావు & K.P. ముఖర్జీల అభిప్రాయం ప్రకారం, రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాలకు కల్పించబడిన అధికారాలను నిర్వహించు క్రమంలో కేంద్రం జోక్యం కలిగించుకోరాదు. వాటి స్వయం ప్రతిపత్తికి భంగం కల్గరాదు. 1994 లో S.R. బొమ్మై కేసులో సుప్రీంకోర్టు భారత సమాఖ్య విధానానికి భంగం కలిగించు విధంగా కేంద్రం జోక్యం చేసుకోరాదు అని పేర్కొన్న అంశం గమనించదగినది.

(4) ⇒ కేంద్ర రాష్ట్రాల మధ్య గల వివాదాలు. పరిష్కారాలకు తీసుకోవలసిన చర్యలు

భారత సమాఖ్య నిర్మాణంలోను మరియు పని విధానంలోను వ్యవస్థాగతమైన ఆచరణాత్మకమైన అనేక సమస్యలను ఎదుర్కొన్నది. డా॥ బి.ఆర్ అంబేద్కర్ అనుసరించి మన రాజ్యాంగం పరిస్థితులను అనుసరించి సమాఖ్యగాను మరియు ఏకకేంద్ర ప్రభుత్వంగాను వ్యవహరిస్తుందని పేర్కొన్న అంశం మనదేశంలో కేంద్రీకృత పాలనా వ్యవస్థకు దారితీయుటకు కారణం అయినది. భారతదేశంలోని ఏకపార్టీ ఆధిపత్య వ్యవస్థ అధికారాల కేంద్రీకరణ, కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలు తలెత్తుటకు కారణం అయినది. బహుళ పార్టీలు నెలకొన్న నేపథ్యంలో రాష్ట్రాలు స్వయం ప్రతిపత్తి కోసం మరిన్ని అధికారాల కోసం ప్రయత్నించడం వివాదాలు మధ్య కారణాలుగా పేర్కొనవచ్చు. 1967 తరువాత భారతదేశంలో సంకీర్ణ ప్రభుత్వాల ప్రభావం కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కలదు. K. సంతానం అభిప్రాయం ప్రకారం

Downloaded at : www.ourstudycircle.in

సిద్ధాంత పరంగా మన దేశం సమాఖ్య విధానంను అనుసరించాలని భావించి నప్పటికీ ఆచరణలో కేంద్రీకృత ధోరణిని అనుసరించినది అని చెప్పొచ్చు. పరిపాలనా సంస్కరణల కమీషన్ రాజమన్నార్ సంఘం, రాజ్యాంగ పునః సమీక్ష కమీషన్ మరియు సర్కారియా కమీషన్లు కేంద్ర రాష్ట్రాల మధ్యగల వివాదాల పరిష్కారం కోసం అనేక సూచనలు చేసినవి. భారత సమాఖ్య కేంద్రానికి ఎక్కువ అధికారాలను కల్పించి రాష్ట్రాలకు తక్కువ అధికారాలను కల్పించిన నేపథ్యంలో రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలను కల్పించుట కోసం రాజ్యాంగాన్ని సవరించాలని తమిళనాడు ప్రభుత్వంచే నియమించబడిన రాజమన్నార్ సంఘం సిఫారసు చేసినది. మనదేశ సమైక్యతను సమగ్రతను సంరక్షించే నేపథ్యంలో బలమైన కేంద్ర ప్రభుత్వ ఆవశ్యకతను గుర్తిస్తూ రాష్ట్రాల హక్కుల భంగం కలిగించకుండా రాష్ట్రాల పరిపాలనలో జోక్యం కలగజేసుకోకుండా చాలా స్వతంత్రతకు భంగం కలగకుండా చూడాల్సిన ఆవశ్యకత ఎంతైనా కలదని మొత్తం రాష్ట్రపతి పాలన సందర్భంలో చెప్పిన అంశం గమనించదగినది.

భారత రాజ్యాంగంలో అత్యంత వివాదాస్పదమయిన అధికరణ ప్రకారం 356 ను దుర్వినియోగం చేయకుండా అవసరమయిన రాజ్యాంగ సవరణలను చేపట్టాలని తెలిపింది. గవర్నర్ పదవి విషయంలో కూడా రాష్ట్రపతి పాలన విధించరాదని సర్కారియా కమీషన్ మరియు రాజ్యాంగ పునఃసమీక్ష కమీషన్లు చెప్పిన విషయం ప్రాముఖ్యతను కలిగి ఉంది. కేంద్ర ప్రభుత్వం చివరి అస్త్రంగా మాత్రమే కాదా, ఏ రాష్ట్రాలు రాజ్యాంగ యంత్రాంగ విచ్ఛిన్నం చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయిన సందర్భంలో మాత్రమే దీనిని ఉపయోగించాలని పేర్కొంటూ రాష్ట్రపతి పాలన ప్రకటనను పార్లమెంటు ఆమోదించిన తర్వాతే ఆ రాష్ట్ర శాసనసభను రద్దు చేయాలని రాజ్యాంగ పునఃసమీక్ష కమీషన్ చెప్పిన అంశం ఎంతో కీలకమయినది. సమాఖ్య వ్యవస్థకు రాష్ట్రాల స్వేచ్ఛకు భంగం కలిగించు [illegible]

Downloaded at : www.ourstudycircle.in

S.R. బొమ్మై కేసులో ఇచ్చిన తీర్పు ఆదర్శమయినదిగా రాజ్యాంగ నిపుణులు పేర్కొంటారు.

వివాదాస్పదం కాని వ్యక్తులను గవర్నర్లుగా నియమించాలని, గవర్నర్ల పేర్లను సూచించేందుకు ప్రధాన మంత్రి అధ్యక్షతన ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని క్రియాశీలక రాజకీయాలలో పాల్గొన్నవారిని గవర్నర్లుగా నియమించరాదని వివిధ కమీషన్లు సర్కారియా కమీషన్ & సర్కారియా కమీషన్ చేసిన సూచనలు పాటించాల్సిన అవసరం కలిగినది. రఘునందన్ లెల్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా మధ్య గల కేసులో గవర్నర్లు రాజ్యాంగబద్ధమైన అధికారులుగా మాత్రమే వ్యవహరించాలని, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులుగా వ్యవహరించరాదని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ముఖ్యమైనదిగా భావించవచ్చు. గవర్నర్లను నియమించేప్పుడు ఆ రాష్ట్ర ప్రభుత్వంతో తప్పనిసరిగా సంప్రదించాలి. గవర్నర్ల ప్రవర్తనా నియమావళిని ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా కలదు.

కేంద్రానికి రాష్ట్రాల మధ్య తలెత్తుతున్న అంతర వివాదాల ప్రధాన కారణంగా ఆర్థికపరమైన వాటిని పేర్కొనవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయ వనరులతో పోల్చినప్పుడు కేంద్రం యొక్క వనరులు అధికంగా కలవు. రాష్ట్రాలు ఎక్కువగా కేంద్రంపై ఆధారపడవలసి వస్తుంది. 14వ ఫైనాన్స్ కమీషన్ పేర్కొన్నట్లు కేంద్ర ప్రభుత్వం యొక్క ఆదాయ వనరులలో 29% కాకుండా 38% వరకు పంచవలసిన అవసరం ఎంతైనా కలదు. సర్కారియా కమీషన్ సూచించినట్లు రాజ్యాంగంలోని ప్రకరణ 271 అధికరణను సవరించి ఆదాయ పన్నుపై సెస్ సర్‌ఛార్జీలను ప్రత్యేక పద్ధతులపై వచ్చే ఆదాయంలో రాష్ట్రాలకు కూడా వాటా కల్పించాల్సి ఉన్నది. రాజ్యాంగ పునః సమీక్షా కమీషన్ పేర్కొన్నట్లు ఉమ్మడి జాబితాలో పేర్కొన్న అంశాలపై చట్టాలు చేయడం విషయంలో రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు కల్పించాల్సిన అవసరం కలదు.

Downloaded at : www.ourstudycircle.in

రాజ్యాంగ మరియు రాజ్యాంగేతర సంస్థల పని విధానం సమాఖ్య వ్యవస్థను పటిష్ట పరచుటకు తోడ్పడాలి. ముందుగా పరిపాలనా సంస్కరణల కమీషన్ సిఫార్సు ఆధారంగా కేంద్ర FC సూచించిన సూచనలకు అనుగుణంగా మాత్రమే కేంద్ర రాష్ట్రాల మధ్య ఆదాయపంపిణీ జరగాలి అనగా స్వయంప్రతిపత్తి కమీషన్ సూచనలు ఆమోదయోగ్యంగా ఉండాలి. సర్కారియా కమీషన్ సిఫార్సు ఆధారంగా 'జాతీయ అభివృద్ధి మండలి' పేరును 'జాతీయ ఆర్థిక అభివృద్ధి మండలి' గా మారిస్తే దానికి రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించాల్సిన అవసరం కలదు. గనుల ఆదాయంలో రాష్ట్రాల యొక్క అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఉమ్మడి జాబితాలోని సిఫార్సు అంశాలపై కేంద్రం చట్టాలను రూపొందించేటప్పుడు రాష్ట్రాల యొక్క అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. రాష్ట్రాల రాష్ట్రాల మధ్య తలెత్తే వివాదాలను సామరస్యంగా పరిష్కరించుటకు జోనల్ కౌన్సిళ్లను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత కలదు.

1990 లో ఏర్పాటు చేయబడిన అంతర రాష్ట్ర కౌన్సిల్ ను చట్టబద్ధంగా మారిస్తే ఈ కౌన్సిల్ ద్వారా ఏర్పడిన Standing Committee క్రియాశీలక పాత్రను పోషించుట ద్వారా కేంద్రానికి రాష్ట్రాలకు, రాష్ట్రాల- రాష్ట్రాలకు మధ్య తలెత్తే వివాదాలను పరిష్కరించుకోవచ్చును. మారిన దేశ రాజకీయ పరిస్థితుల ప్రకారం జాతీయ రాజకీయాలలో ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుంటున్నారు కేంద్రం ఏకపక్ష నిర్ణయాలతో వ్యవహరించేందుకు అవకాశం లేదు. దేశం ఎదుర్కొంటున్న అనేక కాలంలోని ఆర్థిక, రాజకీయ సాంఘిక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనుటకు నిజమైన సహకార సమాఖ్యగా మారుతున్నట్లు చూడవలసిన బాధ్యత కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలపై కలదు. రాజ్యాంగ పునః సమీక్ష కమీషన్ సిఫార్సు సూచన మార్పులకు తప్పనిసరిగా పేర్కొనవచ్చు.

Downloaded at : www.ourstudycircle.in

(5) ⟹ కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (CAG) యొక్క అధికారాలను మరియు ప్రాధాన్యతను తెలుపండి.

భారత ప్రజల విత్తానికి కాపలాదారుడిగా వర్ణించబడే కాగ్ ను మన రాజ్యాంగం సృష్టించిన అధికారులందరిలోకి ప్రాముఖ్యత కలిగిన వ్యవస్థగా డా॥ అంబేద్కర్ వర్ణించినారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ఖర్చులను ఖాతాలను తనిఖీ చేసే కాగ్ ప్రభుత్వాల ఖర్చుల లోని లోపాలను వెలికి తీయడంలో కీలకపాత్ర పోషిస్తారు. రాజ్యాంగం లోని 148 అధికరణను అనుసరించి భారత రాష్ట్రపతిచే నియమించబడే కాగ్ 6 ఏండ్ల కాలం భద్రతను కల్పించుటతో పాటు సుప్రీంకోర్టు న్యాయ మూర్తులకు కల్పించే ప్రాధాన్యతను కల్పించినారు. కాగ్ సమర్పించే నివేదిక పార్లమెంటు నుండి ఏర్పడే ప్రభుత్వ ఖాతాల సంఘానికి అంతర్గత మార్గదర్శిగాను మరియు కొలమానంగా ఉపయోగపడుతుంది. భారత పార్లమెంటు ప్రభుత్వంపై ఆర్థిక పరంగా నియంత్రణ చేయడానికి అత్యంత ఉపయోగపడే సాధనంగా కాగ్ ను పేర్కొనవచ్చును. కాగ్ ఖర్చులను ఖాతాలను తనిఖీ చేయుటతో పాటు ప్రభుత్వ వ్యయానికి సంబంధించిన మార్గదర్శక సూత్రాలను కూడా తెలియజేస్తుంది.

రాజ్యాంగం లోని 151 వ అధికరణను అనుసరించి కేంద్ర ప్రభుత్వం యొక్క ఖర్చుల ఖాతాల యొక్క నివేదికను రాష్ట్రపతికి సమర్పించగా రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ఖర్చుల ఖాతాల తనిఖీ నివేదికను గవర్నరులకు సమర్పిస్తారు. కేంద్ర నివేదికను పార్లమెంటు చర్చించి ఆమోదిస్తుంది. రాష్ట్రాలు నివేదికను ఆయా శాసన సభలలో చర్చించి ఆమోదిస్తాయి. ప్రభుత్వ ఖర్చులలోని లోపాలను తెలుపుటయే కాక పొదుపును పాటించుటకు అవసరమయిన సూచనలు చేస్తుంది. విస్తృత అవకతవకలు జరిగినప్పుడు తగిన చర్యలకు సిఫార్సులు చేస్తుంది. 1976 లో అకౌంట్స్ విభాగమును కాగ్ నుండి వేరు చేయుటతో ప్రస్తుతం Auditing బాధ్యతలను మాత్రమే నిర్వహిస్తుంది. కాగ్ కేవలం చర్యలను సిఫార్సు చేస్తుంది అంతే కాని ప్రత్యక్షంగా చర్యలు తీసుకొను అవకాశం లేదు.

Downloaded at : www.ourstudycircle.in

ఖాతాలలో దాగిన కుంభకోణాలకు సంబంధించిన అంశాలను వెలికి తీయడంలోను, పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర వ్యక్తులకి లబ్ది చేకూర్చడాన్ని గుర్తించివేయడంలోను, కార్గిల్ యుద్ధ సందర్భంగా శవపేటికల కొనుగోలులో గల అవకతవకలను వెలికి తీయడం, ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టుల్లో గల లోపాలను, MP LADS నిధుల దుర్వినియోగం వంటి పలు అంశాలు వెలుగు చూడడానికి కాగ్ చేసిన కృషి కారణం అని చెప్పవచ్చు. ప్రభుత్వాలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా బాధ్యతాయుతంగా సమర్థవంతంగా పనిచేయు ప్రజాధనాన్ని నిష్పక్షపాతంగా పర్యవేక్షణ చేసే రాజ్యాంగబద్ధ అధికార వ్యవస్థ కాగ్.

'కాగ్' యొక్క నివేదికను 'శవపంచనామా' నివేదికతో పోల్చడం జరుగుతున్నది. కారణం లోపాలను ఎత్తిచూపే అధికారం మాత్రమే కాగ్ కలిగి ఉన్నది. అనగా, ప్రత్యక్ష చర్య తీసుకొనే అధికారం మాత్రం లేదు. భారత పాలనా వ్యవస్థపై అనేక పరిశోధనలు చేసిన పాల్ యాపిల్ బీ కాగ్ ను పాలనా యంత్రాంగం ప్రకారం లేనందున కీలకమైనది అనే దానిని తొలగించి కేవలం Audit అధికారిగా పరిగణిస్తే సరిపోతుందని విమర్శనాత్మక వ్యాఖ్య గమనించదగినది. ప్రముఖ భారత రాజ్యాంగ విశ్లేషకులు మరియు న్యాయవాదులు D.D.బసు భారత రాజ్యాంగం కాగ్ కు సరైన పరిధులతో అధికారాలు కల్పించలేదని తగిన న్యాయం లేదా అధికారాలు లేకపోవడం వలన ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయ లేకపోతున్నదని అనగా నామమాత్రపు అధికారిగా మిగిలిపోయారని పేర్కొనడం గమనించదగ్గ అంశం. కాగ్ నిష్పక్షపాతంగా ప్రభుత్వ శాఖల సమగ్ర సమాచారం పైన ఆర్థిక పరిపాలనా స్వతంత్రంగా అన్ని కోణాలలోను పరిశీలన చేయడం వంటి ప్రయోగాత్మకంగా కల్పించబడితే ఇంకా ప్రజాస్వామ్య స్వతంత్ర అధికారాలను ఇవ్వడం ద్వారా ఇది మరింత సమర్థవంతంగా పనిచేస్తుంది.

Downloaded at : www.ourstudycircle.in

(6) → ఎన్నికల కమీషన్ నిర్మాణాన్ని తెలిపి అధికారాలను వివరించండి. | ఎన్నికలకమీషన్ ఆర్గ్ ఇవ్ Natta

ఆధునిక యుగం ప్రజాస్వామ్య యుగం. ప్రజాస్వామ్యాలలో ప్రజలే పాలకులు గాను & పాలితులుగాను వ్యవహరిస్తారు. "ప్రజలచేత, ప్రజల కొరకు, ప్రజల కొరకు ఏర్పాటు చేసిన ప్రభుత్వ విధానమే ప్రజాస్వామ్యం" గా అబ్రహం లింకన్ వర్ణించారు. 71.4 కోట్ల మంది ఓటర్లను కలిగి ఉన్న భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు పరిపాలన నిర్వహిస్తారు. నియమ బద్ధంగా అలా జరగాలి గాని ప్రజాస్వామ్యంలో ఎన్నికలు తప్పనిసరి. భారత రాష్ట్రపతి మొదలు కాని స్థానిక సంస్థల ప్రతినిధుల వరకు ప్రజలచే ప్రత్యక్షంగానూ లేదా పరోక్షంగానూ ఎన్నుకోబడుతున్నారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా న్యాయ బద్ధంగా నిర్వహించుట కోసం స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎన్నికల కమీషన్ను ఏర్పాటు చేసినది భారత రాజ్యాంగం. 15వ భాగం లోని 324 అధికరణను అనుసరించి ఒక ప్రధాన అధికారి మరియు ఇద్దరు ఇతర అధికారులను రాష్ట్రపతి నియామకం చేస్తున్నారు. 1950లో ఏకసభ్య కమీషన్గా ఏర్పడి 1993 నుండి త్రిసభ్య కమీషన్గా వ్యవహరించబడుచుంది. రాజ్యాంగ బద్ధమైన అత్యున్నతమైన ఎన్నికలను నిర్వహించాలి ఎన్నికల కమీషన్ 1952 మొదటి సాధారణ ఎన్నికలు మొదలుకొని 2009 వరకు దేశంలో 15 సార్లు ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించుట ద్వారా భారత ప్రజాస్వామ్య పటిష్టతకు ఎన్నికల కమీషన్ ఒక మూలస్తంభంగా వ్యవహరించింది.

రాజ్యాంగబద్ధమైన అత్యున్నతమైన సంస్థగా ఎన్నికల కోసం విస్తృత అధికారాలను కలిగియుండుటచేత ఎన్నికల కమీషన్ చాలా విధులను నిర్వర్తిస్తుంది. పార్లమెంటు మరియు శాసన సభల సభ్యుల ఎన్నికల నిర్వహణలో కీలక పాత్రను పోషిస్తుంది. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ముఖ్య పాత్రను పోషించే రాజకీయ పార్టీలను గుర్తించిన రాజ్యాంగంలో ఎలాంటి ప్రస్తావన లేదు. అయినా ఎన్నికల సంఘమే పార్టీలు

Downloaded at : www.ourstudycircle.in

మరియు పోలింగు పర్యవేక్షణ ఎన్నికల కమీషన్ చేత నిర్వర్తించబడునవి మాత్రమే. కాలానుగుణంగా నియమబద్ధంగా నిర్వహించవలసిన ఎన్నికల షెడ్యూల్‌ను కమీషన్ రూపొందిస్తుంది. నామినేషన్ల స్వీకరణ పరిశీలన ఉపసంహరణ తర్వాత పోటీచేసిన అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేయటమే కాక వారికి ఎన్నికల గుర్తులను కూడా కేటాయిస్తుంది.

ఎన్నికల ప్రచారానికి సంబంధించిన నియమాలు నిబంధనలతో కూడిన ప్రవర్తనా నియమావళిని రూపొందించటం అమలు పరుస్తుంది. పోటీచేసిన అభ్యర్థులు సభలు సమావేశాలు నిర్వహించుకునే అనుమతి ఇవ్వటంతో పాటు నిర్దిష్ట నిబంధనలను కూడా అమలు పరుస్తుంది. అతిక్రమించిన వారిపై కేసులను కూడా పెట్టవచ్చును. ప్రభుత్వాలు అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా ప్రభుత్వ వాహనాలు భవనాలు స్థలాలను దుర్వినియోగ పరచకుండా అవసరమయిన కట్టుదిట్టమైన చర్యలను చేపడుతుంది. ఎన్నికల విధులను నిర్లక్ష్యించిన ప్రభుత్వ అధికారులపై చర్య తీసుకుంటుంది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయిన తేదీనుండి పూర్తి చేసేంతవరకు అధికార యంత్రాంగమంతా కూడా తన అధీన ఎన్నికల సమయంలో కమీషన్ సమస్త ఎగ్జిక్యూటివ్ అధికారాలను కూడా నిర్వర్తిస్తుంది.

ఎన్నికల నిర్వహణ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు తగిన చర్యలను చేపడుతుంది. 1988 లో సవరించబడిన ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని అనుసరించి ఎన్నికలలో ఎలాంటి అక్రమాలకు పాల్పడిన అనగా పోలింగ్ బూతుల ఆక్రమణ, రిగ్గింగ్‌కు పాల్పడటం ప్రజలను భయభ్రాంతులను చేయటం వంటి చర్యలకు పాల్పడే వారిని కారణాలను తెల్పుతూ ప్రభుత్వాలకు నివేదిక చేయటంతో పాటు ఎన్నికను వాయిదా వేయటం, రద్దు చేయటం, రీ పోలింగ్ జరపటం లేక రద్దు చేయటం వంటి నిర్ణయాలు తీసుకొనుటకు అధికారం కమీషన్‌కు కలదు. ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా ఎన్నికలను నిర్వహించుటలో ప్రధాన పాత్ర వహిస్తుంది. ఎన్నికలు పూర్తి అయిన తర్వాత ఓట్ల లెక్కింపును జరిపి

[illegible]

Downloaded at : www.ourstudycircle.in

103 అధికరణను అనుసరించి పార్లమెంటు సభ్యులను ఎన్నికల కమీషన్ సూచనను అనుసరించి భారత రాష్ట్రపతి అనర్హులుగా ప్రకటించవలసి ఉంటుంది. 356 అధికరణను అనుసరించి ఏ రాష్ట్రంలో అయినా రాష్ట్రపతి పాలనను 3 నెలల తరువాత పొడిగించాలంటే ఎన్నికల కమీషన్ యొక్క [illegible] ధృవీకరణ పత్రం తప్పనిసరి. కమీషన్ తన విధానాలపై ఎవరికీ ఎలాంటి వివరణను సమర్పించాల్సిన అవసరం లేనందున ఎన్నికల కమీషన్ స్వతంత్ర వ్యవస్థగా వ్యవహరించగలుగుతుంది. ప్రభుత్వం యొక్క ఆధిక్యం లేకుండా తన విధులను నిర్వర్తించినప్పుడు ఎన్నికల కమీషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించగలుగుతుంది. K.V.K. సుందరం, పెరిశాస్త్రి, T.N. శేషన్, S.L. షక్దర్ వంటి ఎన్నికల ప్రధాన అధికారులు మన దేశంలో ఎన్నికల వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడానికి ఎన్నికల సంస్కరణలు ప్రవేశపెట్టడానికి కారణం అయినారు. మన ప్రజాస్వామ్యం విజయవంతం కావడంలో ఎన్నికల కమీషన్ నిర్వహించిన పాత్ర అద్వితీయమైనదని పేర్కొనవచ్చును.

—— * ——

(7) → భారత ప్రజాస్వామ్య వ్యవస్థ విజయవంతంగా కొనసాగుటకు మరియు ప్రవేశపెట్టవలసిన ఎన్నికల సంస్కరణలను గూర్చి చర్చించండి.

ప్రజాస్వామ్య వ్యవస్థ అత్యుత్తమమైనది. ప్రభుత్వ విధానంగా వ్యక్తులు ప్రభుత్వంలో ప్రతిబింబించే భాగస్వామ్యం కల్పించి ప్రజాస్వామ్యం ఒక జీవన విధానంగా నేడు అభివర్ణిస్తున్నారు. భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ విజయవంతానికి మనదేశంలో అనేక ఎన్నికల సంస్కరణలను ప్రవేశ పెట్టినారు. ఎన్నికలు నిష్పక్షపాతంగాను, న్యాయబద్ధంగాను, స్వేచ్ఛాయుతంగాను నిర్వహించుటకు అవసరమయిన చర్యలను చేపట్టుటకు ఎన్నికల సంస్కరణలు తోడ్పడుతాయి. ఎన్నికలలో జరిగే అక్రమాలను నిరోధించి ధనం, కులం, మతం వంటి వాటి ప్రలోభాలకు లోనుకాకుండా న్యాయబద్ధంగా ఎన్నికలను నిర్వహించాలనే ఉద్దేశ్యంతో పటిష్టమయిన ఎన్నికల యంత్రాంగ వ్యవస్థను ఏర్పాటు చేయడమైనది. 3వ ప్రపంచ దేశమయిన మన దేశంలో నిరక్షరాస్యత, పేదరికం, వెనుకబాటుతనం వంటి అంశాలను

Downloaded at : www.ourstudycircle.in

అంగీకరించి ఓటరు క్రియాశీలక పాత్రను పోషించుట ద్వారా ఎన్నికల వ్యవస్థను సంస్కరించవలసిన ఆవశ్యకత కలదు. ప్రజాస్వామ్య విజయానికి ఓటరు నిరంతరం అప్రమత్తత ఉండడమే కాక ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకైన పాత్రను పోషించుట ద్వారా ఎన్నికల వ్యవస్థను సంస్కరించవలసి ఉన్నది. 1952 నుండి నేటివరకు మన దేశంలో జరిగిన 15 సాధారణ ఎన్నికల సందర్భంగా అనేక రకాలైన సంస్కరణలను ప్రవేశపెట్టినారు. పోలింగ్ బూత్ పెరిగినప్పటి నుండి వ్యవస్థ సందర్భంలో సంస్కరణ ఆవశ్యకత ఏర్పడినది. ~~1974~~ లో

1974 లో V.M. తార్కుండే కమిటీ చేసిన సూచనల ప్రకారం 1988 లో రాజీవ్ గాంధీ ప్రభుత్వ కాలంలో 61 వ రా॥ సవరణ ద్వారా సార్వత్రిక వయోజన ఓటు హక్కు యొక్క వయోపరిమితిని 18 సం॥ లకు తగ్గించుట ద్వారా ప్రజాస్వామ్యంలో యువత కీలక పాత్ర పోషించు అవకాశం కల్పించినారు. రాజకీయాలలో నైతికతను పెంపొందించు ఉద్దేశ్యంతో ఆయారాం, గయారాం సంస్కృతిని నిర్మూలించాలనే లక్ష్యంతో రాజకీయ పార్టీల మార్పిడులను నిరోధించుటకై 1985 లో 52 వ రా॥ సవరణ ద్వారా పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టాన్ని రూపొందించారు 10వ షెడ్యూల్ ను మన రాజ్యాంగంలో చేర్చినారు. ఎన్నికలలో నామమాత్ర అభ్యర్థులను తగ్గించుటకు ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల యొక్క డిపాజిట్లను క్రమంగా పెంచుట జరిగినది. N.N. వోహ్రా కమిటీ మరియు జస్టిస్ B.P. జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమీషన్ల యొక్క సూచనలను అనుసరించి నేరమయ రాజకీయాలను అరికట్టుటకు 1996 లో రెండు సంవత్సరాలకంటే ఎక్కువ శిక్ష విధింపబడిన వ్యక్తులను ఎన్నికలలో పోటీ చేయుటకు అనర్హులుగా ప్రకటించినారు.

ఎన్నికలయందు రిగ్గింగ్ ను అరికట్టుటకు దినేష్ గోస్వామి కమిటీ సూచనలను అనుసరించి మనదేశంలో ఎన్నికల నిర్వహణకు EVM లను ప్రవేశపెట్టినారు. మాజీ ఎన్నికల ప్రధాన అధికారి అయిన

Downloaded at : www.ourstudycircle.in

[illegible] కార్డులను ప్రవేశపెట్టడం. అక్రమాల నిరోధానికి ఇది ముఖ్యమైన సాధనంగా పేర్కొనవచ్చును. ఒక అభ్యర్థి ఏకకాలంలో అనేక నియోజక వర్గాలలో పోటీ చేయకుండా నిరోధించుట కోసం గరిష్ఠంగా రెండుకంటే ఎక్కువ నియోజక వర్గాలలో పోటీచేయకుండా నియంత్రించుట జరిగింది. గతంలో స్వతంత్ర అభ్యర్థులు మరణించిన సందర్భంలో ఎన్నికను రద్దుచేసే అంశాన్ని తొలగించారు. గుర్తింపు పొందిన జాతీయ లేదా ప్రాంతీయ పార్టీల అభ్యర్థులు మరణించిన సందర్భంలో మాత్రమే ప్రత్యామ్నాయ తేదీను సూచించుటకు విధివిధానాల సమయాన్ని కల్పించి ఎన్నికలు యథావిధిగా నిర్వహించుటకు కుదురుతుంది.

Democratic Reforms in India సుప్రీంకోర్టులో వేసిన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని అనుసరించి ఎన్నికలలో పోటీచేసిన అభ్యర్థుల యొక్క గుణగణాలను తెలుసుకొను హక్కు ప్రజలకు కలదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి పోటీచేసిన అభ్యర్థులు తమ వ్యక్తిగతానికి సంబంధించిన అఫిడవిట్‌ను ప్రమాణపూర్వకంగా రిటర్నింగ్ అధికారికి సమర్పిస్తున్నారు. అఫిడవిట్ ద్వారా అభ్యర్థుల యొక్క స్థిరచరాస్తులు, అప్పులు, వారిపై గల కేసులను కూడా వెల్లడించాల్సి ఉంటుంది. ఎన్నికలలో పోటీచేసిన అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయానికి సంబంధించిన Audit Report ను ఎన్నికలు ముగిసిన 15 రోజులలోగా EC కు సమర్పించని యెడల వారిని అనర్హులుగా ప్రకటించు అధికారం ఎన్నికల కమీషన్‌కు కలదు. 2004 లో ప్రజాప్రాతినిధ్య చట్ట సవరణను అనుసరించి సైన్యంలో పనిచేసే వారికి ప్రాక్సీ ఓటింగ్‌ను కూడా కల్పించుట జరిగింది.

దీని ప్రకారం అధికంగా జరిగిన సంస్కరణలు ఎన్నికల కార్యనిర్వహణలో జరుగుతున్న లోపాలను ఎన్నికల వ్యయాన్ని ప్రభుత్వమే భరించాలంటూ దినేష్ గోస్వామి ఇంద్రజిత్ గుప్త కమిటీలు చేసిన సూచనలు నేటికీ అమలుకు నోచుకోలేదు. 15వ సార్వత్రిక ఎన్నికలలో 70 మందికి పైగా ప్రతినిధులు పారిశ్రామిక పెట్టుబడి వర్గాల నుండి ఎన్నికయ్యారు.

Downloaded at : www.ourstudycircle.in

ఎన్నికల వ్యయంపై పరిమితులు ఎత్తివేయాలన్నప్పటికీ రాజకీయ పార్టీలు వందల కోట్లు అధికంగా అభ్యర్థులు ఖర్చు చేస్తున్నారు. నేరమయ రాజకీయాలు అరికట్ట లేక పోయాయని జస్టిస్. కృష్ణయ్యర్, కులదీప్ నయ్యర్ వంటి మహానుభావులు ఆవేదన చెందుట గమనించదగిన అంశం. మన దేశంలో రాజకీయపార్టీలు ఎన్నికలలో పొందే ఓట్లకు వారికి లభించు సీట్లకు ఎలాంటి పొంతన లేకపోవడం వల్ల 'దామాషా ఓటింగ్' పద్ధతిని ప్రవేశపెట్టాలని తార్కుండే కమిటీ చేసిన సూచన అమలుకు నోచుకోలేదు. పీడీటీ చేసిన అభ్యర్థులు నచ్చని సందర్భంలో —ve ఓటింగ్ పద్ధతిని కూడా (NOTA) ప్రవేశపెట్టాలని PUCL సుప్రీంకోర్టులో చేసిన ప్రజాప్రయోజనాల వ్యాజ్యం ఎన్నికల అధికారి అయిన T.S. కృష్ణమూర్తి సమర్థించిన అభిప్రాయాలు సూచనలు నోచుకోలేదు. రాజకీయ పార్టీలందు సంస్థాగతమయిన ఎన్నికలను నిర్వహించి ప్రజాస్వామ్య ప్రక్రియను పటిష్ఠ పరచవలసిన ఆవశ్యకత ఏలదని చెప్పవచ్చును.

ప్రజల పాలకులు ప్రజలచే పాలితులుగా వ్యవహరించే ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్ఠ పడాలన్నా సమర్థవంతంగా పనిచేయాలన్నా కూడా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులు నిస్వార్థంగా నిజాయితీతో పనిచేయాలన్నా ధనం, కులం వంటి వాటి ప్రభావం తగ్గించాలన్నా ఎన్నికల వ్యవస్థ సంస్కరణ అత్యంత ముఖ్యమైన అవసరం. ఎన్నికలలో జరిగే అనైతిక అక్రమాలు, అధికార దుర్వినియోగం వంటి వాటిని నిరోధించుటలో కేవలం సంస్థాగత మార్పులే కాకుండా వ్యవస్థాగత మార్పులు కూడా అవసరం. ప్రజా దృక్పథంలో కూడా ప్రవర్తనలో కూడా మార్పు రావాలని చెప్పవచ్చు. నేటి వరకు జరిగిన అన్ని [illegible] రాష్ట్రాలుగల్గ ఎన్నికలలో ఓటింగ్ శాతం 50–60% వరకే ఉండడం గమనించాల్సిన ముఖ్య అంశం. రాజ్యాంగ పరంగా రాజకీయ పార్టీలకు గుర్తింపు లేనప్పటికీ బహుళ పార్టీ వ్యవస్థ గల మన దేశంలో నిష్పక్షపాత విధానాలు లేకున్న మార్పులు రావలసిన అవసరం ఎంతైనా ఉంది.

Downloaded from: www.ourstudycircle.in

(8) → ఫైనాన్స్ కమీషన్ నిర్మాణాన్ని తెలిపి దాని ముఖ్య విధులను వివరించండి.

భారత దేశం ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థను అనుసరిస్తున్నది. భారత సమాఖ్యలో భాగస్వామ్యమయిన కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సామాజిక మార్పుకోసం, ప్రణాళికా లక్ష్యాలను సాధించుట కోసం, చేసే కృషిలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదాయ వనరులను పంపిణీ చేయుటకోసం ఉద్దేశించబడిన రాజ్యాంగబద్ధమైన సంస్థ ఆర్థిక సంఘం. మనదేశంలో అనుసరిస్తున్న సమాఖ్యను సమతుల్యం చేసే చక్రం వంటిది ఈ కమీషన్ (Balancing wheel of Fiscal federalism in India) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదాయాలను పంపిణీ చేయుటతో పాటు, ప్రభుత్వాలు ఆర్థిక వనరులను సమకూర్చుకొనుటకు అవసరమయిన సూచనలు చేస్తూ వనరుల పద్ధతియోగంలో పాటించాల్సిన విధి విధానాలను గురించి కూడా ఫైనాన్స్ కమీషన్ సూచనలు చేస్తుంది. భారత రాజ్యాంగం లోని 280 అధికరణ ఫైనాన్స్ కమీషన్ యొక్క నిర్మాణానికి సంబంధించిన అంశాలను తెలియజేస్తుంది.

భారత రాష్ట్రపతిచే నియమించబడే ఫైనాన్స్ కమీషన్ యొక్క సభ్యుల సంఖ్య 5. కాగా ప్రతి 5 సం॥లకు ఒకసారి ఫైనాన్స్ కమీషన్‌ను ఏర్పాటు చేస్తారు. సెమి జ్యుడిషియల్ అధికారాలను కలిగియున్న ఈ కమీషన్‌లో ప్రజాకార్యాల్లో ప్రత్యేకంగా నియమించబడుటకు అవసరం అయిన అర్హతలను కలిగి ఉన్న వ్యక్తులతో పాటు ద్రవ్యపరమైన ఆర్థిక విషయాల అంశాలపై పరిజ్ఞానం గల వ్యక్తులను ఈ కమీషన్‌లో నియామకం చేస్తారు. 1950లో K.C. నియోగి నేతృత్వంలో ఏర్పాటైన మొదటి కమీషన్ మొదలుకొని నేటి వరకు 13 ఫైనాన్స్ కమీషన్లను ఏర్పాటు చేసినారు. ప్రస్తుతం 14వ ఫైనాన్స్ కమీషన్ అమలులో కలదు. 2010 నుండి 13వ FC సూచనలు అమలులోకి రావడమయినది.

Downloaded at : www.ourstudycircle.in

280 అధికరణ ప్రకారం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదాయ వనరులను పంపిణీ చేయుటలో 4వ ఫైనాన్స్ కమీషన్ సూచనల అమలు సందర్భంగా గాడ్గిల్ ఫార్ములాను అనుసరించినారు. కాని, 8వ ఫైనాన్స్ కమీషన్ సూచనల తదనంతరం ప్రస్తుతం ముఖర్జీ కమీషన్ యొక్క సూచనలను అనుసరిస్తూ నిధులను పంపిణీ చేస్తున్నారు. 275 అధికరణ అనుసరించి రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ద్రవ్యలోటును భర్తీ చేయుట కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అందించే సహాయక గ్రాంట్ల మంజూరుకు అవసరం అయిన మార్గదర్శక సూత్రాలను కమీషన్ రూపొందిస్తుంది. 73, 74 రాజ్యాంగ సవరణల తరువాత కేంద్ర ప్రభుత్వం స్థానిక ప్రభుత్వాలకు అందించు సహాయక నిధులు సంబంధించిన మార్గదర్శక సూత్రాలను రూపొందిస్తుంది. వెనుకబడిన రాష్ట్రాల మధ్య కుదుర్చుకున్న ఆర్థిక ఒప్పందాల అమలుకు అవసరం అయిన సూచనలను చేస్తుంది. భారత రాష్ట్రపతి యొక్క నిర్ణయాన్ని అనుసరించి ఆర్థిక వనరుల సమీకరణకు అవసరం అయిన సూచనలను ఫైనాన్స్ కమీషన్ చేస్తుంది. ఈ కమీషన్ తమ పని విధానానికి సంబంధించిన వార్షిక నివేదికను భారత రాష్ట్రపతికి అందించగా, వారు దానిని పార్లమెంటు ముందు ఉంచుతారు.

ఫైనాన్స్ కమీషన్ చేసిన సూచనలు సలహాలుగానే భావించి నప్పటికి, ఎక్కువశాతం ఆ కమీషన్ చేసిన సూచనలతో కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తుంది. రాజ్యాంగేతర మరియు చట్టబద్ధేతర సంస్థ అయిన ప్రణాళికా సంఘం రూపొందించిన ప్రణాళికా లక్ష్యాలను అనుగుణంగానే రాజ్యాంగబద్ధ సంస్థ అయిన FC నిధులను కేటాయిస్తుంది. ప్రణాళికా సంఘానికి విధానపరమైన బాధ్యతలు గల ప్రధానకారణం దానికి ప్రధాన మంత్రి అధ్యక్షులుగా వ్యవహరించటమే. ఫైనాన్స్ కమీషన్ చేసిన ఆర్థిక

Downloaded at : www.ourstudycircle.in

సూచనలను ప్రభుత్వం పట్టించుకోని సందర్భాలు చాలా కలవు. మహావీర్ త్యాగి నేతృత్వంలోని 5వ ఫైనాన్స్ కమీషన్ ఆదాయ పన్నులో 75% రాష్ట్రాలకు కేటాయించాలని పేర్కొన్నప్పటికి అమలు జరుగలేదు. Y.B. చవాన్ నేతృత్వంలోని 8వ ఫైనాన్స్ కమీషన్ ముఖ్యంగా వెనుకబడిన రాష్ట్రాల అభివృద్ధికోసం ప్రత్యేక నిధులను కేటాయించాలని సూచించినప్పటికి దానికి అమలు జరగక పోవడం వల్ల పశ్చిమబెంగాల్ ప్రభుత్వం కేంద్రంపై అనేక విమర్శలు చేసినది. 12వ ఫైనాన్స్ కమీషన్ కేంద్ర ప్రభుత్వం యొక్క ఆదాయ వనరులలో 38% రాష్ట్రాలకు కల్పించాలని సూచించినప్పటికి ప్రస్తుతం 29% మాత్రమే రాష్ట్రాలకు కేటాయిస్తున్నారు. ఆర్థిక పరంగా రాష్ట్రాలు ఎక్కువగా కేంద్రప్రభుత్వంపై ఆధారపడవలసి వస్తున్నది. ప్రాంతీయ లక్ష్యాలు సుదీర్ఘంగా ఉండడం సంకీర్ణ రాజ్య భావనగా వాటి ప్రాధాన్యతలు పెరగడంతో నిరంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమస్యలు తలెత్తుతున్నాయి.

M.C. సెతల్వాడ్ నేతృత్వంలోని పరిపాలనా సంస్కరణల కమీషన్ ప్రతిపాదించిన సూచన అయినా, కేంద్ర ప్రభుత్వం కేం. ఫైనాన్స్ కమీషన్ కమీషన్ చేసిన సూచనలు తప్పక సరిగా పాటించాలనడం మాత్రమే కాక సమాఖ్య సమన్వయాన్ని పాటించాలని అవకాశం ఉంటుంది. సర్కారియా కమీషన్ యొక్క సూచన ప్రకారం 271 అధికరణను ఆధారం చేసుకొని కేంద్రం ఆదాయ పన్నుపై వేసే సర్ ఛార్జ్ రాష్ట్రాలకు చాలా వాటా కల్పించవలసి ఉంటుంది. ఫైనాన్స్ కమీషన్లను రాష్ట్రాల అభిప్రాయాలను, ప్రాధాన్యాలను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పింది. ఈ కమీషన్ సమర్థవంతంగా పనిచేయాలంటే అవసరమయిన సమాచారం కోసం ఇతర సంస్థలపై ఆధారపడకుండా కమీషన్ల స్వంత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. భారత సమాఖ్య సమర్థవంతంగా పనిచేయాలి అంటే బలమైన కేంద్రంతో పాటు బలమైన రాష్ట్రాల ఏర్పాటు జరగాలంటే సూచనలను

Downloaded at : www.ourstudycircle.in

న్యాయబద్ధంగా ఎంపిక చేసి, సంస్థానం నిర్వహించినట్లైతే వనరుల ఏకీకరణ కోసం మరింత కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉంది.

———

9) ⇒ UPSC నిర్మాణం తెలిపి ముఖ్య విధులను వివరించండి.

(or)

సామర్థ్యవంతమైన సేవలను అందించడంలో పబ్లిక్ సర్వీసు కమీషన్ల పాత్రను విమర్శనాత్మకంగా పరిశీలించండి.

భారతదేశంలో కేంద్రశక్తికి రాజ్యాంగబద్ధంగా ప్రభవించిన పబ్లిక్ సర్వీసు కమీషన్లు పరిపాలనలో ఉన్నతమైన, సామర్థ్యమైన సేవలు అందించుట కోసం అవసరం అయిన ఉద్యోగులను మరియు యోగ్యతా[illegible] ను ఎంపిక చేయుట కోసం ఏర్పాటు చేయబడినవి. వెబర్స్ నిర్వచన ప్రకారం, "పరిపాలనలో ఉద్యోగి స్వామ్యం నుండి వ్యవస్థగా పనిచేస్తుంది" అని అభివర్ణించారు. సమర్థ వంతమైన, ప్రతిభాయుతి గల, [illegible] తనంలో పనిచేసే మేధా సంపత్తి గల వ్యక్తులను ఉద్యోగులుగా ఎంపిక చేయుట కోసం ఏర్పాటు చేయబడిన పబ్లిక్ సర్వీసు కమీషన్ల ప్రాముఖ్యత గా గుర్తిస్తూ భారత ప్రజాస్వామ్యానికి ఒక ముఖ్యమైన అంగంగా రాజ్యాంగ నిర్మాతలు ఈ ఉద్దేశంలో వీటిని ఏర్పాటు చేసినారు. 1926 లో 'లీ కమీషన్' యొక్క సిఫార్సుల ప్రకారం ఏర్పాటు చేయబడిన సర్వీసు కమీషన్ను సివిల్ సర్వీసుల పితామహుడిగా అభివర్ణించబడు 'సర్దార్ వల్లభాయ్ పటేల్' సూచనల మేరకు ఒక స్వతంత్రమైన రాజ్యాంగబద్ధంగా రూపొందిస్తూ మన రాజ్యాంగంలో ప్రత్యేక ప్రతిపత్తి కల్పించినారు.

బ్రిటిష్ ప్రభుత్వ పాలనా కాలంలో 1772 లో సివిల్ సర్వీసుల కోసం ప్రవేశ పెట్టబడిన 'కలెక్టర్ వ్యవస్థ', కార్న్‌వాలిస్ కాలంలో సివిల్ సర్వీస్ వ్యవస్థగా రూపొందినది. 1853 తదనంతరం భారతీయులకు సర్వీసులలో అవకాశం కల్పించడం, ఉన్నత ఉద్యోగుల ఎంపిక కోసం

Downloaded at : www.ourstudycircle.in

కృషి చేసినందుకు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సూచనలు మేరకు స్వతంత్ర నిష్పక్షపాతమైన సేవల ఎంపిక కోసం మన రాజ్యాంగంలోని 14వ భాగంలోని 315 అధికరణ ద్వారా సర్వీసు కమీషన్ల ఏర్పాటుకు అవకాశం కల్పించారు. UPSC చైర్మన్ మరియు సభ్యులను భారత రాష్ట్రపతి నియమిస్తారు. పదవీ భద్రతతో పాటు ప్రతిష్టాత్మక విధులను కూడా కమీషన్‌కు కల్పించారు. ఎలాంటి రాజకీయ ప్రభావాలకు అవకాశం లేకుండా స్వతంత్రంగాను నిష్పక్షపాతంగా కార్యనిర్వహణకు అవకాశం ఈ కమీషన్‌కు కల్పించారు. మొదటి చైర్మన్‌గా H.K. కృపలాని పనిచేయగా, ప్రస్తుతం D.P. అగర్వాల్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. అసమర్థత, దుష్ప్రవర్తన అనే కారణాలపై సుప్రీంకోర్టు కమిటీ సూచనను అనుసరించి భారత రాష్ట్రపతి చైర్మన్ లేదా సభ్యులను పదవి నుండి తొలగించవచ్చును.

Forest

అఖిల భారత సర్వీసులయిన IAS, IPS, IFS వంటి సర్వీసుల తో పాటు కేంద్ర సర్వీసులలో పనిచేసే ఉద్యోగుల ఎంపిక ప్రక్రియను నిర్వహించడం UPSC యొక్క ప్రధాన విధి. అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రిలిమినరీ, ప్రధాన మరియు మౌఖిక పరీక్షల ద్వారా ప్రతిభావంతులను ఎంపిక చేస్తుంది. ఎంపికైన అభ్యర్థులకు అవసరం అయిన శిక్షణ సంబంధమైన, సర్వీసు నియమ నిబంధనలకు సంబంధించిన విధానాలు మరియు క్రమశిక్షణ సంబంధమైన అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి తగిన సలహాలను ఇచ్చే విధులను కూడా UPSC నిర్వర్తిస్తుంది. ఉద్యోగుల క్రమశిక్షణ సంబంధించిన అంశాలతో పాటు అంతర్గత సర్వీసుల మార్పిడికి సంబంధించిన సూచనలు కూడా ప్రభుత్వానికి తెలియజేస్తుంది. కమీషన్ క్రమశిక్షణకు సంబంధించి చర్యలను పాక్షికంగా సూచిస్తుంది. అనగా, చర్యలను తీసుకొను అధికారం ప్రభుత్వానికి మాత్రమే ఉంటుంది.

Merit ఆధారం

Training

Downloaded at : www.ourstudycircle.in

భారతీయ ప్రజాస్వామ్యంలో, సమగ్రతను సాధించుటలో అఖిలభారత సర్వీసులను ఒక సాధనంగా భావిస్తారు. కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాల మధ్య అంతర సంబంధాన్ని నెలకొల్పుటలో ఈ సర్వీసులు కీలక పాత్ర పోషిస్తాయి. నిష్పక్షపాత, ఉన్నతమైన సేవలను అందించుట ద్వారా పౌరుల సమర్థవంతంగా లక్ష్య సిద్ధిలో కీలక పాత్ర నిర్వహిస్తున్నది. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఏర్పడినప్పటి నుండి నేటివరకు ఎంపిక విధానంలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం అయిన సంస్కరణలను ప్రవేశ పెట్టడం జరిగింది. లక్ష్మణ స్వామి మొదలియార్ కమిటీ కొఠారి అధ్యక్షంగా నియమించాలని సూచించగా, కొఠారి కమిటీ ప్రిలిమినరీ పరీక్షను ప్రవేశ పెట్టడంతో పాటు మాతృభాషలో/ప్రాంతీయ భాష రాయడానికి అవకాశం కల్పించుటకు కృషి చేసినది. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఎంపిక విధానంలో మార్పులను సూచిస్తూ కొఠారి కమిటీ నివేదికను ప్రభుత్వానికి సమర్పించినది. సతీష్ చంద్ర కమిటీ సూచనలు అనుసరించి ఎస్సే పేపరను ప్రవేశ పెట్టడంతో పాటు, మౌఖిక పరీక్ష మార్కులను 250 నుండి 300 కు పెంచుట జరిగినది. 2000 సం|| లో నియమించబడిన P.C. హోతా కమిటీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల వయోపరిమితిని 24 సం|| లకు తగ్గించాలని సూచించినది.

ఉన్నతమైన సర్వీసులుగా మన దేశంలో కొనియాడబడే అఖిల భారత సర్వీసుల సామర్థ్య ప్రమాణాలు అంచనాలకు తగినవిగా లేవని ఎవరూ కాదనలేరు. కొన్ని సందర్భాలలో కొన్ని రాష్ట్రాలలో ఎలాంటి పారదర్శకత లేకపోవడం గమనించవలసిన అంశం. ప్రత్యేక పాలకవర్గంపై నియామక ప్రక్రియను కొనసాగించవచ్చునని రాజకీయ జోక్యానికి అవకాశం లేకుండా ఈ సంస్థలు స్వేచ్ఛగా వ్యవహరించేలా ప్రభుత్వాలు చర్యలను తీసుకోవాలి అధికారం కేంద్రీకృతం కాకుండా చూడాలని పి.సి. హోతా కమిటీ చేసిన సూచనలు గమనించదగినవి. ఉన్నత ఉద్యోగుల నియామకం

Downloaded at : www.ourstudycircle.in

ఆర్థికలకు అధికార దుర్వినియోగం అరికట్ట బాధ్యులైన వారిని శిక్షించుటకు 1994లో కేంద్రీయ విజిలెన్స్ కమీషన్ (CVC) ఏర్పాటు చేసినారు. వివిధ మంత్రిత్వశాఖలు మరియు విభాగాలు సంస్థల కమీషన్ అందించిన సూచనల ప్రకారం, ప్రభుత్వశాఖల విధులకు చెందిన సేవలను అందించు విధంగా ఎంపిక ప్రక్రియ శిక్షణ, క్రమశిక్షణ మరియు విచారణను చేపట్టేందుకు సాధారణంగా ఈ కమీషన్ పనిచేయవలసి ఉన్నది.

(10) ⇒ కేంద్ర రాష్ట్రాల మధ్య ఉద్రిక్తతలను పరిష్కరించుటలో అంతర్రాష్ట్ర/కౌన్సిల్ యొక్క ప్రాధాన్యతను వివరించండి. (లేదా) అంతర్రాష్ట్ర ప్రాధాన్యత.

భారతదేశం సమాఖ్య ప్రభుత్వ విధానం అనుసరించుట వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్యన పంచిన అధికారాలను అనుసరించి ప్రభుత్వాలు తమ తమ రాజ్యాంగ పరిధికి లోబడి విధానాలను విధులు నిర్వర్తిస్తాయి. రాజ్యాంగం యొక్క 7వ షెడ్యూల్ ను అనుసరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారాల జాబితాలను పొందుపరచగా, 11 మరియు 12 భాగాలు కేంద్ర రాష్ట్రాల మధ్యగల శాసన మరియు పరిపాలన ఆర్థిక సంబంధాలను పొందుపరచినారు. 73 వ అధికరణ కేంద్ర ప్రభుత్వ అధికార పరిధిని 162 వ అధికరణ రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధిని పొందుపర్చుటకై ప్రభుత్వాలు తమ పరిధికి లోబడి పాలనాంశాలను నిర్వహించుటకై సహకార సమాఖ్యను నెలకొల్పుటలో కేంద్ర రాష్ట్రాల మధ్యన సత్సంబంధాల సంబంధాలు ఉండాల్సి ఉన్నవి. కె.ఎన్. శివశక్తి, గ్రాన్‌విల్ ఆస్టిన్ లు మన రాజ్యాంగంలో అనేక సహకార సమాఖ్య లక్షణాలు గలవని పొందుపర్చి అంశం గుర్తింపదగినది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏర్పడు ఉద్రిక్త వివాదాలను మరియు సమస్యలను సామరస్యంగా సమన్వయంతో పరిష్కరించుకొనుటకు రాజ్యాంగంలోని 263 అధికరణ ద్వారా ఏర్పాటు చేయబడిన భారతీయ అంతర్రాష్ట్ర కౌన్సిల్

1967 తదనంతరం భారత రాజకీయ వ్యవస్థలో సంకీర్ణ ప్రభుత్వాలు కేంద్రరాష్ట్ర సంబంధాలపై ప్రభావం కలదు. కేంద్ర రాష్ట్రాల మధ్య ఉద్రిక్త

Downloaded at : www.ourstudycircle.in

వివాదాల పరిష్కారానికి అవసరమయిన సూచనలు చేయుటకు ఏర్పాటు చేయబడిన M.C. సెతల్వాడ్ కమిటీ, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం చే నియమించబడిన రాజమన్నార్ కమిటీ, 1983 లో శ్రీమతి ఇందిరా గాంధీ ప్రభుత్వంచే నియమించబడిన సర్కారియా కమీషన్. అంతర్ రాష్ట్ర కౌన్సిల్ ఏర్పాటును చేసినది. 1990 లో V.P. సింగ్ ప్రభుత్వం అన్ని వర్గాలకు మొదటిసారిగా అంతర్రాష్ట్ర కౌన్సిల్ ను ఏర్పాటు చేసింది. ప్రధాన మంత్రి అధ్యక్షులుగా ఉండే ఈ కౌన్సిల్ నందు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల పాలకులు సభ్యులుగా ఉంటారు. సంవత్సరంలో 2 సార్లు ఈ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించబడును.

రాజ్యాంగ లక్ష్యాలను సాధించుటలో, వివాదాలను పరిష్కరించుటలో కేంద్రానికి రాష్ట్రాల మధ్య తలెత్తే వివాదాలను పరిష్కరించుటకు అవసరం అయిన సూచనలను ఈ కౌన్సిల్ చేస్తుంది. రాష్ట్రాలకు రాష్ట్రాలకు మధ్య తలెత్తే సరిహద్దు వివాదాలను అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాలను పరిష్కరించుకొనుటకు అవసరం అయిన సూచనలను చేస్తుంది. వెనుకబడిన కులాల, తెగల పరిరక్షణ విషయాలలో కూడా సమన్వయ వ్యవస్థను రూపొందిస్తుంది. 73, 74 రాజ్యాంగ సవరణల తరువాత రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక స్వపరిపాలనా సంస్థల అధికారాల బదిలీ విషయంలోను కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక స్వపరిపాలన సంస్థలకు తగిన ఆర్థిక నిధులను సమకూర్చుకొనుటకు అవసరం అయిన మార్గదర్శకాలను రూపొందిస్తుంది. P.V. నరసింహారావు ప్రభుత్వ కాలంలో S.B. చవాన్ నేతృత్వంలో ఏర్పాటయిన Standing Committe కేంద్రానికి రాష్ట్రాల మధ్య సత్సంబంధాల కొరకు అవసరం అయిన సూచనలు చేసినది. వాజ్ పేయి ప్రభుత్వ కాలంలో జస్టిస్ [illegible] నేతృత్వంలో ఏర్పడిన పూంచి కమిటీ 356 ఆర్టికల్ దుర్వినియోగపరచకుండా రాజ్యాంగ పరంగా పాటించవలసిన

www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

ప్రత్యేకంగా ఏర్పడిన సర్కారియా, పూంఛీ కమీషన్ల పరిశీలనలోను, గవర్నర్ వ్యవస్థ ఏర్పాటు కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచనలు చేసి మన దేశంలో నేటి వరకు అంతర్ రాష్ట్ర కౌన్సిల్ 10 సార్లు సమావేశాలు జరిపింది.

అంతర్ రాష్ట్ర కౌన్సిల్ రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటు చేయబడిన సంస్థ అయినప్పటికి ఇది కేవలం సలహా సంఘంగానే పనిచేస్తున్నది. ఈ కౌన్సిల్ చేసిన సూచనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం లేనందున కేంద్ర ప్రభుత్వం దీనికి అంతగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. రాజ్యాంగ పునః సమీక్షా కమిషన్ సూచనను అనుసరించి మన దేశంలో సహకార సమాఖ్యను నెలకొల్పాలంటే అన్ని రాష్ట్రాలు పాల్గొనే అంతర్ రాష్ట్ర కౌన్సిల్ ప్రభావవంతంగా, క్రియాశీలకంగా పనిచేయాలి. రాష్ట్రాల అభిప్రాయాలను ప్రతిబింబించు ఈ కౌన్సిల్ యొక్క సూచనలను పాటించునట్లుగా రాజ్యాంగ సవరణ చర్యలు చేపట్టాలి. ఇది కేంద్ర రాష్ట్ర సంబంధాలలో మార్పును తేగలిగే ఒక ఉన్నత వేదికగా ఉపయోగపడ్తుంది.

(11)

⟹ భారత దేశంలో రాష్ట్రాల స్వయంప్రతిపత్తి సమర్థనీయమా? కాదా? చర్చించుము. / విశ్లేషించుము / అనుకూల ప్రతికూల వాదనలు.

భారత రాజ్యాంగం సమాఖ్య తరహా ప్రభుత్వ విధానంను అనుసరిస్తున్నందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాల పంపిణీ జరిగినప్పటికి మన రాజ్యాంగంలో బలమైన కేంద్రీకృత ధోరణి గలదని సర్ ఐవర్ జెన్నింగ్స్ అభిప్రాయపడినారు. డా॥ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనల ప్రకారం రాజ్యాంగం ద్వారా జరిగిన అధికారాల కేటాయింపు పరిధిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ పరిధిలో స్వతంత్రంగాను, స్వేచ్ఛగాను వ్యవహరిస్తాయని పేర్కొన్నారు. కాని వాస్తవంలో ఆచరణలో కేంద్రీకృతమైన పాలనా వ్యవస్థ కేంద్ర ప్రభుత్వం వైపు తరచు జోక్యాలను దృష్టియందుంచుకొని మన దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి అనే వాదన

Downloaded at : www.ourstudycircle.in

ప్రతిపాదించాయి. వాస్తవిక మైన సమాఖ్య ప్రభుత్వంగా పనిచేయుటకు బలమైన రాష్ట్రాల ఆవశ్యకత కలదని, దానికి అనుగుణంగా అధికారాల వికేంద్రీకరణ జరగాలని, కేంద్ర ప్రభుత్వం తరచుగా రాష్ట్రాల వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా రాజ్యాంగ పరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదనను చేసినవి. 1967 తరువాత రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి అను నినాదం ముందుకు రావడం జరిగింది.

భారత రాజ్యాంగంలో అధికారాల కేంద్రీకరణ ఎక్కువగా ఉండటం, వివాదాస్పద మయిన 356 అధికరణను కేంద్రం తరచుగా ఉపయోగించడం, గవర్నర్ వ్యవస్థ ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై తన ఆధిపత్యాన్ని చూపడం వంటి కారణాలతో పాటు రాజ్యాంగేతర సంస్థలయిన ప్రణాళికా సంఘం వంటి వాటి ప్రాధాన్యత అధికం కావడం కూడా స్వయం ప్రతిపత్తి డిమాండ్ కు ఆజ్యం పోసింది. 1951 లో రూపొందించబడ్డ 'పరిశ్రమల చట్టం' 93% పరిశ్రమలపై కేంద్ర ప్రభుత్వానికి ఆధిపత్యం కల్పించినది. పరిశ్రమలు, ఉత్పత్తి, పంపిణీ, నిత్యావసర వస్తువులతో సహా వ్యవసాయ సంబంధిత విషయాలపై కూడా కేంద్ర ప్రభుత్వానికి అధికారాన్ని కల్పించడం గమనించదగిన అంశం. 1959 లో రూపొందించిన 'ఫైనాన్స్ చట్టం' ద్రవ్యపరమయిన వ్యవహారాలలో కేంద్రం యొక్క ఆధిపత్యాన్ని చాటి చెప్పినది. ప్రముఖ పాలనావేత్త అయిన K. సంతానం భారతదేశం సిద్ధాంత పరంగా సమాఖ్య విధానాన్ని అనుసరించాలని కాలక్రమ ప్రవృత్తికి ఆచరణలో కేంద్రీకృత విధానాన్ని అనుసరించినదని పేర్కొనుటకు గల ప్రధాన కారణం ఆర్థిక పరమైన కేంద్రీకరణ మాత్రమే.

బెంగాల్ కు చెందిన ప్రగతి పార్టీ, నాయకులయిన చెకుపక్ష యేస్, భారతీయ క్రాంతిదళ్ కు చెందిన మాజీ ప్రధాని చరణ్ సింగ్ రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి అనే డిమాండ్ ను ప్రతిపాదించారు. 1973 లో అకాలీదళ్ ఆనందపూర్ సాహెబ్ తీర్మానం ద్వారా

Downloaded at : www.ourstudycircle.in

1977లో తమిళనాడు ప్రభుత్వం 'రాజమన్నార్ కమిటీ' సిఫారసుల ద్వారా

రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని సమర్థించాయని. 1977లో పశ్చిమ బెంగాల్ అధికారంలోకి వచ్చిన వామపక్ష వర్గం 356 అధికరణను రాజ్యాంగం నుండి తొలగించాలని, గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని కోరుకుంటున్నది. జమ్ము కాశ్మీర్ కు చెందిన ఫరూక్ అబ్దుల్లా 'రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి అనే డిమాండ్ ను నేను సంపూర్ణంగా సమర్థిస్తాను" అని పేర్కొనటం గమనించదగ్గ అంశం. 1981లో నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి అను అంశంపై జాతీయస్థాయిలో చర్చ జరగాలని పేర్కొనడం ప్రాముఖ్యతను సంతరించుకున్న అంశంగా భావించవచ్చు.

భారీ పరిశ్రమలను స్థాపించు క్రమంలో భారీ పెట్టుబడులను సమకూర్చుకోవాలంటే దానికి అవసరం అయిన సాంకేతిక పరిజ్ఞానాలను సంతరించుకోవాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మాణ కార్యక్రమం వల్లనో సాధించలేని కేంద్రీకృతమయిన ప్రణాళికా విధానాన్ని అనుసరించాల్సి వస్తుందని సర్దార్ K.M. పణిక్కర్ పేర్కొన్న అంశం గమనించదగినది. భారత దేశంలో రాజ్యాంగ పరంగా సమాఖ్య స్థాపన లక్ష్యంగా ఉంటే ఉండటం; కేంద్ర ప్రభుత్వం దాని కారణం అనేక నిధులను ప్రవేశపెట్టి దేశం మొత్తం మీద ఆధారపడిన పరిపాలన విధానాల కోసం కేంద్రీకృత ధోరణి అవసరం అనే భావన బలంగా కలదు. పారిశ్రామిక సమాఖ్య ఉదా॥గా పేర్కొనే అమెరికా కూడా అగ్రరాజ్యంగా ఎదగడానికి కేంద్రీకృత ధోరణి తోడ్పడిందనే భావన కలదు. కాని, సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర బాధ్యతలు ఎక్కువగా పెరగడం రాష్ట్రాలు సమర్థవంతంగా పని చేయాలంటే తగిన ఆర్థిక వనరులు మరియు అధికారాలు అవసరం అనే భావనతో స్వయం ప్రతిపత్తి కోరుతున్నాయి.

సర్కారియా కమీషన్, రాజమన్నార్ కమిటీ మరియు ఆయా పరిస్థితి వలన పార్టీల చెందు రాష్ట్రాలు వాటి కల్పించాలని, అవి ఎక్కువగా గమనించి అనుయాయంగా రాష్ట్రాల అభిప్రాయాలు కూడా తీసుకున్న తర్వాత తీసుకోవాలని పేర్కొనటం ఈ అంశాలను బలపరుస్తూ తీసుకోవలసిన ఆవశ్యకత కలదు. 201 అధికరణ ప్రకారం, శాసనసభలు ఆమోదించిన బిల్లులను

Downloaded at : www.ourstudycircle.in

గవర్నరులు రాష్ట్రపతి పాలనకై కేంద్రానికి పంపే నివేదికల ఆధారంగా పొందిన ఫలితం. 2000 సం|| లో NRK స్థాపన సభ్య ఆమోదించిన ప్రకారం ప్రతిపత్తి ఆర్థికం సాధ్యంకాదు. కానీ, రాజ్యాంగం కల్పించిన అధికారాల పరిధిలో రాష్ట్రాలు తమ ఆర్థిక కార్యక్రమాలను స్వతంత్రంగా స్వేచ్ఛగా నిర్వహించుకొనేటట్లు అవకాశం కల్పిస్తే కేంద్రం బలంగా స్వస్థం చేయగలుగుతుంది తగిన చర్యలు తప్పనిసరిగా చేపట్టి రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి కల్పించాలని ఆశిద్దాం. భారతదేశ సమైక్యతా సమగ్రతలను అంతర్గత భద్రత సహకార సమాఖ్యను బలోపేతం చేయగా సమాఖ్య రాష్ట్రాల అధికారాలను కల్పించాలని మొత్తం రాజ్యాంగ సమీక్షా కమిషన్ సహకార ప్రభుత్వ పేర్కొన వచ్చును.

---

① ⇒ ద్విసభా విధానం యొక్క ప్రాధాన్యతను వివరించండి.

(or)

ఆధునిక కాలంలో రెండవ సభ ప్రాధాన్యతను తెలిపి ఉన్నదని భావించవచ్చు

రాజ్యం యొక్క లక్ష్యాలను ఆశయాలను నెరవేర్చుటకు ఏర్పడిన వ్యవస్థ ప్రభుత్వం, ప్రధానంగా మూడు శాఖలుగా విభజించబడుతుంది. ఒక దేశం యొక్క పరిపాలనా విధానాలను రూపొందించి రాజ్యాంగ పరమైన బాధ్యతలను నెరవేరుస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేయునది శాసన వ్యవస్థ. శాసన శాఖ యొక్క నిర్మాణం ఒక సభగా ఏర్పడిన దాన్ని ఏకసభా విధానం అని, రెండు సభలతో కూడినదాన్ని ద్విసభా విధానంగా పరిగణిస్తున్నారు. వర్ధమాన దేశాలలో ఏర్పడిన ఉద్రిక్తతలను సడలింపు చేయుటలో క్రియాశీలకంగా శాసన వ్యవస్థ పనిచేస్తుందని R.B. Jain వ్యక్తం చేశారు. శాసన శాఖ నిర్మాణంలోని 2వ సభ దిగువ సభ యొక్క నిరంకుశత్వాన్ని నియంత్రించుటలో కీలకపాత్ర పోషిస్తుందని శాసనాలకు సమగ్రతను తీసుకురావడంలో 2వ సభ యొక్క ప్రాముఖ్యత ఎంతయినా కలదని ఆధునిక రాజ్యాంగ నిపుణులు పలువురు మేధావులు వెల్లడించారు. ప్రపంచంలోని 57 దేశాలు ద్విసభా విధానాన్ని అనుసరిస్తుండగా మిగిలిన దేశాలు ఏకసభా విధానాన్ని అనుసరిస్తున్నాయి.

ద్విసభా విధానాన్ని అనుసరించు వారు అందులోని ప్రయోజనాలను గుర్తిస్తూ అనుకూలమైన వాదనలను చేయుట గమనించదగింది ఒకటి కంటే రెండు తలలు మేలని అనగా, ఒక ఆలోచన కంటే రెండు ఆలోచనలు మేలని పేర్కొంటూ ద్విసభా విధానాన్ని సమర్థిస్తూ దీనివల్ల శాసనాలకు సమగ్రత లభిస్తుందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ రచనా కమిటీ సభ్యులైన T.T. కృష్ణమాచారి ద్విసభా విధానంలో ఎగువ సభ. దిగువ సభ యొక్క పని భారాన్ని తగ్గించుటయే కాకుండా ఏకపక్షంగా ఆమోదించబడిన ద్వారా కొన్ని శాసనాలను తొందరగా [illegible] పరిశీలించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడినారు. మధ్యస్థులు.

Downloaded at : www.ourstudycircle.in

విజ్ఞాన వేత్తలకు అవకాశం కల్పించుట ద్వారా వారి మేధాశక్తిని దేశం కోసం వినియోగించుకొనుటకు అవకాశం ఉంటుంది. దిగువ సభ యొక్క తొందరపాటు శాసనాలను నిరోధిస్తూ లోపాలను సరిదిద్దే విధంగా పెద్దల సభ పని చేస్తుంది. ప్రజాస్వామ్యానికి నిరంతరతను కల్పించే ఎగువసభ సమాఖ్య ప్రభుత్వ విధానం అనుసరించు దేశాలందు రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్రాల హక్కులను మరియు ప్రయోజనాలను సంరక్షించు సంస్థగా పని చేస్తుంది. ప్రజలచే ఎన్నుకోబడిన దిగువ సభ ప్రజలకు చేసిన వాగ్దానాలను నిలుపుటకును క్రమంగా నియంత్రణగా వ్యవహరించే ఎగువ సభ నిరోధించగలుగుతుందని ద్విసభా అనుకూలుర వాదన.

ఏకసభ విధానంను సమర్థించువారు ద్విసభా విధానంలోని లోపాలను ఎత్తిచూపుట జరిగింది. సమాఖ్య ప్రభుత్వంను అనుసరించే దేశాలలో ఆధునిక సమాచారవ్యవస్థ ఆధునిక రాజ్యాంగాలు సంరక్షణ చేస్తూ రాష్ట్రాల హక్కులను కాపాడుతున్నందున దానికోసం ప్రత్యేక సభ ఏర్పాటు అవసరం లేదని వాదించుట జరిగింది. ప్రజాప్రతినిధుల నిర్ణయాలను ఒక సభ నిరోధిస్తుందని అనగా, ప్రజల నిర్ణయాలకు రెండు అభిప్రాయాలు వ్యక్తీకరించుటకు అవకాశం లేదని ఏకసభా విధానంను సమర్థించువారి వాదన. ఎగువ సభలు సభ్యులను దేశాధిపతి నియమించుట వలన ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం అవుతున్నదని భావిస్తున్నారు. దిగువసభ యొక్క ఆధిపత్యాన్ని ఎగువసభ నిరోధించలేదని ఒకవేళ అలా జరిగినట్లు సంఘర్షణకు దారితీయుటకు అవకాశం ఉందని కూడా కొందరి వాదన. అబ్బే సీయస్ అనే పండితుడు ఎగువ సభ దిగువ సభతో అంగీకరించినట్లయితే అది అనవసరం అని, ఒక వేళ వ్యతిరేకించిన అది ప్రజాస్వామ్య వ్యతిరేకం అవుతుందని పేర్కొన్న అంశం గమనించదగినది. శాసనాల రూపకల్పనలో ఎగువసభల పాత్రకు అర్థవంతం కావటమే కాక దీర్ఘకాలయాపనకు దారితీయటం ఖర్చుతో కూడుకున్నది అని ఏకసభా విధానంను సమర్థించువారి అభిప్రాయం.

Downloaded at : www.ourstudycircle.in

అమెరికా లాంటి దేశాలయందు రెండు సభలకు సమానమైన శక్తులు కల్పించగా, భారతదేశంలో దిగువ సభకు అధిక ప్రాధాన్యతను కల్పించినారు. రాజ్యాంగం కల్పించిన ప్రాధాన్యతలు మరియు ఆయా సభలకు ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల వలన ప్రజాదరణ పైనే సభల ప్రాధాన్యత ఆధారపడి ఉంటుందని పేర్కొనవచ్చును. ప్రపంచదేశాల అనుభవాలు పరిశీలించినచో ద్విసభా విధానం కాలక్రమంలో ప్రాధాన్యతను సంతరించుకున్నది. శాసనీయ వ్యవస్థలో కాలక్రమం రాష్ట్రాలలో కూడా ఎన్నిక దేశాలు ద్విసభా విధానమును ప్రవేశపెట్టినవి. ఉభయ సభల మధ్య సంఘర్షణ లేని సమస్యలో ఏకాభిప్రాయము మాత్రమే సమర్థవంతమైన మరియు ప్రయోజనకరమైన శాసనాలను రూపొందించగలుగుతాయి. శాసన శాఖ దేశంలో అత్యున్నత ప్రజాస్వామ్య వేదికగా పనిచేయగలిగిన అవసరం ఎంతయినా కలదు.

---

(2)

* లోక్ సభతో పోల్చినపుడు రాజ్యసభ యొక్క ప్రాధాన్యతను కింది వాదనలతో విశ్లేషించండి?
* రాజ్యసభ కేవలం బిల్లులను ఆలస్యం చేయుటలో కాలయాపన చేయుటకే మాత్రమే తోడ్పడుతుంది చర్చించుము?
* భారత రాజ్యాంగం ఉభయసభలకు సమాన అధికారం కల్పించనప్పటికీ లోక్‌సభ విరుద్ధంగా తన శక్తులను చాటుకుంటుంది:

భారతదేశం యొక్క అత్యున్నత శాసనశాఖ భారత పార్లమెంటు 1919 చట్టం ద్వారా మనదేశంలో ప్రవేశ పెట్టబడిన ద్విసభా విధానాన్ని కొనసాగిస్తూ మన రాజ్యాంగ నిర్మాతలు భారత పార్లమెంటును రాజ్యసభ లోక్‌సభలుగా నిర్ణయం చేసినారు. ఈ రెండు ప్రాంతాలకు మధ్య ఎన్నిక, శాసనాలు పార్లమెంటు ప్రజలు ప్రాతినిధ్యం వహిస్తుంది. దేశ పరిపాలన అవసరం అయిన శాసనాలను రూపొందించుటలో అలాగే రాజ్యాంగాన్ని సవరించుట ద్వారా రాజ్యాంగ విధానాలను నిర్వహిస్తుంది. ప్రజాస్వామ్య కేంద్రంలో మనదేశం యొక్క అన్ని ప్రజాస్వామ్య వేదికగా పార్లమెంటు పనిచేస్తుంది. సమాఖ్య తరహా వ్యవస్థ ఎన్నిక ఆర్థిక ఉభయ ఎగువ సభ అయిన రాజ్యసభ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. మొత్తం

www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

విజ్ఞానవేత్తలను పాల్గొనేందుకు కల్పించబడ్డ రాజ్యసభ నిరర్థకమని అనేక కల్పనలో దిగువసభ ప్రాధాన్యతను తగ్గించేటట్లు తాను కొందరు పేరు సభ్యులను సాధ్యమైనంత వరకు చెప్పినది రాజ్యాంగ రచన కొంత సభ్యులయిన T.T. కృష్ణమాచారి పేర్కొన్న అంశం గమనించదగినది. ఆర్థిక అధికారాలు కేంద్రీకరించి కొన్ని విషయాలలో భారత రాజ్యాంగము రాజ్యసభకు కూడా తగిన అధికారాలను కల్పించినది అని లోక్‌సభ మరియు రాజ్య సభలు సాంప్రదాయ పరిధిలో స్వతంత్రంగా పనిచేసే అవకాశం కూడా కలవని వెంకట గోవర్ధనరావు గారు అభిప్రాయ పడినారు. ఇవి ఉభయ కింటే రెండు ఉభయసభలు చెలు అవి బ్యాలెన్స్ పవర్ వ్యవస్థ భారత ప్రజాస్వామ్యం నిరూపితమైందని రాజ్యాంగ నిర్మాతల భావన. రాజ్యాంగం కొన్ని అంశాలలో రాజ్యసభకు ప్రత్యేకమైన అధికారాలను కల్పించగా మరికొన్ని విషయాలలో లోక్‌సభకు ప్రత్యేక అధికారాలు కల్పించడం ద్వారా దాని ఆధిక్యతను చాటిచెప్పినారు.

కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం లేదా దాని మనుగడలో కూడా లోక్‌సభ ప్రాధాన్యతను కలిగి ఉంటుంది. లోక్‌సభలో మెజారిటీ సంపాదించినవారే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారు. కేంద్ర మంత్రి మండలి 75(3) అధికరణ ప్రకారం, లోక్‌సభకు సమిష్టి బాధ్యత వహిస్తుంది. కోత తీర్మానం, వాయిదా తీర్మానం, అభిశంసన తీర్మానాల ద్వారా కేంద్రప్రభుత్వంపై అదుపును కలిగి ఉండటమే కాక అవిశ్వాస తీర్మానం ద్వారా ప్రభుత్వాన్ని అధికారం నుండి తొలగించే అవకాశం కూడా లోక్‌సభ మాత్రమే కలిగి ఉంటుంది. అధికరణ 110 ప్రభుత్వం ప్రవేశపెట్టు ద్రవ్య బిల్లులు లోక్‌సభలో వీగిపోయినా, ప్రతిపక్షాలు బిల్లులు నెగ్గినా ప్రభుత్వం రాజీనామా చేయాల్సి ఉంటుంది. అనగా కేంద్రప్రభుత్వ భవిష్యత్తును నిర్ణయించగలిగేది లోక్‌సభ మాత్రమే. ఈ విషయంలో రాజ్యసభకు ఎటువంటి ప్రాధాన్యత లేదు.

Downloaded at : www.ourstudycircle.in

ఆర్థిక బిల్లులను ముందుగా లోక్‌సభలో మాత్రమే ప్రవేశపెట్టాలి. ఒక బిల్లు ఆర్థిక బిల్లా? కాదా? అనేది లోక్‌సభ స్పీకర్ నిర్ణయిస్తారు. లోక్‌సభ ఆమోదించి పంపిన ఆర్థిక బిల్లులపై రాజ్యసభ 14 రోజుల లోగా తన నిర్ణయం తెలపాల్సి ఉంటుంది. లేకపోతే ఆమోదించినట్లుగా పరిగణించబడుతుంది. రాజ్యసభ ఆర్థిక బిల్లులను తిరస్కరించినా (లేదా) సవరణలు చేసినా లోక్‌సభ సవరణలతో గాని లేక యథాతథంగా గాని తిరిగి ఆమోదించినా రాజ్యసభ ఆమోదంతో నిమిత్తం లేకుండా నేరుగా రాష్ట్రపతి ఆమోదానికి పంపవచ్చు. ఆ. బిల్లులను వీటో చేసే అధికారం రాష్ట్రపతికి కూడా లేదు. అందుచే, ఆర్థిక బిల్లుల విషయంలో లోక్‌సభ తిరుగులేని ఆధిక్యతను కలిగి ఉంటుంది.

సాధారణ బిల్లులను ఉభయసభలలో దేనిలోనైనా ప్రవేశపెట్టవచ్చును. సా. బిల్లు విషయంలో రాజ్య, లోక్ సభల మధ్య ప్రతిష్టంభన ఏర్పడినప్పుడు రాష్ట్రపతి 108 అధికరణ ప్రకారం ఉభయ సభల సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి బిల్లుపై ఓటింగ్ నిర్వహిస్తారు. రాజ్యసభ సభ్యుల కంటే లోక్‌సభ సభ్యుల సంఖ్య రెండింతలు కంటే ఎక్కువ ఉన్నందున వారి అభిప్రాయమే నెగ్గుతుంది. 1961 లో వరకట్న నిషేధ బిల్లుల విషయంలో 1978 లో బ్యాంకింగ్ సర్వీసుల చట్టాన్ని ఆమోదించినపుడు, 2002 లో POTA బిల్లు ఆమోదించిన సందర్భంలో లోక్‌సభ అభిప్రాయం నెగ్గడం గమనార్హం. అధికంగా అనేక పాలకపక్షాలు ఎక్కువగా సాధారణ బిల్లులను ఆమోదిస్తున్నందున. వీటిపై కూడా లోక్‌సభ ఆధిక్యతను కలిగి ఉంటుంది.

కాని రాజ్యాంగ ప్రకారం, రాజ్యసభకు కూడా కొన్ని ప్రత్యేకమైన అధికారాలను కల్పించటం జరిగింది. 249 అధికరణ ప్రకారం, రాజ్యసభ ఆమోదించిన ప్రత్యేక తీర్మానం ద్వారా పార్లమెంటు రాష్ట్ర జాబితాలోని ఏదైనా అంశంపై కూడా శాసనం చేసే అధికారం పొందుతుంది. 312 అధికరణను అనుసరించి మన దేశంలో నూతన అ.భా. సర్వీసులు ఏర్పాటు చేయాలంటే రాజ్యసభ ప్రత్యేక తీర్మానం తప్పనిసరి. లోక్‌సభ

Downloaded at : www.ourstudycircle.in

రద్దయిన సమయంలో రాష్ట్రపతి ఎలాంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా రాజ్యసభ ఆ ప్రకటనను తప్పనిసరి ఆమోదించాల్సి ఉంటుంది. ఉపరాష్ట్రపతిని పదవినుండి తొలగించు తీర్మానంను రాజ్యసభయే మొదటగా ప్రవేశపెట్టాలి.

గడచిన ఐదు దశాబ్దాల పైబడిన పార్లమెంటరీ చరిత్రలో రాజ్యసభ మరియు లోకసభల మధ్య సంఘర్షణ కన్నా సహకారమే ఎక్కువగా నిలబడ్డదని పేర్కొనవచ్చును. 1952 నుండి 1967 వరకు రాజ్యసభ మొదటగా ఆమోదించిన 26 బిల్లులను ఆ తదనంతర కాలంలో లోకసభ ఆమోదించుట జరిగినది. అనగా దిగువసభ ప్రాధాన్యతను తగ్గించుటలో రాజ్యసభ తనభాధ్యతను ఎక్కువగాపోషించినదని పేర్కొనవచ్చును. 21 మరియు 40 రా॥ సవరణ బిల్లులను రాజ్యసభ ఆమోదించిన తర్వాతనే లోకసభ ఆమోదించినది. హిందీతరులకు సత్యం, డా॥ రాజా రామన్న, R.K. నారాయణ్, ప్రొ. M.G.K. మీనన్ వంటి మేధావుల యొక్క సలహాలను సూచనలను స్వీకరించుటలో రాజ్యసభ ఒక సాధనంగా ఉపయోగపడిందని పేర్కొనవచ్చును. 1977లో, 1980లో, 1989లో మరియు 1998లో లోకసభ మరియు రాజ్యసభల యందు వేరువేరు పార్టీలు మెజారిటీలను కలిగి ఉన్నప్పటికి కలిసికట్టుగా అనేక చట్టాలను నియోజకట్టును అందుబాటు ద్వారా 43 & 44 రా॥ సవరణలు ఆమోదింపబడినట్లుగా పేర్కొనవచ్చును.

భారతదేశ వలసలయ శాసనం అయిన భారత రాజ్యాంగంను సవరించు క్రమంలో రాజ్యసభ మరియు లోకసభలు సమానమైన అధికారాలను కలిగి ఉన్నవి. రాజ్యాంగ సవరణ విషయంలో ఉభయ సభల మధ్య భిన్నాభిప్రాయాలు వచ్చినప్పటికి సంయుక్త సమావేశంకు అవకాశం లేదు, అనగా రెండు సభలు తప్పనిసరిగా ఆమోదం తెలుపవలసి ఉంటుంది. ఏ సభ ఆమోదించకపోయినను బిల్లు వీగిపోతుంది. భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిని ఎన్నుకొనే ఎలక్టోరల్ కాలేజీల యందు ఉభయసభలకు చెందినవారు సభ్యులుగా ఉంటారు. రాష్ట్రపతి, సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, ఎన్నికల ప్రధాన అధికారి, CAG,

Downloaded at : www.ourstudycircle.in

ముందులకు వారిపై వచ్చి తీర్మానాలను పరిశీలించి వారిని పదవినుండి తొలగించే విషయంలో సమానమైన అధికారాలను కలిగి ఉంటాయి. భారత రాష్ట్రపతి మనదేశంలో విధించే 3 రకాలైన అత్యవసర పరిస్థితులను, పార్లమెంటులోని ఉభయసభలు తప్పనిసరిగా ఆమోదించాలి. సాధారణ బిల్లుల విషయంలో ఉభయసభలు సమానమైన అధికారాలను కలిగి ఉంటాయి. ఏదైనా బిల్లుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయినప్పుడు ఉమ్మడిన లోక్‌సభలో బలాబలాలలో పార్టీ పాటి తేడాలను కలిగి ఉన్నప్పుడు రాజ్యసభ నిర్ణయాత్మకమైన పాత్రను పోషిస్తుంది. కేంద్రంలో ప్రధాన మంత్రి లేక ఇతర మంత్రి పదవులను అలంకరించేటప్పుడు ఉభయసభల సభ్యులకు అవకాశాలు ఉంటాయి. ఇందిరాగాంధి, దేవెగౌడ, ఐ.K. గుజ్రాల్, ప్రస్తుత ప్రధాని మన్మోహన్ సింగ్‌లు రాజ్యసభ సభ్యులుగా ఉండి ప్రధానమంత్రి పదవులను అలంకరించినవారు కావడం గమనార్హం.

భారతదేశంలో రాజ్యసభ యొక్క పాత్రను పరిశీలించినట్లయితే కొన్ని సందర్భాలలో అనుకూలమైన ఆశావహ దృక్పథంతో వ్యవహరించగా మరికొన్ని సందర్భాలలో వ్యతిరేక మార్గంలో వ్యవహరించినది. బ్యాంకుల జాతీయకరణ, వరకట్న నిషేధం, బ్యాంకింగ్ సర్వీసుల చట్టం, పంచాయితీ రాజ్ వ్యవస్థకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించే 64వ రాజ్యాంగ సవరణ బిల్లు మొదలగు వాటిని లోక్‌సభ ఆమోదించగా, రాజ్యసభ తిరస్కరించినది. అనగా కొన్ని ప్రగతిశీలక చట్టాలను ఆమోదించునప్పుడు లోక్‌సభ యొక్క శాసనాలకు రాజ్యసభ అడ్డంకిగా మారిందనే భావన కలదు. రాష్ట్రాల హక్కులను సంరక్షించుటలో కూడా రాజ్యసభ తగిన పాత్రను పోషించలేదనే విమర్శ కూడా కలదు. 1976 లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా విద్య, అడవులు వంటి రాష్ట్ర జాబితాలోని అంశాలను ఉమ్మడి జాబితాలోకి మార్చినప్పుడు, రాజ్యసభ రాష్ట్రాల హక్కులను కాపాడలేక పోయిందనే వాదన గమనించదగినది. రాజ్యసభ కేవలం ఒక అలంకార ప్రాయమైన సంస్థగా మాత్రమే పనిచేస్తుందని రాజ్యాంగ విధులను సరిగా నిర్వర్తించలేక పోతున్నదని ప్రొఫెసర్ M.P. శర్మ అభిప్రాయ పడినారు. రాజ్యాంగ నిపుణులైన

Downloaded at : www.ourstudycircle.in

డా॥. బి.ఆర్ అంబేద్కర్ రాజ్యసభ అంతగా ప్రాధాన్యత లేని సభగాను పరిగణిస్తూ, నది పేర్కొనడం ఆలోచించవలసిన అంశం. అధిక వ్యయంతో కూడిన రాజ్యసభ శాశ్వతం, శక్తిహీనం లోక్‌సభ ఆమోదించిన బిల్లులను దీర్ఘకాలయాపన చేయుటకు మాత్రమే తోడ్పడుతుందని రాజాజీ, రఘునాథరావు మరియు N.D. శాయర్ వంటివారు పేర్కొన్నారు.

న్యాయమూర్తుల నియామకం సందర్భంగా, భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సలహాననుసరించి నియమించాలి అని అభిప్రాయంగా సంప్రదించాలని 1993 1st Judges కేసులోను 1999 2nd Judges కేసులోను తీర్పు ఇచ్చినది. న్యాయమూర్తుల ఎంపికలోను స్వతంత్రతను సంరక్షించుకున్నారు. అనేకసార్లు, ఈ వ్యవస్థ అనే విధానాలపై పక్షపాతంతో వ్యవహరించి ప్రభుత్వ కార్యనిర్వాహక విధానాలను ప్రభావితం చేస్తున్నారు అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ న్యాయమూర్తులను విమర్శలు ఎదుర్కొంటున్నారు. న్యాయమూర్తుల శాసనకర్తల అధికారాలు పరిధి దాటి ప్రవర్తిస్తున్నారు. కొన్ని అంశాలలో విమర్శలు వచ్చిన సందర్భాలలోను శాసనవ్యవస్థ అయినా లేదు, వారి శాసనకర్తలపై పక్షపాతంతో వ్యవహరించారు, అవి కూడా విమర్శించదగినవి. కొన్నిసార్లు న్యాయమూర్తుల పదవీ విరమణ తరువాత పదవులు ఇవ్వడం, రాజకీయ నాయకుల ఆశ్రయం పొందటం వంటివి జరిగిన కారణంగా సుప్రీంకోర్టులు విశ్వాసాన్ని కోల్పోవడం జరిగింది. న్యాయవ్యవస్థ అధికారాలను మరియు స్వతంత్రతను దాని స్వీయ నియంత్రణ ద్వారా పరిరక్షించడం అనేక విమర్శలు కల్పించడం జరిగింది.

న్యాయవ్యవస్థ నిష్పక్షపాతంగా వ్యవహరించడం కోసం ప్రత్యేక న్యాయస్థానాలు, లోక్ అదాలత్‌లు, వినియోగదారుల న్యాయస్థానాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల సౌలభ్యం మరియు సత్వర న్యాయాన్ని సంరక్షించడానికి ప్రయత్నించింది. 1978 లో Downloaded at : www.ourstudycircle.in సుప్రీంకోర్టు న్యాయ

తీర్పు పేర్కొంటూ కొన్ని వ్యాఖ్యలు చేయడం జరిగినది. శ్రీమతి ఇందిరాగాంధీ Vs రాజనారాయణ్ తీర్పు వెలువడిన సందర్భంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ద్వారా ఆమె నియోజకవర్గం నుండి గెలుపు చెల్లదని పేర్కొంది. ఎన్నికల వ్యవహారాల్లో తీవ్రంగా వివాదాస్పదమైనదని పేర్కొనడం జరిగింది. 42వ రా. సవరణ ద్వారా 368 అధికరణంలో చేర్చబడిన 4వ క్లాజ్ రాజ్యాంగ విరుద్ధం అని అది చెల్లదని పేర్కొంది. 1980లో మినర్వామిల్స్ కేసులో ఇచ్చిన తీర్పు రాజ్యాంగ సవరణలో ఒక న్యాయవ్యవస్థ అనుసరించిన క్రియాశీలతకు నిదర్శనంగా పేర్కొనవచ్చు. 1994లో S.R. బొమ్మై కేసులో ఇచ్చిన తీర్పు ద్వారా ప్రకరణం 356 దుర్వినియోగ నిరోధక సందర్భాలలో రాష్ట్రాల హక్కులను కాపాడుటలో న్యాయవ్యవస్థ క్రియాశీలంగా వ్యవహరించవచ్చును. జైన్ హవాలా కేసులో అవినీతి అధికార దుర్వినియోగాల్లో ప్రత్యేకంగా న్యాయవ్యవస్థ క్రియాశీలతను ప్రతిబింబంగా పేర్కొనవచ్చును.

న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తితో వ్యవహరించే సందర్భంలో అనేక ఆటంకాలను ఎదుర్కోవడం జరుగుతుంది. 1975లో విధించబడిన జా. అత్యవసర పరిస్థితి కాలంలో 16 మంది హైకోర్టు న్యాయమూర్తులను ఒక చోటి నుండి బదిలీ చేయడం జరిగింది. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తరచూ రాజ్యాంగ సవరణలు చేస్తూ న్యాయవ్యవస్థ యొక్క అధికారాలపై పరిమితులు విధించడం జరుగుతుంది. 24 & 42 రా. సవరణల ద్వారా న్యాయసమీక్ష అధికారంపై అనేక ఆంక్షలు విధించారు. 1973 మరియు 1977 లలోను సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తిని ప్రధాన న్యాయమూర్తిగా నియమించకుండా సంప్రదాయ ఉల్లంఘించడం జరిగింది. దీనిని కొంత మంది నిబద్ధ న్యాయవ్యవస్థగా పేర్కొన్నారు. అవినీతి ఆరోపణల సందర్భంగా పంజాబ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి R.C. లహోటి, జైన్ హవాలా కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తుల బెంచ్‌పైన నిందారోపణ J.S. Varma పేర్కొనడం గమనార్హం. కింది న్యాయస్థానాలలోని న్యాయమూర్తులు అవినీతిపరులు అనడం ఎంతో కీలకమైన స్వతంత్రంగా వ్యవహరించాల్సిన కొందరు న్యాయమూర్తులు

Downloaded at : www.ourstudycircle.in

ప్రభుత్వాలకు లోనవ్వని స్వభావం ఉండాలి న్యాయమూర్తులు కనుక. ఈ అంశం ద్వారా న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తికి స్వేచ్ఛ ఎంత ముఖ్యమో అవగాహనగా ఏమీ జోక్యాలు లేకుండా రాజ్యాంగ హక్కులను కాపాడుతున్నారు. 1985లో ఓల్గాటెల్లిస్ కేసులో నిరాశ్రయుల జీవన హక్కును గుర్తించి చేస్తూ, 1986లో ఒలియం వాయువు లీకేజీ, ప్రమాదాల వంటి హానికర పరిశ్రమల వల్ల బాధితులకు సంపూర్ణ (కఠిన) బాధ్యత సూత్రం ద్వారా నష్టపరిహారం చెల్లించే విధంగా తీర్పు ఇవ్వటం జరిగింది.

ప్రజల హక్కుల సంరక్షణగా న్యాయస్థానాలను పరిగణించి సుప్రీం కోర్టును రాజ్యాంగ సంరక్షకురాలుగా పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ తన విధులను నిష్పక్షపాతంగాను, స్వతంత్రంగాను నిర్వహించడం వల్లనే ప్రజాస్వామ్యం ప్రజల స్వేచ్ఛ హక్కులు సురక్షితంగా ఉంటాయి." న్యాయవ్యవస్థ క్రియాశీలత విలువైనది శాసన ప్రభుత్వాలను ఎప్పుడూ ప్రశ్నించవలసిన అవసరం లేదని' ప్రొ. T.H. గ్రీన్ వంటి మేధావుల అభిప్రాయాలను ప్రామాణికంగా తీసుకొని ప్రధాన అంశం ప్రజాస్వామ్య వ్యవస్థ విలువలను నిర్వహించగా పరిరక్షించాలి న్యాయవ్యవస్థ ఏదైనా విలువలున్నా ఆధారపడి ఉంటుంది అని చెప్పటంలో సందేహం లేదు..

Downloaded at : www.ourstudycircle.in

(13)

⟹ న్యాయ వ్యవస్థ జవాబుదారీతనం ఆవశ్యకతను వివరించండి? (లేదా) న్యాయవ్యవస్థలో జవాబుదారీతనం పెంపొందించుటలో జాతీయ జ్యుడీషియల్ కౌన్సిల్ ఏర్పాటు ద్వారా సాధ్యతను విమర్శనాత్మకంగా పూర్తిగా విశ్లేషించండి!

ప్రపంచ వ్యాప్తంగా నేడు పాలనా వ్యవస్థలన్నింటితో పాటు న్యాయ వ్యవస్థలో కూడా జవాబుదారీతనం ఆవశ్యకతను న్యాయనిపుణులు మరియు పాలనావేత్తలు గుర్తించారు. రాజ్యాంగ ఆధిక్యతను సంరక్షించి ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను మరియు హక్కులను పరిరక్షించే ప్రజలకు సత్వర న్యాయాన్ని అందించడంలో న్యాయశాఖ నిర్వహించే పాత్ర కీలకమైనదిగా భావించవచ్చు. కప్పూర్ అనే శాస్త్రవేత్త ప్రకారం, ఆ దేశం తీర్పును చేసే వ్యాఖ్యాతగా పేర్కొంటారు. న్యాయవ్యవస్థ స్వాతంత్ర్య ప్రతిపత్తిలో స్వేచ్ఛాయుతంగా, న్యాయబద్ధంగా, ఆర్థిక వ్యవహారంలో నిష్పక్షపాతంగా జవాబుదారీ తనంతో వ్యవహరించవలసి ఉంటుంది. న్యాయ వ్యవస్థలో జవాబుదారీతనాన్ని పెంపొందించుటకు రాజ్యాంగ పరంగా కల్పించబడిన అంతర్గత యంత్రాంగమే కాక పార్లమెంటు వివిధ చట్టాల ద్వారా మరియు యంత్రాంగాల ఏర్పాటు ద్వారా కూడా జవాబుదారీ తనం పెంపొందించుటకు కృషి చేస్తున్నది. సమన్యాయ పాలనకు కట్టుబడి న్యాయశాఖ క్రియాశీలక పాత్రను పోషించుట ద్వారా ప్రజా హక్కుల రక్షణకు భద్రత కల్పించడంలో న్యాయవ్యవస్థ కీలకపాత్ర పోషిస్తుంది. కాని ఇటీవల విశ్వసనీయత అపోహలను ఎదుర్కొంటున్నది. న్యాయ వ్యవస్థలో అధికార దుర్వినియోగం అవినీతి బంధుప్రీతి లేదా ఎవరైనా నిర్లక్ష్యం చేసినప్పుడు న్యాయ నిర్ణయం జరుగుతుందని విమర్శకుల భావన.

భారతదేశంలో సాధారణ సివిల్ మేజిస్ట్రేట్ కోర్టు మొదలుకొని పైన అత్యున్నత సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు వరకు సుమారు 3 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నవని న్యాయశాఖ మంత్రి H.R. భరద్వాజ్.

Downloaded at : www.ourstudycircle.in

2008లో కార్యక్రమంలో ప్రకటించడం గమనించదగిన అంశం. Delayed justice is denied justice గా న్యాయశాస్త్ర విశ్లేషణలో ప్రసిద్ధి చెందినది. 1955లో అలహాబాద్ హైకోర్టులో రామస్వామి భగవాన్ అనే మనిషిపై ఎటువంటి వేయబడిన పిటీషన్ మొదలుకొని 1984లో జరిగిన భోపాల్ గ్యాస్ ప్రమాదం కేసుల వరకు అనేక దశాబ్దాల తరబడి కేసులు పెండింగ్‌లో ఉండడం మనదేశంలో న్యాయవ్యవస్థ దుస్థితిని తెలియజేస్తుంది. జస్టిస్ మలిమత్ కమిటీ కేసుల సత్వర విచారణ కోసం ప్రత్యేక బెంచీలు ఏర్పాటు చేయాలని సూచించడం గమనించదగిన అంశం. న్యాయవ్యవస్థ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అనేక సిఫార్సు చేసిన అవసరాన్ని కోర్టు స్థాయిలో పేరుకుపోయిన పెండింగ్ కేసులు పెరిగిపోయాయి. సత్వర న్యాయ విచారణ ద్వారా మాత్రమే బాధితులకు సకాలంలో న్యాయం అందించగలుగుతాం.

2007లో సెంటర్ ఫర్ మీడియా జరిపిన సర్వేలు అనుసరించి భారతదేశంలో న్యాయవ్యవస్థ అందుబాటులో అవినీతి పేరుకుపోయింది అని అక్కడ 77% మంది ప్రజలు స్పష్టీకరించడం న్యాయవ్యవస్థపై ప్రజలకు గల అభిప్రాయానికి తార్కాణం. సిక్కిం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన B.N. మిశ్రా పై అవినీతి ఆరోపణల ([illegible]) కేసుల నమోదు చేయడం; జస్టిస్ రామస్వామిపై గతంలో పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టడం; ఇటీవల కాలంలో కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి అయిన సౌమిత్ర సేన్ పై, కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన జస్టిస్ P.D. దినకరన్ పై రాజ్యసభలో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టడం, TADA కేసులో అరెస్టు కాబడ్డ వ్యక్తికి లంచం స్వీకరించి బెయిల్ మంజూరు చేసిన కేసులో పంజాబులో స్పెషల్ కోర్టు న్యాయమూర్తి అయిన D.K. సింగ్

Downloaded at : www.ourstudycircle.in

[illegible]

అధికార దుర్వినియోగం, అవినీతి ఆరోపణలు వంటివి కల్పించడం అనే అంశాన్ని కాలయాపనచేయకుండా రాజ్యాంగ వ్యవస్థలు నిష్పక్ష చర్యలు తీసుకుంటూ అవినీతిపరులను న్యాయవ్యవస్థలో నియామకం చేసుకున్న ఈ విపరీత ధోరణులను అరికట్టవలసిన ఆవశ్యకత కలదు.

శిక్షణా ప్రయోజనాలను నిరంతర ప్రయోజనాలను సంరక్షించుటకు సామాన్య ప్రజలకు న్యాయాన్ని అందుబాటులోకి తీసుకురావడంలో న్యాయ వ్యవస్థ జవాబుదారీతనం మరియు బాధ్యతాయుతమైన విధుల నిర్వహణకు న్యాయవ్యవస్థకు శిక్షణ అవసరాలు, న్యాయ సంబంధ శిక్షణలో గల లోపాలను సరిదిద్దడం ద్వారా న్యాయమూర్తుల సామర్థ్యం పెంచడం ద్వారా మాత్రమే న్యాయవ్యవస్థ సమర్థవంతంగా బాధ్యతాయుతంగా తన విధులను నిర్వర్తించగలుగుతుంది. 1968 లో రూపొందించబడిన జడ్జెస్ ఎంక్వైరీ యాక్ట్ స్థానంలో 2006 లో 98వ రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా భారత పార్లమెంటులో నేషనల్ జ్యుడీషియల్ కౌన్సిల్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. కేంద్ర మాజీ న్యాయశాఖ మంత్రి అయిన భరత్ భూషణ్ యొక్క సిఫారసులు మరియు లా కమిషన్ యొక్క 195వ రిపోర్టు ప్రకారం, ఈ కౌన్సిల్ ఏర్పాటుకు రూపకల్పన చేశారు. భారతదేశ అత్యున్నత న్యాయస్థానం మొదలుకొని దిగువ న్యాయస్థానాల వరకు తమ విధి నిర్వహణలో జవాబుదారీతనాన్ని బాధ్యతను పెంపొందించడంతో పాటు న్యాయమూర్తుల పారదర్శకతను, అవినీతి ఆరోపణల విషయంలో అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా చూడడమే ఈ కౌన్సిల్ ఏర్పాటు యొక్క ప్రధాన లక్ష్యం.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలో ఏర్పడే ఈ కౌన్సిల్ నందు ఇద్దరు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసే సీనియర్ న్యాయమూర్తులు మరొక ఇద్దరికి ఈ కౌన్సిల్ నందు సభ్యులుగా చేర్చుతారు. న్యాయమూర్తుల ప్రవర్తనం

Downloaded at : www.ourstudycircle.in

పదోన్నతులు, పురుషాధిపత్యం, బదిలీలు న్యాయమూర్తులపై వచ్చే ఆరోపణలను వెందట్లైన అంశాలన్నింటిపై కమిటీ విచారణ చేస్తుంది. ఈ కమిటీ, ఆరోపణలు ఎదుర్కొనే న్యాయమూర్తులపై తీసుకునే చర్యలు మాత్రమే తీసుకోగలదు ఉంది. ఆరోపణలు ఎదుర్కొనే న్యాయమూర్తులను దీర్ఘకాలిక సెలవుపై వెళ్లాలని కోరడం, వారికి ఎలాంటి కేసుల విచారణగాని బాధ్యతలు అప్పగించక పోవడం, కొన్నాళ్ళు వారిని కోర్టుకు రాకుండా ఉండాలని కోరడం; స్వచ్ఛంద పదవీ విరమణ చేసుకోవాలని కోరడం వంటి చర్యలను మాత్రమే ఈ కమిటీ చేపడుతుంది. ఉన్నత న్యాయస్థానాల్లో న్యాయమూర్తులను పదవి నుంచి తొలగించే అభిశంసన తీర్మానం అధికారం పార్లమెంటుకు మాత్రమే ఉంటుంది. దీనివల్ల సుప్రీంకోర్టు కమిటీ ఎలాంటి కఠిన చర్యలను చేపట్టే అవకాశం లేకపోవడం ప్రధాన పరిమితిగా ఉన్నప్పటికీ మాత్రమే ఈ కమిటీ నుండి నిష్పక్షపాతంగా విచారణ జరుగుతుంది వల్లన తమ నిజాయితీ పై వచ్చే ఆరోపణలను నిష్పక్షపాతంగా ఎదుర్కొంటారని ఆశించవచ్చు.

ప్రజాస్వామ్య పాలనా సామర్థ్యం మెరుగుపడాలంటే న్యాయవ్యవస్థ క్రియాశీలక పాత్రను పోషించడం ద్వారా ప్రజాస్వామ్య సూత్రాలు మరియు సామాజిక విలువలను రక్షించగలుగుతుంది. ప్రజలు సత్వర న్యాయాన్ని అందిస్తూ రాజ్యాంగ లక్ష్యాలు మరియు ప్రాథమిక లక్ష్యాలు నెరవేర్చుటలో న్యాయవ్యవస్థ తన వంతు పాత్రను పోషించవలసి ఉంటుంది. ప్రజాస్వామ్య న్యాయ వ్యవస్థలు మాదిరి సమర్థవంతంగా న్యాయవ్యవస్థ శాసనాల రూపకల్పనలో ద్వారా తగిన బాధ్యతను వహించాలి అంతేకాదు న్యాయశాస్త్రం ఇప్పుడు మాత్రమే కాక న్యాయవ్యవస్థ పాలనలో ద్వారా తగిన శిక్షణ ఇవ్వగలిగే న్యాయవ్యవస్థ ~~[illegible]~~ సామాజిక న్యాయం సాకారం చేస్తుందని ఆశిద్దాం. మిత్రులారా, మానవ ప్రజాస్వామ్య అయితే జస్టిస్ వి.ఎస్. వారు మన దేశంలో ప్రజాస్వామ్యం

Downloaded at : www.ourstudycircle.in

పౌర సమాజం బాధ్యతలను నిర్వర్తించక పోవడం వల్లనే న్యాయమూర్తులు తమ సాధారణ బాధ్యతను నిర్వర్తించలేక పోతున్నారని చెప్పడం గమనార్హమైన అంశం. సమాజం ప్రయోజనాల లక్ష్యాలను బాధ్యతలను గుర్తిస్తే ప్రజల ఆశించిన అవసరాలకు అనుగుణంగా న్యాయవ్యవస్థ స్పందించినప్పుడే న్యాయమూర్తుల యొక్క సమర్థత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. 69

IV - UNIT

(1) → భారత రాజ్యాంగాన్ని సవరించే విధానాన్ని విమర్శనాత్మకంగా వివరించండి

(or)

→ "భారత రాజ్యాంగం దృఢ - అదృఢ రాజ్యాంగాల కలయిక" వర్ణించుము.

భారతదేశ అత్యున్నత శాసనం భారత రాజ్యాంగం. భారత రాజ్యాంగ నిర్మాతలు ఆశయాలను ఆదర్శాలను ఆధారం చేసుకొని మనం సాధించాల్సిన లక్ష్యాలను - ఆశయాలను మన రాజ్యాంగంలో పొందుపరిచారు. 1950లో మన రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకువచ్చారు. ఏదేశ రాజ్యాంగం అయినను ఆనాటి పరిస్థితులను ప్రతిబింబిస్తుంది. భారత దేశంలోని ప్రత్యేక పరిస్థితులను మరియు భిన్నత్వాన్ని ఆధారం చేసుకొని ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘమైన రాజ్యాంగంగా మన రాజ్యాంగం రూపొందించబడినదని సర్ ఐవర్ జెన్నింగ్స్ పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పులకు సాధనంగా ఉపయోగించబడే రాజ్యాంగం ప్రపంచంలోను, దేశంలోను సంభవించు మార్పులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించుకోవాల్సి ఉంటుంది. ఎర్నెస్ట్ బార్కర్ పేర్కొన్నట్లు 'ఒక రాజ్యాంగ వ్యవస్థ తనను తాను సంరక్షించుకోవాలంటే తన్ను తాను సంస్కరించుకొను కలిగి ఉండాలి'. 1950 నుండి నేటి వరకు భారత రాజ్యాంగంలో 94 సవరణలు చేయబడగా 2020 వరకు రిజర్వేషన్లను పొడిగించే 95వ రా॥ సవరణ బిల్లును ఇటీవల పార్లమెంటు ఆమోదించినది.

రాజ్యాంగాన్ని సవరించుటకు అనుసరించే పద్ధతులను ఆధారం చేసుకొని దృఢ, అదృఢ రాజ్యాంగాలుగా వర్గీకరిస్తారు. గోపాలస్వామి అయ్యంగార్ నేతృత్వంలోని రాజ్యాంగ పరిషత్ సభ్యులందరూ మన రాజ్యాంగాన్ని దృఢ రాజ్యాంగంగా రూపొందించాలని భావించగా, జ.వహర్ లాల్ నెహ్రూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సులభంగా సవరించే సరళ రాజ్యాంగంగా రూపొందించబడాలని అభిప్రాయపడినారు.

భారత రాజ్యాంగం దృఢ అదృఢ లక్షణాల కలయికతో నిర్మించబడినది

Downloaded at : www.ourstudycircle.in

భారత రాజ్యాంగాన్ని సవరించుటకు అనుసరించు పద్ధతులు రాజ్యాంగ నిపుణుల ఆమోదం పొంది ఉన్నవని K.C. వీర్ పేర్కొనడం గమనించవలసిన అంశం.

రాజ్యాంగం లోని 20వ భాగంలో గల 368వ అధికరణ మన రాజ్యాంగాన్ని సవరించే విధానమును, పద్ధతులను తెలియపరుస్తున్నది. రాజ్యాంగాన్ని సవరించు అధికారం భారత పార్లమెంటుకు కల్పించబడినది. రాజ్యాంగంలో పేర్కొన్న సవరణ ప్రక్రియను అనుసరించి పార్లమెంటు మూడు పద్ధతుల ద్వారా రాజ్యాంగాన్ని సవరిస్తుంది. మన దేశం రాజ్యాంగ సవరణ విధానాన్ని ద.ఆఫ్రికా నుండి గ్రహించినది. మొదటి పద్ధతిగా పార్లమెంటు సాధారణ మెజారిటీతో(సి) రాజ్యాంగంలోని అనేక అంశాలను సవరించ గలుగుతుంది. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ, నూతన రాష్ట్రాల ఏర్పాటు, రాష్ట్రాలలో శాసన పరిషత్తుల ఏర్పాటు-రద్దు, డీ లిమిటేషన్ కమీషన్ సూచనను అనుసరించి పార్లమెంటు మరియు శాసనసభ నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ, పార్లమెంటు సభ్యుల జీతం మరియు ఉన్నత పదవుల్లోని వారి జీత భత్యాలలో మార్పులు-చేర్పులు వంటి సాధారణ మెజారిటీతోనే సవరించగలుగుతుంది. ఈ పద్ధతి ద్వారా రాజ్యాంగంలోని అత్యధిక భాగాన్ని తేలికగా సాధారణ శాసనాల వలె సవరించబడి ఈ పద్ధతిని మన రాజ్యాంగంలోని అనేక అంశాల సవరణకు ఉపయోగించుకుంటారు గమనార్హం.

ప్రాథమిక హక్కులు, ఆదేశిక నియమాలు, పార్లమెంటు అధికారాలు ఎన్నికల కమీషన్ను రాష్ట్రపతి ఎన్నికను ఏర్పాటు చేయుట వంటి అంశాలు సవరణలు చేయవలసి వస్తే భారత పార్లమెంటు ప్రత్యేక మెజారిటీతో అనగా 2/3 వంతు మెజారిటీతో తీర్మానం ఆమోదించాల్సి ఉంటుంది. భారతదేశం సమాఖ్య తరహా లక్షణాలను కలిగి ఉన్నందున రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్లో, 11వ భాగంలో, 73వ అధికరణలో, 131వ అధికరణలోను అదే విధంగా 162వ అధికరణలోను ఇలాంటి మార్పులు

Downloaded at : www.ourstudycircle.in

చేర్పులు, సవరణలు చేయాలంటే కూడా పార్లమెంటు 2/3 వంతు మెజారిటీతో తీర్మానమును ఆమోదించాలనుటతో పాటు మన దేశంలోని 1/2 వంతు రాష్ట్రాల ఆమోదం కూడా (అవసరం) పొందాల్సి ఉంటుంది. సమాఖ్య లక్షణాలకు సవరణలు చేయాలన్నప్పుడు ఈ విధమైనటువంటి ఈ పద్ధతిని అమెరికా రాజ్యాంగం నుండి గ్రహించారు. ఈ పద్ధతి మన రాజ్యాంగం యొక్క దృఢ లక్షణమును తెలియజేస్తుంది.

1957 లో చేయబడిన మొదటి రాజ్యాంగ సవరణను మొదలు కొని ఇటీవల 94వ సవరణ వరకు రాజ్యాంగ సవరణ అంశాలపై విధానాలపై విమర్శలు, ప్రతి విమర్శలు, వివాదాస్పద అంశాలు నెలకొన్న విషయం తెలిసినవిషయము. భారత రాజ్యాంగ సవరణా విధానమును కెనెత్ వీర్ ఆస్టిన్ వంటి వారు విమర్శించారు. రాజ్యాంగంలోని మెజారిటీ అంశాలు పార్లమెంటు ఏకపక్షంగా సవరించే అవకాశం ఉన్నది. రాజ్యాంగ సవరణ కోసం రాష్ట్రాలు చొరవ తీసుకొనే అవకాశం లేదు. అనగా సవరణ బిల్లులను కేవలం పార్లమెంటు మాత్రమే ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. కేవలం సమాఖ్య విషయమైన అంశాలకు మాత్రమే రాష్ట్రాల ఆమోదం పొందవలసి ఉంటుంది. పార్లమెంటు లోని ఉభయ సభలమధ్య రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రతిష్టంభన ఏర్పడితే ఆ బిల్లు వీగిపోతుంది. అనగా, ఇలాంటి విధానం రాజ్యాంగం చులకన చేయడం అనేక విమర్శలకు గురిఅయినది.

మొదటి రాజ్యాంగ సవరణ, 4వ సవరణ, 17, 24, 25, 42, 58 39 వంటి సవరణలు మనదేశంలో అనేక వివాదాలకు తావిచ్చాయి. (దారితీశాయి.)
1967 లో గోలక్ నాథ్ కేసులో సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కులను సవరించే అధికారం పార్లమెంటుకు లేదని పేర్కొనగా, 1973 లో కేశవానంద భారతి కేసు ద్వారా సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విఘాతం కలగని బిల్లులను మరియు సవరణలను పార్లమెంటు చేయవచ్చని తీర్పునిచ్చినది.

Downloaded at : www.ourstudycircle.in

మౌలికమైన రాజ్యాంగ లక్షణాలను కాపాడవలసిన బాధ్యత సుప్రీంకోర్టుపై కలదు. కేంద్రంలో అధికారంలోనికి/వచ్చిన ప్రభుత్వాలు అధికార దుర్వినియోగా 71 పాల్పడి ప్రజల స్వేచ్ఛా-స్వాతంత్ర్యాలను, హక్కులను, రాజ్యాంగ మౌలిక లక్షణాలు భంగం కలిగే విధంగా రాజ్యాంగాన్ని సవరించరాదని సుప్రీం గోలక్‌నాథ్ కేసులోను, మినర్వామిల్స్ కేసులోను, ఇందిరాగాంధి Vs రాజ్‌నారాయణ్ కేసులోను తన సంచలనాత్మక తీర్పుల ద్వారా తెలియ జేసింది.

భారతప్రజల మారుతున్న అవసరాలను దృష్ట్యా భారత రాజ్యాంగ బలంగా ఉండాలంటే మారుతున్న దేశకాలమాన పరిస్థితుల అనుగుణంగా రాజ్యాంగంలో అనేక సవరణలు చేయవలసి ఉంటుంది. సామాన్య మార్పులు తన రాజ్యాంగాన్ని ఒక సాధనంగా ఉపయోగించుకొనే ఉండాల రాజ్యాంగ సవరణను స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకొనరాదు. మరి వలసి ఉన్నది. భారత రాజ్యాంగం యొక్క మౌలిక అంశాలను సవరించ అంతా రాజ్యాంగ లక్షణాలను కాపాడి ప్రజల అవసరాలు, ప్రయోజనాల అనుగుణంగా మాత్రమే మార్పులు చేయవలసి ఉంటుంది. 42వ "మినీ రాజ్యాంగం"గా పిలిచినటువంటి 42వ సవరణ వంటి అనాలోచిత అంశాలను దృష్టిలో ఉంచుకొనినట్లైతే ప్రజాస్వామ్య రాజ్యాంగ లక్ష్యాలను పాతరవేసేలా భారతదేశాన్ని కేవలం నియంతృత్వమైన అధికార మార్గమే ఏలిక ఉండేదని తెలుస్తూనే, మన లక్ష్యాలు-ఆశయాల సాధనకై పరిస్థితుల అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించాలని తెలుస్తూ అది అభ్యున్నతికి తోడ్పడేదిగా మారాలన్నదని ఎంతైనా నిర్ధారించు తెలుస్తున్నది.

— * —

Downloaded at : www.ourstudycircle.in

Q) ⇒ రాజ్యాంగ మౌలిక స్వరూప సిద్ధాంతాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలించండి.

⇒ రాజ్యాంగ సంరక్షణలో న్యాయవ్యవస్థ మౌలిక స్వరూప సిద్ధాంతాన్ని ఒక సాధనంగా ఉపయోగిస్తున్నది. విశ్లేషించండి?

రాజ్యాంగ ఆధిక్యతను కాపాడి, రాజ్యాంగ సంరక్షణా బాధ్యతలను నిర్వర్తించే న్యాయవ్యవస్థ 1973 లో కేశవానంద భారతి కేసు ద్వారా రాజ్యాంగ మౌలిక స్వరూప సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది. "ఒక రాజ్యాంగం యొక్క పాలన విధానమును తెలియజేయునది ఆ దేశ రాజ్యాంగం" అని అరిస్టాటిల్ అభిప్రాయపడ్డారు. దేశ మౌలిక శాసనం అయిన రాజ్యాంగం ఆ దేశ సామాజిక ఆర్థిక మార్పునకు ఒక సాధనంగా ఉపయోగింపబడుతుంది. దేశప్రజల ఆశయాలను ఆ దేశ పాలనా లక్ష్యాలను ఆశయాలను తెలియజేసే రాజ్యాంగం మారుతున్న దేశ పరిస్థితులకు అనుగుణంగా కాలానుగుణ సవరణల ద్వారా సంస్కరింపబడవలసిన ఆవశ్యకత ఎంతైనా కలదు. రాజ్యాంగాన్ని సవరించు అధికారం 368వ అధికరణ ద్వారా భారత పార్లమెంటుకు కల్పించబడినది. 1950లో భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినది మొదలు నేటి వరకు 94 రా. సవరణలు చేయబడి 95వ సవరణ బిల్లు ఆమోదించబడింది. భారత రాజ్యాంగంలో తీసుకురాబడిన కొన్ని సవరణలు వివాదాలకు దారితీశాయి. రా. సవరణల లోని వివాదాస్పద అంశాలను దృష్టియందు ఉంచుకొని సుప్రీంకోర్టు, భారత రాజ్యాంగ మౌలిక లక్షణాలకు విరుద్ధం అయిన చట్టాలను, రా. సవరణలను చేయరాదని పేర్కొంటూ 'రాజ్యాంగ మౌలిక స్వరూప సిద్ధాంతం'ను ప్రతిపాదించినది. ప్రముఖ రాజ్యాంగ నిపుణులు నాని పాల్కీవాలా భారత పార్లమెంటు రాజ్యాంగాన్ని సవరించుటలో పరిమితమైనటువంటి అధికారాలను మాత్రమే కలిగి ఉన్నదని పేర్కొన్నారు.

www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

1967లో గోలక్‌నాథ్ కేసులో సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కులను సవరించు అధికారం పార్లమెంటుకు లేదని, ప్రాథమిక హక్కులను సవరించిన ప్రత్యేక రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేయాలని తీర్పు ఇచ్చినది. (గోలక్‌నాథ్ కేసులో) ఈ తీర్పును అధిగమించుటకు శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వం 24, 25, 26 రాజ్యాంగ సవరణలను ప్రవేశపెట్టినారు. 1973లో కేశవానంద భారతి కేసులో ఈ రా. సవరణలను సుప్రీంకోర్టునందు సవాలు చేయగా, సుప్రీంకోర్టు ధర్మాసనం పార్లమెంట్ ఏదో రాజ్యాంగంలోని ఏ భాగాన్నయినను సవరించు అధికారం పార్లమెంటుకు కలదని, అయితే రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని సవరించరాదని పేర్కొంటూ ఒక నూతన సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది. సుప్రీంకోర్టు, రా. మౌ. స్వరూప సిద్ధాంతానికి ఎలాంటి నిర్దిష్ట నిర్వచనం ఇవ్వలేదు. ప్రధాన న్యాయమూర్తి అయిన జస్టిస్ S.M. సిక్రీ రాజ్యాంగ ప్రవేశిక పేర్కొన్న కొన్ని అంశాలు రాజ్యాంగ మౌలిక స్వరూపంలో భాగంగా ఉంటాయని తీర్పులో పేర్కొన్నారు. కేశవానంద భారతి కేసు తదనంతరం సుప్రీంకోర్టు వివిధ కొన్ని వ్యాజ్యాలయందు తీర్పుల ద్వారా మౌలిక స్వరూపంలోని మరిన్ని అంశాలను తెలుపుతూ ఈ సిద్ధాంతానికి ఒక స్వరూపాన్ని సంతరింపచేసినది.

రాజ్‌నారాయణ్ Vs ఇందిరాగాంధీ కేసులో వెలువరించిన న్యాయస్థాన న్యాయ సమీక్షయును ఎన్నికల నిర్వహణ మౌలిక స్వరూపంలో అంతర్భాగం అని పేర్కొనగా, 39వ రాజ్యాంగ సవరణపై తీర్పునిస్తూ న్యాయసమీక్ష మౌలిక స్వరూపంలో ఒక ప్రధాన అంశంగా పేర్కొన్నది. 1980లో మినర్వామిల్స్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలనాత్మక తీర్పు ద్వారా ఈ సిద్ధాంతానికి మరింత స్పష్టతను చేకూర్చినది. ప్రాథమిక హక్కు రాజ్యాంగ మౌలిక స్వరూపంలో అంతర్భాగం అని పేర్కొంటూ ఆదేశిక సూత్రాల అమలు కోసం రాజ్యాంగంలో చేయబడు సవరణలను ఏ న్యాయస్థానం ముందు ప్రశ్నించరాదని పేర్కొంటూ 368 అధికరణలో

Downloaded at : www.ourstudycircle.in

చెప్పబడిన 4వ సెక్షన్ న్యాయసమీక్ష అధికారాన్ని ఎత్తివేయడం అని న్యాయ సమీక్ష అధికారం కూడా మౌలిక సిద్ధాంతంలో అంతర్భాగం అని పేర్కొన్నది. 1994 లో S.R. బొమ్మై కేసు ద్వారా లౌకిక స్వభావం, సమాఖ్య లక్షణాలు అనేవి రాజ్యాంగ మౌలిక లక్షణాలు అంతర్భాగం అని వాటికి భంగం కలిగించే రా. సవరణలు, చట్టాలు చెల్లుబాటు కానేరవని సుప్రీంకోర్టు పేర్కొన్నది.

ప్రముఖ రాజ్యాంగ విశ్లేషకులు V.N. శుక్లా అభిప్రాయం ప్రకారం, "రా. మౌలిక స్వరూప సిద్ధాంతం' ను అందరూ అంగీకరించినప్పటికీ అందులోని అంశాలపై మాత్రము ఇంకా ఏకాభిప్రాయం లేదని' పేర్కొనడం గమనార్హం. జస్టిస్ S.M. సిక్రీ, A.N. గ్రోవర్, షెలత్, జస్టిస్ ముఖర్జీ, A.N. రే, Y.V. చంద్రచూడ్ లు తమ తమ తీర్పులలో పేర్కొనబడ్డ అంశాల ఆధారంగా నాటి తీర్పులలో అనేక రాజ్యాంగ మౌలిక స్వరూపంలో ముఖ్య అంశాలుగా పరిగణింపబడినవి. రాజ్యాంగ ఔన్నత్యం దేశ సార్వభౌమత్వం, లౌకిక స్వభావం, సమాఖ్య విధానం, ప్రజాస్వామ్యం స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం, సమన్యాయపాలన, పార్లమెంటరీ ప్రభుత్వం, సంక్షేమ రాజ్య భావన, రిపబ్లిక్ ప్రతిపత్తి. మౌలికమైన పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించుకోవచ్చు కానీ మౌలిక అంశాలకు భంగం కలిగే విధంగా పార్లమెంటు చట్టాలను చేయరాదు సవరణలు చేయరాదని న్యాయ నిపుణుల అభిప్రాయం.

భారత రాజ్యాంగానికి పునాదిగా నిలిచిన మౌలిక సూత్రాలు ఆధునికంగా అన్వయించబడుతున్నాయి రాజ్యాంగంలో సవరణలు చేయడం ద్వారా వాటికి నిర్వచనం ఇవ్వబడింది ప్రజలందరి ఎంతటి దృఢ రాజ్యాంగం అయినా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మార్పు చెందుతూ ఉండాలి రాజ్యాంగం అంతిమ స్వభావము కలిగి ఉండాలని నిపుణుల అభిప్రాయం. దేశాభివృద్ధి దిశగా రాజ్యాంగ స్వరూపం

Downloaded at : www.ourstudycircle.in

క్రమంలో ఎదురయ్యే ప్రశ్నలను సందేహాలను తొలగించుకొనుటకు కోర్టు
లను ఆశ్రయించినపుడు మాత్రమే రాజ్యాంగాన్ని వివరించాల్సి ఉంటుంది.
అధికార దుర్వినియోగంతో రాజ్యాంగ మౌలిక లక్ష్యాల విరుద్ధంగా
రాజ్యాంగాన్ని వివరించకుండుటకు మౌలిక స్వరూప సిద్ధాంతం ఒక
ప్రధాన సాధనంగా ఉపయోగపడుతుందని పేర్కొనవచ్చు. జస్టిస్ S.M. సిక్రి
అభిప్రాయం ప్రకారం, రాజ్యాంగ మౌలిక లక్ష్యాలు అంటే ముఖ్యాంశం
ప్రాథమికాలైన లక్ష్యాలు ప్రకటితాలే. వాటికి విరుద్ధమయిన తీర్పులు
రాజ్యాంగ సవరణలు ఎప్పటికీ రాజ్యాంగ విరుద్ధమైనవే.

(3) భారతీయ అత్యవసర పరిస్థితిని గురించి విమర్శనాపూర్వకంగా
విశ్లేషించండి.

భారత రాష్ట్రపతి మూడు రకాలయిన అత్యవసర పరిస్థితులను
విధించు అధికారాన్ని కలిగి ఉన్నారు. 18వ భాగంలోని 352, 356
360 అధికరణలు అత్యవసర పరిస్థితుల అధికారాలను గురించి పేర్కొం
టున్నవి. విదేశాలతో యుద్ధం లేక విదేశీ దురాక్రమణ జరిగినపుడు
దేశంలో అంతర్గతంగా సాయుధ తిరుగుబాటు జరిగినప్పుడు రాష్ట్రపతి
కేంద్ర క్యాబినెట్ యొక్క లిఖిత పూర్వక సలహాను అనుసరించి 352
అధికరణ ప్రకారం, జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తారు.
రాష్ట్రపతి ప్రకటనను పార్లమెంటు, ఉభయసభలు 2/3 వంతు
ప్రత్యేక మెజారిటీతో ఆమోదించాల్సి ఉంటుంది. H.V. కామత్
వంటి రాజ్యాంగ నిపుణులు రాజ్యాంగంలో పొందుపరిచిన అత్యవసర
అధికారాలను వ్యతిరేకించారు భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యయుత
వాటి కంటే ఎక్కువ స్వేచ్ఛను హరించగా అత్యవసర అధికారాన్ని
అత్యధిక విమర్శలు వచ్చాయి విశ్లేషించారు. దేశం ఎదుర్కొనే విదేశీ
పరిస్థితుల నుండి సంక్షోభం నుండి కాపాడుటకు అత్యవసర పరిస్థితి
తప్పనిసరి అయిన అవసరంగా భావించవచ్చును. ప్రొ. కె.టి.షా
దీని సాధ్యతైనా అత్యంత విశ్వసనీయమని Dr. B.R. Ambedkar

Downloaded at : www.ourstudycircle.in

చర్చనీయ అంశం గమనించదగినది.

1962 లో చైనాతో యుద్ధం సంభవించినప్పుడు మనదేశంలో మొదటిసారిగా జా.అ.ప విధించారు. 1967 వరకు ఈ అత్యవసర పరిస్థితి కొనసాగింది. అలాగే 1965 లో పాకిస్తాన్‌తో యుద్ధం సంభవించినప్పుడు ప్రత్యేకంగా అత్యవసర పరిస్థితిని విధించలేదు. 1971 లో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధ సందర్భంగా మనదేశంలో రెండవసారి అత్యవసర పరిస్థితి విధించారు. 1975 లో అంతర్గత అల్లకల్లోల పరిస్థితుల కారణంగా శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వం జా. అంతర్గత అత్యవసర పరిస్థితిని విధింపజేసినారు. 1975 నుండి 1977 వరకు మనదేశంలో కొనసాగిన జా.అ. పరిస్థితులు అనేక విధాలుగా గమనార్హం. 1962, 1971 లో విధించబడిన జా.అ. పరిస్థితులు ఎటువంటి వివాదాలకు తావివ్వనప్పటికీ 1975 లో విధించబడిన అంతర్గత అత్యవసర పరిస్థితి వివాదాస్పద అంశంగా పరిగణింపబడినది.

జా.అ.ప కాలంలో కేంద్ర ప్రభుత్వం యొక్క శాసన మరియు కార్యనిర్వాహక అధికారాలు విస్తరించబడతాయి. భారత సమాఖ్య వ్యవస్థపై ఈ అత్యవసర పరిస్థితి ప్రభావాన్ని చూపుతుంది. అందువల్లనే Dr. B.R. Ambedkar "భారతదేశం సాధారణ పరిస్థితులలో సమాఖ్య గాను అత్యవసర పరిస్థితులలో ఏకకేంద్ర ప్రభుత్వంగా పనిచేస్తుంది/ వ్యవహరిస్తుంది" అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర జాబితాలోని అంశాలపై కూడా శాసనాలు చేయగలుగుతుంది. కేంద్రం జారీచేసిన పరిపాలనా ఆదేశాలను రాష్ట్రాలు తప్పనిసరిగా పాటించాలి. 359 అధికరణ ప్రకారంగా భారత రాష్ట్రపతి హక్కులను సస్పెండ్ చేయవచ్చును. రాష్ట్రాలు ఆర్థికంగా కేంద్రంపైన ఆధారపడవలసి ఉంటుంది. లోక్‌సభ మరియు రాష్ట్ర విధానసభల పదవీకాలాన్ని ఒక సంవత్సరం పాటు అదనంగా పొడిగించవచ్చును. అత్యవసర పరిస్థితి కాలంలో రూపొందించబడిన శాసనాలు అత్యవసర పరిస్థితి ముగిసిన తరువాత కూడా 6 నెలల వరకు

www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

ఆటంకంగా ఉంటున్నాయని.

రాజ్యాంగంలోని అత్యవసర అధికారాలను రాజ్యాంగ పరిషత్ లోని K.T. షా, H.V. కామత్, K.M. నిజాముద్దీన్ వంటి ప్రముఖులు తీవ్రంగా వ్యతిరేకించారు. వ్యక్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను అణచివేసి నియంతృత్వ పాలన స్థాపనకు ప్రభుత్వం ఉపయోగించుకునే సాధనాలుగా/ అస్త్రాలుగా H.V. కామత్ వంటి వారు వర్ణించారు. T.T కృష్ణమాచారి వంటి వారు అత్యవసర అధికారాలను "అంతర్గత భద్రతకు రక్షణగా" అభివర్ణించగా, Dr B.R. Ambedkar మాత్రం అసాధారణ పరిస్థితుల కోసం నిర్దేశించబడిన 'అసాధారణ చర్యలుగా' అత్యవసర పరిస్థితులను వర్ణించారు. 1975 లో 18 నె.ల.కాలంలో శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడినది. ప్రజల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను హరించి వేయుటకే కాక, రాజకీయ లక్ష్యాలను సాధించుకునేందుకు ఉపయోగించుకొన్నది. 1978 లో జనతా ప్రభుత్వం 44 వ రా. సవరణ ద్వారా అత్యవసర అధికారాలను దుర్వినియోగం చేయకుండా అనేక రక్షణ చర్యలను మన రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది.

భారత సమాఖ్యపై [illegible] ఉన్నప్పుడు మనదేశ సమైక్యత సమగ్రతలకు భంగం వాటిల్లి భారతీయ సార్వభౌమత్వాన్ని సవాలు చేయడం ఎక్కువగా సంభవించే ఆస్కారం ఉన్నప్పుడు ఎదురయ్యే పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఈ అత్యవసర అధికారాల ఆవశ్యకత ఎంతగానో ఉపయోగించాల్సి ఉంటుంది. రాష్ట్రాల పాలనాధికారాన్ని నిర్వీర్యపరచడానికి ఉపయోగించక, పరిమితులతో కూడిన చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. ప్రజల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను రక్షణ [illegible] రాజ్యాంగ సంరక్షణ చేయుటకు మాత్రమే అత్యవసర అధికారాలను ఉపయోగించాలని V.N. శుక్లా వంటి రాజ్యాంగ నిపుణుల [illegible] ప్రత్యేకంగా గుర్తించాల్సి ఉంటుంది.

Downloaded at : www.ourstudycircle.in

(4) భారత రాజ్యాంగంలోని అత్యంత వివాదాస్పదమయిన అధికరణ 356. చర్చించుము

* 356 అధికరణ సమాఖ్యవాదం కంటే కేంద్రీకరణవాదము వైపుగా మొగ్గిందని విశ్లేషించండి.

* 356 అధికరణలో సంస్కరణలు ప్రవేశపెట్టవలెనా? లేక రాజ్యాంగం నుండి తొలగించవలెనా? తన అంశాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలించండి.

* రాష్ట్రపతి పరిపాలన విధించడంలోని సమాఖ్య వ్యతిరేకత ప్రధాన అవరోధంగా నిలిచింది. చర్చించండి.

* 356 అధికరణను భారత రాజ్యాంగం నుండి తొలగించవలెనన్న వాదనలతో నీవు ఏకీభవించెదవా?

భారత రాజ్యాంగంలోని వివాదాస్పదమయిన అధికరణగా పేర్కొనబడు 356 అధికరణ ప్రకటించడం నేటివరకు 121 సార్లు ప్రయోగించబడినది. రాష్ట్రాలలో రాజ్యాంగ యంత్రాంగం విచ్ఛిన్నం చెందినపుడు రాజ్యాంగ యంత్రాంగపు సంక్షోభం తలెత్తినప్పుడు ఈ అధికరణను అనుసరించి రాష్ట్రపతి రాజ్యాంగ అత్యవసర పరిస్థితిని అనగా రాష్ట్రపతి పాలనను విధిస్తారు. 355 అధికరణను అనుసరించి రాష్ట్రాల సంరక్షణా బాధ్యతలను కేంద్ర ప్రభుత్వం పైనే ఉంటుంది. రాజ్యాంగ సంక్షోభం తలెత్తినపుడు రాష్ట్ర ప్రభుత్వాలు లేదా రాజ్యాంగ నిబంధనలను అతిక్రమించిన పరిస్థితులు నెలకొన్నప్పుడు రాష్ట్ర గవర్నర్ యొక్క నివేదికను అనుసరించి లేక రాష్ట్రపతి సంతృప్తి చెందినచో ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పరిపాలన విధించుట జరుగుతుంది. రాష్ట్రపతి పరిపాలన విధించే సమయంలో సమాఖ్య వ్యవస్థపై తీవ్ర ప్రభావమును కలిగి ఉంటుంది. డా. అంబేద్కర్ 356 అధికరణను "మృతాక్షరం (Dead letter)"గా పరిగణించినప్పటికి, ఈ అధికరణ ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై తమ ఆధిక్యతను చాటుకోవడానికి సాధనంగా ఉపయోగపడినది.

www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

రాష్ట్రాలలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించి ప్రజల శాంతియుత నివాసయోగ్యతకు భంగం వాటిల్లిన సందర్భాలలో రాష్ట్రపతి పాలనను విధించవలసి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వాలు శాసనసభలలో తమ మెజారిటీని కోల్పోవడం, రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా పరిపాలనను నిర్వహించలేకపోవడం, ప్రభుత్వాలు తరచుగా మారిపోవడం, ప్రత్యామ్నాయ ప్రభుత్వాలు ఏర్పడే పరిస్థితులు లేని సందర్భాలలో రాష్ట్ర గవర్నర్ యొక్క నివేదికను అనుసరించి కేంద్ర మంత్రి మండలి యొక్క లిఖిత పూర్వక సిఫారసును అనుసరించి రాష్ట్రపతి ఈ అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తారు. రాష్ట్రపతి యొక్క ప్రకటనను పార్లమెంటు ఉభయ సభలు రెండు నెలలలోగా సాధారణ మెజారిటీతో ఆమోదించవలసి ఉంటుంది. ఒక రాష్ట్రంలో విధించబడిన రాష్ట్రపతి పాలనను యొక్క గరిష్ఠ కాల పరిమితి 3 సం॥లు. 1978 లో జనతా ప్రభుత్వం 44వ సవరణ ద్వారా కొన్ని ప్రత్యేక షరతులను తొలగించడం జరిగింది.

1951 సంవత్సరంలో పంజాబులో విధించబడిన రాష్ట్రపతి పాలన మొదలు కొని ఇటీవల జార్ఖండ్ రాష్ట్రంలో విధించబడిన రాష్ట్రపతి పాలనల వరకు పరిశీలించినచో 121 సార్లు దీనిని ప్రయోగించి రాష్ట్ర ప్రభుత్వాల్ని రద్దు చేసి ఆ రాష్ట్ర పరిపాలనను మొత్తాన్ని కేంద్రప్రభుత్వ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి అయిన గవర్నర్ ద్వారా నిర్వహించడం జరుగుతుంది. ఆ రాష్ట్ర పరిపాలనకు అవసరం అయిన శాసనాలను పార్లమెంట్ రూపొందిస్తుంది. రాష్ట్ర శాసన సభను రద్దు చేయవచ్చును లేదా సుప్తచేతనావస్థలో (Suspension) లో ఉంచవచ్చును. ఆ రాష్ట్ర బడ్జెట్‌ను కేంద్రమే ఆమోదిస్తుంది. 356 అధికరణ, దుర్వినియోగం అయిన దీన్ని సమాఖ్య వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని రాజ్యాంగ నిపుణులైన సక్సేనా, H.N. కుంజ్రూ అభిప్రాయ పడినారు. కేంద్రప్రభుత్వం తమ ప్రత్యర్థుల ఆధిక్యతను రాష్ట్రాలపై చూపుట ద్వారా అంత తమ పార్టీలకు అధికారాలను కట్టబెట్టే ప్రమాదం ఉందని కుంజ్రూ భావించారు.

Hrudaya Nadh.

Downloaded at : www.ourstudycircle.in

[illegible]

భారతదేశంలో ఈ అధికరణను ప్రయోగించిన తీరు అనేక విమర్శలకు నిరసనలకు గల ప్రధానకారణం దీనిని దుర్వినియోగంగా వినియోగించడమే. 2002 లో రాజ్యాంగ పునఃసమీక్షా కమీషన్ నివేదికలో ఈ అధికరణ 100 సార్లకు పైగా దుర్వినియోగం చేయబడిందని పేర్కొనడం గమనార్హం. 1959 లో కేరళ రాష్ట్రంలో EMS నంబూద్రిపాద్ ప్రభుత్వం ను రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించడం. 1970 లో ఉత్తరప్రదేశ్‌లో చరణ్‌సింగ్ ప్రభుత్వాన్ని రద్దు చేయడం, 1971 లో ఒరిస్సా ప్రభుత్వాన్ని రద్దు చేయడం, ప్రతిపక్ష రాష్ట్ర పాలిత ప్రభుత్వాలపై కేంద్రం కక్ష సాధింపు చర్యగా పాల్పడుతుందని విమర్శించడం. 1977 లో 9 కాంగ్రెస్ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలను జనతా ప్రభుత్వం రద్దు చేయగా, 1980 లో శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వం 9 జనతా పాలిత ప్రభుత్వాలను రద్దు చేయడం జరిగింది. 1992 లో బాబ్రీ మసీదు కూల్చివేత అనంతరం 4 BJP పాలిత రాష్ట్ర ప్రభుత్వాలను P.V. నరసింహారావు ప్రభుత్వకాలంలో రద్దు చేసినారు. అన్ని సందర్భాలలో కూడా కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రతిపక్ష పాలిత రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడం సహకార సమాఖ్య విధానానికి భంగకరం అని న్యాయ నిపుణుల భావన. 1989 లో కర్ణాటకలో S.R. బొమ్మై ప్రభుత్వాన్ని మరియు నాగాలాండ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించడాన్ని 1994 లో S.R. బొమ్మై కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధంగా, సమాఖ్యల భావం మౌలిక అంశంగా పేర్కొంది. 1976 లో 42వ రా. సవరణ ద్వారా రాష్ట్రపతి విధించే రాజ్యాంగ అత్యవసర పరిస్థితిని న్యాయవ్యవస్థ న్యాయసమీక్షకు నిరోధించరాదని పేర్కొనగా S.R. బొమ్మై కేసులో 356 అధికరణ ద్వారా విధించే అత్యవసర పరిస్థితిని సుప్రీంకోర్టు సమీక్షించగా సమీక్షించవచ్చని పేర్కొంది.

Downloaded at : www.ourstudycircle.in

1966లో ఏర్పడిన పరిపాలనా సంస్కరణల కమీషన్ 356 అధికరణ దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించినది. రాజమన్నార్ కమిటి, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ పత్రము కూడా ఈ అధికరణను రాజ్యాంగం నుండి తొలగించాలని సిఫారసు చేసినవి. 1983లో ఏర్పడిన సర్కారియా కమీషన్ ఈ అధికరణను దుర్వినియోగ పరచకుండా తీసుకోవలసిన మార్పుల గురించి కొన్ని ముఖ్య సూచనలు చేసినది. రాష్ట్రపతి పరిపాలన విధించినప్పుడు గవర్నర్ నివేదిక తప్పని సరిగా ఉండాలని, రాష్ట్రపతి పాలనను చివరి అస్త్రంగా మాత్రమే ఉపయోగించాలని సూచించినది. S.R. బొమ్మయ్ కేసులో ఇచ్చిన తీర్పు అనుసరించి రాజ్యాంగ ప్రకటనను ఉభయ సభలు కూడా పార్లమెంటు ఆమోదం పొందనిచో ఆ రాష్ట్ర శాసన సభను రద్దు చేయ రాదని సూచించినది. NDA ప్రభుత్వ కాలంలో అంతర్రాష్ట్ర కౌన్సిల్ ద్వారా [illegible] నేతృత్వంలో ఏర్పడిన ఉప సంఘం 356 అధికరణ దుర్వినియోగం కాకుండా రాజ్యాంగంలో కొన్ని నిబంధనలను తీసుకురావాలని సూచించినది.

356 అధికరణను ఉపయోగించుట ద్వారా మాత్రమే పంజాబ్ లోను, జమ్ము కాశ్మీర్ లోను ఈశాన్య రాష్ట్రాల లోను కొన్ని సందర్భాలలో రాజ్యాంగ సంక్షోభం తలెత్తిన రాష్ట్రాలలో సాధారణ పరిస్థితులు నెలకొనడానికి ప్రజల శాంతియుత సహజీవనను పరిరక్షించుటకు తోడ్పడినది. రాజ్యాంగం యొక్క అత్యవసర పరిస్థితులు మన రాజ్యాంగ సంస్థ దానికి పెద్దపీటగా K.M. నంబియార్ వర్ణించినప్పటికి; అంతర్గతంగా తలెత్తే తిరుగుబాట్లను, అస్థిరత్వాల పరిస్థితుల నుండి, విదేశీ దాడుల నుండి రాష్ట్రాలను సంరక్షించుటకు ఈ అధికరణ అత్యంత ఆవశ్యకమైనదిగా ప్రొ. V.N. శుక్లా అభిప్రాయ పడినారు.

Downloaded at : www.ourstudycircle.in

(5) ⇒ ప్రజాస్వామ్యం అర్థవంతం కావడానికి వికేంద్రీకరణ ఆవశ్యకతను చర్చించండి.

⇒ పాలనా సామర్థ్యం మరియు పరిపాలనలో ప్రజాభాగస్వామ్యాన్ని పెంపొందించడంలో స్థానిక స్వపరిపాలనా సంస్థల ప్రాధాన్యతను తెలియజేయండి.

⇒ స్థానిక స్వపరిపాలనా సంస్థల వల్ల గల ప్రయోజనాలు మరియు ప్రాధాన్యతను విశ్లేషించండి.

ప్రజాస్వామ్యం అర్థవంతం కావడంలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ మరియు పరిపాలనా వికేంద్రీకరణ అత్యంత కీలకమైన అంశాలుగా పరిగణించవచ్చును. 2000 సం|| లో ఫ్రాంక్ లింక్ మానర్ సమర్పించిన అంతర్జాతీయ నివేదికను అనుసరించి నేటి ప్రపంచ కాలంలో వికేంద్రీకరణ అభివృద్ధి ప్రక్రియలో ఒక మంత్రంగా పని చేస్తుందని అభిప్రాయపడినారు. ప్రజల భాగస్వామ్యం లేని ఏ సంస్థలయినను లక్ష్యం కాక తప్పదని లార్డ్ బ్రైస్ పేర్కొన్న అంశం గమనించదగినది. సమాఖ్య తరహా ప్రభుత్వం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ అధికారాల విభజన ద్వారా వికేంద్రీకరణకు ప్రాధాన్యం ఇవ్వగా సమాఖ్యను మరింత విస్తృతపరుచుటలో స్థానిక స్వపరిపాలన సంస్థలు ఒక ప్రధానమైన సాధనంగా పని చేయుచున్నవి. అధికారాల విభజన, వికేంద్రీకరణలో పరిపాలనపై దృష్టి కేంద్రీకరించుట కాక ప్రజల భాగస్వామ్యాన్ని విస్తృతపరచడం కీలకమైన అంశంగా వికేంద్రీకరణ తోడ్పడుతుంది. భారతదేశానికి పల్లెలే పట్టుగొమ్మ(లు) పల్లెలుగా మహాత్మాగాంధీ అభివర్ణించినాడు. 6 లక్షల గ్రామాలు గల మనదేశంలో వికేంద్రీకరణ ద్వారా మాత్రమే పాలనా సామర్థ్యాన్ని పెంపొందించుకొనవచ్చును. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాల లక్ష్యాలు నెరవేరాలంటే కేవలం ప్రభుత్వాలు మాత్రమే ప్రణాళికను రూపొందించి స్థానిక అవసరాలకు అనుగుణంగా పరిపాలనను ప్రజలకు చేరువచేయడంలో స్థానిక

Downloaded at : www.ourstudycircle.in

స్వపరిపాలన సంస్థల ఏర్పాటు రాజమార్గం వంటిదిగా అభివర్ణించవచ్చును.

73 మరియు 74 సవరణల ద్వారా పంచాయతీరాజ్ సంస్థలు పట్టణ మరియు నగరపాలక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించడం జరిగింది. 73వ సవరణ ద్వారా మన రాజ్యాంగంలో 11వ షెడ్యూల్ ఏర్పాటు చేసి 29 అంశాలపై పంచాయతీరాజ్ సంస్థలకు అధికారాలను బదిలీ చేయడం జరిగింది. 74వ సవరణ ద్వారా 12వ షెడ్యూల్ చేరుస్తూ 18 అంశాలపై పట్టణ మరియు నగరపాలక సంస్థలకు అధికారాలను బదిలీ చేసినారు. పరిపాలనా వికేంద్రీకరణలు అధికారాల బదిలీ ప్రధానంగా పనిచేస్తుంది. స్థానిక సంస్థలు ప్రజల అవసరాలు అనుగుణంగా పరిపాలనను చేపట్టడానికి అధికారాల బదిలీ తోడ్పడుతుంది. 2007లో 'పంచాయతీ రాజ్ మంత్రిత్వశాఖ'. ప్రకటించిన నివేదికను అనుసరించి భారతదేశంలో స్థానిక స్వపరిపాలన సంస్థలందు అనగా, ప్రాథమిక స్థాయిలో 40 లక్షల మంది ప్రజాప్రతినిధులు ఎన్నికవడం మన దేశానికి ఎంతో గర్వకారణం. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించుటలో ఈ సంస్థలు ముఖ్య భూమికగా పనిచేస్తాయి. అధికార వికేంద్రీకరణలో భాగంగా ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం అంటే ప్రజాస్వామ్యానికి పట్టం కట్టినట్లుగానే భావించవచ్చును.

దేశ ఆర్థిక ప్రణాళికలను మరియు రాష్ట్రాల ఆర్థిక అవసరం అయిన ప్రణాళికలను రూపొందించే ఆర్థిక ప్రణాళికా సంఘానికి రాజ్యాంగ బద్ధత, చట్ట బద్ధత లేకపోయినా 243(ZD) అధికరణ ద్వారా జిల్లా ప్రణాళికా కమిటీలు 243(ZE) అధికరణ ద్వారా మెట్రోపాలిటన్ ప్రణాళికా కమిటీలు రాజ్యాంగ బద్ధతను కల్పించడం, ప్రణాళికా వికేంద్రీకరణకు తోడ్పాటుగా చెప్పుకోవచ్చును. 243(I) అధికరణ ద్వారా ఏర్పాటు చేయబడే రాష్ట్ర ఆర్థిక సంఘం స్థానిక సంస్థలకు అవసరం అయిన నిధులు సమకూర్చడంలో కీలకంగా తోడ్పడుతుంది. ప్రజల అవసరాలను, ప్రజా డిమాండ్లను, సమ్మిళిత లక్ష్యంగా

Downloaded at : www.ourstudycircle.in

ఉంటుంది ప్రజాస్వామ్యానికి అనుగుణంగా సంస్కరణలు ప్రజలకు చేరువ చేయాలి. ప్రజలకు వికేంద్రీకరణ ఒక ముఖ్య సాధనంగా పేర్కొనవచ్చు. వికేంద్రీకరణలో భాగంగా రాజ్యాంగాన్ని అనుసరించి స్థానిక సంస్థలను నియమబద్ధంగా ఏర్పాటు ఎన్నికలను నిర్వహించి స్థానిక సంస్థల ప్రతినిధులను ఎన్నుకోవడంతో పాటు వారికి తగిన అధికారాలను మరియు ఆర్థిక వనరులను సమకూర్చటం వల్ల స్థానిక సంస్థలు స్వేచ్ఛతోను, బాధ్యతతోను పనిచేయటం కాక స్థానిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకోగలుగుతాయి. స్థానిక స్వపరిపాలన సంస్థలు ప్రజలకు దగ్గరగా పనిచేయటంలో గల ప్రధానకారణం వాటిపై సామాన్యుల నియంత్రణ ఎక్కువగా ఉంటుంది. బలహీన వర్గాలు మరియు మహిళలు స్థానిక సంస్థలలో కల్పించబడిన రిజర్వేషన్ల ద్వారా వికేంద్రీకరణలో అధికారం భాగస్వామ్యం లభించే అవకాశం లభిస్తుంది. కేంద్ర రాష్ట్రాలతో గల సంబంధాలను బలోపేతం చేస్తాయి. పరిపాలనలో పారదర్శకతను పెంపొందించుటకు ఈ స్థానిక సంస్థలు సాధనంగా తోడ్పడుతాయి.

భారత్‌లో పనిచేస్తున్న గాంధీ, ప్రభుత్వాల క్రియాశీలత నియంత్రణలో పనిచేయుటకు గల ప్రధాన కారణం రాజకీయ నాయకులు అధికారాలు కేంద్రీకరించబడటం అని కొంత మేరకు అభిప్రాయపడ్డారు. రాజ్యాంగబద్ధంగా అధికారాల వికేంద్రీకరణ, పరిపాలనకి స్థానిక స్వపరిపాలన అనే అంశం రాష్ట్రప్రభుత్వ పరిధిలో ఉండటం వల్ల మనదేశంలోని అన్ని రాష్ట్రాలు సార్వత్రికంగా అధికారాల బదిలీ స్థానిక సంస్థలకు చేయక పోవటం ఒక ప్రధాన అడ్డంకిగా నిలుస్తుంది. కొన్ని సందర్భాలలో అధికారాల బదిలీ జరిగినప్పటికీ విధుల నిర్వహణకు అవసరం అయిన ఆర్థిక వనరుల వికేంద్రీకరణ జరగకపోవటం, స్థానిక సంస్థలు స్వతంత్రంగా పనిచేయడానికి ప్రతిబంధకంగా మారుతున్నది. మనదేశం

Downloaded at : www.ourstudycircle.in

క్రమానుగత శ్రేణి విధానం, వికేంద్రీకరణకు ఒక అవరోధంగా పనిచేస్తున్నది. వికేంద్రీకరణ వలన స్థానిక సంస్థలకు తగిన వనరులు మరియు సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడంతో కొన్ని సంక్షేమ పథకాల అమలులో సైతం స్వల్ప స్వాతంత్ర్యం లభించని ప్రమాదం ఉన్నదనే భావనను కలదు. భారతదేశంలో గత చారిత్రక అనుభవాలను పరిగణనలోకి తీసుకుంటే శాస్త్రీయంగా వికేంద్రీకరణ కొనసాగాలనే ప్రతిపాదన కలదు. విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, బహుళ రకాల సేవల పరిశ్రమలు వంటి అంశాల విషయంలో స్థాయి పంచాయతీరాజ్ సంస్థలకు కేటాయించి వాటికి తగిన అధికారాలను ఆర్థిక వనరులను సమకూర్చడం వలన, నిధుల వినియోగ ప్రయోజనాలు ఎక్కువ అభివృద్ధికి దోహదపడతాయి.

*

⇒ (6) భారతదేశంలో స్థానిక ప్రభుత్వాల పనితీరును విశ్లేషిస్తూ వాటి వల్ల గల ప్రయోజనాలను వివరించండి.

⇒ స్థానిక ప్రభుత్వాల సంస్థల పనితీరును సమగ్రంగా విశ్లేషించండి.

⇒ భారతదేశంలో స్థానిక ప్రభుత్వాల సంస్థలు అభివృద్ధి భాగస్వామ్యంలో విఫలమయ్యాయా. వివరించండి?

⇒ స్థా. స్వ. సంస్థలు సమర్థవంతంగా పనిచేయడంలో గల సవాళ్లను తెల్పండి.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో భాగంగా భారత రాజ్యాంగంలోని 40వ అధికరణం ఆదేశించిన విధంగా దేశంలో స్థానిక ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నిర్వహించుట కోసం పంచాయతీరాజ్ సంస్థలను ఏర్పాటు చేయాలని పేర్కొంటుంది. భారతదేశానికి పల్లెలే పట్టుకొమ్మలు. మన దేశం గ్రామాలలో నివసిస్తుంది. భారతదేశ అభివృద్ధి గ్రామీణ అభివృద్ధిపై ఆధారపడి ఉన్నది అనే మహాత్మాగాంధీ యొక్క స్ఫూర్తిని అనుసరించి బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సిఫారసుల మేరకు 1959లో మన దేశంలో పంచాయతీరాజ్ సంస్థలను స్థాపించారు.

Downloaded at : www.ourstudycircle.in

చెర్కిన్ మెట్కాఫ్ చే "సైలెంట్ రిపబ్లిక్స్" గా వర్ణించబడిన స్థానిక స్వపరిపాలనా సంస్థలు 1978 నాటికి 'విఫలమయిన భగవంతుడు' గా వర్ణింపబడినవి. అశోక్ మెహతా కమిటీ సూచనలను అనుసరించి స్థా. స్వ. సంస్థలలో ప్రవేశ పెట్టబడిన సంస్కరణలు మనదేశ స్థానిక సంస్థల చరిత్రలో పునరుజ్జీవన దశగా వర్ణింపబడినది. రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిత్వంలో నియమింపబడిన L.M. సింఘ్వి కమిటీ సూచనలలో (ప్రకారం) కొన్ని సవరణలు/మార్పులు చేస్తూ P.V. నరసింహారావుగారి ప్రధానమంత్రిత్వంలో 73,74 రా. సవరణల ద్వారా ఈ సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించినారు. 1992 లో 73,74 రా. సవరణల ద్వారా 11 మరియు 12 షెడ్యూళ్లలో మరియు 9(A) భాగాన్ని మన రాజ్యాంగంలో చేర్చినారు. సమాఖ్యను మరింతగా విస్తరించుటలో మరియు సమర్థ పాలనను ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించినారు.

పరిపాలనా వికేంద్రీకరణ, వనరుల వికేంద్రీకరణ, అధికారాల వికేంద్రీకరణ ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించుటకు స్థా. స్వ. సంస్థలు ఉద్దేశించబడినవి. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలపై పరిపాలనా భారాన్ని తగ్గించుటలో పాటు, పరిపాలనను ప్రజలకు మరింత చేరువగా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ సంస్థలను స్థాపించినారు/ ఏర్పాటు చేసినారు. స్థానిక సంస్థల ద్వారా పరిపాలనయందు పారదర్శకతను పెంపొందించి, బాధ్యతను పెంపొందించుట ద్వారా నిజమైన భారత ప్రజాస్వామ్యాన్ని పటిష్ట పరచాలనే ఉద్దేశ్యంతో వీటిని ఏర్పాటుచేశారు. 1959 లో రాజస్థాన్‌లో ఈ సంస్థలను ప్రారంభిస్తూ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 'భారత దేశంలో నేడు ఏర్పాటు చేయబడుతున్న ఈ స్థానిక స్వపరిపాలనా సంస్థలు మనదేశ ప్రజాస్వామ్యానికి [illegible] భారత జాతి అభ్యున్నతిలో

Downloaded at : www.ourstudycircle.in

నాయకత్వానికి శిక్షణ ఇవ్వడంలో విద్యాలయాలుగా పనిచేస్తాయని భావించడం ఎంతో ప్రాముఖ్యం గల అంశం. 77

రాజకీయంగా మనదేశంలో ఈ సంస్థలు ప్రజలయందు చైతన్యాన్ని తీసుకురావడంలో విఫలం అయినవని చెప్పుకోవచ్చును. సామాజికంగా మరియు సాంస్కృతికంగా నూతన నాయకత్వాన్ని సృష్టించడంలో ఈ సంస్థలు సఫలీకృతం అయినవి. ప్రభుత్వ అధికారులు మరియు ప్రజలు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజల దృష్టిని అభివృద్ధి వైపు మరల్చడంలో ఈ సంస్థలు విజయవంతం అయినవని చెప్పుకోవచ్చు. భారతీయ ప్రజాస్వామ్యానికి పునాదిగా పనిచేసే ఈ సంస్థలు విఫలం అయిన భాగమయితే కాదని ఈ సంస్థలకు తగిన ప్రాధాన్యతను ఇచ్చి తగిన అధికారాలను మరియు ఆర్థిక వనరులను సమకూర్చినట్లయితే అవి ఎంతో విజయవంతంగా పనిచేయగలుగుతాయని అశోక్ మెహతా కమిటీ పేర్కొనడం గమనార్హం.

స్థానిక స్వపరిపాలనా సంస్థలకు నియమానుసారంగా ఎన్నికలు నిర్వహించక పోవడం, తరచుగా రాజకీయ కారణాలు కలగజేసుకోవడం, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాలను బదిలీ చేయకపోవడం, ఆర్థిక నిధుల కొరత వలన ఈ సంస్థలు సమర్థవంతంగా పనిచేయలేక పోతున్నాయని విశ్లేషకుల భావన. నరసింహం కమిటీ సూచనల ప్రకారం, స్థానిక సంస్థల పట్ల ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం జరుగుతోంది. 1992 లో మధ్యప్రదేశ్ లోని ప్రొ. ఎస్. ఎన్. ల పదవీకాలం ముగియనున్నప్పటికీ మించిన రా. ప్రభుత్వం రద్దు చేయడం వంటి సంఘటనలు అనేకం కలవు. [illegible] వంటి రాష్ట్రంలో 23 సంll పాటు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడం గమనార్హం. స్థానిక సంస్థల ప్రతినిధులకు పరిపాలనయందు తగిన శిక్షణ ఇవ్వక పోవడం నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని సామాజిక వర్గాల [illegible]

Downloaded at : www.ourstudycircle.in

నెరవేర్చలేక పోతున్నాయి. మహిళలకు 1/3 వంతు స్థానాలను స్థానిక సంస్థల కేటాయించినప్పటికి పురుషాధిక్య సమాజంలో అనేక సందర్భాలలో మహిళా సాధికారత నామమాత్రంగానే మిగిలిపోతున్నది.

2005 సం॥లో NIRD యొక్క నివేదికను అనుసరించి, మన దేశంలో స్థానిక స్వపరిపాలన సంస్థలు సమర్థవంతంగా పనిచేయక పోవడానికి ప్రధాన కారణం, వాటికి తగిన ఆర్థిక వనరులను సమకూర్చక పోవడమే. ప్రభుత్వాలు స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన అధికారాలను, నిధులను అవసరం అయిన సాంకేతిక పరిజ్ఞానంను సమకూర్చడంతో పాటు తగిన చట్టాల ద్వారా స్వయంప్రతిపత్తిని కల్పించాలి. ఈ సంస్థలు ఆయా ఆదాయాలను పెంచుకోగలిగేలా ఆదాయ వనరుల కల్పనను పెంచేందుకు కోసం స్థానిక సంస్థల ఎన్నికలు క్రమబద్ధంగా జరపాలని ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వాలు అభివృద్ధి పథకాలన్నింటిని స్థానిక సంస్థల ద్వారా అమలుపరచాలి. కాని, మన దేశంలో దీనికి విరుద్ధంగా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు 200 పైగా స్కీంలను కేంద్రీకృత పద్ధతిలో అమలుపరచుట [illegible]. 11 మరియు 12 వ షెడ్యూల్ లోని అంశాలన్నింటిని స్థానిక సంస్థలకు వెంటనే బదిలీచేయాల్సి ఉంటుంది. స్థానిక సంస్థల యొక్క పనితీరును పర్యవేక్షణకు మానిటరింగ్ (Monitoring) వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉన్నది.

పరిపాలనలో ప్రతి వ్యక్తికి భాగస్వామ్యం కల్పించాలి. ప్రజాస్వామిక సంస్థల ఏర్పాటు ప్రధానంగా ప్రజల శ్రేయస్సుపైనే ఆధారపడి ఉంటుంది. మనం సంపూర్ణ అభివృద్ధిపై మన దృష్టి సారించాలి. అదే సమగ్ర ప్రజాస్వామ్యానికి పునాది. మార్పు స్థానిక సంస్థల సమర్థవంతంగా. తమ బాధ్యతలను నెరవేర్చ గలిగినప్పుడు. స్థానిక ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టగలిగింది.

Downloaded from www.ourstudycircle.in

వారి పనివిధానం నచ్చని యెడల పదవీకాలానికంటే ముందే రీకాల్ (Recall) చేసే పద్ధతిని ప్రవేశపెట్టాల్సిన ఆవశ్యకత ఉంది. పాలనలో పక్షపాతం, నిర్లక్ష్యం, అవినీతి అంతానికై అవకాశమున్న గల ఎటిని మార్పులనైనా స్థానిక సంస్థల ప్రతినిధులుగా ఎన్నుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాల ద్వారా అధికారాలకి బాధ్యతాయుతంగా చేయడానికి అది మాత్రమే కాక వారి పాలనలను గల ప్రధాన కారణం ప్రజల భాగస్వామ్య లభించకపోవడమే. అది సాధించే నిజమైన ప్రజాస్వామ్య అంతిమ లక్ష్యంగా తీసుకొని స్థానిక సంస్థల ఏర్పాటు, వాటి పనివిధానంను మరింత పరిపుష్టం చేయాల్సి ఉంటుంది.

(7)

⇒ 73వ రా. సవరణ(ను) ద్వారా పంచాయతీ రాజ్ వ్యవస్థలకు సంక్రమించిన మార్పులను పేర్కొని, అమలు తీరును, ఎదుర్కొంటున్న సమస్యలను తెలిపి, సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమయిన సూచనలను తెల్పండి.

భారత దేశం గ్రామాలలో నివసిస్తున్నది. గ్రామవ్యవస్థ పైనే భారత దేశవ్యవస్థ ఆధారపడి ఉంటుంది; అని పేర్కొన్న మహాత్మాగాంధీ యొక్క భావనను అనుసరించి ప్రభుత్వాలు వికేంద్రీకరణలో భాగంగా పలు దశలలో స్థా. ప్ర. సంస్థలను ఏర్పాటుచేశారు. 1959 లో మొదటిసారిగా రాజస్థానలో బల్వంతరాయ్ మెహతా కమిటీ సూచనలను అనుసరించి రాజ్యాంగంలోని 40వ అధికరణ ప్రకారం, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ సంస్థలను ప్రారంభించారు. పంచాయతీ రాజ్ సంస్థలను ఏర్పాటు చేసిన 2వ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ప్రారంభంలో పంచాయతీరాజ్ సంస్థలను వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసినప్పటికి, క్రమంగా అవి తమ ప్రాధాన్యతను కోల్పోయినవి. 1978 లో అశోక్ మెహతా కమిటీ స్థానిక సంస్థల పునరుజ్జీవనం కొరకు పలు సూచనలను చేసినది. 1986 లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వకాలంలో ఏర్పాటుచేయబడిన L.M. సింఘ్వీ

Downloaded at : www.ourstudycircle.in

కమిటీ సూచనల ఆధారంగా 1992 లో P.V. నరసింహారావు గారి ప్రభుత్వ కాలంలో 73వ రా.స. ద్వారా పంచాయితీ రాజ్ సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించినారు. భారత రాజ్యాంగం లో 11వ షెడ్యూల్ను చేర్చడం 29 అంశాలపై స్థానిక స్వపరిపాలన సంస్థలకు అధికారాలను బదలాయించడం పెరుగుదలం జరిగింది. ప్రభుత్వం చేపట్టే ఆర్థిక మరియు సంక్షేమ విధానాలు సమర్థవంతంగా అమలు జరగాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి, దీనికోసం పంచాయితీరాజ్ సంస్థలను పటిష్టపరచడం అవసరం అని ప్రభుత్వాలు మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యం గమనించదగిన అంశం.

73 వ రా. సవరణ ద్వారా పంచాయితీరాజ్ సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పిస్తూ 9వ భాగంలోని 16 అధికరణలు చేర్చుట ద్వారా స్థానిక సంస్థలకు సమగ్రతను చేకూర్చడం జరిగింది. 243(B) అధికరణ ప్రకారం, అన్ని రాష్ట్రాలలో మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. పంచాయితీరాజ్ సంస్థలలో ప్రాతిపదికగా గ్రామ పంచాయితీ పనిచేస్తుంది. ప్రజల భాగస్వామ్యంను పెంచడం కోసం గ్రామ పంచాయితీలో గ్రామసభను ప్రాతిపదికగా ఏర్పాటు చేసినారు. పాశ్చాత్య గ్రీకు నగర రాజ్యాలలోని ప్రత్యక్ష ప్రజాస్వామ్య సంస్థలతో గ్రామసభను పోల్చవచ్చును. విధాన పరంగా కేరళలో గ్రామసభ కీలకమైనది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం కోసం 243(K) అధికరణ ప్రకారం, రాష్ట్రాలలో ప్రత్యేకంగా ఎన్నికల కమీషన్ను ఏర్పాటు చేసే అవకాశం కల్పించడం జరిగింది. స్థానిక సంస్థలకు ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు ఐదు సం॥ వరకు అనగా నిర్దిష్ట కాలం పదవిలో కొనసాగే అవకాశం ఉంటుంది.

Downloaded at : www.ourstudycircle.in

రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్ పేర్కొన్న విధంగా 243(G) అధికరణ ప్రకారం, 29 అంశాలపై అధికారాలను రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక స్వపరిపాలన సంస్థలకు బదిలీ చేయవలసి ఉంటుంది. ~~అధికారాల బదిలీ~~ స్థానిక స్వపరిపాలన అనే అంశం రాష్ట్ర జాబితాలో పేర్కొనబడిన అధికారాల బదిలీ ఆయా రాష్ట్రప్రభుత్వాల నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది. తాగునీరు, వీధిదీపాలు, విద్య, ఆరోగ్యం, సంక్షేమం వంటి మౌలిక వసతుల అంశాల అభివృద్ధి కోసం స్థానిక సంస్థలు పన్ను విధించే అవకాశాలను, అధికారాలను 73వ రా. సవరణ కల్పించినది. అభివృద్ధి కోసం పన్నులు విధించే స్థానిక సంస్థలు తమ విధులను సక్రమంగా నిర్వహించుటకు అవసరం అయిన ఆర్థిక వనరులను సమకూర్చు అధికారాలను 243(H) అను అధికరణ ద్వారా రాజ్యాంగం కల్పించినది. స్థానిక సంస్థలకు తగిన ఆర్థిక వనరులను చేకూర్చుటకు అవసరమగు సలహాలను మరియు సూచనలను చేయుట కోసం ఒక ప్రత్యేక యంత్రాంగ అవసరం 243(I) ప్రకారం, రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ను ఏర్పాటు చేయుటకు అవకాశం కల్పించబడినది. స్థానిక సంస్థలు నిధుల దుర్వినియోగానికి పాల్పడకుండా తగిన నియంత్రణ చేయుటకై, అవి జవాబుదారీతనంతో వ్యవహరించునట్లుగా చూడటం కోసం 243(J) అధికరణ ద్వారా ~~Auditing~~ Auditing వ్యవస్థను ఏర్పాటు చేసినారు.

73వ రా. సవరణను వర్తింపచేయనట్టిది 243(M) అనే అధికరణ కొన్ని రాష్ట్రాలను అనగా ప్రత్యేక షెడ్యూల్డ్ తెగల, ఏజెన్సీ అభివృద్ధి అంశాలు గల రాష్ట్రాలకు మినహాయించినారు. మిజోరాం, నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాలతో పాటు త్రిపుర, మణిపూర్, ప. బెంగాల్ లోని డార్జిలింగ్ వంటి కొన్ని ప్రాంతాలకు ఈ నిబంధనలు మినహాయింపు కలదు. 73వ రా. స. చట్టం అమలులోకి వచ్చిన తరువాత ఆరు నెలల పాటు పాతచట్టాలను అమలుపరచుటకు అవకాశం కల్పించడంతో పాటు రాజ్యాంగంలో మౌలిక పరమైన

[illegible]

NNM

Downloaded at : www.ourstudycircle.in

ప్రత్యేక పరిస్థితులలో అసాధారణంగా చట్టాలు చేసేందుకు అవకాశంగా రాష్ట్రాలకు కల్పించాలని సూచించింది. స్థానిక సంస్థల ఎన్నికల వివాదాలను పరిష్కరించుటకు కోసం అవసరం అయిన ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేసుకొనే అధికారాన్ని 243(O) ప్రకారం రాష్ట్రాలకు కల్పించబడింది.

అమలుతీరు :

⇒ స్థానిక సంస్థలను నియమబద్ధంగా, సకాలంలో ఎన్నికలను నిర్వహించుట కోసం పంచాయతీరాజ్ వ్యవస్థను అమలుపరిచే అన్ని రాష్ట్రాలు ప్రత్యేక ఎన్నికల కమీషన్లను ఏర్పాటు చేసినవి.

⇒ స్థానిక సంస్థలు సమర్థవంతంగా పనిచేయుటకు అవసరం అయిన ఆర్థిక వనరులను సమీకరించుకొనుటకు తగిన సూచనలు చేయుటకోసం దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఫైనాన్స్ కమీషన్లను ఏర్పాటు చేసినాయి.

రాజకీయ అస్థిరతకు ముఖ్యంగా పేర్కొంటున్నారు. శాసనశాఖ, కార్యనిర్వాహక శాఖల మధ్య నెలకొనే అభిప్రాయ భేదాలు సంక్షోభాలు ఏర్పడడానికి కారణమవుతాయని బాధ్యతా రహితమైన ప్రభుత్వం కంటే బాధ్యతాయుత పార్లమెంటరీ ప్రభుత్వ విధానమే భారతీయులకు అనువుగా ఉంటుందని అనేక మంది మేధావుల భావన. ఇదే కాక అధ్యయనాల్లో శాసనశాఖ ఒక అలంకారికంగా మారే ప్రమాదం ఉన్నదనే భావన కలదు. భారతదేశం వంటి భిన్నత్వం కలిగిన దేశంలో అధ్యక్షులు ఒక ప్రాంతానికి చెంది ఉన్నట్లయితే అన్య వర్గాల ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించాల్సివచ్చిన భావన కలదు. పార్లమెంటరీ తరహా ప్రభుత్వాలలో సరళత్వం ఉండడం వలన మన దేశ పరిస్థితులకు అనుగుణంగా మలచుకోగలిగే అవకాశం ఉంటుందని పార్లమెంటు ప్రభుత్వ విధానాన్ని సమర్థించేవారి భావన.

భారత రాజ్యాంగ మౌలిక స్వరూపంలో మార్పులు చేయకుండా మనదేశం పార్లమెంటరీ ప్రభుత్వం నుండి అధ్యక్ష తరహా ప్రభుత్వం వైపు మార్పు చెందే అవకాశం లేదు. గడచిన 6 దశాబ్దాల పార్లమెంటరీ ప్రభుత్వ అనుభవాలను పరిశీలించి ప్రధానమైన లోపాలను సవరించుటకు తగిన విధంగా పార్లమెంటరీ తరహా ప్రభుత్వ పద్ధతికి లోబడి సుస్థిర ప్రభుత్వ విధానాలకు అవసరమైన సంస్కరణలను తీసుకురావాల్సిన ఆవశ్యకతను 2002లో రాజ్యాంగ పునః సమీక్షా కమీషన్ సూచించింది. హంగ్ పార్లమెంటు ఏర్పడితే నేరుగా పార్లమెంటు ప్రధాన మంత్రిని ఎన్నుకోవాలని జర్మనీ దేశంలో మాదిరిగా నిర్మాణాత్మక అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టేటట్లుగా రాజ్యాంగ సవరణ చేయాలని సూచించింది. ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలంటే ప్రత్యామ్నాయ ప్రభుత్వ విధానాలను ప్రతిపాదించకుండా అవిశ్వాస తీర్మానానికి అవకాశం కల్పించరాదని ఈ కమీషన్ సూచించింది. రాజకీయ పార్టీలు తరచుగా ప్రభుత్వాలకు మద్దతు ఉపసంహరించుకోకుండా ఉండాలంటే ఫిరాయింపులకు పాల్పడిన

Downloaded at : www.ourstudycircle.in

నిబంధనల యొక్క లక్ష్యంకు అనుగుణంగా చెయ్యాలని కూడా సూచించింది. మన దేశంలోని భిన్నమైన పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి దిశలో ప్రభుత్వం ద్వారా అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి సమర్థవంతమైన విధానాలు అమలు చేయడానికి కృషి చేయాల్సి ఉంటుంది.

---

(6) → సంకీర్ణ ప్రభుత్వం భారత సమాఖ్యపై ప్రభావాన్ని చూపు విధానాన్ని తెల్పుము.

→ ఆధునిక భారత రాజకీయ చరిత్రలో సంకీర్ణ ప్రభుత్వాల యుగాన్ని విభిన్నంగా విశ్లేషించవచ్చు.

భారత రాజకీయ వ్యవస్థను సంకీర్ణ ప్రభుత్వాలు శాసిస్తున్నాయి. ప్రస్తుత దశను సంకీర్ణ యుగంగా పేర్కొంటున్నారు. భిన్నత్వానికి నిలయమైన భారతదేశంలో బహుళ రాజకీయ పార్టీల వ్యవస్థ కారణంగా సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు అనివార్యమయింది. 4వ సాధారణ ఎన్నికల తర్వాత మనదేశం లోని అనేక రాష్ట్రాలలో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వాల ప్రారంభంతో 1977లో కేంద్రంలో మొరార్జీ దేశాయ్ నేతృత్వంలో మొదటి కాంగ్రెస్ యేతర సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడినది. ఒక రాజకీయ సిద్ధాంత ప్రాతిపదికపై ఉమ్మడి లక్ష్యంతో రెండు అంతకన్నా ఎక్కువ పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడాన్ని సంకీర్ణ ప్రభుత్వంగా పేర్కొంటారు. ప. బెంగాల్, కేరళ రాష్ట్రాలు సంకీర్ణ ప్రభుత్వాల నిర్వహణలో ప్రత్యేకంగా నిలిచినవి. 1989 తర్వాత కేంద్రంలో ఏర్పడిన హంగ్ పార్లమెంటులు సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటుకు కారణం అయినవి. సంకీర్ణ ప్రభుత్వాలు దేశ భారత రాజకీయ వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపడమే కాక అనేక రాజకీయ వ్యవస్థల ఆకృతిని తిరగరాయడం అనేక రకాలుగా జరుగుతుంది. సంకీర్ణ ప్రభుత్వ ప్రభుత్వాల సందర్భాలలో

Downloaded at www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

99

మెజారిటీ పొందటం ద్వారా మరికొన్ని సందర్భాలలో త్రిశంకు సభలకు దారితీయగా, మరికొన్ని సంకీర్ణ ప్రభుత్వాలు ప్రభుత్వ ఏర్పాటులో పాత్ర వహించగా మరికొన్ని అంశాలు ఆధారం గెలుపు. సిద్ధాంత పరంగా సారూప్యత గల పార్టీలతో ఏర్పడ్డ ప్రభుత్వాలు ఒకే ఉమ్మడి ప్రణాళికతో మరియు లక్ష్యాలతో ఏర్పడు ప్రభుత్వాలు. కొన్ని సందర్భాలలో ఉమ్మడి శత్రువును ఎదుర్కొనేందుకు ద్వారా సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడినవి. హంగ్ పార్లమెంటు, అసెంబ్లీ ఏర్పడిన సందర్భాలలో రాజకీయ అవసరాల కోసం మరియు అధికార పంచుకొనే విధంగా ఈ ప్రభుత్వాలు ఏర్పరచటం గెలుపొందిన అంశం పార్టీలలో చీలిక సంభవించినప్పుడు అధికారంను కైవసం చేసుకోవడం కోసం కూడా సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడినవి. అధికారంను పంచుకొనుట కోసం కొన్ని సందర్భాలలో ఈ విధమైన ప్రభుత్వ ఏర్పాటు దారితీసింది. 1989 లో V.P. సింగ్ నేతృత్వంలో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వం ఉమ్మడి శత్రువయిన కాంగ్రెస్ ను అధికారం లోకి రాకుండా ఉండడం కోసం మధ్యవాద పార్టీ అయిన జనతాదళ్ ను వామపక్ష పార్టీలు మరియు BJP లు బలపర్చాయి. అధికారం లోకి తీసుకురావడం జరిగింది. భారతదేశ లౌకికతత్త్వాన్ని సంరక్షించడం కోసమే National front ను ఏర్పాటు చేసి ప్రభుత్వాన్ని స్థాపించడానికి వెలుపలి మద్దతు జరిగింది. అయోధ్య అంశంలో BJP తన మద్దతు ఉపసంహరించుకోవడంతో V.P. Singh ప్రభుత్వం కుప్పకూలి లోక్ సభ పరిధిలో తమ అధికారం త్యాగం చేశారు V.P. Singh పేరుగా, పరస్పర వ్యతిరేకమైన వామపక్షాలు BJP మద్దతుతో ఏర్పడిన ప్రభుత్వం సిద్ధాంత రీత్యా విరుద్ధ భావాలు కలిగిన అధికారం పంచుకొన్నారు జరిగింది. 1978లో W.B. లో ఏర్పడిన వామపక్ష ప్రభుత్వాలు నేటివరకు అనగా 3 దశాబ్దాలు పైగా అధికారంలో కొనసాగుతూ గల ప్రధానకారణం సం. కేరళలో కూడా పార్టీల అభ్యర్థుల సిద్ధాంతపరమైన సారూప్యత కూడా కారణమవుతుంది.

1996లో దేవగౌడ నేతృత్వంలోను, 1997లో I.K. గుజ్రాల్ నేతృత్వంలోను ఏర్పడిన United front ప్రభుత్వాలు పూర్తి పదవీకాలం కొనసాగలేక పోయాయి. దీనికి గల ప్రధాన కారణం ఉమ్మడి శత్రువు అయిన BJP ని అధికారంలోకి రాకుండా కాంగ్రెస్ మరియు వామపక్షాల మద్దతుతో ఏర్పడిన మధ్యేవాద పార్టీల ప్రభుత్వం అవకాశవాద పొత్తులపై, అవగాహనపై ఆధారపడడమే.
1998లోను & 1999 లోను అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలో ఏర్పడిన NDA ప్రభుత్వం పూర్తి పదవీకాలం కొనసాగడానికి గల ప్రధాన కారణం కనీస ఉమ్మడి ప్రణాళికపై 24 పార్టీల మధ్య కుదిరిన అవగాహనగా పేర్కొనవచ్చు. BJP తన సిద్ధాంతాల విషయంలో పట్టింపును సడలించడం కూడా ఒక కారణంగా పేర్కొనవచ్చు, రామ జన్మభూమి, ఉమ్మడి పౌరస్మృతి, మరియు 370 అధికరణంపై NDA భాగస్వామ్య ఇతరపార్టీల అభిప్రాయాలను గౌరవించి వివాదాస్పద అంశాలను ప్రక్కన పెట్టడం ద్వారా కూడా ఆ ప్రభుత్వం పూర్తి పదవీకాలం కొనసాగింది. 2004లో మన్మోహన్ సింగ్ నేతృత్వంలో ఏర్పడిన UPA ప్రభుత్వం జా.ఉ.హా.పథకం ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, ఉద్యోగ విధానాలపై వామపక్షాల నుండి మద్దతును పొందగలిగే స్థాయిలో అమలుతీరులో అనుబంధం అయినాయి వామపక్షాల మద్దతు ఉపసంహరణతో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం విశ్వాస పరీక్షను ఎదుర్కొనవలసి వచ్చింది.
భారతదేశం వంటి 3వ ప్రపంచ దేశాలందు ఏర్పడే సంకీర్ణ ప్రభుత్వాలు పూర్తి పదవీకాలం అధికారంలో కొనసాగక మధ్యంతర ప్రభుత్వాలు అస్థిరంగా మధ్యంతర ఎన్నికల వలన తరచూ రాజకీయ అస్థిరత ఏర్పడుతూ దేశ ఆర్థికాభివృద్ధికి ప్రతిబంధకంగా మారుతుంది. ప్రాంతీయ రాజకీయ పార్టీలు కేంద్రంలో బలం, బలహీనతల

Downloaded at : www.ourstudycircle.in

చాలా పరిమితమైనప్పటికీ మిశ్రమ ప్రాంతీయ పార్టీలు మన రాజకీయాలను ప్రత్యక్షంగా శాసించగలిగే స్థితికి చేరడం, ప్రాంతీయ పార్టీలలో కూడా వ్యక్తిగతం గానీ సంకుచిత స్వార్థ ప్రయోజనాల ప్రాతిపదిక కారణంగా ఉద్యమాలను, సమితులను, ప్రజలను అస్థిర రాజకీయాలకు నిలయాలుగా సృష్టించడం కారణం అవుతుంది. 1999 లో జయలలిత వాజపేయి ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుని అది ఒకే ఓటు తేడాతో అధికారంలో కొనసాగుతున్న ద్వారా జరిగిన మధ్యంతర ఎన్నికల ఖర్చు 1700 కోట్లు. ప్రజాధనం వ్యర్థము అభివృద్ధి దేశాలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టుటకు ఆసక్తి కనపరచక పోవడానికి గల కారణం మిశ్రమ రాజకీయ అనిశ్చితి కారణంగా భావిస్తున్నారు.

సాధారణ ఎన్నికల ముందు అయినా అనేక పార్టీలతో మిశ్రమ కూటములు కానీ కనీస ఉమ్మడి కార్యక్రమ ప్రాతిపదికగా ఉమ్మడి లక్ష్యాలు ప్రకటించుకుని కూడా Common manifesto ను రూపొందించుకుని ప్రజల తీర్పును కోరినట్లయితే తద్వారా మిశ్రమ సంకీర్ణ ప్రభుత్వం నిర్ణీత కాలం వరకు అధికారంలో కొనసాగగలదు. జాతీయ లక్ష్యాలను, స్థానిక లక్ష్యాల సమన్వయంతో కొనసాగించాలి రా. పార్టీలు తమ రాజకీయ ప్రయోజనం కన్నా జాతీయ ప్రయోజనాలు అంటే ప్రజాప్రయోజనాలు ముఖ్యంగా భావించాల్సి ఉంటుంది. 1999 లో అప్పటి K.R. నారాయణన్ ప్రవేశపెట్టిన సంప్రదాయం ఆదర్శ ప్రాయమైంది. అలాగే కాంగ్రెస్ పార్టీ వంటి నిర్ణీత కాలం కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వాలను మద్దతునిచ్చి రాజకీయ పార్టీలు తమ మద్దతు తెలుపు ఉపసంహరించుకొన్నట్లు నిరూపించుటకు గవర్నర్ల వద్ద కూడా నా. ప్రభుత్వ ఏర్పాటులో ప్రాంతీయ పార్టీల పాత్ర తగ్గాలంటే మన దేశంలో ద్విపార్టీ వ్యవస్థ నెలకొనాలనేది చాలా కాలంగా వినిపిస్తున్న అభిప్రాయం. అనేకమంది గతంలో అధికార పార్టీలతో పొత్తుల

Downloaded at : www.ourstudycircle.in

కొనసాగుతుండగా వివిధ ప్రభుత్వాలను స్థాపించడం కంటే కూడా ఎన్నో శాంతియుతమైన అవస్థలు తెచ్చే సం. ప్రభుత్వాలు ఉత్పన్నమవుతాయని పేర్కొనవచ్చు. భారత్ లో గల ప్రస్తుత సంకీర్ణ ప్రభుత్వాలను ఆదరించ గలదని స్థితిలో లేకపోయినా కనీసం సుస్థిర ప్రభుత్వాలనైనా ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత గలదని చెప్పవచ్చు.

---

(7) ⇒ భారత దేశంలో చిన్న రాష్ట్రాల ఏర్పాటులో గల సాధక బాధకాలను విశ్లేషించండి.

ప్రపంచంలో అత్యధిక జనాభా గల (విశాలమయిన) భారతదేశంలో 28 రాష్ట్రాలతో పాటు 7 కేం.పా. ప్రాంతాలు కలవు. బ్రిటిష్ పరిపాలనా కాలం నుండి మన దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు ప్రతిపాదన కలదు. 1950 నాటికి పార్ట్-A, B, C, D లు గా వర్గీకృతమయిన రాష్ట్రాలను 1956 నాటికి 14 రాష్ట్రాలు, 6 కేం. పా. ప్రాంతాలుగా పునర్వ్యవస్థీకరణ చేసినారు. ఫజలాలీ కమీషన్ సిఫార్సులను అనుసరించి 1956 లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగిన తరువాత కూడా ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటు జరుగుతూనే ఉన్నది. 2000 సం॥ లో NDA ప్రభుత్వ కాలంలో ఏర్పాటు చేయబడిన ఛత్తీస్‌ఘడ్, ఉ. ఖండ్, జార్ఖండ్ లతో కలిపి రాష్ట్రాల సంఖ్య 28కి చేరింది. భారతదేశంలో నేటికీ ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటు డిమాండ్ బలంగా కలదు. ప్రొ॥ రషీదుద్దీన్ ఖాన్ వంటి ప్రముఖులు భారతదేశ జనాభాలో 1/3 వంతు జనాభా కలిగి ఉన్న అమెరికాలో 50 రాష్ట్రాల ఏర్పాటు జరిగినందున భారత దేశంలో కూడా రాష్ట్రాల సంఖ్యను పెంచుతూ చిన్న రాష్ట్రాల ఏర్పాటు జరగాలని అభిప్రాయపడినారు. M.V. మాథూర్ వంటి విద్యావేత్తలు రాష్ట్రాల సంఖ్య పెరుగుట కంటే కూడా పరిపాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచి మన దేశంలో తలెత్తే ప్రాంతీయ, ఉప ప్రాంతీయ వాదాలను నిర్మూలించాలంటే సమగ్రమైన అభివృద్ధిని సాధించడమే ప్రధాన ధ్యేయంగా ఎంచుకోవాలని అభిప్రాయపడినారు.

Downloaded at : www.ourstudycircle.in

భారతదేశంలో ప్రాంతీయవాదం యొక్క ప్రధాన లక్ష్యం ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటు. ప్రాంతీయ వాదం మరియు ఉప ప్రాంతీయ వాదం తలెత్తుటకు అనేక కారణాలు కలవు. ఆర్థిక వ్యవస్థలో గల ప్రాంతీయ అసమానతలు వెనుకబాటుతనం ప్రధానంగా ప్రాంతీయ ఉపప్రాంతీయ వాదాలకి కారణాలు వేసినవి. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటు తదనంతరం ప్రత్యేక రాష్ట్రాలుగా ఏర్పడిన వాటిలో కూడా కొన్ని ప్రాంతాలు ఆర్థికంగా సమృద్ధిగా ఉండటం మరికొన్ని ప్రాంతాలు వెనుకబడి ఉండటం వలన ఆ ప్రాంతాల పట్ల గల వివక్షతను రూపుమాపాలంటే ప్ర. రాష్ట్రాల ఏర్పాటు సరియైన మార్గంగా భావిస్తున్నారు. భాషాపరంగా, ఆధ్యాత్మికపరంగా, సాంస్కృతిక పరంగా ఆర్థికంగా నష్టపోయిన ప్రాంతాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటును demand చేయడం జరుగుతుంది. ఉద్యోగాల పరంగా కల్పించబడే అవకాశాలలో వివక్షత గురవుతున్నామనే భావన ఆయా ప్రాంతాల ప్రజల యందు కలదు. మనదేశంలో ప్రస్తుతం ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటు కోసం జరుగుతున్న ఉద్యమాలు తీవ్ర వాదనను ప్రతిపాదిస్తున్న ప్రాంతాలు ఈ విధంగా ఉన్నాయి. అస్సాంలో బోడోల్యాండ్ కోసం, W.B లో గూర్ఖా ల్యాండ్ కోసం, AP ప్రత్యేక తెలంగాణ, కర్ణాటకలో కొడుగు రాష్ట్రం కోసం, MR లో ప్రత్యేక విదర్భ కోసం, UP లో పూర్వాంచల్ పశ్చిమప్రదేశ్ - బుందేల్ ఖండ్ రాష్ట్రాల కోసం, గుజరాత్‌లో ప్రత్యేక సౌరాష్ట్ర కోసం ప్రత్యేక demands కలవు. 1956 లో ఫజల్ అలీ నేతృత్వంలో ఏర్పాటు చేయబడిన మొదటి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం తర్వాత మనదేశంలో SRC ఎలాంటి ప్రత్యేక కమీషన్లను ఏర్పాటు చేయలేదు. కానీ కేంద్రంలో అధికారంలో గల ప్రభుత్వాలు రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరుపకుండా కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేస్తూనే ఉన్నాయి. ఇటీవల ప్రత్యేక తెలంగాణ విషయంలో అంతర్రాష్ట్ర సమస్యలను పరిష్కరించుటకు మన్మోహన్ సింగ్ ప్రభుత్వం గతంలో శ్రీ కృష్ణ కమీషన్ను నియమించింది.

Downloaded at : www.ourstudycircle.in

భారతదేశంలో గల వైవిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిపాలనా సౌలభ్యం కోసం ప్రాంతీయ అసమానతలను రూపుమాపుటలో ప్రత్యేక మరియు చిన్న రాష్ట్రాల ఏర్పాటుతో అనేక ప్రయోజనాలు కలవని కొందరు మేధావులు భావిస్తుండగా చిన్న రాష్ట్రాల ఏర్పాటు మరిన్ని సమస్యలు సృష్టించుటకు కారణం అయ్యే ప్రమాదం ఉన్నదని అభిప్రాయ పడుతున్నారు. Haryana, HP వంటి చిన్న రాష్ట్రాలు స్థానిక వనరులను సమర్థవంతంగా వినియోగించి త్వరితంగా అభివృద్ధి చెందాయని భావన కలదు. సంక్షేమ రాజ్య స్థాపనలో ముఖ్యమైన మనదేశంలో అభివృద్ధి ఫలాలను సమానంగా అందరు పొందవలెనంటే సమగ్ర అభివృద్ధిని సాధించవలెనన్నచో చిన్న రాష్ట్రాల ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందని భావన కలదు. పరిపాలనా వికేంద్రీకరణ, పరిపాలనా సామర్థ్యం మెరుగుపరుచుటకు, పరిపాలనను మరింత చేరువ చేయుటలో చిన్న రాష్ట్రాల ఏర్పాటు ఒక పరిష్కార మార్గంగా భావిస్తున్నారు. స్థానికంగా ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొని స్థానిక అవసరాలకు అనుగుణంగా పథకాలను రూపొందించుకొనుటలో ఉపయోగకరంగా ఉంటుందని భావన కలదు. ఉద్యోగ-ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుటలో ఇవి తోడ్పడతాయని భావన కలదు.

ప్రత్యేకంగా చిన్న రాష్ట్రాల ఏర్పాటు వలన వనరుల కొరత ఏర్పడే ప్రమాదమున్నదని భావన కలదు. ఉ. ఝార్ఖండ్ రాష్ట్రం కేవలం ఖనిజ వనరులపైనే ఆధారపడి ఉండగా ఝార్ఖండ్‌లోని గనుల వనరులు [illegible] సాంకేతికంగా వెనుకబడి ఉండడం వలన వనరులను సక్రమ మార్గంలో వినియోగించుకోలేక పోతున్నారు. రాష్ట్రాల సంఖ్య పెరగడం వలన వాటి మధ్య గల సరిహద్దు వివాదాలు, నదీజలాల పంపిణీ వివాదాలు వంటి సమస్యలు తీవ్రమై భారతజాతీయ సమైక్యతకు సవాలుగా భంగకరంగా తయారయ్యే ప్రమాదం కలదని భావన కలదు. [illegible] రాష్ట్రాల నుండి విభజనలను, స్థానిక ఉద్యమాలను ఎదుర్కోవలసి వస్తుంది. K [illegible] వంటివి UP విభజనను మరియు

Downloaded at : www.ourstudycircle.in

బొంబాయి రాష్ట్ర విభజనను వ్యతిరేకించడంలో గల ప్రధాన కారణం. ప్రధాన లక్ష్యాల ఆధారంగా చిన్న రాష్ట్రాలుగా ఏర్పడిన సాంకేతిక వనరులు, ఆర్థిక వనరులు అంతర్గతాలను ఏర్పాటు చేసుకోవడం కష్టంగా ఉంటుందని భావనను వ్యక్తీకరించారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటు ద్వారా పరిపాలనా వ్యయం అధికం అవటే కాక జార్ఖండ్ వంటి రాష్ట్రాలు ప్రభుత్వ వ్యతిరేక శక్తులను అణచివేయలేని పరిస్థితులకు నెట్టబడినాయని భావనను వ్యక్తీకరిస్తున్నారు.

రాష్ట్రాల సంఖ్య పెంచడం కంటే ఇంకా ప్రాంతీయ ఉపప్రాంతీయ వాదాలు తలెత్తుటకు గల ప్రధానకారణాలను మూలసమస్యలను పరిష్కరించడం పైన దృష్టిని కేంద్రీకరించాల్సి ఉంటుంది. మహారాష్ట్ర వంటి పెద్ద రాష్ట్రాలు అభివృద్ధిలో ముందుండగా చిన్న రాష్ట్రాలయిన జార్ఖండ్ లాంటి ఈశాన్య రాష్ట్రాలు వెనుకబడటానికి గల కారణాలు విశ్లేషించబడాలి దీనికి ప్రధాన కారణం రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారుల చిత్తశుద్ధి మరియు పరిపాలనా సామర్థ్యం మొ॥ వంటివి ముఖ్యకారణాలుగా చెప్పవచ్చును. డా॥ ఇక్బాల్ నారాయణ్, మొండిపాటి ప్రకారం సంకీర్ణ రాజకీయ ప్రయోజనాలను పక్కనబెట్టి ఆర్థిక, సామాజిక, పరిపాలన, అభివృద్ధి మొ॥ వాటిని లక్ష్యాలుగా ఎంచి చేసినట్లయితే, రాష్ట్రాల యొక్క ప్రయోజనాలను సమన్వయ పరుస్తూ, అభివృద్ధి సాధించగలిగితే ప్రాంతీయ ఉపప్రాంతీయ వాదాలకు తావు ఉండదని వాదించడం గమనించదగ్గ అంశం.

Downloaded at : www.ourstudycircle.in

(8)

→ జిల్లా ప్రణాళికా బోర్డు నిర్మాణం తెలిపి ముఖ్య విధులను మరియు ప్రాధాన్యతలను వివరించండి.

73, 74 వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక స్వపరిపాలనా సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించడం జరిగింది. రాజ్యాంగంలోని 11,12 షెడ్యూళ్ళ ద్వారా పంచాయతీ రాజ్ సంస్థలకు, పట్టణ మరియు నగరపాలక సంస్థలకు అధికారాలను బదిలీ చేయడం జరిగింది. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ద్వారా పరిపాలనా వికేంద్రీకరణకు, అధికారాల వికేంద్రీకరణకు ఈ రాజ్యాంగ సవరణలు తోడ్పడినవి. స్థానిక సంస్థల స్థానిక వనరులను సద్వినియోగం చేయడంతో సమర్థవంతమైన పరిపాలన ద్వారా సమగ్ర అభివృద్ధిని సాధించాలనే ఉద్దేశ్యంతో ప్రణాళికా వికేంద్రీకరణ జరుగుటకు ఈ సవరణ తోడ్పడినది. 243(ZD) అధికరణ ద్వారా జిల్లా ప్రణాళికా బోర్డుల ఏర్పాటుకు అవకాశం కల్పించినారు. భారతీయ ప్రణాళికా సంఘానికి రాజ్యాంగ ప్రతిపత్తిని, చట్టబద్ధతను కల్పించకపోయినప్పటికీ జిల్లా ప్రణాళికా బోర్డుకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించడం గమనార్హం. గ్రామీణ మరియు పట్టణ, నగర పాలక సంస్థల ద్వారా ఏర్పాటు చేయబడే జిల్లా ప్రణాళికా బోర్డు స్థానిక అవసరాలను ఆధారం చేసుకొని స్థానిక సహజ వనరులను మానవ వనరులను సద్వినియోగం చేసుకుంటూ సమగ్ర అభివృద్ధిని సాధించుటకు అవసరం అయిన ప్రణాళికలను రూపొందిస్తూ, భారతీయ మరియు రాష్ట్రాల ప్రణాళికా లక్ష్యాలతో జిల్లా ప్రణాళికా లక్ష్యాలు అనుసంధానం చేయవలసిన బాధ్యత జిల్లా ప్రణాళికా బోర్డులపై ఉంటుంది.

Downloaded at : www.ourstudycircle.in

1984లో CH. హనుమంతరావు కమిటీ, జిల్లా బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించింది. పరిపాలనలోను మరియు అభివృద్ధిలోను జిల్లా ప్రధానపాత్ర పోషించాలని, ప్రణాళికా యంత్రాంగం జిల్లాను యూనిట్‌గా ఎంపిక చేసుకొని రూపొందించాలని సూచించింది. G.V.K. రావు కమిటీ కూడా ఈ సూచనలను ఆమోదించింది. L.M. సింఘ్వీ కమిటీ మరియు కేంద్ర ప్రభుత్వం జిల్లా ప్రణాళికా బోర్డులను ఏర్పాటు చేయడానికి వాటికి రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించాలని కోరింది. జిల్లా పరిషత్ ఛైర్మన్ ప్రణాళికా బోర్డు ఛైర్మన్‌గా వ్యవహరించగా, జిల్లా కలెక్టర్ మెంబర్ సెక్రటరీగా వ్యవహరిస్తారు. ఈ కమిటీలోని మొత్తం సభ్యుల సంఖ్య 30. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ప్రతినిధులలో అనుభవజ్ఞులైన 4 సభ్యులను నామినేట్ చేయవచ్చు, 24 మంది సభ్యులు ఆయా జిల్లాలలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల జనాభా నిష్పత్తిని అనుసరించి సభ్యుల సంఖ్యను కూడా అదే నిష్పత్తిలో స్థానిక సంస్థలు ఎన్నుకుంటాయి. జిల్లా ప్రణాళికా బోర్డు లేదా ప్రణాళికా ముసాయిదాను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తుంది.

గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను ప్రణాళికా బోర్డు రూపొందిస్తుంది. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు వలసలను నిరోధించడానికి గ్రామీణ ప్రాంతాలలో కూడా తగినంత ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు పట్టణ ప్రాంతాలలోని సౌకర్యాలను గ్రామీణ ప్రాంతాలలో కూడా కల్పించే విధంగా ప్రణాళికా లక్ష్యాలను రూపొందించాల్సి ఉంటుంది. మౌలిక సదుపాయాలతో పాటు విద్య, వైద్యం మరియు మానవ వనరుల సద్వినియోగం చేయడం చిన్నతరహా కుటీర పరిశ్రమల అభివృద్ధికి అవసరం అయిన ప్రణాళికలను రూపొందించాల్సి ఉన్నది. నీటి వనరులను

www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

వనరులను సద్వినియోగం చేసుకొనుటకు, గ్రామస్థాయి, నగరస్థాయి సంస్థలు కల్పించుటకు కృషి చేయాల్సి ఉంది. గతములో పంచాయతీలను కృషి చేసి స్వచ్ఛంద సంస్థల సహకారంను తీసుకొనుటకు గతములో పథకాల పునః నిర్మాణానికి వివిధ అంశాలను ప్రణాళికా లక్ష్యాలుగా చేర్చాలి. జాతీయ మరియు ప్రాంతీయ ప్రణాళికా లక్ష్యాలతో జిల్లా ప్రణాళికా లక్ష్యాలను సమన్వయం చేయాల్సిన బాధ్యత జిల్లా ప్రణాళికా బోర్డులకు ఉంటుంది.

ఒక ఉన్నతమైన లక్ష్యంతో ఆశయంతో నెలకొల్పవలసిన జిల్లా ప్రణాళికా బోర్డు ఆచరణలో అనేక సమస్యలు ఎదుర్కొంటుంది. భారతదేశంలో కేవలం 12 రాష్ట్రాలలో మాత్రమే జి.ప్ర. బోర్డులను ఏర్పాటు చేశారు. వీటిని సక్రమంగా పనిచేయకపోవడంను ప్రధాన కారణంగా పేర్కొనవచ్చును. రాజకీయ పరమైన పదవులుగా భావిస్తూ రాజకీయంగా ఉన్నతస్థాయికి సాధించుటకు ఒక మార్గంగా భావిస్తున్నారు. జి.ప్ర. బోర్డు రూపొందించిన ప్రణాళికా పత్రాలకు తుది ఆమోదం తెలుపుటకు అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుంది. జిల్లాల నుండి అభివృద్ధి కొరకు అనేక లక్ష్యాలతో రూపొందించబడిన ప్రణాళికా పత్రాలకు అంతిమ ఆమోదము రాష్ట్ర ప్రభుత్వాలు అందించాల్సి ఉంటుంది. ఆర్థిక నిధుల కొరతవలన రాష్ట్ర ప్రభుత్వాలు కోరిన నిధులను సమకూర్చ లేకపోవడంతో ఆశయం ఎంత ఉన్నతమైనప్పటికి ఆచరణ నిరుపయోగంగా మారిందని పేర్కొనవచ్చును. జి.ప్ర. బోర్డుల అవసరాల మేరకు కల్పించిన పథకాలతో ఇలా రూపొందించిన ప్రణాళికలు అమలు కాలేకపోతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే నిర్దిష్ట పథకాల వల్లన వారి అవసరాలు ప్రభుత్వాల శాఖల పథకాల వల్లన ప్రణాళికా బోర్డుల ప్రణాళికలు ప్రాధాన్యత కోల్పోతున్నాయి.

Downloaded from www.ourstudycircle.in

ప్రాంతీయ ఏకీకరణ వలన ప్రజాభిప్రాయానికి ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యత ఇవ్వ వలెను లక్ష్యాల ఎంపికలో మరియు వనరుల వినియోగానికి కూడా సాధనంగా తోడ్పడే ప్ర.ప్ర. సంస్థల ప్రణాళికలు అభివృద్ధిలో మరియు మార్పులను సాధించుటలో తోడ్పడుతాయి. మానవ మంత్రిత్వ శాఖ సూచనల ప్రకారం, స్థానిక స్థాయిలో రూపొందించబడిన ప్రణాళికలు, జిల్లా ప్రణాళికలు అమలులో అవి పర్యవేక్షణ కావడానికి, లక్ష్యసాధనకు సాధనంగా తోడ్పడుతాయని భావించబడింది. ఆచరణలో ఈ ప్రణాళికా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయుటకు, స్వచ్ఛందంగా తమ అభిప్రాయం వ్యక్తీకరించుటకు తగిన అవకాశం కల్పించుటతో పాటు వాటి అమలుకు అవసరమైన నిధులను కూడా సమకూర్చాల్సి ఉంటుంది.

(9) ⟹ SC, ST అట్రాసిటీ చట్టం – 1989 గురించి చర్చించండి.

భారతదేశంలో తరతరాల నుండి సామాజికంగా అవస్థలకు గురికాబడిన వర్గాలయిన షెడ్యూల్డ్ కులాలు, తెగలపై జరిగే అత్యాచారాలను నివారించుటకై 1989 లో ఈ చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. పురాతన కాలం నుండి మనదేశంలో అమలులో ఉన్న వర్ణవ్యవస్థ, కులాల ద్వారా ఏర్పడిన కులవ్యవస్థ సమాజ స్థిరీకరణలో అనేక వర్గాలతో కూడిన సమాజంగా ఏర్పడ్డప్పటికీ. సమాజంలోని బలహీనవర్గాలుగా, అంటరానివారుగా పరిగణించబడిన SC, ST వర్గాలపై మనదేశంలో అనేక రకాలుగా దాడులు జరిగాయి, వారికి కల్పించబడిన హక్కులను కాలరాచి వేయడం వంటి సంఘటనలు వంటి అనేక సంఘటనలు జరుగుతున్నందున వాటిని నిరోధించుటకు కఠినమైన చర్యలు అవసరం అని భావనతో ఈ చట్టాన్ని ప్రవేశపెట్టారు. రాజ్యాంగ పరంగా, చట్టపరంగా ఈ వర్గాలకు అనేక సంరక్షణలు కల్పించబడినప్పటికీ మనదేశంలో ఎక్కడో

www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

కాలసాంఘికంగా ఉన్నది. ఈ వర్గాలు ఆత్మగౌరవం కోల్పోయి అణచివేతకు గురయ్యారు. ఈ వర్గాల యొక్క హక్కులను సంరక్షించి సామాజికంగా, సాంస్కృతికంగా ఈ వర్గాల మానవ ఔన్నత్యం పెంపొందించవలసిన ఉద్దేశ్యంతో ప్రత్యేక చట్టాన్ని రూపొందించవలసి వచ్చింది. సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా సాంస్కృతికంగా అభివృద్ధి చెందిన ఇతర వర్గాల యొక్క దాడుల నుండి SC, ST లను సంరక్షించాలనే ఉద్దేశ్యంతో ఈ చట్టం ప్రవేశ పెట్టబడింది. 1995 లో ఈ చట్టం లో కొన్ని సవరణలు చేసినారు. SC, ST వర్గాలను వారి నివాస పరిసరాల నుండి బలవంతంగా ఖాళీ చేయించడం, వారి నివాస పరిసరాలలో మంచినీటి బావులను పాడుచేయడం, వారిని బహిరంగ ప్రదేశాలలో దూషించడం, ఆ వర్గాలకు చెందిన స్త్రీలను వివస్త్రలను చేయడం, వారిపై అత్యాచారాలు చేయడం వంటి అకృత్యాలు మన దేశంలో అనేక ప్రాంతాలలో జరుగుచున్నవి. SC, ST వర్గాలు తమ ఓటు హక్కును వినియోగించుకోకుండా అడ్డుకోవడం, తినరాని పదార్థాలను తినిపించడం, త్రాగరాని పదార్థాలను బలవంతంగా త్రాగించడం, వారి భూములను ఆక్రమించుకోవడం, వారిపై భౌతిక దాడులు చేయడం, గాయపరచడం, హత్య చేయడం వంటి అకృత్యాలను ఎదుర్కొనడానికి ఈ చట్టం ప్రవేశ పెట్టబడింది.

ఈ చట్టాన్ని అతిక్రమించిన సందర్భాలలో కనీసం DSP స్థాయి అధికారి పోలీసు విచారణ జరిపించి కేసులు నమోదు చేయవలసి ఉంటుంది. ఈ కేసులు ఎక్కువగా నమోదయ్యే ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక న్యాయస్థానాలను స్థాపించి విచారించవచ్చును. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా సెషన్స్ కోర్టును ప్రత్యేక న్యాయస్థానాలుగా ఏర్పాటు చేయవలసి ఉంటుంది.

Downloaded at : www.ourstudycircle.in

బాధితుల తరుపున వాదించుటకు కోసం రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక న్యాయవాదులను/ అనుభవం గల వ్యక్తులను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా నియమిస్తున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ నేతృత్వంలో 15 మంది సభ్యులతో గల ఒక మండలి ఈ చట్టం యొక్క అమలుతీరును పర్యవేక్షిస్తుంది. రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి నేతృత్వంలో ఉండే 25 మంది సభ్యులు గల మండలి కేసుల నమోదు మరియు పరిష్కారం గుర్చి పరిశీలిస్తుంది. జాతీయ స్థాయిలో PM నేతృత్వంలో 18 మంది సభ్యులు గల మండలి పర్యవేక్షిస్తుంది. మార్చి 31 నాటికి దేశంలోని అన్ని మండలుల నివేదికలను క్రోడీకరించి / సమీకరించి కేసుల నమోదు, విచారణ, శిక్షలు మరియు వంటి అన్ని అంశాలపై సమగ్రమైన నివేదికను పార్లమెంటుకు సమర్పించాలి.

6 నెలల సాధారణ జైలు శిక్ష మొదలుకొని ఉరిశిక్ష వంటి కఠినమైన శిక్షలు విధించు అధికారాన్ని ఈ చట్టం కల్పిస్తుంది. సంపాదించే కుటుంబ పెద్ద హత్యగావించబడిన సందర్భంలో ఆ కుటుంబంలో ఒకరికి జీవనాధార కల్పనతో పాటు వారి సంతానానికి విద్యనందించు అంశం కూడా ఈ చట్టంలో ప్రస్తావించబడినది. SC, ST వర్గాలకు రాజ్యాంగం మరియు చట్టం కల్పించిన ప్రత్యేక వసతులను ఉద్దేశపూర్వకంగా అవరోధాలు కలిగించిన అధికారులను 6 నెలల వరకు సస్పెండ్ చేయవచ్చును. రెండవసారి అదే నేరానికి పాల్పడినవారిని ఉద్యోగం నుండి తొలగించవచ్చును. ఈ వర్గాల హక్కులను సంరక్షించుటకు ప్రత్యేక సంక్షేమార్థం అవసరం అయితే నియమాలను కూడా సవరించవచ్చునని ఈ చట్టం పేర్కొంటున్నది. SC, ST అట్రాసిటీ చట్టంతో శిక్షింపబడిన వ్యక్తులు ఎన్నికలలో పోటీ చేయడానికి అనర్హులు.

Downloaded at : www.ourstudycircle.in

భారతదేశంలో అత్యధికంగా ఈ కేసులు UP లో నమోదవుతున్నాయి. 1995లో ఈ చట్టంను సవరించడం చేయడం జరిగి ప్రత్యేక అంశాలను చేర్చడం జరిగింది. "కులం లేదా ప్రాంతాల ప్రాతిపదికన, వర్గం లేదా ప్రాంతాల ప్రాతిపదికన ఒక జాతిని గాని ఒక తెగను గాని నిర్మూలించరాదని" డా. బి. ఆర్. అంబేద్కర్ పోరాటస్ఫూర్తికి మన సమాజంలో అనేక సందర్భాలలో ఈ కేసులు తరచుగా నమోదవుతుండడం మానవత్వానికి అవమానకరంగా భావించవచ్చు. కేవలం ప్రభుత్వాలు మాత్రమే కాక స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా ఎటువంటి వివక్షకు తావు లేకుండా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా కలదు.

Thanking U Sir.

Sreedevi K

Downloaded at : www.ourstudycircle.in

* National S.C Commission *

* J.J. హట్టన్ 1931 జనాభా లెక్కలను ఆధారం చేసుకొని సమర్పించిన నివేదిక ప్రకారం బలహీన వర్గాలకు 1935 చట్టం ద్వారా ప్రత్యేక అవకాశాలు కల్పించారు

* అంటరానితనాన్ని గుర్తించి మొదటగా నిర్వచించినది → J. Nesfield.

* రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత భారత ప్రభుత్వం మరియు రాష్ట్రప్రభుత్వాలు ఈ వర్గాల సంక్షేమం కోసం 46 వ అధికరణాను అనుసరించి ప్రత్యేక అవకాశ కల్పిస్తూ చట్టము చేశారు.

* చంపకన్ దొరై రాజన్ కేసులో S.C ఇచ్చిన తీర్పును దృష్టియందుంచుకొని రాజ్యాంగ సవరణ ద్వారా Reservations కు రాజ్యాంగబద్ధత కల్పించారు.

* S.C, S.T లకు రాజ్యాంగం ద్వారా, చట్టం ద్వారా, ప్రభుత్వం ద్వారా కల్పించబడిన ప్రత్యేక అవకాశాల అమలుతీరును పర్యవేక్షించుటకు 1978లో భోలానాథ్ పాశ్వాన్ నేతృత్వంలో ఒక కమిటిని ఏర్పాటు చేశారు.

* జనతా ప్రభుత్వ కాలంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీ 1980లో తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించినది.

* 1989లో Ramdhan నేతృత్వంలో చట్టబద్ధతను కల్పించుటకు ఒక కమీషన్ ఏర్పాటు చేయగా 1990లో పార్లమెంట్ దీనిని ఆమోదించినది.

* మొదటి జాతీయ S.C, S.T Commission Chairman → Ramdhan.

* 2003 సం॥ లో 89 వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రత్యేకంగా జాతీయ S.T Commi ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం జాతీయ S.C commission గా మాత్రమే పని చేయుచున్నది.

* Commission లోని మొత్తం సభ్యుల సంఖ్య → 5
  * Chairman → 1
  * Vice Chairman → 1
  * Members → 3

Downloaded at : www.ourstudycircle.in

* భారత రాష్ట్రపతి ఈ కమీషన్ ను నియామకం చేస్తారు.

* Commission యొక్క పదవీ కాలం → 3 సం॥.

* Commission లోని సభ్యులను రాష్ట్రపతి తొలగించవచ్చు.

* S.C Commission రాజ్యాంగ బద్ధమైనది. కాబట్టి తన నివేదికను రాష్ట్రపతికి అందిస్తుంది.

* భారత రాష్ట్రపతి Commission నివేదికను పార్లమెంటు ముందు ఉంచుతారు.

* రాష్ట్రపతి, ఏదైన అంశాలు ఏదైనా రాష్ట్రానికి సంబంధించినవి ఉన్నట్లయితే వాటిని ఆ రాష్ట్ర గవర్నర్ లకు పంపుతారు.

* Commission chairman కేంద్ర Cabinet హోదాను కలిగి ఉంటారు. ఇతర సభ్యులు State minister హోదాను కలిగి ఉంటారు.

* కమీషన్ Chairman హోదాలో NHRC లో Ex officio సభ్యులుగా ఉంటారు.

* Commission civil court అధికారాలను కలిగి ఉంటుంది.

* దేశంలోని ఏ అధికారినైనను తమ ముందు హాజరు కావాలని కోరవచ్చు. ఎలాంటి రికార్డునైనను పరిశీలించవచ్చును.

** S.C, S.T Commissions గా వేరుపడిన తరువాత మొదటి S.C commission chairman గా పనిచేసిన వారు → సూరజ్ భాన్.

** ప్రస్తుత S.C commission chairman → బూటాసింగ్

* India లో ప్రస్తుతం 1100 S.C కులాలు కలవు.

* అత్యధిక S.C జనాభా గల రాష్ట్రం → U.P

* అత్యధిక S.C జనాభా శాతం గల రాష్ట్రం → PNB (Panjab)

* దేశ జనాభాలో S.C జనాభా శాతం → 16.34%.

Downloaded at : www.ourstudycircle.in

* National 'S.T' Commission *

* భారతదేశంలో ప్రధాన జాతీయ జీవన స్రవంతికి దూరంగా విసిరివేయబడినట్లుగా మారుమూల ప్రాంతాలలో నివసించే వర్గాల ప్రజలను షెడ్యూల్ జాతులు, తెగలుగా వర్గీకరించారు.

* S.T జనాభా ప్రస్తుతం → 7.8%.

* 2003, 89వ రాజ్యాంగ సవరణను అనుసరించి జాతీయ S.T commission ను ఏర్పాటు చేయడం జరిగింది.

* 338(A) అధికరణం ప్రకారం ఈ commission ఏర్పాటు.

* 1st S.T Commission Chairman → కున్వర్ సింగ్

* Commission లోని సభ్యుల సంఖ్య → 5
    * Chairman → 1
    * Vice Chairman → 1
    * Members → 3

** ఈ Commission లో తప్పనిసరిగా ఒక మహిళా సభ్యురాలు వుండాలి.

* Commission పదవీకాలం → 3 years.

* భారత రాష్ట్రపతి ఈ commission ను రద్దుచేసే అధికారాన్ని కలిగి వుంటారు.

* Commission యొక్క నియామకాలు & తొలగింపులు రాష్ట్రపతి కేంద్రమంత్రివర్గ సలహాను అనుసరించి వ్యవహరిస్తారు.

* Commission తన నివేదికను రాష్ట్రపతికి సమర్పిస్తుంది. రాష్ట్రపతి ఈ నివేదికను పార్లమెంటు ముందు వుంచుతారు.

* Commission Chairman హోదాలో NHRC లో Ex officio సభ్యులుగా వుంటారు.

* Chairman కి కేంద్ర Cabinet హోదా, ఇతర సభ్యులకు రాష్ట్ర మంత్రి హోదా కల్పిస్తారు.

* వారి జీత భత్యాలను రాష్ట్రపతి నిర్ణయిస్తారు.

* Commission సివిల్ court హోదాను కలిగి వుంటుంది.

* దేశంలోని ఏ అధికారినైనను తమ ముందు హాజరు కావాలని ఆదేశించవచ్చు. ఎలాంటి రికార్డ్స్ నైనా పరిశీలించవచ్చు.

Downloaded at : www.ourstudycircle.in

* ప్రస్తుత S.T Commission Chairman → ఊర్మిళా సింగ్.
* 1955 లో Nehru, S.T ల అభ్యున్నతికోసం 5 సూత్రాలు పథకాన్ని ప్రతిపాదించారు.
* 1958 లో U.B. ధేబర్ నేతృత్వంలో S.T ల సంక్షేమానికై సూచనలు చేయుటకు ప్రత్యేక Commission ఏర్పాటు.
* 1969 లో S.T లకు కల్పించబడిన ప్రత్యేక వసతుల అమలు అధ్యయనం కోసం Shilavo (షీలావో) Committee ఏర్పాటు.
* 2002 లో Dilip Singh Bhooriya (దిలీప్ సింగ్ భూరియా) నేతృత్వంలో S.T ల సంక్షేమంపై సూచనలు చేయుటకు Commission ఏర్పాటు. ఈ Commission S.T లకు ప్రత్యేక Commission ఏర్పాటు చేయాలని సూచించినది.

** 2007 లో ప్రత్యేక ఆదివాసి ప్రజల హక్కుల చట్టాన్ని పార్లమెంట్ రూపొందించినది.

* రాజ్యాంగంలోని 10వ భాగంలోని 244 అధికరణ ప్రకారం ఆదివాసి ప్రాంతాల ప్రజల హక్కుల కోసం ప్రత్యేక చట్టాలు చేపట్టే అధికారం ఆయా రాష్ట్రాల గవర్నర్లకు కలదు.
* ఆదివాసి ప్రాంతాల ప్రజల హక్కుల సంరక్షణకు 20 మంది సభ్యులతో కూడిన అభివృద్ధి మండలిని రాష్ట్రాల గవర్నర్ ఏర్పాటు చేయవచ్చు.

* S.C, S.T అట్రాసిటి చట్టం – 1989 *

* S.C, S.T ప్రజలపై జరిగే అత్యాచార హింసాచారాలను నిరోధించుటకు 1989 S.C, ST - అట్రాసిటి act ను రూపొందించారు.
* S.C, ST లపై జరిగే హత్యాచారం కేసులను DSP స్థాయి కలిగిన అధికారి విచారణ అనంతరమే Case నమోదు చేయవలసి ఉంటుంది.
* ఈ కేసులను విచారించుటకు జిల్లా స్థాయిలో ప్రత్యేక సెషన్స్ కోర్టును ఏర్పాటు చేయవచ్చును.
* A.P లో ఈ Cases ను విచారణ చేసే అధికారాన్ని జిల్లా సెషన్స్ కోర్టుకు అప్పగించారు.

* బాధితుల తరపున వాదించడం కోసం 7 సం॥ న్యాయవాద వృత్తి అనుభవం కలిగిన Advocates ను ప్రత్యేక P.P లుగా ప్రభుత్వం నియమిస్తుంది.

Downloaded at : www.ourstudycircle.in

* ఈ చట్టం యొక్క అమలుతీరును పర్యవేక్షించుటకు జాతీయస్థాయి మొదలుకొని జిల్లాస్థాయి వరకు ప్రత్యేక మండలులను ఏర్పాటు చేశారు.

* Prime minister నేతృత్వంలో కేంద్ర Home minister తో సహా SC, ST M.P లు మరియు అధికారులతో కూడిన 18 మంది సభ్యులుగల మండలి జాతీయస్థాయి పనిచేస్తుంది.

* C.M అధ్యక్షులుగా వుండి రాష్ట్ర Home minister తో సహా అధికారులు, అనధికారులు కూడిన 25 మంది సభ్యుల మండలి రాష్ట్రస్థాయిలో పనిచేస్తుంది.

* District Collector నేతృత్వంలో 15 మంది సభ్యుల మండలి జిల్లాస్థాయిలో పని చేస్తుంది.

* అకృత్యాలు :-

* బహిరంగ ప్రదేశాలలో దూషించడం. అవమానానికి గురిచేయడం.
* స్త్రీలను వివస్త్రలను చేయడం లేక వ్యభిచారానికి పాల్పడటం.
* నివాసప్రాంతాలలో జంతు కళేబరాలను పడవేయడం.
* నివాస ప్రాంతాల నుండి బలవంతంగా ఖాళీ చేయించడం.
* వారి సాగుభూములను బలవంతంగా ఆక్రమించడం.
* Vote హక్కును వినియోగించుకోకుండా చేయడం.
* దాడులకు, దౌర్జన్యాలకు పాల్పడటం.
* భయభ్రాంతులకు గురిచేయడం.
* హత్యా ప్రయత్నం, హత్యలు గావించడం.
* పైన పేర్కొన్న అకృత్యాలకు పాల్పడిన వారికి ఆరునెలల జైలు శిక్ష మొదలుకొని ఉరిశిక్ష విధించే వరకు అనగా అన్ని రకాల శిక్షలు విధించే అధికారం ఈ చట్టం కల్పిస్తోంది.

* ప్రభుత్వ అధికారులు ఈ వర్గాలకు కల్పించబడిన ఆవాసాలను రక్షించే కార్యక్రమంలో నిర్లక్ష్యం చేసినా లేక అమలులో ఉదాసీనంగా ఉంటే 6 నెలల వరకు suspend చేయవచ్చు.

* ప్రభుత్వ ఉద్యోగులు రెండవసారి కూడా ఇదే నేరానికి పాల్పడినచో ప్రభుత్వ ఉద్యోగంనుండి తొలగించవచ్చు.

Downloaded at : www.ourstudycircle.in

* 1995 లో ఈ చట్టంలో చేసిన సవరణను అనుసరించి ఈ చట్టాన్ని దుర్వినియోగ పరచుటకు ప్రయత్నించిన వ్యక్తులను కూడా అధికారికమైన శిక్ష వేసే అధికారం న్యాయస్థానాలకు కలదు.

* భారత కుటుంబంలో బాధిత వ్యక్తి మరణించినట్లు అయితే ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని వారసత్వం చట్టరీత్యా అవసరం అయిన ఏర్పాటును ప్రభుత్వం చేయాలి.

* ఈ వర్గాలు తమపై జరిగే దాడుల నుండి రక్షణ పొందుటకు ఈ వర్గాలకు అవసరం అయితే ఆయుధాలను కూడా సమకూర్చవచ్చని చట్టం తెలుపుతున్నది.

* ఈ చట్టం కింద శిక్షింపబడే వారు 6 సం॥ వరకు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు.

* జాతీయ వెనుకబడిన తరగతుల కమీషన్ *

* B.C Commission *(NBC).

* భారతదేశంలో వెనుకబడిన తరగతుల ఆర్థిక, సామాజిక, విద్యాపరమైన స్థితిగతులను అధ్యయనం చేయుటకు వారి అభ్యున్నతికి కావలసిన పథకాలను రూపొందించి సిఫార్సు చేయుటకు ఏర్పాటు చేసినది → National B.C commission.

* 1992 లో Indira Sahance Vs Union of India మధ్య జరిగిన కేసులో B.C (Supreme Court) ఇచ్చిన సలహాను ఆదేశాన్ని అనుసరించి NBC ఏర్పాటు చేశారు.

* 1993 లో భారత పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్ని అనుసరించి ఈ Commission ఏర్పాటు.

** ఈ Commission ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.

* Commission లోని సభ్యుల సంఖ్య → 6
  * Chairman → 1
  * Vice-Chairman → 1
  * Members → 4.

* కమీషన్ పదవీకాలం → 3 సం॥.

** Commission ను రద్దుచేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి కలదు.

* NBC తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తుంది.

* NBC సభ్యుల జీతభత్యాలను కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది.

Downloaded at : www.ourstudycircle.in

* Chairman & members ని S.C, S.T commission సభ్యులకు లభించిన్ని సౌకర్యాలు వీరికి కల్పిస్తారు.

* NBC మొదటి Chairman → R.N. Prasad.

* NBC ప్రస్తుత Chairman → Narayana Rao (from A.P) (2010)
  (ఇతని కంటే ముందు:- రత్నవేల్ పాండ్యన్).

* NBC రాజ్యాంగం ద్వారా ప్రభుత్వ చట్టం ద్వారా B.C లకు కల్పించబడిన రక్షణ చర్యల అమలు తీరును పర్యవేక్షిస్తుంది.

* 340 అధికరణం ను అనుసరించి 1953 లో కాకా సాహెబ్ కాలేల్కర్ నేతృత్వంలో Nehru ప్రభుత్వం OBC ల అధ్యయనానికి ప్రత్యేక కమీషన్ ను ఏర్పాటు చేశారు.

* Kelkar Committee 1955 లో తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించినది. ఈ కమిటీ భారత దేశ జనాభాలో 51.8% ప్రజలు OBC లు గా ఉన్నట్లుగా తెల్పినది. వారికి ప్రత్యేక సౌకర్యాలను కల్పించాలని సూచించినది.

* మన దేశంలో B.C లకు విద్యా,ఉద్యోగాలలో మొదటగా రిజర్వేషన్ ను కల్పించిన రాష్ట్రం → బీహార్.

* 1978 లో మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం OBC లకు కల్పించవలసిన వసతులు జాతీయ స్థాయిలో విద్యా,ఉద్యోగాలలో కల్పించాల్సిన సౌకర్యాలను గూర్చి అధ్యయనం చేయుటకు B.P. Mandal commission ను ఏర్పాటు చేశారు.

* 1980 లో మండల్ కమీషన్ తన నివేదికను కేంద్రప్రభుత్వానికి సమర్పించింది.

* 1989 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన V.P. Singh ప్రభుత్వం 1990 లో Mandal commission సిఫార్సుల అమలుకు శ్రీకారం చుట్టినది.

* మండల్ కమీషన్ సిఫార్సులను, వాటి అమలును సవాలు చేస్తూ S.C లో అనేక పిటీషన్లు వేయగా Court తన మధ్యంతర తీర్పు ద్వారా వాటి అమలును నిలిపివేసింది.

* 1992 లో S.C మండల్ కేసులో రత్నవేల్ పాండ్యన్ నేతృత్వంలోని S.C ధర్మాసనం కల్పించే రిజర్వేషన్లను సమర్థించింది.

* B.C లను గూర్చి అధ్యయనం చేయడానికి జాతీయ స్థాయిలో బి.సి కమీషన్ ను ఏర్పాటు చేయాలని S.C పేర్కొన్నది. OBC ల సంపన్న శ్రేణి వర్గాలను తొలగించాలని సూచించింది

Downloaded at : www.ourstudycircle.in

* 2006 లో 93వ రాజ్యాంగ సవరణ ద్వారా విద్యాసంస్థల యందు OBC లకు రిజర్వేషన్ కల్పిస్తూ 15(5) అనే అధికరణాన్ని రాజ్యాంగంలో చేర్చారు.

* Ashok Kumar Thakur Vs Union of India మధ్య జరిగిన Case లో S.C 2008 లో 93వ రాజ్యాంగ సవరణ రాజ్యాంగబద్ధమేనని పేర్కొన్నది.

* India లో 3743 OBC కులాలుంటే, 3347 కులాలు Most Backward Caste గా పేర్కొన్నారు.

* State B.C Commission *

* U.P లో Manohar Prasad commission సూచనలను అనుసరించి 1968 లో మొదటిసారిగా B.C లకు విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించారు.

* 1986 లో NTR ప్రభుత్వం Muralidhar Rao commission సూచనల అనుసరించి B.C లకు 40% రిజర్వేషన్ కల్పించగా దీన్ని రాష్ట్ర H.C (High court) కొట్టివేసింది.

* 1994 నుండి మన రాష్ట్రంలో స్థానిక సంస్థల యందు B.C లకు రిజర్వేషన్లు కల్పించడం జరిగింది.

* ప్రారంభంలో B.C లకు 1/3 వ వంతు స్థానాలను స్థానిక సంస్థలలో రిజర్వ్ చేయగా 2004 లో 34% గా నిర్ణయించారు.

* 1994 లో మన రాష్ట్రంలో మొదటిసారిగా B.C commission ఏర్పాటు.

* 1- Chairman + 4 సభ్యులు కలిగిన ఈ Commission కు రాష్ట్ర శాసన సభ ఆమోదం పొందినది.

* B.C కులాల జాబితాలో మార్పులు చేర్పులు చేయుటలో అవసరమైన సూచనలను కమిషన్ ప్రభుత్వానికి సూచిస్తుంది.

* రాష్ట్ర శాసన సభ చట్టప్రకారం మంత్రివర్గం B.C కులాల జాబితాలో మార్పులు, చేర్పులు చేయవలసి ఉంటుంది. ప్రభుత్వం అనగా కార్యనిర్వాహక శాఖ ఉత్తర్వుల ద్వారా చేసే మార్పులు చేర్పులు చెల్లవని ఇటీవలే రాష్ట్ర H.C తీర్పునిచ్చింది.

* ప్రస్తుత రాష్ట్ర B.C commission Chairman → Justice. Dalwa Subramanya

www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

* National Minority Commission *

* భారత దేశంలో Minorities సంక్షేమం మరియు వారి హక్కులకు కల్పించబడిన రక్షణ అంశాలను అధ్యయనం చేయుటకు ప్రభుత్వానికి తగిన సిఫార్సులు చేయడం కొరకు ఏర్పాటు చేసిన జాతీయ Minority commission.

* భారత రాజ్యాంగం Minority's అంటే ఎవరో ఎలాంటి నిర్వచనం, నిర్దేశం చేయలేదు.

* మన దేశంలో మైనారిటీలు అనగా (1) భాషాపరమైన (2) మతపరమైన } మైనారిటీలు.

** Minorityలను గుర్తించుటకు రాష్ట్రం 1 యూనిట్‌గా పరిగణిస్తారు.

* 50% కంటే ఒక రాష్ట్ర జనాభాలో తక్కువగా ఉన్న వర్గాలు, 50% కంటే తక్కువ ఆ రాష్ట్ర అధికార భాషను వినియోగించే వారు ఆ రాష్ట్రంలో Minorityలుగా గుర్తిస్తారు.

** రాజ్యాంగంలో 29, 30 articles లో Minorityలకు ప్రత్యేక హక్కులను అనగా విద్యాపరమైన, సంస్కృతిపరమైన హక్కులను కల్పించినది.

* 1978 లో మొదటిసారిగా Minority committee ని ఏర్పాటు చేసినారు. దీనికి రాజ్యాంగ బద్ధత, చట్టబద్ధత లేవు.

* 1990 లో పార్లమెంట్ చట్టం ద్వారా Minority committee ఏర్పాటుకు ఆమోదం తెలిపినది.

* 1992 లో National Minority commission ను చట్టబద్ధమైన సంస్థగా ఏర్పాటు చేశారు.

* 2003 లో Minority commission కు రాజ్యాంగబద్ధతను కల్పించుటకై 103 వ రాజ్యాంగ సవరణ Bill ను ప్రవేశపెట్టారు.

* 2007 లో కేంద్ర ప్రభుత్వం మొదటిసారిగా Minority మంత్రిత్వ శాఖను ఏర్పరచారు.

* మొదటి మంత్రిత్వ శాఖ మంత్రి → అబ్దుల్ రహమాన్ అంతులే

** 2005 లో Minorityల సంక్షేమం కోసం తగిన సూచనలు చేయుటకు రాజేంద్ర సచార్ నేతృత్వంలో కమీషన్‌ను ఏర్పాటు చేయగా 2006 లో సచార్ కమిటీ తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించినది.

* 2003 లో Justice Ranganath misra నేతృత్వంలో, భాషా, మతపరమైన Minorities సమస్యల అధ్యయనానికి ఒక కమిషన్ ఏర్పాటు.

Downloaded at : www.ourstudycircle.in

* 2006లో Prime minister Manmohan Singh, Minority ల సంక్షేమం కోసం 15 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టారు.

* Minority commission లోని సభ్యుల సంఖ్య — 6
    * Chairman → 1
    * Vice Chairman → 1
    * Members → 4.

* వీరిని కేంద్ర ప్రభుత్వం నియమకం చేస్తుంది.

* పదవీ కాలం → 3 సం॥.

* Chairman కూడా NHRC లో Ex-officio సభ్యులుగా ఉంటారు.

* Commission పదవీకాలం ముగియకముందే కేంద్రప్రభుత్వం తొలగించవచ్చును.

* Commission మన దేశంలోని Minority వర్గాలతో పాటుగా ఇతర ప్రాంతాలలోని Minority (భారతసంతతి) వర్గాలను కూడా ప్రభుత్వానికి నివేదించుచేస్తుంది.

* 1955 లో రూపొందించి 1957 లో సవరించిన కేంద్ర వక్ఫ్ బోర్డ్ ఏర్పాటు చట్టం యొక్క అమలుతీరును పర్యవేక్షిస్తుంది.

* 1st Minority Commission Chairman → ఎమీర్ అన్సారీ

* Present " " " → Md. షఫీ ఖురేషీ
    * Vice Chairman → Charles Pinto.

* ఎక్కువ కాలం Chairman గా పనిచేసిన వారు → M.H. బేగ్

* <u>State Minority Commission.</u>

* AP State minority Commission ఏర్పాటు → 1987.

* 1 Chairman + 4 గురు ఇతర సభ్యులు → మొత్తం సభ్యులు
* రాష్ట్ర ప్రభుత్వం Minority Commission నియమకం చేస్తుంది.
* పదవీకాలం — 3 years.
* 1975 — AP లో Urdu Academy ఏర్పాటు.
* రాష్ట్ర వక్ఫ్ బోర్డుల సంరక్షణతో పాటు Minority ల హక్కుల సంరక్షణను ఈ సంస్థ పర్యవేక్షిస్తుంది.
* AP లో Muslim లకు విద్యాసంస్థలలో 5% రిజర్వేషన్ కల్పిస్తూ చేసిన చట్టాన్ని 2005 లో రాష్ట్ర H.C కొట్టివేసింది.
* ప్రస్తుత రాష్ట్ర Minority Commission Chairman → Md. యూసఫ్ ఖురేషీ

www.ourstudycircle.in

Downloaded at : www.ourstudycircle.in

* మహిళా కమీషన్ *

* HRD జాతీయస్థాయిలో మహిళా సాధికారితపై మరియు "National perspective plan - Women" అనే అంశంపై జాతీయస్థాయిలో 1989 లో ఒక Seminar ను నిర్వహించింది.

* Seminar లో పాల్గొన్న వక్తలందరూ ఏకగ్రీవంగా జాతీయస్థాయిలో ఒక Women Comm. ఏర్పాటు చేయాలని సూచించారు.

* 1990లో భారత పార్లమెంట్ జాతీయస్థాయిలో మహిళా కమీషన్ ఏర్పాటు చట్టాన్ని రూపొందించినది.

** 1992 లో మొదటి జాతీయ మహిళా కమీషన్ ను ఏర్పాటు చేశారు.

* Commission లోని సభ్యుల సంఖ్య — 6
  * Chairman → 1
  * Member Secretary → 1
  * Members → 4

* ఈ Commission ను కేంద్రప్రభుత్వం నియమిస్తుంది.

* దీని పదవీకాలం → 3 సం॥.

* జాతీయ కమీషన్ Chairman గా పనిచేసినవారు (or) సభ్యులను కేంద్రప్రభుత్వం పదవీకాలం ముగిసిన తర్వాత కూడా కొనసాగించవచ్చును లేదా తిరిగి నియామకం చేయవచ్చును.

* Commission లోని సభ్యులను S.C, S.T, B.C Commission సభ్యులకు వర్తించే జీతభత్యాలు సౌకర్యాలు అన్నీ వీరికి కూడా వర్తిస్తాయి.

* మహిళా కమీషన్ Chairman హోదాలో NHRC లో Exofficio సభ్యులుగా ఎంపికచే.

** First women Commission Chairman → Smt. Jayanthi Patnayak.

** Present women Commission Chairman → Dr. Girija Vyas. (రాజస్థాన్) [రాజస్థాన్]

* " " " కార్యదర్శి → Sameerendra Chatarji

** మహిళా సాధికారిత సం॥ → 2001

** మహిళా సాధికారిత దశాబ్దం → 2001 నుంచి 2010 వరకు

* రాష్ట్ర మహిళా కమీషన్ ఏర్పాటు → 1994
  * రద్దు → 2005

Downloaded at : www.ourstudycircle.in

* <u>ముఖ్య విధులు</u> *

* రాజ్యాంగం ద్వారా చట్టాల ద్వారా ప్రభుత్వాలు కల్పించిన ప్రత్యేక వసతులు లేదా అమలుతీరును పర్యవేక్షించుట.
* దేశంలో స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాల నివారణకు సూచనలు చేయడం.
* పనిచేసే చోట స్త్రీలపై జరిగే అత్యాచారాలను నిరోధించుటకు సూచనలు చేయడం.
* 1961 – వరకట్న నిషేధ చట్టం, 2005 – గృహహింస నిరోధక చట్టం మొదలైన వాటి అమలు పర్యవేక్షించడం.
* చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడానికి సంబంధించిన సూచనలు చేయడం.
* ఇప్పటివరకు Commission కు Chairmans గా పనిచేసినవారు.
  1. Jayanthi patnayak → 1992–1995
  2. Dr. Mohinigiri → 1995–1998
  3. Mrs. Vibhapharda Sarathy → 1999–2002
  4. Dr. Poornima Advani → 2002–2005
  5. Dr. Girija Vyas → 2005 to still.

* <u>National Human Rights Commission</u> * (NHRC)

* 1948-Dec-10 – UNO మానవ హక్కుల ప్రకటన.
* 1966 లో మానవ హక్కుల సదస్సు, హక్కుల అమలుకు తీసుకోవలసిన చర్యలపై సూచనలు చేసింది.
* 1989 – Paris లో జరిగిన Human Rights Watch సమావేశం మానవ హక్కుల ఉల్లంఘనపై చర్చించినది. రక్షణకు చర్యలు సూచించినది.
* 1992 – జెనీవాలో జరిగిన మానవ హక్కుల సదస్సు హక్కుల సంరక్షణకు ప్రతి దేశం ఏర్పాటు చేయవలసిన యంత్రాంగాల గురించి పేర్కొన్నది.
* భారత పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్ని అనుసరించి <u>1993 లో NHRC</u> ఏర్పాటు.
* Commission లోని సభ్యుల సంఖ్య – 5.
* 1 – Chairman → ఇతను S.C ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన వారై ఉండాలి.
* 1 – Member → S.C లో సాధారణ న్యాయమూర్తిగా రిటైర్డ్ అయిన వారై ఉండాలి.
* 1 – member → ఏదైనా H.C లో ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసినవారై ఉండాలి.
* 2 – members → మానవ హక్కుల రంగంలో పనిచేసిన పరిజ్ఞానం కలవారై ఉండాలి.

** భారత రాష్ట్రపతి కమిషనను నియమిస్తారు.

Downloaded at : www.ourstudycircle.in

* P.M నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన సలహాను అనుసరించి కమీషన్‌ను నియమిస్తారు.
  * కమిటీ Members → P.M – Chairman
    * Home minister – Member
    * రాజ్యసభ dy Chairman – "
    * Loksabha Speaker – "
    * రాజ్యసభ, లోక్‌సభ – ప్రతిపక్ష నాయకులు.

** NHRC Chairman లేదా సభ్యుల పదవీకాలం → 5 or 70 సం॥.

* అసమర్థత, దుష్ప్రవర్తన అనే కారణాలపై వీరిని రాష్ట్రపతి పదవి నుంచి తొలగించవచ్చు.
* UPSC సభ్యులను తొలగించిన పద్ధతిలో అనగా Supreme Court కమిటీ సలహాను అను – తొలగింపు.
* ఈ క్రింది సందర్భంలో రాష్ట్రపతి S.C సలహా లేకుండానే తొలగించవచ్చు.
  * దివాలా తీసినట్లు
  * మతి స్థిమితాన్ని కోల్పోయినట్లు
  * తీవ్ర అస్వస్థతైనట్లు.
  * ఏదైనా Case లో Court దోషిగా ప్రకటించినట్లు
  * వేరే ఉద్యోగాన్ని దక్షిణంగా చేస్తున్నట్లు.

* NHRC లో పనిచేసే సభ్యుల జీతభత్యాలను రాష్ట్రపతి నిర్ణయిస్తారు.

* <u>ముఖ్య విధులు</u>:
* మానవహక్కుల పరిరక్షణకు అవసరం అయిన చర్యలను సూచించడం.
* మానవ హక్కుల ఉల్లంఘనపై చర్యలకు సిఫార్సు చేయడం.
* Jails లో మగ్గుతున్న ఖైదీల హక్కుల పరిరక్షణకై కొరకు సూచిస్తుంది.
* Police Stations లో Third Degree ని వినియోగించి హక్కుల ఉల్లంఘన పాల్పడుతుంటే విచారణ చేస్తుంది.
** ఒక సం॥ సంబంధించిన Cases పై మాత్రమే NHRC విచారణ చేపట్టవచ్చు.
* Sumoto Cases ను కూడా అనగా తనంతట తానే స్వతహాగా విచారణ చేపట్టవచ్చు.
* Courts విచారణలో వున్న Cases ను S.C యొక్క అనుమతితో విచారణ చర్యలు తీ
* Eg: గుజ్రాత్ అల్లర్లపై తదనంతరం జరిగిన హక్కుల ఉల్లంఘనపై నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేసినది.
* అంతర్జాతీయ సదస్సులు చేసిన ఒప్పందాలను అనుసరించి హక్కుల రక్షణకు కృషి.
** NHRC కేవలం చర్యలను సిఫార్సు మాత్రమే చేస్తుంది. చర్యలు తీసుకోదు.
* NHRC తన నివేదికను రాష్ట్రపతికి సమర్పిస్తుంది. రాష్ట్రపతి నివేదికను పార్లమెంట్ ముందుంచుతారు.

* NHRC First Chairman → Ranganath Misra.
* NHRC Present Chairman → K.G. Balakrishnan.

Downloaded at : www.ourstudycircle.in

* State Human Rights Commission (SHRC)

* AP-SHRC ఏర్పాటు → 1994.
* SHRC ని గవర్నర్ నియమకం చేస్తారు.
* దీనిలో సభ్యుల సంఖ్య → 5
  * 1 - Chairman
  * 4 - members.

* Chairman గా నియమించబడే వారు ఏదైనా H.C లో పనిచేసిన న్యాయమూర్తిగా పనిచేసి ఉండాలి
* 1 member → ఏదైనా H.C లో సాధారణ న్యాయమూర్తిగా పనిచేసినవారై ఉండాలి.
* 1 member → జిల్లా సెషన్సు కోర్టు జడ్జిగా పనిచేసినవారై ఉండాలి.
* 2 members → మానవ హక్కుల రంగంలో పరిజ్ఞానం గలవారై ఉండాలి.

* C.M నేతృత్వంలోని committee ఇచ్చిన సలహను అనుసరించి గవర్నర్ నియామకం చేస్తారు.
  * Committee: C.M – Chairman
    * Home minister – member
    * విధానసభ స్పీకర్ – "
    * విధాన సభలో ప్రతిపక్షనాయకుడు – Member

** ఏదైనా రాష్ట్రంలో విధానపరిషత్ ఉన్నట్లయితే పరిషత్ chairperson & ప్రతిపక్ష నాయకుడు సభ్యులుగా ఉంటారు.

** Commission లోని సభ్యుల పదవీకాలం → 5 సం॥ or 70 సం॥.

** అసమర్థత, దుష్ప్రవర్తన అనే కారణాలపై రాష్ట్రపతి వీరిని పదవి నుండి తొలగించవచ్చు.

* NHRC సభ్యులను తొలగించే పద్ధతిలోనే రాష్ట్రాల HRC chairman & members ను రాష్ట్రపతి తొలగిస్తారు.

* రాష్ట్ర కమీషన తన నివేదికను గవర్నర్ కు సమర్పిస్తారు. వారు దానిని శాసనసభ ముందు ఉంచుతారు.

* Present SHRC Chairman → Justice B. Subashan Reddy
* " " కార్యదర్శి → B. Chellappa.

= All the Best =

Downloaded at : www.ourstudycircle.in